సంపుటము–XXIII
సమావేశము–XII - 14వ శాసన సభ
నంబరు 6

వెల : రూ. 29–00
11 సెప్టెంబరు, 2018
మంగళవారం (నాల్గవ రోజు)
(శక సంవత్సరము–1940
భాద్ర – 2)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT
విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం. 9.00లకు)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–77
3.	స్వల్ప వ్యవధి ప్రశ్నలు – సమాధానాలు	....	77–81
4.	సభ సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	81–82
5.	శూన్యగంట (జీరో అవర్)	....	82–91
6.	నిబంధన 344 క్రింద ప్రకటన – చర్చ (Seasonal Diseases in the State)	....	91–165
7.	స్వల్పవ్యవధి చర్చ (Construction of Capital City development of Trunk Infrastructure)	....	165–226
8.	సభ వాయిదా (సాయంత్రం గం. 6.21 ని.లకు)	....	226–226

ఆంధ్రప్రదేశ్ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	:	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	:	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శి	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

వెలగపూడి, అమరావతి

2018వ సంవత్సరం సెప్టెంబర్ మాసం 11వ తేది, మంగళవారం

(14వ శాసనసభ 12వ సమావేశం)

***

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు).

***

MR.SPEAKER: Now, Question Hour. Question No. 4125 Minister for Transport.

ప్రశ్న నంబరు : 4125 (32) **చేనేత కార్మికులకు బ్యాంకు**

సభ్యులు

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ –ఎమ్మెల్యే.

గౌరవ నీయులైన రవాణ బి.సి. సంక్షేమ మరియు సాధికారత, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) ధర్మవరం నియోజకవర్గంలో చేనేతకారుల కొరకు ప్రత్యేకంగా ఒక ప్రత్యేక బ్యాంకును నెలకొల్పాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా :

బి) అయితే, దీనిని ఎప్పటిలోగా ఏర్పాటు చేయడమవుతుంది :

రవాణ, బి.సి. సంక్షేమ మరియు సాధికారత, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ కె. అచ్చెన్నాయుడు గారి సమాధానం :

ఎ) లేదండీ

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ : సూర్యనారాయణ గారు..

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (ధర్మవరం)ః ధన్యవాదాలు అధ్యక్షా. దేశంలో వ్యవసాయం తరువాత అత్యధిక జనాభా ఉన్న రంగం చేనేత రంగం. చేనేతలకు సాధ్యమైనంత వరకు ప్రత్యేక బ్యాంకు కావాలని గత ఎన్నికల సమయంలో కూడా కోరడం జరిగింది. ఇప్పుడు కూడా కోరుతున్నాం. ఎందుకంటే వారికి రుణాలు ఇవ్వాలంటే జాతీయ బ్యాంకులు చాలా ఇబ్బందికర పరిస్థితులు పెట్టే పరిస్థితి ఉంది. ఎందుకంటే వారికి షూరిటీ పెట్టే పరిస్థితి లేదు. ప్రతీ ఒక్క చేనేత కార్మికునకు ఒక లక్ష రూపాయలు రుణం ఇచ్చినట్లైతే ఆ రుణంతో వారు జీవనోపాధి చేసుకునే పరిస్థితి ఉంది. దేశంలోనే ధర్మవరం అంటే పట్టు చీరలకు ప్రసిద్ధి గాంచింది. అటువంటి పరిస్థితుల్లో ఈరోజు ధర్మవరంలోని చేనేత కార్మికులు చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నారు. ఎందుకంటే మా అనంతపురం జిల్లాలో కూడా అరవై వేల కుటుంబాలు చేనేత వృత్తిపైనే ఆధారపడి ఉన్నాయి. కాబట్టి వారి కోసం ప్రత్యేక బ్యాంక్ ఏర్పాటు చేయాల్సిందిగా రిక్వస్ట్ చేస్తున్నాము. అదే విధంగా రాష్ట్రంలో వ్యవసాయం తరువాత ఇంత ఎక్కువ మంది ఆధారపడి ఉన్నది చేనేతలే కాబట్టి తప్పకుండా వారికి బ్యాంక్ ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాం. అదే విధంగా గత 2004, 2009 ఎన్నికల ముందు వైఎస్ రాజశేఖర రెడ్డి గారు చేనేతలకు రుణ మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. చెప్పడం వరకే చేశారు కానీ ఎక్కడా ఒక్క రూపాయి కూడా రాజశేఖర రెడ్డి గారు కాని, కాంగ్రెస్ ప్రభుత్వం కాని రుణమాఫీ చేసిన దాఖలాలు లేవు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వస్తే చేనేతలకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు చెప్పారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.111కోట్లు చేనేతలకు రుణ మాఫీ చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కింది. అదే విధంగా సిల్క్‌యార్డ్ సబ్సిడీ కూడా ఇంతకు ముందు కేవలం రూ.600/– మాత్రమే ప్రతి కుటుంబానికి ఇచ్చే పరిస్థితి ఉండేది. ఈ రోజు రూ.1000/– లు మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఇస్తున్నారంటే అదీ వారి మీద ప్రేమతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఇస్తున్నారు. అదే విధంగా గత నెల కిందట చేనేత దినోత్సవం రోజు, చేనేతలందరకూ కూడా రెండు నెలలు వర్షా కాలంలో పనులు జరుగలేదు. వారందరకీ కూడా నెలకు నాలుగు వేల రూపాయలు చొప్పున రూ.8000/–ఇస్తామని చెప్పారు. అందుకు కూడా ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. అదేవిధంగా నూరు యూనిట్స్ వరకు, ప్రతీ చేనేత కార్మికునికి ఉచితంగా విద్యుత్ ఇస్తామని చెప్పారు అందుకు కూడా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ఎన్‌టీఆర్ గృహాలతోపాటుగా 1.20లక్షల వరకు వర్క్‌షెడ్స్ కూడా ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేశారు అందుకు కూడా ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మంత్రి గారిని కోరేదేమంటే ముడిపట్టు కొనుగోలుపై ఇచ్చే రాయితీల్లో భాగంగా మా నియోజకవర్గంనకు, మా జిల్లాలో దాదాపు 10 నుండి 12వేల మందికి ఇంకా రాయితీలు

కల్పించ లేదు. అందుకు కొత్తగా కార్డులు ఏవైనా ఇస్తారా, ఇచ్చే అవకాశం ఉందా తెలియజేయాల్సిందిగా మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను. ఆదరణ పనిముట్లు కింద మా జిల్లాలో 20వేల మంది చేనేతలు అప్లై చేసుకున్నారు. అందులో ముఖ్యంగా మా నియోజకవర్గంలో దాదాపు ఎనిమిది వేల మంది ఆదరణ పనిముట్ల కొరకు అప్లై చేసుకున్నారు. వారందరకూ కూడా ఆదరణ పనిముట్లు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో చేనేతలు ఎన్నో సంవత్సరాలుగా చేనేత వృత్తిలో ఉన్నారు. కులాలకు అతీతంగా ఈరోజు ప్రతీ కులం నుండి చేనేత కార్మికులు ధర్మవరంలో చేనేత పనిచేస్తున్నారు. కాబట్టి వారికి తప్పకుండా ప్రత్యేక బ్యాంక్ ఏర్పాటు చేసి విరివిగా రుణాలు ఇచ్చి చేనేతలను ఆదుకోవాలని గౌరవ మంత్రి వర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : జయనాగేశ్వర రెడ్డి గారు..

శ్రీ బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు): అధ్యక్షా, గౌరవ సభ్యులు సూర్య నారాయణ గారు చెప్పిన విధంగా వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగం అతి పెద్ద రంగం. దురదృష్టవశాత్తు గత పాలకులు చేసిన పాపాన్ని చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వచ్చిన తరువాత కనీసం కొద్దిగా అయినా ఉపసమనం కలుగాలని చేనేతకారులకు రుణమాఫీ చేయడం చాలా ఆనందదాయకం. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు చేనేత మగ్గాల మీద వారికి గల నైపుణ్యంతో, బ్రతికే వారికి కనీసం రుణం అందించేందుకు బ్యాంకు లింకేజి ద్వారా వచ్చే ముద్రా రుణాలు తప్ప మరేదీ వారికి అందే పరిస్థితి లేదు. పైగా ఇంకొక విషయం అధ్యక్షా. బ్యాంకు దగ్గరకు పోయినప్పుడు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. వాళ్లకు అనేక రూల్స్ పెట్టి చాలా ఇష్టం వచ్చినట్లుగా వాళ్లను ఇబ్బందులు పెట్టే పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం తరఫునుండి మేము కోరేదేమంటే ఏదైనా రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నామా అదేది.

రెండవది "ఆదరణ" పథకం ద్వారా చాలా వరకు మంచి జరిగే అవకాశం ఉంది. ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే బీసీలు, చేనేతల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపిస్తుంది అనడానికి ఇదొక ఉదాహరణ. మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చేనేతల ఆర్థిక పరిపుష్టి కోసం చేనేతల కోసం మూడు క్లస్టర్లు ఏర్పాటు చేస్తే ఈ రోజు Society for Weavers of Andhra Pradesh (SWAP) ద్వారా వెళ్లిన ఈ క్లస్టర్స్‌కు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్రంలో నిలుపుదల చేయడం జరిగింది. నిలుపుదల చేయడమే కాకుండా వారు కొత్తగా ఏమి చెబుతున్నారంటే ఏవైతే సమీపంలో ఉండే సొసైటీస్ ద్వారా, మంచి టర్నోవర్ ఉండే సొసైటీ ద్వారా అయితేనే వీళ్లకు క్లస్టర్స్ ఇవ్వాలని చెబుతున్నారు. ఇప్పటికే మూడు సంవత్సరాలు అయింది దాని మీద ఇంత వరకు ఉలుకూ లేదు పలుకూ లేదు. తమద్వారా

ప్రభుత్వాన్ని కోరేదేమంటే మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చేనేతలు అత్యధికంగా ఉన్నారు. దీనికి సంబంధించి మూడు క్లస్టర్స్ వస్తే తద్వారా కొన్ని వేల కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టి కలిగే అవకాశం ఉంటుంది. దీని ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే కేంద్రానికి సంబంధించి కొత్తగా రూల్ పెట్టి నందున ఆర్థికంగా బ్యాంకు ద్వారా వారికి ఇబ్బంది ఉంది, రెండవది రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రానికి పంపించబడిన ప్రతిపాదిత క్లస్టర్ల ద్వారా ఆ పని ముందుకు సాగడం లేదు. తమ ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే ప్రభుత్వం తమ ప్రయత్నంగా తీసుకుని కేంద్రం నిలుపుదల చేయబడిన ఆ మూడు క్లస్టర్లను వెంటనే శాంక్షన్స్ ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిష్టర్ గారు..

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, ప్రత్యేకంగా చేనేతలకు బ్యాంకు ఏర్పాటు చేయాలని గౌరవ సభ్యులు సూర్యనారాయణ గారు కోరారు. ఇప్పటి వరకు చేనేతలకు ప్రత్యేక బ్యాంకు లేదు. కేంద్ర సహకార బ్యాంకు నుండి ఆ సంఘాలకు రుణాలు ఇవ్వడం జరుగుతోంది. ఎవరైతే సహకార బ్యాంకుల నుండి రుణాలు పొందుతారో వారికి వడ్డీ రాయితీ కింద 9.05 శాతం, ఆప్కోకు 7.05 శాతం వడ్డీ కింద మనం సబ్సిడీ కూడా ఇస్తున్నాం. అదే విధంగా ముద్రా రుణాలపై కూడా ప్రత్యేకమైన దృష్టి పెట్టాం. నాకు తెలిసి ఎక్కువుగా చేనేత కార్మికులకే ప్రత్యేకంగా జిల్లా కలెక్టరు అధ్యక్షతన ఒక కమిటీ వేసి మా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్స్ బ్యాంకర్స్ వద్దకు వెళ్లి అత్యధిక మందికి ముద్రా రుణాలు ఇప్పించడం జరిగింది. దీనితోపాటుగా ఇంకా చేనేత కార్మికులకు చాలా చెయ్యవలసిన అవసరం ఉందని భావించాము. నాకు తెలిసి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడూ ఏ ప్రభుత్వం.... చేనేతకారులు కూడా ఊహించ లేదు. వ్యవసాయం తరువాత అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం చేనేత రంగం. చాలావరకు గ్రామాల్లో వృత్తి లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. వీరిని మళ్లీ పూర్వ స్థితికి తీసుకురావాలి, మళ్లీ వృత్తిని వారు చేసుకునే విధంగా మనం అవకాశం కల్పించాలని చెప్పి గత సంవత్సరం నుండి అనేక విధాలుగా ప్రయత్నం చేస్తున్నాం. అందులో భాగంగా జిల్లాల వారీగా రాష్ట్ర స్థాయిలో ఎవరైతే చేనేతకారులు, పెద్దలు ఉన్నారో వారందరకీ పలు దఫాలు సమావేశాలు కూడా పెట్టి ప్రభుత్వం ఏమి చేస్తే మీ వృత్తి బాగుంటుంది, మీ కుటుంబాలన్నీ వారి కాళ్లపై వాళ్ల మళ్లీ నిలబడి జీవనం సాగిస్తారని చెప్పి చాలా మంది సలహాలను తీసుకున్నాం. చేనేత కార్మిక మంత్రిగా నేను కూడా ఊహించ లేదు. ఎందుకంటే రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఏ విధంగా ఉందో తెలుసు. ఈ సమయంలో మనం చేయగలమా అని ఆలోచించాము. కానీ మన ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో గత నెల ఏడవ

తారీఖున జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎవరూ ఊహించని విధంగా చరిత్రలో ఎప్పుడూ ఎవరూ చేయని విధంగా ఒక బ్రహ్మాండమైన ప్యాకేజీని చేనేత కారులకు అందించారు.

9.10 AM

రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికుల తరఫున నేను ఒక ప్రజా ప్రతినిధిగా ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

(ఈ సమయంలో సభ్యులు బల్లలు చరిచారు)

అటువంటి బ్రహ్మాండమైన స్కీమ్‌ను గౌరవ ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేశారు. అందులో మత్స్యకారులు రెండు నెలలు చేపల వేట నిషేధ సమయంలో వారికి ఒక్కొక్క నెలకు రూ.4,000లు ఇస్తున్నాము. చాలామంది శాసనసభ్యులు గత శాసనసభ సమావేశాల్లో కూడా చెప్పారు. మన చేనేత కార్మికులు భూమిలో కూర్చొని మగ్గం మీద కూర్చొని నేయాలి. వర్షాకాలం వచ్చేటప్పుడు ఆ గోతుల్లోకి నీరు వచ్చేయడం వలన ఆ రెండు నెలలు వారికి వృత్తి కూడా పోతుందని చెప్పి చాలా సందర్భాల్లో చెబితే దానిని మేము అడాప్ట్ చేసుకొని ఈ రాష్ట్రంలో సుమారుగా రూ.36.31కోట్లు ఖర్చు పెట్టి ఎవరికైతే మగ్గం ఉందో, రాష్ట్రంలో మగ్గం ఉన్న ప్రతీ చేనేత కార్మికునికి సెప్టెంబరు, అక్టోబరు ఈ రెండు నెలల్లో నెలకు రూ.4,000లు చొప్పున వారి అకౌంట్‌లో వేయాలని చెప్పి మనం నిర్ణయం తీసుకున్నాం. దానిని కూడా ఈరోజు అమలుచేస్తామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈ ఎన్.టి.ఆర్. వైద్య సేవ వచ్చిన తర్వాత పెద్ద పెద్ద జబ్బులు వచ్చేటప్పుడే వారికి ఉపయోగపడుతుంది తప్ప, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చేటప్పుడు ఆ దగ్గరున్న హాస్పిటల్‌కి వెళ్లేసరికి స్వంతంగా డబ్బులు ఖర్చుపెట్టుకొని వెళ్లే పరిస్థితి ఉండేది. ఆరోజు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉండేటప్పుడు "ఆరోగ్య బీమా" ఉండేది. అయితే దురదృష్టవశాత్తు గత ప్రభుత్వం ఆరోగ్య బీమాను ఎత్తేసింది. మళ్లీ మేము ఆలోచన చేసి ఆరోగ్య బీమాను పునరుద్ధరించడానికి కూడా మొన్న ప్యాకేజీలో డెసిషన్ తీసుకున్నాం. దీనికి కూడా రూ.9 కోట్లు ఖర్చు అవుతుంది. దీనివలన గ్రామాల్లో ఉన్న చేనేత కార్మికులు అందుబాటులో ఉన్న హాస్పిటల్‌కు వెళ్లి వైద్యం చేసుకోడానికి అవకాశం ఉంటుంది. ఇది కూడా మంచి నిర్ణయం అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా చేనేతకార్మికులు, ఎవరికైతే మగ్గం ఉందో, మగ్గం ఉన్న చేనేత కార్మికునికి ప్రతీ ఒక్కరికి కూడా 100 యూనిట్ల వరకూ మనం ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. దానికి సుమారుగా

రూ.28 కోట్లు ఖర్చు అవుతుంది. ఇది కూడా చేనేత దినోత్సవం నాడు మన ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేయడం జరిగింది. అది కూడా ముందుకు తీసుకువెళ్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, దీనితోపాటుగా నూలు సబ్సిడీ. ఇప్పుడే గౌరవ శాసన సభ్యులు చెప్పారు. నూలు సబ్సిడీ 20శాతం ఉండేది, దీనిని పెంచమని చెప్పి చాలామంది అడిగితే దీనిని 20 నుంచి 30 శాతానికి పెంచాం. ఇది కూడా చాలా వరకు ఉపయోగపడుతుంది.

అధ్యక్షా, దీనితోపాటుగా GST. ఎంత దౌర్భాగ్యం అంటే, ఇక్కడే చాలా సందర్భాల్లో మాట్లాడుతూ ఉంటారు. ఈరోజు చేనేత రంగంపైన కూడా GST వేశారంటే ఏ రకంగా ఆలోచిస్తున్నారో ఒకసారి అర్థం చేసుకోవాలి. ఈ GST ని తీసేయాలని చెప్పి గౌరవ ఆర్థిక శాఖామంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రిగారికి, కేంద్ర ఆర్థిక శాఖా మంత్రిగారికి చెప్పినా సరే, ఈ చేనేత కార్మికులు ఇప్పటికే బాధల్లో ఉంటే మళ్లీ GST వేసి ఇంకా ఇబ్బందులకు గురిచేశారు. దీనివల్ల చాలా ఇబ్బందిపడుతున్నారని చెప్పి ఈరోజు ఈ GST బారం నుంచి తగ్గించడానికి స్పెషల్ రిబేట్ 20శాతం ఉండేది, దానిని మనం 10 శాతం పెంచి 30 శాతం స్పెషల్ రిబేట్ కూడా ఇస్తున్నామని చెప్పి ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం, చేనేత కార్మికులకు రుణాలు మాఫీ చేస్తామని గత రెండు సార్లు రెండు మానిఫెస్టోల్లో పెట్టారు. కానీ, రెండుసార్లు కూడా మోసం చేశారు, ఓట్లు తీసుకున్నారు తప్ప, చేనేత కార్మికులకు రుణాలు మాఫీ చేయలేదు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత కార్మికులు ఇండివిడ్యువల్‌గా ఎవరైతే లోన్లు తీసుకున్నారో వాళ్లందరికీ రుణం మాఫీ చేస్తామని హామీ ఇచ్చాము. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.100 కోట్లు ఖర్చు పెట్టి చివరి వ్యక్తి వరకు, ఈరోజుకి కూడా ఇంకా ఎవరైనా ఉంటే తీసుకొని చివరి వ్యక్తి వరకూ రుణ మాఫీ చేసే ఒక బ్రహ్మాండమైన కార్యక్రమం ఈ ప్రభుత్వ హయాంలో చేశాం. అయితే ఇండివిడ్యువల్‌గా చేశాము. కానీ ఈ మధ్య కాలంలో చాలామంది వచ్చి సొసైటీల్లో కూడా కొంతమంది రుణాలు తీసుకున్నారు. ఇండివిడ్యువల్ రుణాలు మాఫీ చేశారు గానీ సొసైటీలు తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేస్తే సొసైటీ కొంతవరకు స్ట్రెంథెన్ అవుతుంది, దానివల్ల కూడా బాగుంటుందని చెప్పి చాలామంది మా దగ్గరకు వస్తే, నేను ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎవరైతే సొసైటీ వాళ్లు ఉన్నారో వాళ్లందరికీ గౌరవ ముఖ్యమంత్రిగారి తరఫున హామీ ఇస్తున్నాను. రూ.75.48 కోట్లు ఖర్చు అవుతుంది. సొసైటీలు తీసుకున్న బకాయిలు కూడా రద్దు చేయడానికి

ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. దీనిని కూడా గమనించాలని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ఈ సమయంలో సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, దీనితోపాటుగా చాలా నిర్ణయాలు. ఈరోజు మనం గృహ నిర్మాణానికి రూ.1.50 లక్షలు ఇస్తున్నాం. అయితే ఇల్లు ఒక దగ్గర, వర్క్‌షెడ్ ఒక దగ్గర అయితే ఉపయోగం లేదు, ప్రతీ ఒక్కరూ ఇంట్లోనే మగ్గాలు పెట్టి నేస్తూ ఉంటారనే ఉద్దేశంతో ఈరోజు వారికి అదనంగా ఒక లక్ష రూపాయలు ఇస్తున్నాము. రూ.1.50 లక్షలు మనం గృహ నిర్మాణంలో ఇస్తున్నాము, హౌస్ కమ్ వర్క్‌షెడ్ కింద అదనంగా ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాం. MLAలు కూడా ఇవన్నీ గమనించి ప్రతిపాదనలు ఇస్తే దానిని కూడా అమలుచేస్తామని చెప్పి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చేనేత రంగానికి అతి ముఖ్యమైనది ఆప్కో. ఆప్కో ఏదైతే సొసైటీల ద్వారా బట్టలు కొంటుందో, సకాలంలో డబ్బులు ఇస్తే తప్ప వారి యొక్క సొసైటీలు బాగుపడే పరిస్థితి లేదు. ఆప్కోకు గత కొన్ని సంవత్సరాల నుంచి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్స్ నుంచి గాని, అదేవిధంగా గవర్నమెంట్ నుంచి గానీ చాలా బకాయిలు ఉండేవి. ఫస్ట్ టైం ఒక్క పైసా కూడా బకాయి లేకుండా వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్స్ నుంచి రావలసిన రూ.237 కోట్లు గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో ఆప్కోకు బకాయిలు అన్నీ కూడా మాఫీ చేశాం. అదేవిధంగా ప్రభుత్వం నుంచి రావల్సిన రూ.50 కోట్ల బకాయిలు కూడా మాఫీ చేశాం. దీనివల్ల ఆప్కో స్ట్రెంథన్ అవుతుంది. ఇంకా వాళ్లు వ్యాపారాలు చేసుకోడానికి బాగుంటుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం కూడా చేశామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈ కార్యక్రమాలన్నిటికీ ఇవాళో, రేపో జీఓలన్నీ ఇస్తున్నాము. గౌరవ శాసనసభ్యులందరూ దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. నాకు తెలిసి మీరు కూడా చాలా రోజుల నుంచి రాజకీయాల్లో ఉన్నారు. మనం ఎక్కడికక్కడ సమావేశాల్లో మాట్లాడటం తప్ప చేనేత కార్మికులకు ఇంతవరకూ ఇంత ఎక్కువ సహాయం అందించిన సందర్భాలు మనమెప్పుడూ చూడలేదు. ఫస్ట్ టైం ముఖ్యమంత్రిగారు అన్ని వర్గాలూ బాగుండాలి, అందరూ కూడా ప్రభుత్వం నుంచి సహాయం పొందాలనే ఉద్దేశంతో ఒక మంచి ప్యాకేజీని రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేసి, జీఓలు కూడా రిలీజ్ అవుతున్నాయి. ఇవాళ, రేపట్లో అన్ని జీఓలు రిలీజ్ అయిన తర్వాత MLA లు కూడా వీటిని ఉపయోగించుకొని చేనేత కార్మికులందరికీ ఈ పథకాలు అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా క్లస్టర్స్. మొదటి సంవత్సరం 20 క్లస్టర్స్ ఇచ్చారు. తర్వాత చాలా క్లస్టర్స్ కావాలని కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. రెండు, మూడు సార్లు దిల్లీ వెళ్లాం. ఎంత బాధ అంటే ఈరోజు అహ్మదాబాదులో ఒక ఎగ్జిబిషన్ పెడతామంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఎగ్జిబిషన్ కొరకు రూ.8 కోట్లు మనం ఇచ్చాము, మనమే ఖర్చు పెట్టాము. ఎందుకంటే ఒక ఎగ్జిబిషన్ పెడితే కనీసం కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ సహాయం అందుతుందని చెప్పి, డబ్బులు లేని సమయంలో కూడా రూ.8 కోట్లు మనం ఆ మినిష్టరు Smriti Irani గారు అడిగితే ఒక ఎగ్జిబిషన్ కూడా పెట్టాము. ఆ కనికరం కూడా లేదు. మనకు చాలా క్లస్టర్స్ పెండింగ్ ఉన్నాయి. చాలా సందర్భాల్లో చెప్పాము. చెప్పినా ఇవ్వటం లేదు. ఏదేమైనా సరే మళ్లీ కేంద్రప్రభుత్వం దగ్గరకు వెళ్లి మంత్రిగారిని కలిసి మళ్లీ ఒత్తిడి చేసి ఎమ్మిగనూరు, ధర్మవరం, అదేవిధంగా ఈ ప్రాంతంలో మంగళగిరి చాలా క్లస్టర్స్ ఉన్నాయి. ఇవన్నీ సాధించడానికి కూడా ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఇది ఒక బెస్ట్ ప్యాకేజీ. నాకు తెలిసి, ఊహించని విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేశారు. దీనిని చక్కగా సద్వినియోగం చేసుకోవాలి. తద్వారా రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులందరూ కూడా దీనిని ఉపయోగించుకోవాలని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తూ మరొక్కసారి రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులందరి తరఫునా ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి, హృదయపూర్వకంగా అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్: జోగేశ్వరరావు గారూ.

శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు (మండపేట): ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ మంత్రివర్యులు చాలా చక్కగా చేనేత వారికి చేస్తున్న సదుపాయాలన్నీ కూడా మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి ఆధ్వర్యంలో జరుగబోతున్న విషయాలన్నీ కూడా చెప్పడం జరిగింది. మా నియోజకవర్గంలో సుమారు 9,000 కుటుంబాలు ఉన్నాయి. అత్యంత పేదవారుగా చేనేతవారు నివశించడం జరుగుతోంది. ఇవాళ వాళ్ల యొక్క బాకీలు రద్దు చేయడమే కాకుండా వారికి కావలసిన సదుపాయలన్నీ కూడా, చేనేత దినోత్సవం నాడు జరిపినవాటన్నింటికీ ఇవాళో, రేపో జీఓలు ఇస్తామని చెప్పినందుకు మంత్రిగారికి ధన్యవాదాలను తెలియజేసుకుంటూ, మరి మాకు ఇక్కడ క్లస్టర్ బిల్డింగ్స్ రాయవరం అంటే మండల హెడ్ క్వార్టర్స్. సుమారు 3 సంవత్సరాల నుంచి.. అంటే స్టార్ట్ చేశారు, మధ్యలో ఆగిపోయింది. ఆ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, అదేవిధంగా ఈరోజున మన మంత్రివర్యులు చెప్పిన ఆదేశాల మేరకు ఈ హేండ్ మగ్గాల వారికి కూడా సదుపాయాలు కల్పించాలని సవినయంగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

9.20 AM

మిస్టర్ స్పీకర్ ఃసూర్యారావు గారూ.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ఃధన్యవాదాలు అధ్యక్షా, చేనేత కార్మికులు అనేసరికి తెలుగుదేశం పార్టీకి ఇదొక సింబాలిక్ అధ్యక్షా.. ఒక కమ్యూనిటీ ఇది. తెలుగుదేశం పార్టీ అవిర్భవించినప్పటి నుంచి అనేక సామాజిక నేపథ్యాలు కలిగిన మానవ వ్యవస్థలో ఈ చేనేత కార్మిక వ్యవస్థకు ప్రత్యేకమైన స్థానం తెలుగుదేశం పార్టీలో ఉంది. ఆనాడు గౌరవనీయులు డా.ఎన్టీ రామారావు గారు వీరికి చేయూతనివ్వాలి, ఆదుకోవాలి, దైనందిన ఆర్థిక ఇబ్బందుల నుంచి కాపాడాలనే ఒకే ఒక ఉద్దేశంతో ఆనాడు **'చీర–దోవతి'** అనే పథకాన్ని పెట్టారు. ప్రత్యేకమైన మన essential commodities ని ఏవిధంగా అయితే మనం Fair price shops నుంచి ఇస్తామో ఆ మాదిరిగా ఇచ్చిన నేపథ్యం ఉంది. దరిమిళా ఈరోజు మంత్రి గారు చెప్పినట్లుగా అనేక రాయితీలు.. ఎన్ని ఇచ్చినప్పటికి కూడా ఎక్కడో వారి జీవన విధానంలో ఏరకమైన ఆర్థిక పురోభివృద్ధి కనపడని నేపథ్యాన్ని ఆ గ్రామాల్లో, ఆ సామాజిక వర్గాలు ఉండేచోట వెళ్లేటప్పుడు కనిపిస్తోంది. ఒక ప్రత్యేకమైన ఒక సెల్ వీరి కోసం ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. వారిలో బేసికల్‌గా ఒక రకమైన ఆ తేజస్సు కనపడడం లేదు, వీరిని కష్టాల నుంచి పూర్తిగా తొలగించడానికి ఇంకా ఏమైనా చేయాలా అనే ఆలోచన ప్రభుత్వం చేయాలి. ఎందుకంటే మంత్రి గారు సమాధానం ఇచ్చిన వివరాలకు మేము అడగాల్సిన అవసరం ఏమీ లేదు. సవివరంగా అన్ని విషయాలు చెప్పారు. ఆ కోణంలో కూడా ఈ చేనేత కార్మికుల వర్గాల గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

వీరికిచ్చిన financial support ఏవైతే ఉంటున్నాయో వాటిని జిల్లా స్థాయిలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ నుంచి ఇస్తున్నాం. ఆ బ్యాంకులో ఈ చేనేత వర్గాల నుంచి ఒక రెప్రజెంటేటివ్, డైరెక్టర్‌గా ఉంటారు. ఈ ప్రశ్నకు ఉన్న మౌలికమైన ఆలోచన ఏమంటే వీరికి ప్రత్యేకమైన బ్యాంకింగ్ వ్యవస్థను తప్పకుండా ఏర్పాటు చేయాలి, దీనిని మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి. ఎందుకంటే ఈవాళ వేల కోట్ల రూపాయలు, బహుశా లక్షల కోట్ల రూపాయలు ఈ వ్యవస్థ ద్వారా ఈవాళ ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక వనరులు సమకూరుతున్నాయి, వీరి వ్యాపార లావాదేవీలు కూడా వేలకువేలు చేసుకొని పురోభివృద్ధి చెందే అవకాశాలుంటాయి. కనుక బ్యాంకింగ్ వ్యవస్థ చాలా అవసరం. మనం బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్, అనేక రంగాల్లో అనేక ఫైనాన్స్ కార్పోరేషన్లు పెట్టాం. చేనేత రంగంలో కూడా ప్రత్యేకంగా వాళ్లకు వాళ్లు పురోభివృద్ధి చెందడానికి, ఆ వ్యవస్థలోనున్న మంచి చెడులను తెలుసుకొని ఆర్థికపరమైన అభివృద్ధిలో వెళ్లడానికి కావలసిన వ్యవస్థ ఏదైతే బ్యాంకింగ్ వ్యవస్థ ఉందో అది వారికి కూడా పెడితే చాలా మంచిది అన్న విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్లు ఇస్తున్నాం. చేనేత అనే సరికి ఈ రెండు చేతులు, మనస్సు కేంద్రీకృతమై కష్టపడి పనిచేసే ఈ సామాజికవర్గం.. అందుకేనేమో నేను అనుకుంటుంటాను చేనేత కార్మికులు అని. రెండు చేతులు, మనస్సు చాలా బాధ్యతగా, వాళ్లను చూస్తున్నప్పుడు ఒక్కొక్కసారి..

MR.SPEAKER: Come to the point please.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు : ప్రతి నియోజకర్గంలో వందమందో, రెండువందల మందో, వెయ్యే, రెండు వేలమందో ఉన్నారు ఈ చేనేత కార్మిక వర్గాలు. దయచేసి మీరు ప్రత్యేకంగా ఈ కొద్ది నిమిషాలు మీద్వారా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకొరావడంలో మీరు నాకిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు అధ్యక్షా. మంత్రి గారు కూడా స్పష్టంగా ఈ చేనేత వర్గాలకు, వారి ఆర్థిక పురోభివృద్ధికి, ఆర్థిక లావాదేవీలు చేసుకోడానికి ప్రత్యేకమైన బ్యాంకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసే విషయంలో నిర్దిష్టంగా సమాధానం చెప్పాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మాధవ నాయుడు గారూ.

శ్రీ బండారు మాధవ నాయుడు (నరసాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, మొన్న కురిసిన భారీ వర్షాల వల్ల మా పశ్చిమ గోదావరి జిల్లా డెల్టాలో అనేకమంది రైతులు తీవ్రంగా నష్టపోవడం, అనేక ప్రాంతాలు ముంపుకు గురికావడం జరిగింది. ముంపుకు గురైన ప్రాంతాలకు మన ప్రభుత్వం ద్వారా తక్షణ సహాయం క్రింద బియ్యం అందించడం జరిగింది. చేనేత కార్మికులు ఎవరైతే ఉన్నారో, వారు పనిచేస్తున్నచోటు గోతులు ఉంటాయో అవన్నీ కూడా తడిచిపోవడం, వారి మగ్గాలన్నీ కూడా పాడైపోవడం, వృత్తిపరంగా వారు ఏమీ చేసుకోలేని పరిస్థితి, ఉపాధి కోల్పోయిన పరిస్థితులు మొన్న వర్షాల్లో జరిగాయి. ముంపు ప్రాంతాలకు గురైన వారికి బియ్యం ఇస్తున్నారో జిల్లాల్లో ఉన్న A.D. హ్యాండ్లూమ్స్ ద్వారా వారిని గుర్తించి సహాయం చేయాలని సర్వే చేసినప్పటికీ సకాలంలో జిల్లా కలెక్టర్ గారికి ఆ నివేదిక అందజేయకపోవడం వల్ల, సహాయం చేసే పని క్లోజ్ అయ్యిందని జిల్లా కలెక్టర్ గారు అనడం వల్ల మా నరసాపురం నియోజకవర్గంలో చేనేత కార్మికులకు ఏరకమైన సహాయం కానీ, సహకారం కానీ అందలేదు. దయచేసి గౌరవమంత్రివర్యులను మీద్వారా కోరేదేమంటే, సర్వే ద్వారా నష్టపోయిన చేనేత కార్మికులను గుర్తించారో వారికి జిల్లా కలెక్టర్ ద్వారా సహాయసహకారాలు

అందించాలని కోరుతున్నాను. వారికి పెట్టుబడుల కోసం బ్యాంకుల ద్వారా ముద్రాలోన్స్ ఇప్పించాలని మీద్వారా మంత్రివర్యులను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ : చేనేత కార్మికులకు ప్రభుత్వ సబ్సిడీ లోన్స్ ఇవ్వడం లేదు అధ్యక్షా. ఈ ముద్రాలోన్ విరివిగా ఇస్తామని చెబుతున్నారు. నా నియోజకవర్గంలో దాదాపు 12,000 ముద్రాలోన్ అప్లై చేస్తే కేవలం 600 నుంచి 800 మాత్రమే ఇవ్వడం జరిగింది. దయచేసి ప్రభుత్వం తరఫున బ్యాంకర్స్‌పై యాక్షన్ తీసుకొని సాధ్యమైన తొందరగా వారికి లోన్స్ ఇప్పించాలని కోరుతున్నాను.

అదేవిధంగా చేనేతలకు ప్రత్యేకంగా కార్పోరేషన్ కూడా ఒకటి కావాలని అభ్యర్థించాం, దానికి ముఖ్యమంత్రి గారు కూడా సమ్మతించారని మంత్రిగారు చెప్పారు. తప్పకుండా దానిపై యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే సొసైటీ లోన్స్ కుడా మాఫీ చేస్తామని గౌరవ మంత్రి గారు చెప్పారు. ప్రత్యేకంగా మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మా ధర్మవరం నియోజకవర్గం నుంచి దాదాపు 30 క్లస్టర్లకు అప్లై చేశాం. ఇప్పటివరకు కేవలం రెండు క్లస్టర్లు మాత్రమే మంజూరయ్యాయి. మిగిలినవి కూడా సాధ్యమైనంత త్వరగా కేంద్రప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, చాలామంది మిస్ అయ్యారని కొంతమంది సభ్యులు చెప్పారు. కార్వీ అనే సంస్థకు ఇచ్చాం, సమగ్రంగా మరలా సర్వే చేయిస్తున్నాం. ఎవరైతే మిస్ అయ్యారో వారందరి పేర్లు తీసుకొని వారికి కూడా కార్డులు ఇచ్చి పథకాలన్నీ అందించడానికి చర్యలు తీసుకుంటాం.

అదేవిధంగా ఉపాధి కోల్పోయారని చెప్పారు, అలాంటి వారికి రూ.4,000లు, నెలకు రూ.2,000లు చొప్పున అకౌంట్స్ అన్నీ కలెక్ట్ చేస్తున్నాం, దానికి టైం అయిపోలేదు, ఇంకా అన్నీ వస్తున్నాయి. ఎక్కడైనా మిస్ అయినవి మీ దృష్టికి వస్తే మాకివ్వండి. తప్పనిసరిగా వాటిని కూడా

తీసుకొని రూ.4,000లు అంటే రెండు మాసాలది ఒకేసారి అకౌంట్‌లో డబ్బులు వేయడానికి చర్యలు తీసుకుంటాం.

అదేవిధంగా 25,000 కొత్తగా పెన్షన్లు మంజూరు చేశాం, యాభై సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ, ఒరిజినల్‌గా సొసైటీలో ఉన్న వారికి ఇవ్వమని మొదట అన్నారు, కానీ చాలామంది సొసైటీలో లేని వారు ఉన్నారు. అభాగ్యులు కాబట్టి ప్రతి ఒక్కరికీ 50 సంవత్సరాలు నిండితే పెన్షన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నాం.

అదేవిధంగా **'ఆదరణ'** కార్యక్రమం కూడా పెట్టాం. ఒక్క చేనేత కార్మికుల నుంచే సుమారుగా 51,000 దరఖాస్తులు వచ్చాయి. ఈ jacquard machine గానీ లేకపోతే వారికి అవసరమైన వాటికి దరఖాస్తులు వచ్చాయి. ఒరిజినల్‌గా 'ఆదరణ' పథకం రూ.750 కోట్లతో రెండు లక్షల మందికి అందించాలని మొట్టమొదట నిర్ణయం చేశాం. అయితే పథకం విధివిధానాలు తెలిసిన తరువాత దీనిని ఎక్కువమంది ఉపయోగించుకోవాలని సుమారు ఐదు లక్షల మంది ఆన్‌లైన్లో దరఖాస్తులు పెట్టుకున్నారు. అందుకే ముఖ్యమంత్రి గారు డబ్బులు ఎంతైనా ఫరవాలేదు, దరఖాస్తులు చేసుకున్న ప్రతిఒక్కరికీ ఇమ్మన్నారు. అందులో భాగంగా 51,000 మంది వీవర్స్‌కు సంబంధించిన వాళ్లు దరఖాస్తులు చేసుకున్నారు. వీరందరికీ 'ఆదరణ' పథకం అందిస్తాం.

కొంతమంది బ్యాంకు లోన్లు అడిగారు. చేనేత కార్మికులు బీసీ వర్గం క్రిందకు వస్తారు కనుక బీసీ కార్పొరేషన్ కూడా ఉంది. కార్పొరేషన్‌లో లోన్స్‌కు పెట్టుకుంటే ఇస్తాం. ఆ లోన్స్ కూడా.. ఇక్కడ చాలామంది ఎమ్మెల్యేలు ఉన్నారు, ఈ సందర్భంలో చెప్పాలి, ఎందుకంటే ఎక్కువ డిమాండ్ ఉంది, మనం చాలా తక్కువ ఇచ్చాం. 5,50,000 ఆన్‌లైన్లో దరఖాస్తులు పెట్టుకుంటే మనం 56,000 టార్గెట్ ఇచ్చాం. మండలాల వారీగా ఎమ్మెల్యేలకు చాలా ఒత్తిడి ఉంది, దానిని కొద్దిగా పెంచమని చెప్పి ఆర్థిక మంత్రి గారితో కూడా చెప్పాను, అది కూడా సర్క్యులేషన్‌లో ఉంది. ఇప్పుడు ఉన్న దాని కంటే రెండింతలు చేసి ఎక్కువమందికి ఇవ్వడానికి అన్ని విధాలా ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇదేవిధంగా కార్పొరేషన్ కూడా అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉంది. అయితే ఒక చేనేత కార్మికులే కాదు, కార్పొరేషన్ కావాలని చాలామంది అడుగుతున్నారు. ఏరకంగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందో ముఖ్యమంత్రిగారు చాలా సీరియస్‌గా ఆలోచిస్తున్నారు. త్వరలోనే దీనిపై ఒక నిర్ణయం

తీసుకుంటారు. అయితే దీనితోపాటు ఒక బోర్డు పెడితే బాగుంటుందని.. ఏదైతే Labour Welfare Board ఉండి, ఎవరైతే కార్మికులు ఉన్నారో వారందరికీ అన్ని విధాలా బోర్డు నుంచి సహాయం అందుతుంది. అటువంటి బోర్డు చేనేత రంగంలో పెడితే బాగుంటుందని కొంతమంది సలహాలు ఇస్తే, ఆ బోర్డును ఏర్పాటుచేయడానికి నిర్ణయం చేశాం, అది కూడా కేబినెట్‌కు వచ్చింది. అది కూడా అమలు జరిగితే బోర్డు ద్వారా కొంతవరకు ఉపయోగం పొందడానికి అవకాశం ఉంటుందని, దానిని కూడా పరిశీలన చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఏదేమైనా సరే చరిత్రలో నిలిచిపోయేవిధంగా, ఎవరూ ఊహించని విధంగా చేనేత కార్మికులకు ఇంత కష్టాల్లో కూడా ఎంతో సహాయం చేశాం, వీటిని సభ్యులందరూ బాగా ఉపయోగించుకొని, ఆ కార్మికులకు లబ్ధి అందే విధంగా చర్యలు తీసుకోమని మీద్వారా గౌరవ సభ్యులకు, రాష్ట్రంలోనున్న చేనేత కార్మికులందరికీ కూడా కోరుతున్నాను.

9.30AM

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.4028 మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.

ప్రశ్న నెం. 4028(31) **స్వామినాథన్ కమిటీ సిఫారసుల అమలు**

సర్వశ్రీ
పెద్దిరెడ్డి గారి రామచంద్రారెడ్డి,
వై. విశ్వేశ్వరరెడ్డి – ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలుచేయడానికి 2014, జూన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి;

ఆ) స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయబడలేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ ఏదైనా దాఖలు చేసిందా;

ఇ) అయితే, ఆ వివరాలు తెలపండి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు (శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి) గారి సమాధానం

అ) అవునండీ. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం వద్ద అటువంటి సమాచారం ఏదీ లేదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శాసనసభ ప్రశ్ననెం. 4028 లోని (ఎ) ఖండానికి సమాధానం

వ్యవసాయ రంగంలో స్వామినాధన్ కమిటీ సిఫారసులను అమలుచేయడానికి 2014, జూన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నచర్యలు.

- వ్యవసాయానికి సంబంధించి ఎం.ఎస్.స్వామినాధన్ కమీషన్ సిఫార్సులు క్రింది విధంగా ఉన్నాయి.

1. విస్తరణ వ్యవస్థను పటిష్టపరచడం మరియు మిషన్ మేనేజర్ గా పనిచేయడానికి ప్రతి గ్రామంలో ఒక ఆదర్శ రైతు.
2. భూ సార పటిష్టత-భూసార పటిష్టత కార్డులను జారీ చేయడం-సూక్ష్మ పోషకాల విశ్లేషణ కోసం మరిన్ని ప్రయోగశాలలు.
3. సూక్ష్మ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడమవుతుంది.
4. సన్నకారు రైతులకు వ్యవసాయ ఉపకరణాల సరఫరా భారీ వ్యవసాయ ఉపకరణాల కొరకు కస్టమ్ హైరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనగును.
5. తక్కువ వడ్డీ రేట్లకు పరపతిని సమకూర్చడం ద్వారా గ్రామీణ బ్యాంకింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, మైక్రో ఫైనాన్స్ ను ప్రోత్సహించడం.
6. వర్షపు నీటి నిల్వను చేపట్టడమవుతుంది.
7. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించనగును.
8. నీటి వినియోగంలో సమర్థవంతమైన పద్ధతులను ప్రవేశపెట్టడం.
9. సామాజిక నిర్వహణ విత్తన గ్రామం మరియు విత్తన సాంకేతిక విజ్ఞాన శిక్షణా కేంద్రాల అవసరమున్నది.
10. వ్యవసాయ ప్రణాళిక కోసం రిమోట్ సెన్సింగ్ మరియు జిఐఎస్ సాంకేతికను వినియోగించడం.
11. ఎం.ఎస్.పి ఉత్పత్తి ధర కంటే 50 శాతం ఎక్కువగా ఉండడం.
12. అన్ని పరిశోధనా కేంద్రాలలో సైంటిస్టుల పోస్టులను భర్తీ చేయడం.

ప్రతి సిఫారసుకు సంబంధించి తీసుకున్న చర్య క్రింది విధంగా ఉంది.

వరుస సంఖ్య	ముఖ్యమైన సిఫారసులు	తీసుకున్న చర్య
1	విస్తరణ వ్యవస్థను పటిష్టపరచడం & మిషన్ మేనేజర్ గా పనిచేయడానికి ప్రతి గ్రామంలో ఒక ఆదర్శ రైతు	• రైతు వర్గానికి పటిష్టమైన విస్తరణ చేరే విధంగా వీలు కల్పించడం మరియు ప్రతికూల కాలిక పరిస్థితులు ఉన్న సందర్భంలో సీజన్ లో రైతుల తక్షణ అవసరాలను పరిష్కరించడానికి 661 మండల వ్యవసాయ అధికారులు మరియు 1679 మంది ఎఇఓలు క్షేత్రంలో పనిచేస్తున్నారు. • ప్రతి 1000 హెక్టార్లకు ఒక ఎం.పి.ఇ.ఓ చొప్పున కాంట్రాక్టు ప్రాతిపదికపై ప్రభుత్వం 4354 మంది బహుళ ప్రయోజన విస్తరణ అదికారుల(ఎంపిఇఓ) ను కూడా నియమించింది. ఉత్తర కోస్తా జిల్లాలలో గిరిజన మండలాలల్లో ఉత్పాదకతను పెంచడానికి ప్రతి 500 హెక్టార్లకు ఒక్కో ఎంపిఇఓ చొప్పున 371 అదనపు ఎంపిఇఓలను నియమించాలని ప్రతిపాదించడమయింది. • విస్తరణ సంస్కరణల (ఎటిఎంఎ) క్రింద 170 ఎటిఎంఎ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్లు (బటిఎం) మరుయ 340 అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్లు (ఎంటిఎం) రైతు వర్గానికి అవసరమైన విస్తరణను కూడా అందిస్తున్నారు.
2	భూసార పటిష్టత-భూసార పటిష్టత కార్డులను జారీ చేయడం సూక్ష్మ పోషకాల విశ్లేషణ కోసం మరిన్ని ప్రయోగశాలలు.	• 2017-18 కాలానికిగాను, 34.52 లక్షల భూసార పటిష్టత కార్డులు లక్ష్యంగా ఉండగా ఇప్పటి వరకు 34.65 లక్షల పటిష్టత కార్డులను పంపిణీ చేయడమయింది. • 2018-19 లో 35.15 లక్షల భూసార పటిష్టత కార్డులను పంపిణీ చేయాలని ప్రణాళిక రూపొందించడమయింది.

		• జింకు, బోరాన్, సల్ఫర్, ఐరన్ వంటి సూక్ష్మ మరియు మాధ్యమిక పోషకాల లోపం పెద్ద ఎత్తున ఉంది. అవి రాష్ట్రమంతటా వివిధ పంటల దిగుబడిని ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీ దెబ్బతీస్తున్నాయి. • 2017-18 కాలానికి గాను సూక్ష్మ పోషకాల లోపం నిమిత్తం మొత్తం 1.00 లక్షల మెగా టన్నుల సూక్ష్మ పోషకాలను నూటికి నూరు శాతం సబ్సిడీపై 12.73 లక్షల హె. ప్రాంతాన్ని వర్తింపచేస్తూ సరఫరా చేయడమవుతున్నది. • 2018-19 ఖరీఫ్ కాలంలో 63,855 మె.టల సూక్ష్మ పోషకాలను పంపిణీ చేయాలని ప్రతిపాదించడమయింది. ఇప్పటి వరకు 59,384 మె.టన్నులను రైతులకు పంపిణీ చేయడమయింది. • రాష్ట్రంలోని 60 ప్రయోగశాలల్లో సూక్ష్మ పోషకాల విశ్లేషణలను చేపట్టడం జరిగింది.
3	మోనోక్రాప్ ప్రాంతంలో పంట వైవిధ్యీకరణ	• రైతులకు నవధాన్య కిట్లను సరఫరా చేయడం ద్వారా పాలిక్రాపింగ్ ను ప్రోత్సహించడమవుతున్నది. ఇప్పటి వరకు 4 రాయలసీమ మరియు ప్రకాశం జిల్లాలలో 80,000 హె.ల ప్రాంతాన్ని వర్తింపచేస్తూ రైతులకు 2 లక్షల కిట్లను సరఫరా చేయడమైనది. • 2017-18 సంవత్సరంలో బ్లాక్ కాటన్ సాయిల్స్ కు పరిమితం చేస్తూ పత్తి పంట కోసం ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రైతులకు 75 శాతం సబ్సిడీ పై ప్రత్యామ్నాయ ప్రోత్సాహక పంట విత్తనాలను ఇవ్వడమయింది.
4	సన్నకారు రైతులకు వ్యవసాయ ఉపకరణల సరఫరా మరియు భారీ పెద్ద వ్యవసాయ ఉపకరణాల కొరకు	• మిషన్ విధానం పై ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో క్షేత్ర యాంత్రీకరణను ప్రోత్సహించడమవుతున్నది. • 2016-17 కాలానికిగాను సన్నకారు రైతులకు

	కస్టమ్ హైరింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనగును.	రూ.250.48 కోట్ల విలువగల మొత్తం వ్యవసాయ ఉపకరణాలను 93,566 మంది రైతులకు సరఫరా చేయడమయింది. 2017-18 కాలానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద రూ.408.14 కోట్ల మొత్తంతో రైతులకు 1.06 లక్షల వ్యవసాయ ఉపకరణాలను సరఫరా చేయడమయింది. 2018-19 కాలానికి కాను 443.68 కోట్ల వ్యయంతో 44,178 వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేయాలని ప్రతిపాదించడమయింది. • 2017-18 కాలానికిగాను, 2డబ్ల్యుడి ట్రాక్టర్ కు రూ.1.50 లక్షలు 4 డబ్ల్యుడి ట్రాక్టర్ కు రూ.2.00 లక్షల సబ్సిడీతో 12,217 ట్రాక్టర్ల (రైతురథం) ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరఫరా చేసింది. యాంత్రీకరణ ఉపకరణాలతో పాటుగా 2డబ్ల్యుడి ట్రాక్టర్లకు రూ.2.00 లక్షలు మరియు 4 డబ్ల్యుడి ట్రాక్టర్లకు రూ.4.00 లక్షల సబ్సిడీ ఉంటుంది. • 2018-19 కాలానికి గాను 11,364 ట్రాక్టర్లను పంపిణీ చేయాలని ప్రతిపాదించడమయింది. • రాష్ట్రంలో 1002 సి.హెచ్.సిలను నెలకొల్పడమయినది. మరియు 2017-18 కాలానికిగాను 455 సి.హెచ్.సిలను నెలకొల్పడమయినది. 2018-19లో 1751 సి.హెచ్.సిలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది.
5	తక్కువ వడ్డీ రేట్లకు పరపతిని సమకూర్చడం ద్వారా గ్రామీణ బ్యాంకింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం. మైక్రో ఫైనాన్స్ ను ప్రోత్సహించడం.	• 2017-18 కాలానికి రూ.87,471 కోట్ల లక్ష్యానికి గాను, వ్యవసాయ పరపతికి సంబంధించి రూ.89,457 కోట్లను పంపిణీ చేయడం జరిగింది. • 2018-19 ఖరీఫ్ లో ఇప్పటి వరకు వ్యవసాయ పరపతి క్రింద రూ.59.032 కోట్ల లక్ష్యానికి గాను

		రూ.45,528 కోట్లను పంపిణీ చేయడం జరిగింది. • సంస్థాగత క్రెడిట్ కు అందుబాటులో ఉండేందుకు రైతుమిత్ర గ్రూపులు (ఆర్.ఎం.జి) మరియు ఉమ్మడి జవాబుదారీ గ్రూపులు (జె.ఎల్.జి)లను రైతులకు తోడ్పడేందుకు ప్రోత్సహించడమవుతున్నది. • 2017-18 కాలానికి రూ.1116.85 కోట్ల వ్యయంతో 34,008 ఆర్.ఎం.జిలు మరియు జె.ఎల్.జి లను కల్పించడం జరిగింది. 2017-18 కాలానికి 3.36 లక్షల రుణ అర్హత కార్డు (ఎల్.ఇ.సి) దారులకు పంట రుణాల క్రింద కౌలు రైతులకు రూ.1098.79 కోట్లను జారీ చేయడం జరిగింది. • పంట తనఖాపై మరియు అదనపు హామీ ప్రతిపాదన మరియు ఒత్తిడి చేయకుండా రూ.1.00 లక్ష వరకు ఫైనాన్స్ ను పొడింగించేందుకు 2016-17 సంవత్సరం నుండి కౌలు రైతులకు 'సాగు ధృవపత్రం' (సిఓసి) జారి కూడా వ్యవసాయ శాఖ ప్రారంభించింది. 2017-18 కాలానికి 1.54 లక్షల సిఓసి హోల్డర్లకు రూ.558.18 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయినది. • 22-11-2011 తేదీగల జి.ఓ.ఎం.ఎస్.నెం.270 ద్వారా 2011-12 రబీ కాలం నుండి సకాలంలో చెల్లించినట్లయితే రూ.1.00 లక్షల వరకు రైతులందరికీ వడ్డీ రహిత పంట రుణాలు మరియు రూ.1.00 లక్ష నుండి రూ.3.00 లక్షల వరకు పంట రుణాలకు పావలా వడ్డీని ప్రభుత్వం ప్రకటించింది. • 2017-18 కాలానికి పంట రుణాలపై పావలా వడ్డీ మరియు సున్నా శాతం వడ్డీకి సంబంధించి 8.51 లక్షల రైతులకు రూ.187.78 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయినది.

		• 2018-19 లో ఇప్పటి వరకు పంట రుణాలపై సున్నా శాతం వడ్డీ మరియు పావలా వడ్డీ నిమిత్తం రైతులు 10.76 లక్షల మంది రైతులకు రూ.210.84 కోట్లను చెల్లించడమైనది.
6	అన్ని పరిశోధనా కేంద్రాలలో శాస్త్రవేత్తల పోస్ట్ లను భర్తీ చేయడం.	• రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ 6 జోన్ లలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 276 మంది శాస్త్ర వేత్తలను భర్తీ చేసింది.
7	వర్షపు నీరు నిల్వను చేపట్టడమవుతుంది.	• అనావృష్టి పీడిత రాయలసీమ జిల్లాలు (4) మరియు ప్రకాశం జిల్లాలో ప్రతికుంటలో 730 సి.యు.ఎంను నిల్వ చేయడానికి (20x20x3) పరిమాణంలో వర్షపు నీరు నిల్వ నిర్మాణాలను చేపట్టడమవుతున్నది. పంట దశ క్లిష్టంగా ఉన్న కాలంలో సాగునీటిని అందించడం కోసం ఈ నిల్వ నీటిని వినియోగించుకునే క్రమంలో స్ప్రింక్లర్లను వినియోగించడం. • పి.ఎం.కె.ఎస్.వై క్రింద రూ.6887.29 లక్షల మొత్తాన్ని వినియోగించడం ద్వారా 2017-18 కాలంలో 13250 పంట కుంటల లైనింగ్ ను చేపట్టడమయింది. • బోర్ బావులలో నీటి లభ్యతను మెరుగుపరచడానికి బోర్స్ బావుల చుట్టూ రీఛార్జ్ నిర్మాణాలను నిర్మించడం ద్వారా పి.ఎం.కె.ఎస్.వై క్రింద రూ.1930 లక్షల మొత్తాన్ని వినియోగించడం ద్వారా 8410 బోర్ బావుల రీఛార్జింగ్ ను చేపట్టడమయింది.
8	సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం	• విస్తృత విధానంతో పెద్ద ఎత్తున ప్రభుత్వం ద్వారా సేంద్రీయ వ్యవసాయం మరియు జీరో బడ్జెట్ సహజ వ్యవసాయా (జెడ్.బి.ఎన్.ఎఫ్)న్ని ప్రోత్సహించడమవుతున్నది. సున్నా బడ్జెట్ సహజ

		వ్యవసాయ విధానానికి 2022 చివరి నాటికి 5 లక్షల మంది రైతులు మరియు 5 లక్షల హె. భూమిని మార్చాలనేది కార్యక్రమ లక్ష్యం. • 2017-18 కాలనికి 69,176 హె. ప్రాంతానికి వర్తింపచేస్తూ 972 గ్రామాలలో 399 క్లస్టర్లలో జెడ్.బి.ఎన్.ఎఫ్ కార్యక్రమాన్ని అమలుచేయడమయింది మరియు 1.63 లక్షల రైతులకు వర్తింపచేయడమయింది. • 2018-19 కాలానికి మరొక 398 క్లస్టర్ల (క్లస్టరు 2000 మంది రైతులకు వర్తింపచేస్తూ 4 నుండి 6 గ్రామాలను కలిగివుంటుంది మరియు 2000 హె. ప్రాంతం అమలు యొక్క ప్రాధమిక విభాగంగా ఉంటుంది.)లో విస్తరించేందుకు ప్రతిపాదించడం జరిగింది.
9	జన్యుపరంగా మార్పు చేసిన పంటలకు ప్రాధాన్యత ఇవ్వడమవుతుంది.	• జన్యుపరంగా మార్పు చేసిన బిటి ప్రతి పంటను మాత్రమే కేంద్ర ప్రభుత్వం అనుమతించింది రాష్ట్రంలో ప్రతి విస్తీర్ణంలో దాదాపు 95-100 శాతం విస్తృతంగా విత్తడమవుతున్నది.
10	సామాజిక నిర్వహణ విత్తన గ్రామం మరియు విత్తన సాంకేతిక విజ్ఞాన శిక్షణా కేంద్రాల అవసరమున్నది.	• 2017-18 రబీ కాలంలో సి.ఎం.ఎస్.ఎస్. నమూనా ద్వారా అనంతపురము, చిత్తూరు జిల్లాలలో వేరుశెనగ విత్తనాన్ని పంపిణీ చేయడమవుతున్నది. • 2015-16 నుండి 2018 ఖరీఫ్ వరకు ఆంధ్రప్రదేశ్ రైతులకు 980.00 లక్షల మొత్తంతో 19,340 క్వింటాళ్ళను సేకరించి, పంపిణీ చేయడం జరిగింది. • మెగా విత్తన పార్కు ఏర్పాటు : ఆంధ్రప్రదేశ్ ను ఒక అంతర్జాతీయ విత్తన కేంద్రంగా అభివృద్ధి చేసి, ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలను అందేలా చూడడానికై మా

		ప్రభుత్వం విత్తన పరిశ్రమలో అగ్రగామి సంస్థగా ఉన్నట్టి యు.ఎస్.ఏ లోని ఐఓడబ్ల్యుఏ రాష్ట్ర విశ్వవిద్యాలయం సహకారంతో కర్నూలు లోని తంగడెంచ విత్తన కేంద్రం వద్ద రూ.650 కోట్ల వ్యయంతో 627 ఎకరాలలో ఒక మెగాసిడ్ పార్క్ ను ఏర్పాటు చేస్తున్నది. • లక్ష్యాన్ని నెరవేర్చడానికై మెగాసీడ్ పార్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా నమోదు చేయడం జరుగుతుంది. ఇందులో వ్యవసాయ శాఖ, ఎ.ఎన్.జి.ఆర్.ఎ.యు, ఉద్యానవన శాఖ, వై.ఎస్.ఆర్.హెచ్.యు, ఎన్.జి.ఓలు, ప్రైవేట్ విత్తన కంపెనీలు, ఎఫ్.పి.ఓలు మరియు వైజ్ఞానిక మరియు సాంకేతిక భాగస్వామిగా యు.ఎస్.ఏలోని ఐఓడబ్ల్యుఏ రాష్ట్ర విశ్వవిద్యాలయంలో ప్రగతి శీల రైతులు వంటి వివిధ స్టేక్ హోల్టర్లు ప్రమేయం కలిగివున్నారు.
11	వ్యవసాయ ప్రణాళిక కోసం రిమోట్ సెన్సింగ్ మరియు జి.ఐ.ఎస్ సాంకేతికను వినియోగించడం	• మెస్సర్స్ అమ్నెక్స్ ఇన్ఫో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆంధ్రప్రదేశ్ 6 జిల్లాలలో నిర్వహించడానికి) మరియు మెస్సర్స్ శాట్ స్యూర్ ఎనాలిటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఆంధ్రప్రదేశ్ 7 జిల్లాలలో నిర్వహించడానికి) మరియు మిలింద గేట్స్ ఫౌండేషన్ వంటి అత్యంత పోటీ విజేతలతో ఎంఓయు ద్వారా వ్యవసాయ ప్రణాళిక కొరకు రిమోట్ సెన్సింగ్ మరియు జిఐఎస్ సాంకేతికతను వాడేందుకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలను తీసుకుంది. • గ్రౌండ్ ట్రూత్ కొరకు శాటిలైట్ ఇమేజ్ ప్రాసెసింగ్, క్రాప్ క్లాసిఫికేషన్, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్, బిగ్ డాటా అనాలిటిక్స్ మరియు ఫీల్డ్ సర్వే వంటి పద్ధతులను రెండు సంస్థలు

		అవలంభిస్తున్నాయి. జిల్లా/మండల/గ్రామ, పంట విస్తీర్ణ అంచనా (ఖరీఫ్ మరియు రబీ సీజను) గ్రామ స్థాయి వద్ద ప్రధాన పంటల గుర్తింపు, సిసిఇ నమూనాల పంట ఆరోగ్య విశ్లేషణలు, పంట దిగుబడి మరియు ఉత్పత్తి అంచనా కోసం స్మార్ట్ సిసిఇ నమూనా నివేదిక ఫీల్డ్ సర్వే గ్రౌండ్ ట్రూత్ మరియు జియో ఆధారిత క్రాప్ పోర్టల్ కొరకు కేడస్ట్రల్ సంఖ్యలు మరియు భూ సార పటిష్టత కార్డు వివరాలు, మొబైల్/జిపిఎస్ అప్లికేషన్ డిజైన్ & అభివృద్ధి ఏకీకరణ. • గత సంవత్సరపు ఉత్పత్తి, సరఫరా చైన్ పై ఆధారపడి ఎరువులు/విత్తన అవసరాన్ని అంచనా వేసేందుకై విధాన నిర్ణీతలు డాటాను ఉపయోగించుకోవచ్చు. మార్కెట్ ప్రదేశాలు డాటాను ఉపయోగించుకోవచ్చు ప్రకృతి వైపరిత్యాల సందర్భంలో ప్రభుత్వం (పి.ఎం.ఎఫ్.బి.వై పధకం) ద్వారా దెబ్బతిన్న మొత్తం దామాషాను రైతులకు తిరిగి చెల్లించవచ్చును. బీమా పంటలు, సమర్ధవంతమైన పద్దతిలో రీ-ఇంబర్స్ మెంట్ ను లెక్కించడం మరియు నష్ట/లాభ అంచనా లెక్కింపు ప్రాదేశిక ధృవీకరణను బీమా కంపెనీలు చూడగలవు.
12	ఉత్పత్తి ఖర్చు కన్నా ఎక్కువగా 50 శాతం ఎ.ఎస్.పి ఉండాలి.	• సాగు ఖర్చుపై ఆధారపడి అదే విధమైన అంశాలపై 23 వస్తువులకు ఎం.ఎస్.పిని నిర్ధారించడానికై క్రమబద్ధంగా వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కమీషన్ కు ప్రతిపాదనలను సమర్పిస్తున్నది.

మిస్టర్ స్పీకర్ ः నిమ్మల రామానాయుడు గారు.

డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు)ः అధ్యక్షా, స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేయాలని భారతదేశంలో ఉన్న రైతులందరి కోరిక. ఎందుకంటే 2004వ సంవత్సరంలో రైతుల ఆత్మహత్యలు నిరోధించాలనే ఉద్దేశంతో ఆరోజు యూపిఏ ప్రభుత్వం నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్ ఏర్పాటు

చేయడం, దానికి స్వామినాథన్‌ని అధ్యక్షుడిగా నియమించిన విషయం మనందరికీ తెలుసు. ఆనాడు స్వామినాథన్ 2004వ సంవత్సరం నుంచి ఈ భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు తిరిగి రైతుల కష్టాలను చూసి పరిశీలించి 2006వ సంవత్సరం అక్టోబర్‌లో ఆయన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను సబ్మిట్ చేయడం జరిగింది. కానీ దురదృష్టం ఏమిటంటే 2006వ సంవత్సరంలో రిపోర్టు సబ్మిట్ చేసినప్పటికీ ఆ కమిషన్ వేసిన యూపిఏ ప్రభుత్వమే 2014వరకు అధికారంలో ఉండి కనీసం ఆ యొక్క కమిషన్‌ని ఇంప్లిమెంట్ చేయకపోవడమనేది చాలా దురదృష్టకరం. ఎందుకంటే ఆ స్వామినాథన్ కమిషన్‌లో చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఈ భారతదేశంలో ఏ వస్తువునైనా సరే ఉత్పత్తి చేసినటువంటి ఉత్పత్తిదారునకు ధరను నిర్ణయించే శక్తి ఉంది. అంటే ఒక పారిశ్రామికవేత్త భూమిని గానీ, దాని మీద పెట్టినటువంటి పెట్టుబడి గానీ, దానీ మీద ఉన్న తరుగు గానీ, అన్నీ లెక్క వేసి దానికి లాభం కలుపుకొని ధరను నిర్ణయిస్తాడు. ఒక్క రైతు మాత్రమే తాను ఉత్పత్తి చేసేదానికి ధరను నిర్ణయించే శక్తి లేదు. ఇది దేశానికి మంచి పరిణామం కాదు. ఖచ్చితంగా ఈ దేశంలో రైతు కూడా, విత్తనం దగ్గర నుంచి, నాట్లు దగ్గర నుంచి, కలుపు తీత, కోత, నూర్పిడి, మార్కెట్‌కి చేరే వరకు అయ్యేటువంటి ఖర్చులను కూడా లెక్క వేసి దానికి 50శాతం లాభం కలిపి ధరను నిర్ణయించమని స్వామినాథన్ చెప్పిన సిఫార్సులను ఆరోజు యూపిఏ అమలు చేయకపోవడం, ఈరోజు ఎన్డీయే ప్రభుత్వం కూడా గాలికి వదిలేయడం చాలా దురదృష్టకరం. మీ ద్వారా ఒక్కటే కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఏదైతే ఈరోజు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయమంటే పంట ఖర్చులు, ఫ్యామిలీ ఖర్చులు, లేబర్ ఖర్చులతోపాటు 50శాతం లాభాన్ని కలపాలనే ఆలోచన ఈరోజు ఎన్డీయేకి ఉంది. కానీ ఇవాళ రైతు సంఘాలు, రైతు నాయకులు, తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాం. దానికి కౌలు కూడా కలిపి ఫ్యామిలీ ఖర్చులు, లేబర్ ఖర్చులు కలిపి, 50శాతం కలిపి ఇవాళ ధరను నిర్ణయించమని చెప్పి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. ఈరోజు రైతాంగానికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయడానికి మీకు చేతులు రావడం లేదు గానీ కార్పొరేట్ రంగానికి మాత్రం మీరు దాసోహం అవుతున్నారు. ఎందుకంటే మేము గత యూపిఏ ప్రభుత్వంలో పది సంవత్సరాల వాళ్ల పాలన కార్పొరేట్ రంగానికి 40లక్షల కోట్ల రూపాయలు రాయితీ అందిస్తే ఈ ఎన్డీయే ప్రభుత్వం ఈ నాలుగున్నర సంవత్సరాల్లో తొమ్మిదన్నర లక్షల కోట్ల రూపాయలు ఇవాళ కార్పొరేట్ రంగానికి రాయితీ అందించిన పరిస్థితి. ఇవాళ నిరర్థక ఆస్తులు అని చెప్పి ప్రతీ మూడు నెలలకు లెక్క వేసి లక్షల కోట్ల రూపాయలు వన్‌టైం సెటిల్‌మెంట్ అని చెప్పి, రైట్‌ఆఫ్ అని చెప్పి ఇవాళ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి అప్పనంగా డబ్బులు ఇస్తుంటే, రైతాంగానికి, అందరికీ అన్నం పెట్టే అన్నదాతను ఆదుకోడానికి ఇవాళ కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్రమోదీ

గారికి చేతులు రాకపోవడం చాలా దురదృష్టకరం. మీ ద్వారా ఒక్కటే నరేంద్రమోదీ గారిని కోరుతున్నాను. ఇవాళ కూలి పని చేసే వ్యక్తికి కూడా మినిమమ్ వేజ్ ఉంది. ఎంప్లాయిస్‌ని చూస్తే ఇవాళ టిఏ, డిఏ అలవెన్సులు ఉన్నాయి. ఇవాళ సామాన్యులకు కూడా ఆహార భద్రత ఉంది. అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు మాత్రం ఆర్థిక భద్రత లేకపోవడం చాలా దురదృష్టకరం. ఈరోజు కేంద్రం, ముందుకు రాకపోయినా కూడా, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు రైతాంగాన్ని రక్షించాలి, వ్యవసాయాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఒక పక్క రైతు రుణమాఫీ ఇస్తూ మొన్న కూడా మనం చూశాం. అకాలమైన వర్షాలు కురిసి గోదావరి పొంగి వరద ప్రభావం వచ్చి ఇవాళ రైతాంగం నష్టపోతే పెద్ద ఎత్తున ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఎందుకంటే గతంలో చంద్రబాబునాయుడుగారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఆరోజు రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వమని, తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిరవధిక నిరాహారదీక్ష చేసినప్పటికీ కూడా ఆరోజున్న ప్రభుత్వం ఒక్క రూపాయి పెంచడానికి కూడా చేతులు రాలేదు. కానీ ఈరోజు చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షం అడగకపోయినా, ప్రతిపక్ష నాయకుడు రైతుల కష్టాలకు స్పందించపోయినప్పటికీ కూడా చంద్రబాబునాయుడుగారు ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా స్పందించి హెక్టారుకి 25వేల రూపాయలు అందించిన ఘనత ఇవాళ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిది. ఈ రకంగా కేంద్రం నుంచి అరకొర సాయం రైతులకు అందినా, కేంద్రం నుంచి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు కాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకుంటూ ఉంది. కానీ రాష్ట్రంలో ఉన్న బడ్జెట్‌కి పరిమితులు ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సేవ చేయాలంటే బడ్జెట్ సరిపోదు కాబట్టి మీ ద్వారా ఈ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఖచ్చితంగా స్వామినాథన్ కమిషన్‌ని అమలు చేయాలి, అందులో కూడా పర్టిక్యులర్‌గా కౌలు, ప్లస్ ఖర్చులు, ప్లస్ 50శాతం లాభం కలిపి ఆ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని చెప్పి మీ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ः ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు)ः అధ్యక్షా, గౌరవ మంత్రిగారు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల గురించి ఒక నివేదికను సభలో ఉంచారు. దీనిలో ముఖ్యంగా రకరకాల అయిన రాయితీలు form mechanization, సీడ్‌కి సంబంధించిన అంశాలు ఉంచారు. ఏదైతే మినిమమ్ సపోర్టు ప్రైస్‌కి సంబంధించిన రికమెండేషన్లు ఉన్నాయో ఈ స్వామినాథన్ కమిషన్ ఉంచిన సిఫార్సుల్లో అవి అత్యంత ప్రధానమైనవి. మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు

కోసం పెద్ద పోరాటం చేశాం. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరోజు ప్రతిపక్ష నాయకుడిగా నిరవధిక దీక్ష చేయడం జరిగింది. అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పరంగా ఒక కమిటి వేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఆరోజు జిల్లాల్లో పర్యటించి రైతులకు సంబంధించిన అంశాల్లో స్వామి నాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాల్సిన ఆవశ్యకతను కూడా ఆరోజు కేంద్రంలో ఉన్న పాలకుల దృష్టికి మనం తీసుకువెళ్లాం. ఆరోజు మనం ఎన్నో పోరాటాలు చేయడం జరిగింది. దేశంలో ఉన్న అన్ని పార్టీలను కూడా కలుపుకొని ఆరోజు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం, మనం చూడటం జరిగింది. ఈనాడు 2014ఎన్నికల్లో కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఒక మానిఫెస్టోని తీసుకురావడం జరిగింది. ఇది 2014 ఎన్నికలప్పుడు కేంద్రం యొక్క బిజేపి మానిఫెస్టో. వాళ్ల మానిఫెస్టోలో స్పష్టంగా చెప్పారు. Take steps to enhance profitability in Agriculture by ensuing a minimum of 50% profits over the cost of production. Cheaper agriculture inputs and credits. Introducing the latest technology for forming and high yielding seeds and linking MGNREGS in Agriculture. దీనిలో ప్రధానంగా ఎన్నికల సందర్భంగా బిజేపి ప్రభుత్వం ఈ రైతాంగానికి ఇచ్చిన హామీ ఏదైతే ఉందో Agricultural production cost మీద 50శాతం కలిపి మేము అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేసిన నేపథ్యం లేదు. అలాగే MGNREGS వ్యవసాయానికి అనుసంధానం చేయాలని చెప్పి మన తెలుగు దేశం ప్రభుత్వం కూడా కేంద్రానికి ఎన్నో సార్లు కోరడం జరిగింది. దానిని కూడా ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నేపథ్యం లేదు. రైతులకు సంబంధించి గిట్టుబాటు ధరలు అనేవి అత్యంత ప్రధానమైనవి. ఇవాళ మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు పండించిన పంటను అమ్ముకోలేక రైతులు తీవ్రంగా నష్టపోయి కష్టాలను ఎదుర్కొంటున్న పరిస్థితి మన రాష్ట్రంలో కూడా చూశాం. దాంట్లో ప్రధానంగా మన జిల్లాలో మిర్చి పంటకు సంబంధించి గిట్టుబాటు ధర లేకపోవడం మూలాన రైతులు ఎంతో కొంతకు అమ్ముకోవలసిన పరిస్థితి ఉంటే మనకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా పరిమితమైన నిధులు ఉన్నా కూడా ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రిగారు రైతులకు ఒక ధైర్యాన్ని ఇచ్చే ప్రయత్నం చేయడం జరిగింది. క్వింటాళ్లకు 1500రూపాయలు మద్దతు ధర మనం అదనంగా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. నిన్న గాక మొన్న చూశాం. మినుములు కూడా మార్కెట్‌లో ఉన్న ధరలు MSP కంటే తక్కువ ఉంటే మినుములు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వస్తే క్వింటాళ్లకు రూ.200చొప్పున ఎకరాకి రూ.5000లు వారి అకౌంట్‌లో జమ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఉ.9.40

రాష్ట్రానికి పరిమితమైన అధికారాలు ఉన్నాయి. విస్తృతమైన అధికారాలు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉన్నా కూడా కేంద్రం నిర్ణయం చేయకుండా ఎన్నికల సందర్భంగా రైతులకు ఏ హామీలిచ్చారో ఆ విధంగా వ్యవసాయానికి అయ్యే ఖర్చులో 50శాతం అదనంగా ఇస్తామని హామీ ఇచ్చినా దానిని అమలుచేసే పరిస్థితుల్లో కేంద్రం లేకపోవడం చాలా బాధాకరం. ఇవాళ రైతులకు సహాయం చేయాలంటే కేంద్రానికి చేతులు రావడంలేదు. పారిశ్రామికవేత్తలు బ్యాంకులనుంచి లక్షల కోట్ల రూపాయలు రుణంగా తీసుకొని బ్యాంకు రుణాలు చెల్లించకుండా ఎగ్గొట్టేవారికి లబ్ధి చేయడానికి వారి రుణాలు మాఫీ చేయడానికి కేంద్రానికి మనసు వస్తున్నది కానీ పేద రైతులకు ఆర్థిక భరోసా ఇచ్చే విధంగా వారికి అండగా ఉండే విధంగా నిర్ణయాలు చేయకపోవడం చాలా బాధాకరం, దురదృష్టమని తెలియజేస్తున్నాను. మీద్వారా గౌరవ మంత్రిగారిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం రైతుల కోసం చేసిన కార్యక్రమాలను తెలియజేయాలని కోరుతున్నాను.

ఇటీవల జొన్న, మొక్కజొన్న రేట్లు కూడా పడిపోయినపుడు వాటిని కొనాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎఫ్‌సిఐతో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ఒప్పందం ఉంది. మొక్కజొన్న ధర మార్కెట్‌లో కనీస మద్దతు ధరకంటె తక్కువగా ఉంటే కేంద్రం డబ్బులిచ్చి కొనుగోలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. అటువంటి చట్టపరమైన బాధ్యత కేంద్రంపై ఉన్నా కూడా ముందుకు రాకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న పరిస్థితులను మనం చూశాం. అటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలోని రైతాంగం పండించిన పంటల ధరలు పడిపోయినపుడు రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా కూడా ఆదుకొన్న పరిస్థితిని మనం చూశాం. ఆ విషయాలన్నీ గౌరవ మంత్రిగారు ఈ సభకు తెలియజేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో మనం ఎంఎస్‌పి విషయంలో తీసుకొన్న చర్యలవల్ల ఇప్పటివరకు ఎన్ని వేల మంది రైతులకు ఎంత మొత్తం ఆ విధంగా సహాయం చేశామో ఈ సభకు తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను. డా.స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను కేంద్రం అమలుచేసే విధంగా, భారతీయ జనతా పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఈ దేశ రైతాంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుచేసే విధంగా ఒత్తిడి తీసుకొస్తూ ఈ సభలో ఒక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ఃఇటీవల కేంద్ర ప్రభుత్వంలోని ప్రముఖులొకరు డా.స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలుచేయడం సాధ్యం కాదని ప్రకటించినట్లుగా నాకు గుర్తుంది.

శ్రీ ఎ.చాంద్ బాషా (కదిరి)ఃఅధ్యక్షా, ఈ దేశంలో రైతాంగమే దేశానికి వెన్నెముక. అలాంటి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక గత ప్రభుత్వాల హయాంలో చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు చూశాం. అలాంటి సందర్భాలలో అప్పుడు కొన్ని పార్టీలు తాము అధికారంలోకి వస్తే డా.స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలుచేస్తామని, రైతులను

ఆదుకొంటామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరవాత రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించక, రైతులు కష్టాలలో ఉండగా మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు రైతుల కష్టాలు, వెతలను తన పాదయాత్రలో తెలుసుకొని రైతుల పక్షపాతిగా రైతులను ఆదుకోవాలని, రాష్ట్రంలోని రైతులను ఆదుకున్నప్పుడే ఈ రాష్ట్రం సంతోషంగా ఉంటుందని భావించి ముఖ్యమంత్రిగారు ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా రూ.24వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేయడం జరిగింది. రైతులు పండించిన ఆయా పంటలకు మద్దతు ధర కల్పిస్తూ ఆదుకుంటామని చెప్పిన తరవాత రైతులు ఈరోజు ధైర్యంగా పంటలు వేసుకుంటున్నారు. తక్కువ వర్షంతో సాగయ్యే హార్టీకల్చర్ పంటల సాగును ప్రోత్సహిస్తూ రైతులను ఆదుకుంటున్నది చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలోని ప్రభుత్వం. డా.స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలుచేయాలంటే ఇంతకు ముందు నరేంద్రకుమార్‌గారు చెప్పినట్లు ఈ సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలి. మా అనంతపురం జిల్లాలో విస్తృతంగా వేరుశనగ, కంది పంటలు ఎక్కువగా సాగు చేస్తారు. గత సంవత్సరం మా జిల్లాలో పండించిన వేరుశనగ, కందులకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో గ్రామాలలోని ఇళ్లను పర్యటించినపుడు రైతులు చెప్పిన విషయాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి మేం తీసుకువెళ్లగా వెంటనే స్పందించి కనీస మద్దతు ధర కంటె అదనంగా క్వింటాలుకు రూ.1500లు చెల్లించి లక్ష క్వింటాళ్లకు పైగా వేరుశనగ కొనుగోలు చేయడం జరిగింది. అలాగే కందులకు కూడా కనీస మద్దతు ధర కంటె రూ.1200లు క్వింటాలుకు చెల్లించి కొనుగోలు చేసినందుకు మా జిల్లా రైతాంగం తరఫున గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి (వ్యవసాయ శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు రామానాయుడుగారు, నరేంద్రకుమార్‌గారు, చాంద్ బాషా గారు కోరినట్లుగా డా.స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా కూడా మనం అమలుచేస్తున్నాం. ఆ విషయంలో ఎక్కడా వెనుకాడడం లేదు. ముఖ్యమంత్రిగారు రైతుల విషయంలో బడ్జెట్ కేటాయింపులతో సంబంధం లేకుండా ముందుకెళ్లమని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. ఈ అంశంలో అందరూ ప్రధానంగా మాట్లాడినది కనీస మద్దతు ధర గురించి. డా.స్వామినాథన్ కమీషన్ సిఫార్సులలో ప్రధానంగా రైతులు పంటలు పండించేందుకు పెట్టే పెట్టుబడిపై 50శాతం అదనంగా కనీస మద్దతు ధర నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. రైతు తను పెట్టిన పెట్టుబడి, ఫ్యామిలీ లేబర్, పెట్టుబడి మీద వడ్డీ, కౌలు అన్నీ కలిపి దానికి యాభై శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయంచాలని స్పష్టంగా ఉన్నది. వరి ధాన్యం ధర డా.స్వామినాథన్ కమీషన్ సిఫార్సు ప్రకారం సి2+50శాతం ఫిక్స్ చేయాలంటే క్వింటాలు వరి ధాన్యానికి రూ.2,823లుగా ఫిక్స్ చేయాలి. కానీ 2018-19 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యానికి రూ.1750లుగా కనీస మద్దతు ధర నిర్ణయించింది. డా.స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం రూ.2,823లు ఫిక్స్ చేయాల్సి ఉండగా కేంద్రం రూ.1750లుగా కనీస మద్దతు ధర నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ణయించి కేంద్రానికి పంపిన మొత్తానికి, కేంద్రం

నిర్ణయించిన మొత్తానికి చాలా వ్యత్యాసముంది. వరి ధాన్యానికి రూ.3,472లు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తే కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.1770లు ఫిక్స్ చేసింది. కామన్ వెరైటీకి రూ.2,823లు రాష్ట్రం ప్రతిపాదిస్తే కేంద్రం కేవలం రూ.1750లు ఫిక్స్ చేసింది. జొన్న హైబ్రిడ్ రకానికి మన రాష్ట్ర ప్రభుత్వం రూ.2,939లు ప్రతిపాదిస్తే కేంద్రం కేవలం రూ.2430లు ఫిక్స్ చేసింది. సజ్జలకు మన రాష్ట్ర ప్రభుత్వం రూ.2690లు ప్రతిపాదిస్తే కేంద్రం కేవలం రూ.1950లు ఫిక్స్ చేసింది. మొక్కజొన్నకు రూ.1700లు ఫిక్స్ చేసింది. ఆవిధంగా మన రాష్ట్రం ప్రతిపాదించిన రేట్లకు కేంద్రం నిర్ణయించిన రేట్లకు చాలా వ్యత్యాసం ఉంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయని, కేంద్రానికి అనుమానాలుంటే సిఎసిపి ఉంది. అన్ని రాష్ట్రాలు ప్రతిపాదించిన కనీస మద్దతు ధరలను క్రోడీకరించి న్యాయమైన రేటును సిఎసిపి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. సిఎసిపి సిఫార్సులను కూడా పక్కనపెట్టి అతి తక్కువ ధరలను కేంద్రం నిర్ణయిస్తున్నది. పార్లమెంట్‌లో భారత ప్రధాని మోదీగారు, ఆర్థిక శాఖమంత్రిగారు మాట్లాడుతూ రైతులకు రెండింతల ఆదాయం రావాలని చెప్పిన విషయాలను మనమందరం విన్నాం. బడ్జెట్ ప్రసంగంలో కూడా అరుణ్ జైట్లీగారు చాలా స్పష్టంగా చెప్పారు. కానీ కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధరలు చూస్తే చాలా దారుణంగా ఉన్నాయి. కనీస మద్దతు ధర నిర్ణయించినవి కూడా కనీసం ఒక్క గింజ కూడా కొనని సందర్భాలు చాలా ఉన్నాయి. కనీస మద్దతు ధర నిర్ణయించినా కూడా ఇటీవల మొక్కజొన్న, జొన్న పంటలను ఒక్క టన్ను కూడా కొనము అని కేంద్రం చెప్పింది. ముఖ్యమంత్రిగారు దగ్గర రాత్రి పది గంటల సమయంలో కూర్చుని చర్చించినపుడు, మనం శనగలు కొన్నాం, మినములు కొన్నాం, వేరుశనగ కొన్నాం, ధాన్యం కొన్నాం, అందువలన గోడౌన్లు సరిపోవడంలేదు. నాలుగు లక్షల టన్నుల నిల్వచేసే గోదాములు నిర్మాణంలో ఉన్నాయి. కానీ ఇటీవల జొన్న, మొక్కజొన్న ఉత్పత్తి బాగా వచ్చింది. 22 లక్షల మె.టన్నుల జొన్న, 2.50 లక్షల మె.ట. మొక్కజొన్న దిగుబడి వచ్చింది. అయినా కొనేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది. పంటల ఉత్పత్తి పెరిగినందున మనకు గోదాముల సౌకర్యం లేదు. ఆ పరిస్థితులలో ఏమి చేయాలా అని ముఖ్యమంత్రిగారితో చర్చించినపుడు వారొకటే చెప్పారు. మార్కెట్ జోక్యం గురించి బడ్జెట్‌లో రూ.500కోట్లు కేటాయించాం కాబట్టి ఒక్కో క్వింటాలుకు అదనంగా రూ.200లు వంద క్వింటాళ్లకు రూ.20వేలు వారి అకౌంట్‌లో వేశాం.

9.50 AM

అధ్యక్షా, ఇంచమించు రూ.290 కోట్లు జొన్న, మొక్కజొన్న పండించిన రైతులకు బదిలీ చేశాం. కందులు 56,000 టన్నులకు కేంద్ర ప్రభుత్వం పరిమితం చేసింది. మనం 1,10,000 టన్నులు అదనంగా కొన్నాం. రూ.600 కోట్లు అదనంగా ఖర్చు పెట్టాం. మిర్చి విషయం తమరికి తెలుసు. గత సంవత్సరం మిర్చి విషయంలో ఒక్కొక్కరికీ రూ.30,000లు బదిలీ చేసి క్వింటాలుకు రూ.1500లు లెక్కన ఇచ్చాం. ఈ

విధంగా కనీస మద్దతు ధర ఉన్నా, లేకున్నా... ఉదాహరణకు పసుపుకు ఎమ్ఎస్పీ లేదు. అయినా క్వింటాలుకు రూ.6500లు ఖర్చుపెట్టి రైతుల దగ్గర ప్రొక్యూర్ చేశాం. ఈ నాలుగు సంవత్సరాల్లో రూ.3400 కోట్ల విలువ గల రైతుల పంటలను కొనేందుకు పెట్టుబడులు పెట్టాం. దాంట్లో కేంద్ర ప్రభుత్వం రోల్ రూ.1100 కోట్లకే పరిమితమైంది.

MR.SPEAKER: Please be brief.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిః అధ్యక్షా, నేను ఏమంటానంటే కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయడంలో ఎక్కడా శ్రద్ధ తీసుకొనడం లేదు. ఉదాహరణకు సూక్ష్మ సేద్యం, బిందు తుంపర్ల సేద్యానికి రూ.400 కోట్లు ఇస్తున్నారు. గత సంవత్సరం మనం రూ.700 కోట్లు పెట్టాం. అంటే రూ.420 కోట్లు వాళ్లిస్తే 40 శాతం రేషియోలో మనం రూ.300 కోట్ల లోపల ఇవ్వాలి. అయినా రూ.740 కోట్లు పెట్టాం. ఈ సంవత్సరం మరలా రూ.420 కోట్లు ఇస్తే రూ.980 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నాబార్డు లోన్ తీసుకుని మనం పెడుతున్నాం . అధ్యక్షా, ఈరోజు మైక్రో ఇరిగేషన్‌లో దేశంలో మొదటి స్థానంలో మనం వచ్చాం. మెకనైజేషన్‌లోనైనా, ఎంఎస్పీ విషయంలోనైనా, పంటల ప్రొక్యూర్‌మెంటు విషయంలో నైనా నాకు తెలిసీ బిజెపి పాలిత రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం విపరీతంగా ప్రొక్యూర్ చేస్తున్నది. నాన్-బిజెపి రాష్ట్రాలను పట్టించుకోవడం లేదనేది ఈ నాలుగు సంవత్సరాల్లో వివరాలు చూసిన తరువాత స్పష్టంగా అర్థమవుతున్నది. ఏదేమైనా స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని ఆరోజు ప్రతిపక్షంలో మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు దీక్ష చేసిన సందర్భం గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు ఏవైతే 12 అంశాలున్నాయో, వీటన్నింటిలో ఇతర రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాయితీలకు 34 లక్షల సాయిల్ హెల్తు కార్డులిచ్చాం. వాటిని బేస్ చేసుకుని దీంట్లో ఉండే ప్రధాన అంశాల్లో మైక్రో న్యూట్రియంట్ డెఫిషియన్సీస్ ఏవైతే ఉన్నాయో వంద శాతం ఉచితంగా రైతులకు మనం అందించాం. మిగతా అన్ని అంశాల్లో మనం ముందున్నామని నేను తెలియచేస్తున్నాను. నరేంద్ర గారు చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వాన్ని ఏదైతే చట్ట పరంగా.... రైతులను ఆదుకునే దాంట్లో కేంద్ర ప్రభుత్వంతో రాజీ పడకుండా ఫైట్ చేస్తామని మీకు తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Question No.4061 Minister for Women Development and Child Welfare.

ప్రశ్న నెం. 4061(38) **రాష్ట్రంలో పేదరిక నిర్మూలన**

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ – ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన సెర్ప్, మహిళ సాధికారత, శిశు సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో పేదరికం నిర్మూలన కోసం గత నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలపండి;

ఆ) వాటి వలన సాధించిన ఫలితాలు ఏమిటి?

సెర్ప్, మహిళ సాధికారత, శిశు సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీతమ్మ) గారి సమాధానం:

అ) వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బ్యాంక్ అనుసంధానం, స్వయం సహాయక బృందాలకు చెల్లించిన వడ్డీ విమోచన గ్రాంటు, పసుపు-కుంకుమ వడ్డీలేని రుణాలు, స్త్రీ నిధి, ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు, చంద్రన్న బీమా, చంద్రన్న పెళ్లికానుక, ఉన్నతి అంటే ఎస్.సి ఉప-ప్రణాళిక, గిరిజన ఉప-ప్రణాళిక.

ఆ) రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం సెర్ప్ ద్వారా అమలు చేయబడుతున్న వివిధ పథకాల క్రింద భౌతిక, ఆర్థిక విజయాలను అనుబంధంలో జతపరచడమయింది.

శాసన సభ ప్రశ్న నెం.4061 లోని (ఙ) అంశానికి అనుబంధం

రూ. కోట్లలో

వరుస సంఖ్య.	పథకం పేరు	యూనిట్లు	2014-15		2015-16		2016-17		2017-18	
			భౌతిక	ఆర్థిక	భౌతిక	ఆర్థిక	భౌతిక	ఆర్థిక	భౌతిక	ఆర్థిక
1	బ్యాంకు అనుసంధానం	ఎస్.హెచ్.జిలు	2,17,463	7098.00	4,34,095	13227.00	4,59,815	14,271,	5,63,603	16, 514
2	విమోచన వడ్డీ మొత్తాన్ని స్వయం సహాయక బృందాలకు పంచడం	ఎస్.హెచ్.జిలు లక్షలలో	6.20	1338.83	.....	....	.....	....	.....	....
3	పసుపు కుంకుమ	ఎస్.హెచ్.జి సభ్యులు	.....	....	8191886	2340.41	8403296	2533.74	8387906	1715.64
4	మే, 2015 నుండి మార్చి, 2018 వరకు వడ్డీ లేని రుణాలు	ఎస్.హెచ్.జిలు లక్షలలో	.....	.....	6.50	929.67	6.50	1089.63	6.50	1300.44
5	స్త్రీ నిధి- ఆంధ్రప్రదేశ్	సభ్యులు	216334	455.42	392552	893.17	543234	1165.6	362326	1033.91
6	ఎన్.టి.ఆర్ భరోసా పెంచన్లు	పెంచను దారులు	4133816	3385.34	4105856	5175.25	4263971	5282.7	4309142	5428.65
7	చంద్రన్న బీమా	క్లైయిమ్ లు	.....	....	.....	....	81114	613.89	68127	1093.97
	బాలలకు ఒక్కొక్కరికి రూ.1200/- చొప్పున ఉపకార వేతనం	లక్షలు	.....	....	.....	....	15.71	188.54	.....	.....
8	చంద్రన్న పెళ్ళి కానుక	సభ్యులు	.....	....	.....	....	.....	....	20,958(రిజిస్టర్డ్) 2134 (100 శాతం విడుదల)	....
9	ఉన్నతి (పిఒపి) ఎస్.సి.ఎస్.పి/టి.ఎస్.పి/ఐ.దబ్ల్యు ఎంపి									
a	ఎస్.సి.ఎస్.పి	సభ్యులు	28201	88.88	8109	28.66	27865	88.40	23632	86.32
b	టి.ఎస్.పి	సభ్యులు	4201	12.94	3383	10.39	25352	82.04	17589	63.48

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (తెనాలి)ః అధ్యక్షా, పేదరిక నిర్మూలన అంటే బ్యాంకు అనుసంధానంతో కూడిన సహాయం. స్వయం సహాయక బృందాలకు వడ్డీలు చెల్లించడం, విమోచన గ్రాంటు, ఇవన్నీ మంత్రి గారు సవివరంగా వివరించడం జరిగింది. సమాజంలో సగభాగం మహిళలు. పేదరికం అనేది వారితో కూడా ఉంటుంది కాబట్టి పోగొట్టే ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వ పరంగా కొన్ని అంశాలు చేపట్టడం వాస్తవం. అయితే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ మహిళల యొక్క జీవన ప్రమాణాన్ని అంచనా వేయడంలో ప్రభుత్వం ముఖ్యంగా మన ముఖ్యమంత్రి గారు ఒక ప్రకటన కూడా చేయడం జరిగింది. ప్రతీ వ్యక్తి కనీస వేతనం, ఆర్థిక వెసులుబాటు రూ.10,000లు ఉండేలాగా సెర్ప్ ద్వారా గానీ లేక అనేక రూపాల్లో మేము కొన్ని ప్రమాణాలు చేపట్టడం జరుగతున్నది. ఆ మేరకు

మహిళల్లో వాళ్ల ప్రావీణ్యతను, నైపుణ్యాన్ని పెంచే విధానంలో ఈ పేదరికాన్ని పోగొట్టడానికి జరిగిన ప్రయత్నాలు ఏమైనా ఉన్నాయా అని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

అధ్యక్షా, చాలా సంతోషం. పసుపు-కుంకుమ క్రింద ఏదైతే ఎన్నికల మేనిఫెస్టోలో రూ.10,000లు ఒక్కొక్క మహిళకు ఇస్తామని చెప్పారో, దాంట్లో మూల నిధి దాదాపుగా రూ.8000లు ఇచ్చిన అంశాన్ని మీద్వారా ప్రజలందరికీ తెలియజేస్తున్నాను. అయితే ఈరోజున మనం ఇచ్చే పింఛన్ల వల్ల గానీ, బీమా వల్ల గానీ, లేకపోతే పెళ్లి కానుక అనే అంశాల వలన గానీ ఎస్సీ ఉప ప్రణాళిక లేదా గిరిజన ఉప ప్రణాళిక వీటన్నింటినీ ఏ దామాషాలో మనం సహాయం చేస్తున్నాం, ఎంత మేరకు సహాయం చేస్తున్నాం, ఎవరెవరికి ఎంత మేరకు సహాయం చేస్తే ఈ పేదరికం పోతుందనే భావనకి ఏదైనా ప్రాతిపదిక ఉందా అని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీతమ్మ (రాప్తాడు)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజేంద్ర ప్రసాద్ గారు అడిగిన దానికి సమాధానం. రాష్ట్రంలో మొత్తం డ్వాక్రా సంఘాలు 8,54,000 గ్రూపులుండగా, మొత్తం డ్వాక్రా సభ్యులు సుమారుగా 86 లక్షల మంది ఉన్నారు. చంద్రన్న చేయూత కింద పసుపు-కుంకుమ క్రింద డ్వాక్రా సంఘాల్లోని ఆడపడచులకు ఒక్కొక్కరికి రూ.10,000లు అందిస్తున్నాం. ఇప్పటి వరకూ మూడు విడతలలో రూ.6,883 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మిగిలిన రూ.2000లు కూడా త్వరలోనే ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నాం. అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటి వరకూ 30 నెలల వడ్డీ అంటే రూ.2514 కోట్ల వడ్డీని బ్యాంకులకు చెల్లించడం జరిగింది. ఎన్‌టిఆర్ భరోసా కింద వృద్ధులకు, వికలాంగులకు ఇస్తున్న నెలవారీ పింఛనును రూ.200ల నుంచి మా ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.1000 కి పెంచడం జరిగింది. అలాగే 80 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్న వారికి పింఛనును రూ.500ల నుండి రూ.1500లకి పెంచడం జరిగింది. చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులకు మరియు ఎయిడ్ వ్యాధిగ్రస్తులకు రూ.1500లు ఇస్తున్నాం. రూ.2500లు శ్రీకాకుళం జిల్లాలోని కిడ్నీవ్యాధిగ్రస్తులకు వారికి ప్రతీ నెలా ఇవ్వడం జరుగుతోంది. వృద్ధాప్య పింఛను దాదాపుగా 23,99,441మందికి, వితంతు పింఛన్లు 18,87,836 మందికి, వికలాంగ పింఛన్లు 6,20,887 మందికి, చేనేత కార్మికులకు కూడా 91,234 మందికి పింఛన్లు ఇస్తున్నాం. కల్లుగీత కార్మికులకు 20,715 మందికి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు 33,784 మందికి, కిడ్నీ వ్యాధిగ్రస్తులు 2,702 మందికి ఇస్తున్నాం.

అధ్యక్షా, గతంలో ఏ ప్రభుత్వమూ ఆలోచన చేయలేదు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఆలోచన చేసి, వారి ఆదేశాల మేరకు హిజ్రాలకు కూడా దాదాపుగా 753 మందికి పింఛన్లు ఇస్తున్నాం. 33,727 మంది మత్స్యకారులకు కూడా పింఛన్లు ఇస్తున్నాం. ఒంటరి మహిళలకు, భర్త వదిలేసి చాలా ఇబ్బందులు పడుతున్న వారిని ఏ ప్రభుత్వం కూడా

పట్టించుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆలోచన చేసి 44,477 మంది ఒంటరి మహిళలకు మన ప్రభుత్వం పింఛన్లు ఇస్తోంది. మొత్తం 51,35,556 మందికి పింఛన్లు ఇస్తున్నాం. మొత్తం సంవత్సరానికి రూ. 6500 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. బ్యాంకు లింకేజీ క్రింద ఒక మహిళా సంఘానికి రూ.10 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తున్నాం. ఈ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల్లో డ్వాక్రా సంఘాలకు, బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు మొత్తం రూ.51,745 కోట్లు ఇస్తున్నాం. పేద మహిళలకు రుణాలను మంజూరు చేయడానికి స్త్రీనిధి ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా ఒక సభ్యురాలికి లక్ష రూపాయల వరకు రుణం మంజూరు చేయవచ్చు. ఈ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల్లో డ్వాక్రా సంఘాలకు స్త్రీ నిధి ద్వారా రుణాలు మొత్తం రూ.3900 కోట్లు ఇవ్వడం జరిగింది.

10.00 AM

అదే విధంగా చంద్రన్న బీమా క్రింద సహజ మరణానికి రూ.2 లక్షలు ఇస్తున్నాము. ప్రమాదవశాత్తు మరణించినా లేక పూర్తి అంగవైకల్యం ఏర్పడినా రూ.5 లక్షలు ఇస్తున్నాము. శాశ్వత, పాక్షిక అంగవైకల్యం జరిగితే రూ.2.50లక్షలు ఇస్తున్నాము. ఇప్పటివరకు నమోదైన సభ్యుల సంఖ్య సుమారు 2 కోట్ల 40 లక్షల మంది ఉన్నారు. ఇప్పటివరకు 1,64,200 మందికి సంబంధించిన క్లైములను పరిష్కరించి రూ.1947 కోట్లను చెల్లించడం జరిగింది. చంద్రన్న పెళ్లి కానుక పథకం క్రింద దివ్యాంగులకు లక్ష రూపాయలు, ముస్లిం మైనారిటీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.50 వేలు, ఎస్సీలకు రూ.40 వేలు, బీసీలకు రూ.35 వేలు ఇస్తున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 29 వేల మంది పెళ్లి కానుక పథకం క్రింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఏదేమైనా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదవాళ్లెవ్వరూ కూడా ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు అందరికీ న్యాయం చేస్తున్న విషయం తమరి ద్వారా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్నం ఉత్తరం)ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పెన్షన్స్ డిస్ట్రిబ్యూషన్ బాగానే ఉంది. కానీ ఒక రేషన్ కార్డు మీద ఒక పెన్షన్, అంటే "ఒక ఫ్యామిలీకి ఒకే పెన్షన్" అనే విధానం నడుస్తోంది. ఒక వేళ ఇద్దరు వికలాంగులు గనుక పెళ్లి చేసుకుంటే వాళ్లకు ఉండే రేషన్ కార్డు ఒక్కటే ఉంటుంది గనుక వారికి ప్రత్యేకంగా కేటాయించి, అటువంటి వాళ్లకు కూడా పెన్షన్‌ని ఇవ్వాల్సిన అవసరం ఉంది. అంతకుముందైతే వాళ్లకు రెండు పెన్షన్లు వచ్చేవి. కానీ వాళ్లు పెళ్లి చేసుకోవడం వలన ఒకే పెన్షన్ వచ్చే పరిస్థితి ఏర్పడింది. అట్లాగే దురదృష్టవశాత్తు ఒక కుటుంబంలో ఇద్దరు వికలాంగులు గనుక ఉంటే వాళ్లకు కూడా ఇద్దరిలో ఒకళ్లకే పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. దీనిని వికలాంగుల వరకు

ప్రత్యేకమైన శ్రద్ధ వహించి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ఈ సభలో ఉన్న ప్రతి గౌరవ సభ్యుడి మీద ఉంది. నేను ఇదివరకు కూడా విన్నవించుకోవడం జరిగింది. చాలా సార్లు చెప్పాను. ఇది చాలా మంచి ప్రతిపాదన, తప్పనిసరిగా చేద్దామని చెప్పడం కూడా జరిగింది. కానీ ఇప్పటివరకు అమలు పరచడం జరగలేదు. ఇంకొక్క విషయమేమంటే చంద్రన్న బీమా is a wonderful scheme, that is ప్రధానమంత్రి చంద్రన్న బీమా. ఈ పథకం క్రింద మా నియోజకవర్గంలో సుమారు ఒక 30 మంది ఇదివరకు రూ.15లు కట్టి రిసీట్స్‌ని తీసుకున్నారు. వాళ్లు పేమెంటు చేశారు రిసీట్స్ కూడా ఉన్నాయి. కానీ ఆ పేమెంట్స్‌ని తీసుకున్న వాళ్లు ఆన్‌లైన్లో రికార్డ్ చేయకపోవడం వలన, దురదృష్టవశాత్తు వీరు చనిపోయిన తర్వాత వాళ్లకు చంద్రన్న బీమా వర్తించలేదు. ఈ విషయాన్ని గౌరవ మంత్రి గారి దృష్టికి కూడా ఇదివరకు తీసుకెళ్లడం జరిగింది. తప్పనిసరిగా చూద్దాము, చాలా జెన్యూన్ ఇష్యూ అని చెప్పడం కూడా జరిగింది. కానీ అదేమి జరగడం లేదు. కాబట్టి దయచేసి దీని విషయంలో కూడా చంద్రన్న బీమాను వర్తింపజేసే విధంగా చూడాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం)ః అధ్యక్షా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు చాలా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. కానీ అక్కడక్కడా ఉన్న చిన్న చిన్న లోపాలను కూడా మనం సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు గౌరవ సభ్యులు విష్ణుకుమార్‌రాజు గారు చెప్పినట్లు, కొన్ని కుటుంబాల్లో వయోవృద్ధులు, వికలాంగులు ఉంటున్నారు. ఎవరో ఒకరికే పెన్షన్ రావడం వల్ల మిగిలిన వారికి పెన్షన్ రాకుండా పోతోంది. దానిని సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ఒంటరి మహిళల విషయంలో వారికి సర్టిఫికెట్లను ఇవ్వడంలో కొంచెం ప్రాబ్లం వస్తుంది. ముఖ్యమంత్రి గారు దయతో వాళ్లను ఆదుకోవాలని ఒంటరి మహిళల కొరకు ఆ కార్యక్రమాన్ని చేపట్టారు. కానీ వారికి సర్టిఫికెట్లను ఇవ్వడంలో సమస్యలొస్తున్నాయి. చివరిగా ఒకటి, ఎవరైతే బృహన్నలగా ఉన్నారో వారికి కూడా పెన్షన్ ఇచ్చారు. వాళ్లకు హౌసింగ్‌లో ప్రయారిటీనిచ్చారు. యాచక వృత్తిని నిరోధించాల్సిన అవసరం ఉంది. ఇన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ఇంత పెద్ద మొత్తంలో రేషన్ గానీ, హౌసింగ్‌లో గానీ, పెన్షన్ పరంగా గానీ, ఇంత భారీఎత్తున కార్యక్రమాలను చేసిన తర్వాత కూడా ఇంకా యాచక వృత్తి ఉండటం సరైన విధానం కాదు. దానిని నిరోధించడానికి మీరు ఎలాంటి చర్యలను తీసుకుంటారు? ఎందుకంటే బృహన్నలగా ఉన్నవాళ్లు రహదార్లలో ట్రాఫిక్ జామ్‌లు చేయడం, అక్కడ కార్ల దగ్గర వెంటబడి వసూలు చేసే విధానం జరుగుతోంది. అలాగే రోజు రోజుకి బెగ్గర్స్ పెరుగుతున్నారు. వాళ్లందరికీ పెన్షన్ వస్తున్నప్పటికీ ఎందువల్ల ఆ యాచకులు అక్కడ రోడ్ల మీద ఉంటున్నారు? దేవస్థానాల దగ్గర గానీ అనేక ప్రాంతాల్లో కనిపిస్తున్న ఈ

యాచక వృత్తిని నిరోధించడానికి ఎలాంటి చర్యలను చేపడతారో తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస)ః అధ్యక్షా గౌరవ సభ్యులు వేసిన ప్రశ్నలో, పేదరిక నిర్మూలన అనే దానికి Identification of Benchmark ఏమిటి? Parameters ఏమిటి? ఈ బెంచ్ మార్కు అనే దాని గురించి ఆలోచన చేస్తే, రాష్ట్రాల్లో ఎక్కడా కూడా ఈ పేదరికాన్ని గుర్తించే మెకానిజం లేదు. బహుశా అసలు ఈ సబ్జెక్టు కూడా, It is not relevant to the Women and Child Welfare Department. ఇది ప్లానింగ్ డిపార్ట్‌మెంటు క్రిందకు వస్తుందనుకుంటాను. కానీ ఇది చాలా vast subject. ఈ రోజు ఇందులో మాట్లాడుతున్నది గౌరవ మహిళా అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఏ రకంగా పేదరిక నిర్మూలనలో భాగంగా చేసే కార్యక్రమాలను గురించి గౌరవ మంత్రి గారు వివరించారు. But what is the bench mark? What is the Parameters? దీనిపైన కేంద్ర ప్రభుత్వం ఎప్పుడైనా ఏదైనా సర్వేని నిర్వహించిందా? సర్వే చేస్తే ఈ రాష్ట్రంలో ఎంత మంది బిలో పావర్టీ లైన్ క్రింద ఉన్నారు వారి సంఖ్య ఎంత? ఆ సంఖ్యను ఏ విధంగా నిర్ధారించారు? ఏ రకంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు దాని ఆధారంగా ఏ రకమైన పారామీటర్స్‌ని ఎడాప్ట్ చేస్తూ, ఆర్థిక పరమైనవి గానీ, వెల్ఫేర్ యాక్టివిటీస్‌కి సంబంధించినవి గానీ, developmental activitiesలో గానీ, ఏ రకమైన మెజర్స్‌ని తీసుకుంటున్నారు? కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేస్తుంది?

శ్రీ బూరుగుపల్లి శేషారావు (నిడదవోలు)ః అధ్యక్షా చంద్రన్న బీమా గానీ, లేక మహిళల పట్ల చేసేటువంటి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా అద్భుతంగా ఉంది. అయినా ఇవాళ saturation pointకి వెళ్లేటప్పుడు, ఎవరైతే ప్రమాదవశాత్తు గానీ, సాధారణంగా గానీ మరణించినప్పుడు చేసే కార్యక్రమంలో ఇవాళ క్లరికల్ మిస్టేక్‌లాగా ఎఫ్ఐఆర్ నమోదు చేసేటప్పుడు వాడుక పదం మహిళల విషయానికి వచ్చేసరికి "గృహిణి" అని వాళ్లు రాస్తుంటారు. సాధారణంగా పోలీసు వాళ్లు గానీ, విఆర్ఓలు గానీ నమోదు చేసేటప్పుడు వాళ్లు "గృహిణి" అని రాస్తారు. దీనిని అవకాశంగా తీసుకొని ఇన్స్యూరెన్స్ కంపెనీల వారు ఆ క్లెయిమ్స్‌ని పెండింగ్‌లో పెడుతున్నారు. యాక్చ్యువల్‌గా అక్కడ ఆల్‌రెడీ వాళ్లు ఎన్ఆర్ఇజిఎస్‌లో నమోదై ఉన్నారు. అయినప్పటికీ కావాలని కొంత తప్పుద్రోవ పట్టించడానికి చేస్తున్నారు. దీని వల్ల ప్రభుత్వాని చెడ్డ పేరు వచ్చే పరిస్థితి ఉంది. ఇంకొకటి ఏమంటే కొన్ని claims విషయంలో ఆల్‌రెడీ పోలీసు ఎంక్వైరీ అయ్యింది, పోస్ట్‌మార్టమ్ రిపోర్టు ఉంది, అన్నీ ఉన్నాయి. కాకపోతే ఫైనల్ రిపోర్టు రావాలి. ఫైనల్ రిపోర్టు కోసమని కొన్ని claims పెండింగ్‌లో ఉంటున్నాయి. ఫైనల్ రిపోర్టు వచ్చిన తర్వాత కూడా ఆ claims పరిష్కారం కావడానికి

చాలా సమయాన్ని ఇన్స్యూరెన్స్ కంపెనీల వారు తీసుకుంటున్నారు. అంటే ఇందులో మన ప్రభుత్వం గానీ లేకపోతే మన సిబ్బంది పని తీరులో గానీ ఎక్కడా ఇబ్బంది లేదు. వాళ్లు అలా చేసి ఆ టైమ్‌బౌండింగ్‌లో జరగవలసిన దానిని పద్ధతి ప్రకారం జరగనప్పుడు అవి పెండింగ్ పడిపోయి వాటి పర్సుయేషన్ మనం చూసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిని చేస్తే, ఎందుచేతంటే చంద్రన్న బీమా అన్నది చాలా గొప్ప పథకం. చాలా మంది పేదవాళ్లకు మేలు చేసే పథకం. వాళ్లు ఏదైనా ప్రమాదవశాత్తు గానీ, లేక సాధారణ మరణం ద్వారా గానీ 50 సంవత్సరాల లోపు మరణిస్తే, దానిని saturation క్రిందకు తీసుకుపోవడానికి ఇంకా బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి దీని మీద తగిన చర్యలను తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈ ప్రశ్న చాలా విస్తృతమైన పరిధిని కలిగిన ప్రశ్న. ఎంత మంది సభ్యులు అడిగినా ఇంకా మిగిలే ఉంటుంది. కాబట్టి మంత్రి గారూ..

(ఈ దశలో శ్రీమతి గిడ్డి ఈశ్వరితోబాటు మరి కొందరు గౌరవ సభ్యులు తమకు మాట్లాడే అవకాశం కల్పించాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగింది)

శ్రీమతి పరిటాల సునీతమ్మ: అధ్యక్షా గౌరవ సభ్యులు విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ "ఒక కుటుంబానికి ఒకే పెన్షన్" అమలులో ఉందన్న విషయాన్ని చెప్పడం జరిగింది. ఈ కేసులో ప్రత్యేకంగా వికలాంగులకు తప్పకుండా న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను. అలాంటి కేసులు ఏవైనా ఇంటే ఆ వివరాలను మాకు పంపించాల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను. చంద్రన్న బీమా అనేది ఇది చాలా మంచి పథకం. ఎవరైనా సాధారణ మరణం పొందితే రూ.2 లక్షలు ఇస్తున్నాం. ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే, కనీసం బంధువులు కూడా వచ్చి మాట్లాడే పరిస్థితి ఈరోజుల్లో ఉంటడం లేదు. అలాంటి పరిస్థిత్తుల్లో చంద్రన్న ఒక పెద్ద కొడుకుగా, పెద్ద అన్నగా ఉండి ఈరోజు చంద్రన్న బీమాను అందిస్తున్నారు. రసీదు ఉన్న బీమా కేసుల వివరాలను కూడా మాకు పంపిస్తే వాళ్లకు కూడా న్యాయం చేస్తామని ప్రత్యేకంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పేదరికం గుర్తింపు కొరకు కూడా 2400 క్లెయింలను గ్రామాల్లో పొందడానికి కావాల్సిన మొత్తాన్ని బెంచ్‌మార్క్‌గా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుంది. గౌరవ సభ్యులు శేషారావు గారు కూడా అడిగారు. బీమా క్లెయింల పరిష్కారంలో సమస్యల గురించి బీమా కంపెనీలతో తప్పకుండా ప్రత్యేకంగా చర్చిస్తామని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

10.10 AM

మిస్టర్ స్పీకర్: గిడ్డి ఈశ్వరి గారూ.....

శ్రీమతి గిడ్డి ఈశ్వరి (పాడేరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఏదైతే ఇప్పుడు పసుపు-కుంకుమ కానుక క్రింద పేద మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రూ.10 వేలను చంద్రన్న పసుపు కుంకుమ క్రింద రాష్ట్రంలోని మహిళలకు ఇస్తున్నారు. అందులో ఇప్పటికే రూ. 8 వేలను మహిళల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది. కానీ, మా ప్రాంతాలలో ఆ రూ. 8 వేల మొత్తాన్ని కూడా మహిళా సభ్యులకు బ్యాంకు అధికారులు ఇవ్వడం లేదు. ఏమని అడిగితే మీకు గతంలో కట్టవల్సిన బ్యాంకు రుణం పెండింగ్‌లో ఉంది. కాబట్టి కచ్చితంగా ఆ అమౌంట్‌ను కట్ చేస్తున్నామని చెప్పి బ్యాంకు మేనేజర్స్ చెప్పడం జరుగుతోంది. అంతేకాదు, మహిళలు ఎవరైనా బ్యాంకు రుణాల కోసం బ్యాంకుల వద్దకు వెళ్లినాసరే సంబంధిత బ్యాంకు యాజమాన్యం రుణం ఇచ్చే విషయంలో సహకరించడం లేదు. ముఖ్యంగా మా గిరిజన ప్రాంతాల్లో రుణాలను బ్యాంకు మేనేజర్స్ ఇవ్వకపోవడం జరుగుతోంది. దయచేసి తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. దాన్ని కూడా సవరించి మహిళలకు త్వరితగతిన రుణాలు అందేటట్టుగా చర్యలు తీసుకోవాలని చెప్పి తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీమతి పరిటాల సునీతమ్మ: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అడిగిన విషయంలో నిన్ననే మేం పదమూడు జిల్లాల్లోని ప్రాజెక్టు డైరెక్టర్లతో ఒక రివ్యూ మీటింగ్ పెట్టి ఇ.సి. లో నిర్ణయం కూడా తీసుకున్నాం. అందులో భాగంగా రాష్ట్రంలో ఎక్కడైనా చంద్రన్న పసుపు-కుంకుమ కానుక క్రింద రూ. 10 వేలు సక్రమంగా ప్రతి ఒక్క సభ్యురాలికి కూడా అందాలి. ఏ ఒక్కరికైనా ఆ మొత్తం అందకపోతే ఇది మంచిది కాదనే ఆలోచనతో మేం నిన్న కూడా ఒక ఇ.సి.లో నిర్ణయం తీసుకుని, వాళ్లను కూడా ఒక సర్వే చేయమని చెప్పడం జరిగింది. పి.డి.లు రేపటి నుంచి ప్రతి గ్రామానికి వెళ్లి ప్రతి గ్రూపులోని సభ్యుల దగ్గరకు వెళ్లి ఎవరికి మొత్తం అందింది, ఇంకా ఎవరికి మొత్తం రాలేదనే విషయంలో సమాచారం తీసుకుని ఆ విధంగా సొమ్ము అందని వాళ్ల లిస్ట్ తీసుకుని రమ్మని చెప్పడం జరిగింది. ఎవరికైనా రాకపోతే తప్పకుండా చంద్రన్న పసుపు-కుంకుమ కానుక క్రింద ప్రభుత్వం రూ. 10 వేలు చెల్లిస్తుందని చెప్పి కూడా మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: No, మెంబర్ అడిగేదేమిటంటే, పసుపు-కుంకుమ కానుక క్రింద డబ్బులు ప్రభుత్వం ఇచ్చినా కూడా బ్యాంకులో వేరే రుణం ఉంది కాబట్టి ఆ సొమ్మును మినహాయించుకుంటున్నారనేది ప్రశ్న. దానికేమైనా ఉంటే చెప్పండి.

శ్రీమతి పరిటాల సునీతమ్మ: అధ్యక్షా, అలాంటివే సార్. బ్యాంకుల్లో మేం సర్వే చేసేది కూడా అదే. గ్రూపు సభ్యుల దగ్గరకు వెళ్లి కూడా మాట్లాడేదేమిటంటే, చంద్రన్న కానుక క్రింద ఎవరికి డబ్బులు

వచ్చాయి, ఇంకా ఎంత మందికి డబ్బులు రాలేదని గానీ, ఎక్కడ సొమ్ము ఆగిందని గానీ, బ్యాంకుల్లో సొమ్ము ఆగిందా అని గానీ, వచ్చిన సొమ్ముకు సంబంధించిన సమాచారాన్ని బ్యాంకు నుంచి చేరడంలేదా అనే విషయాలను తెలుసుకోవడానికే సర్వేను నిర్వహిస్తున్నాం. పి.డి.ల నుంచి సమాచారాన్ని తెప్పించుకుని మొత్తం రానటువంటి మహిళా సభ్యులకు తప్పకుండా చంద్రన్న పసుపు-కుంకుమ కానుక క్రింద రూ. 10 వేలు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: O.K. Next Question No. 3997 (33) Minister for Human Resources Development .....

పేద, బలహీనవర్గాల వారికి ఉచిత విద్య

ప్రశ్న నెం. 3997

సర్వశ్రీ
కోవ రఘుపతి,
పెన్మెత్స రామకృష్ణ రెడ్డి,
బుడి ముత్యాలనాయుడు,
జంకె వెంకట రెడ్డి,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) రాష్ట్రంలో జూన్, 2014 నుండి 2018 జూన్ వరకు పేద మరియు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి :

బి) ఇప్పటి వరకు కె.జి నుండి పి.జి వరకు ఉచిత విద్యను పొందుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత :

సి) లేనట్లయితే, పేద విద్యార్థులకు ఎప్పటిలోగా ఉచిత విద్యను అందించడమవుతుంది?

గౌరవ సమాధానం :

ఎ) ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలన్నింటిలో 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తున్నది. అండర్ గ్రాడ్యుయేషన్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విషయంలో, పేద విద్యార్థుల సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా ఆదాయ ధృవపత్రాన్ని ఆధారంగా చేసుకుని ఫీజును తిరిగి చెల్లించడం జరుగుతున్నది.

బి) ఇప్పటి వరకు కె.జి నుండి పి.జి వరకు ఉచిత విద్యను మరియు ఫీజు తిరిగి చెల్లింపును పొందుతున్న విద్యార్థుల సంఖ్య గురించి వివరాలను అనుబంధంలో పేర్కొనడమయింది.

సి) వాస్తవ స్ఫూర్తితో పేద విద్యార్థులకు ఉచిత విద్యను మరియు ఫీజు తిరిగి చెల్లింపును అందించడమవుతున్నది.

అనుబంధం

" పేద మరియు బలహీన వర్గాలకు ఉచిత విద్య" కు సంబంధించి ప్రశ్న నెం.3997 లోని (బి) కు సమాధానం.

1. 2104 నుండి 2018 వరకు ఉచిత విద్య సమకూర్చబడిన విద్యార్థుల సంఖ్య ఈ క్రింది విధంగా ఉన్నది.

ఎ) 1 నుండి 10 వ తరగతి విద్యార్థులు :

వరుస సంఖ్య	సంవత్సరం	విద్యార్థుల సంఖ్య
1.	2014-15	4031000
2.	2015-16	3750000
3.	2016-17	3583000
4.	2017-18	3541000

బి) ఇంటర్మీడియట్ విద్యార్థులు :

వరుస సంఖ్య	సంవత్సరం	విద్యార్థుల సంఖ్య
1.	2014-15	446547
2.	2015-16	456317
3.	2016-17	486417
4.	2017-18	482763

సి) పాలిటెక్నిక్ విద్యార్థులు :

వరుస సంఖ్య	సంవత్సరం	విద్యార్థుల సంఖ్య
1.	2014-15	52456
2.	2015-16	47638
3.	2016-17	42356
4.	2017-18	38629

2. 2014 నుండి 2018 వరకు ఫీజు తిరిగి చెల్లింపు ద్వారా లబ్ది పొందిన అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఖ్య.

ఎ) గ్రాడ్యుయేట్ విద్యార్థులు :

వరుస సంఖ్య	సంవత్సరం	విద్యార్థుల సంఖ్య
1.	2014-15	448892
2.	2015-16	462881
3.	2016-17	480011
4.	2017-18	510659

బి) పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల :

వరుస సంఖ్య	సంవత్సరం	విద్యార్థుల సంఖ్య
1.	2014-15	85706
2.	2015-16	77224
3.	2016-17	80506
4.	2017-18	75279

సి) ప్రొఫెషనల్ కోర్సు విద్యార్థులు :

వరుస సంఖ్య	సంవత్సరం	విద్యార్థుల సంఖ్య
1.	2014-15	355857
2.	2015-16	371912
3.	2016-17	361422
4.	2017-18	346178

పై వాటికి అదనంగా 1 నుండి 10 వ తరగతుల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు మున్నగున్నవి మరియు VIII నుండి IX బాలిక విద్యార్థులకు సైకిళ్ళను ప్రభుత్వం సమకూరుస్తున్నది. ఉన్నత పాఠశాలల్లో వర్చువల్ తరగతి గదులు మరియు డిజిటల్ తరగతి గదులు కూడా ఏర్పాటు చేయడమవుతున్నది. 2018-19 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించడమయింది. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, మన టివి, డిజిటల్ తరగతి గది సదుపాయాలను సమకూర్చడమవుతున్నది.

మిస్టర్ స్పీకర్: రాజు గారూ.....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, కె.జి. టు పి.జి. అనే స్లోగన్ చాలా బాగుంది. బ్రహ్మాండంగా ఉంది. కానీ దురదృష్టమేమిటంటే, అందరికీ తెలిసినదే. 25% మేరకు రాష్ట్రంలో పేద విద్యార్థులు ఎవరైతే ఉన్నారో, వారికి కార్పొరేట్ స్కూల్స్‌లో కూడా ఉచిత విద్య అందించవల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. కానీ, ఇప్పుడు కార్పొరేట్ స్కూల్స్ కోర్టును ఆశ్రయించి మాకు ఇది వర్తించదని చెప్పి పేద విద్యార్థులు ఒక కార్పొరేట్ స్కూల్‌కు వెళ్లి చదువుకునే పరిస్థితి కూడా లేదు. గౌరవ మంత్రివర్యులు కూడా దీని మీద స్పందించాల్సిన అవసరముంది. తప్పనిసరిగా బయట కార్పొరేట్ స్కూల్స్ పేరుకు మాత్రమే కార్పొరేట్. ఉదయం నుంచి సాయంత్రం వరకు, రాత్రి వరకు కూడా విద్యార్థులను చదివించి, ఒకవేళ విద్యార్థి డే స్కాలరై ఉండి హాస్టల్ కనుక కాకపోతే, అటువంటి విద్యార్థుల తల్లిదండ్రులు తెల్లవారుజామునే పొద్దుటే ఫోన్ ద్వారా యాజమాన్యానికి ఎస్.ఎం.ఎస్. చేయాలట. మా బాబు నిద్ర లేచాడు, మేం చదివిస్తున్నామని ఎస్.ఎం.ఎస్. చేయాలని చెబుతున్నారు. అటువంటి పరిస్థితుల్లో పేరెంట్స్‌కు కూడా ఇదేదో చాలా బాగుందని చెప్పి పక్క వాళ్లు చెప్పిన మూలానే వాళ్లందరు కూడా పెద్ద పెద్ద స్కూల్స్ నందు చేర్పిస్తున్నారు. ఇక్కడ స్కూల్స్ పేర్లు చెబితే బాగుండదు. అందరికీ తెలిసిన విషయమే. అలాంటి పెద్ద పెద్ద స్కూల్స్‌లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పిస్తున్నారు. తద్వారా కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరుతో దోచేస్తున్నాయి. విశాఖపట్టణంలో కొన్ని

స్కూల్స్ ఉన్నాయి. సంవత్సరానికి లక్ష రూపాయల ఫీజు. ఎల్.కె.జి, యు.కె.జి లేదా Second Standard కానివ్వండి, ఆ విధంగా లక్ష రూపాయల ఫీజును ఆయా స్కూల్స్ వసూలు చేస్తున్నాయి. మేం ఇంజనీరింగ్ విద్యను చదివేరోజుల్లో సంవత్సరానికి నేను రూ. 3,600/- లు ఫీజు క్రింద చెల్లించాను. ఇప్పుడు లక్షల్లో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నాయి. ఫీజుల నియంత్రణ అనేది లేకుండా పోయింది. తప్పనిసరిగా ఆయా కళాశాలల్లో అధిక ఫీజులు వసూలు చేయడం మూలాన యాజమాన్యాలు కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నాయి. విద్య అనేది దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి, future generations కు మంచి వ్యక్తులను, సంస్కారవంతుల్ని తయారుచేయవల్సిన ప్లేసెస్‌లో చిన్నప్పటి నుంచి లక్షలాది రూపాయలను ఫీజు రూపంలో పేరెంట్స్ విద్యాసంస్థల్లో ఖర్చు చేసి ఆయా సంస్థల్లో జాయిన్ చేసే పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే, ఈ స్కూల్స్‌లో ఇంగ్లీషు మీడియం మీద ఉన్న మోజుతోటి తల్లిదండ్రులు ఆ విధంగా ప్రైవేటు విద్యాసంస్థలను ఆశ్రయించడం జరుగుతోంది. కాబట్టి ఫీజు నియంత్రణ చేయవల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఫీజు అనేది reasonable గా ఉండాలి గానీ అధికంగా ఫీజు రూపంలో దోచుకోవడం కాదు. అదొక్కటే కాకుండా ప్రభుత్వం టైమింగ్స్ విషయంలో కూడా చర్యలు తీసుకోవాలి. కోళ్ల పెంపకం ఎలా ఉందో, ఆ విధంగా బ్రాయిలర్ కోళ్లను ఎట్లా పెంచుతారో అదే విధానం విద్యార్థులపైన కార్పొరేట్ విద్యా సంస్థలు అవలంభిస్తున్నాయి. దీని పైన తల్లిదండ్రులు బాధపడినప్పటికి కూడా వాళ్లు బయట చెప్పలేనటువంటి పరిస్థితి ఉంది.

MR. SPEAKER: అసలు, the Question is about Free Education. You are talking about Corporate Education.....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, కార్పొరేట్ స్కూల్స్ నందు కూడా ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలి. దేశంలోని మూడు రాష్ట్రాల్లో మాత్రమే ఫ్రీ ఎడ్యుకేషన్ విధానం అమలు అవుతోంది. మన రాష్ట్రంలో కూడా ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాల్సిన అవసరముంది. ఎందుకంటే, మన రాష్ట్రం అన్నింటిలో forefront కదా! మన రాష్ట్రం అన్నింటిలో అభివృద్ధి చెందుతోంది. కాబట్టి ఫ్రీ ఎడ్యుకేషన్‌లో కూడా అభివృద్ధి చెందాల్సిన అవసరముందనే విషయాన్ని మీద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: జోగేశ్వరరావు గారూ brief please. Every Member I request to cooperate. Otherwise we can't complete the agenda.

శ్రీ వి.జోగేశ్వరరావు: సార్, ఇప్పుడు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో మార్పువచ్చిన కారణంగా విద్యార్థులు ఇవాళ పదికి పది మార్కులు తెచ్చుకుంటున్న పరిస్థితి కనబడుతోంది. రాష్ట్రంలోని చాలా స్కూల్స్ నందు కూడా ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టారు. కానీ, మా కపిలేశ్వరపురం మండలంలోని టేకి గ్రామంలోని పాఠశాలలో ఇంగ్లీషు మీడియం కావాలని చెప్పి తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. దానితోపాటుగా రాయవరం మండలంలోని చెల్లూరు గ్రామంలోని పాఠశాలలో కూడా ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలని ప్రజానీకం

అడుగుతోంది. కావున గౌరవ మంత్రి గారు అంశాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవల్సిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: సూర్యారావు గారూ.....

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: ధన్యవాదాలు అధ్యక్షా, ఇవాళ రాష్ట్రంలో మరీ ముఖ్యంగా మనలాంటి బాధ్యత కల్గినటువంటి వ్యక్తులందరూ కూడా విద్యా వ్యవస్థ గురించి చర్చించుకోవడం జరుగుతోంది. స్కూల్ ఎడ్యుకేషన్ పైన తప్పనిసరిగా ఒక నియంత్రణ అనేది ఉండాల్సిన అవసరముంది. ముఖ్యంగా ఫీజుల విషయంలో ఎల్.కె.జి. స్టూడెంట్‌కు ఫలానా మొత్తం ఫీజు, మొదటి తరగతి నుంచి పదవ తరగతి విద్య వరకు ఈ మాదిరి ఫీజు మాత్రమే విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించండి అని చెప్పాల్సిన అవసరముంది. కార్పొరేట్ విద్యా సంస్థలు గానీ, సెమి కార్పొరేట్ విద్యాసంస్థలు కానీ, లేకపోతే ఇతరత్రా స్వచ్ఛంద సంస్థలు పెట్టుకున్న స్కూల్స్ కావచ్చు. ఎందుకంటే Higher Education విషయంలో ఫీజుల విషయంలో నియంత్రణ అనేది ఉంది. అది దాటి రూపాయి కూడా అదనంగా పేరెంట్స్ చెల్లించడం లేదు. ముఖ్యంగా కాలేజీల్లో డిప్లామో విద్యకు గానీ, ఇంజనీరింగ్‌కు గానీ, బి.పి.ఎడ్., డి.ఎడ్ అయినా, బి.ఎడ్ అయినా, లేకపోతే ఫార్మశీ అయినా సరే. ఏదైనా సరే మనం నిర్దేశించినటువంటి ఫీజులున్నాయో, ఆ మేర దాటి ఒక్క రూపాయి కూడా ఎవరూ ఫీజు క్రింద ఎక్కువగా చెల్లించడం లేదు. అదే విధంగా స్కూల్ ఎడ్యుకేషన్‌లో కూడా నిర్భంధంగా ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ఇవ్వాలి. కార్పొరేట్ స్కూల్‌లో ఫలానా మొత్తం ఫీజు ఎల్.కె.జి.కి అని చెప్పగలగాలి. లేకుంటే ఇప్పుడు లక్షలకు లక్షల రూపాయలు ఫీజుల క్రింద కార్పొరేట్ విద్యాసంస్థలు క్రింది తరగతులకు తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నాయి. ఆ విషయంలో ప్రతి ఒక్కరు కూడా ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే, మన పిల్లల భవిష్యతు కోసం మనకు ఉన్న ఆస్తిపాస్తులను అమ్మేసి గానీ, తనఖా పెట్టి గానీ, అప్పు చేసి గానీ చదివించుకునే పరిస్థితి ఉంది. కేవలం మనం పిల్లల యొక్క భవిష్యతు కోసమే ఆలోచిస్తున్నాం తప్ప వేరొకటి కాదు. కార్పొరేట్ స్కూల్స్‌కు ప్రభుత్వ భయం అనేది ఉండాల్సిన అవసరముంది. ఫీజుల విషయంలో ప్రభుత్వ అజమాయిషి అనేది ఎప్పటికప్పుడు చేయాల్సిన అవసరముంది. అది చేయని మూలంగా, దాని మీద సరైనటువంటి ఆసక్తి మనం చూపకపోవడం మూలంగా ఇబ్బందులు వస్తున్నాయి. అందుచేత నేను తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను మనం అందిస్తున్నాం. విద్యా వ్యవస్థను discipline గా ప్రభుత్వం నడిపిస్తోంది. But, at the same time, ఫీజుల విషయంలో కొంత వరకు నియంత్రణలో మంచి పేరు మన ప్రభుత్వానికి ఎలాగూ వచ్చింది. దాన్ని ఇంకా మనం పెంచుకునే వాళ్లమౌతామని చెప్పి మీద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: గద్దె రామ్మోహన్ రావు గారూ .....

శ్రీ గద్దె రామ్మోహన్ రావు(విజయవాడ తూర్పు)ఃథ్యాంక్యూ సార్, విజయవాడ నగరంలో కృష్ణలంక ప్రాంతమనేది టౌన్‌కు ఒకపక్కకు ఉంటుంది. అక్కడ చదువుకునే విద్యార్థులు ఎవరైనాసరే ఏ

కాలేజీకి వెళ్లాలన్నా రెండు ప్రధానమైన రోడ్లను దాటి వెళ్లాలి. అంటే నంబర్ చెప్పలేను కానీ, చాలా మంది విద్యార్థులు ఆ రోడ్ల మీద యాక్సిడెంట్లకు గురై ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యంగా శ్రీ గంటా శ్రీనివాసరావు గారు విద్యా శాఖ మంత్రి అయిన తరువాత తాము కోరిన మీదట జూనియర్ కళాశాలను అక్కడ శాంక్షన్ చేశారు. భవన నిర్మాణానికి కూడా డబ్బులు ఇచ్చారు. తద్వారా చక్కటి భవనాల్లో జూనియర్ కళాశాల నిర్వహింపబడుతోంది. నా రిక్వెస్ట్ ఏమిటంటే, అక్కడ డిగ్రీ కళాశాలను కూడా అదే భవనాల్లో ఇస్తే చాలా helpful గా ఉంటుంది. అలాంటి ఆలోచన గానీ, లేదా ఇచ్చే ఆలోచన గానీ, ఏమైనా ప్రభుత్వానికి ఉంటే, తెలియజేయవల్సిందిగా మీ ద్వారా నేను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు అలాగే జోగేశ్వరరావు గారు, సూర్యారావు గారు, సోదరులు గద్దె రామ్మోహన్ రావు గారు కూడా ఈ ప్రశ్నకు సంబంధించి కొన్ని విషయాలను ప్రస్తావించారు. అధ్యక్షా, కొత్తగా ఏర్పడిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనం గతంలో చెప్పుకున్నట్టుగానే ఎప్పుడూ లేని విధంగా highest priority ఎడ్యుకేషన్‌కు ఇస్తున్నాం. ముఖ్యంగా లోటు బడ్జెట్‌లో కూడా 15% of the Budget, అంటే రూ. 25 వేల కోట్లు ఎడ్యుకేషన్ మీద పెట్టడం జరిగింది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల దగ్గర్నుంచి రెండు జతల యూనిఫార్మ్స్, మధ్యాహ్న భోజనం వంటి వాటిని అందించడం జరుగుతోంది. కొత్తగా ఈ సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్య చదివే విద్యార్థులకు కూడా ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతోంది. అలాగే డిజిటల్ క్లాస్‌రూమ్స్, వర్చువల్ క్లాస్‌రూమ్స్‌తో పాటు 8వ తరగతి మరియు తొమ్మిదవ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిళ్ల పంపిణీ చేయడం జరుగుతోంది. అలాగే ప్రతిభా అవార్డ్స్‌ను కూడా ఉత్తమ విద్యార్థులకు ఇవ్వడం జరుగుతోంది.

10.20 AM

ప్రధానంగా విష్ణుకుమార్ రాజు గారు అడిగిన కార్పోరేట్ స్కూల్స్‌లో 25 శాతం ఏదైతే రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం ఇవ్వాల్సి ఉందో 25 శాతం దాని గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత ఈ 25శాతం కూడా మొత్తం ఏమి చెప్పారంటే, అనాథ పిల్లల ప్రత్యేక అవసరాల కోసం 5 శాతం, షెడ్యూల్డ్ క్యాస్ట్‌కు 10 శాతం, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు 4 శాతం, మైనారిటీస్, వెనుకబడిన తరగతుల వారందరకూ కలిసి 6 శాతంతో ప్రైవేట్ కార్పోరేట్ స్కూల్స్‌లో అడ్మిషన్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిపై హైదరాబాద్ లో ఉన్న CHIREC International School వారు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం జరిగింది. దానిని అమలు చేయడానికి వీలు కాకుండా స్టే ఇచ్చారు.

రెండవది దీనిమీద ఇంకొక వర్షన్ ఏమిటంటే ఏదైతే ఈ కార్పోరేట్ స్కూల్స్‌లో మనం 25 శాతం ప్రవేశాలను అమలు చేస్తే, వాళ్లు ఏదైతే ఫీజులు వసూలు చేస్తున్నారో ఆ మొత్తాన్ని ప్రభుత్వం ఇవ్వాలనేది కూడా వారి డిమాండ్. అయితే వారు ఏ ఫీజు వసూలు చేస్తామన్నారు, నిజమా కాదా అనేది కూడా జిల్లా ఫీజు నియంత్రణా కమిటీని వేసి ఎంత ఫీజు వసూలు చేయాలనేది నియమ నిబంధనలను ప్రభుత్వం ఏర్పరచింది. తిరిగి దానిమీద కూడా వారు కోర్టుకు వెళ్లి మేము ఏ ఫీజులు వసూలు చేయాలనేదానిమీద ఎస్టాబ్లిష్‌మెంట్, సాలరీస్, ఇతర మౌలిక సదుపాయాలు, ఇవన్నీ చూసుకుని దానిప్రకారం మేము ఫీజులు వసూలు చేస్తామని, దీనిపై ప్రభుత్వ నియంత్రణ ఉండరాదు అంటూ కోర్టు నుండి స్టే తీసుకువచ్చారు. ఏదేమైనా ప్రభుత్వం కార్పోరేట్ స్కూల్ ఫీజులు, టైమింగ్స్ ఇతరత్ర అన్నింటిపై ప్రభుత్వం దృష్టి సారించింది. గత కొద్ది రోజులుగా కార్పోరేట్ స్కూల్స్‌పై దృష్టి సారించి ఉదయం ఎన్ని గంటలకు క్లాసెస్ మొదలు కావాలి, ఎన్ని గంటలు క్లాసెస్ ఉండాలి, హాలిడేస్ ఎలా చేయాలి వంటి ఇతరత్ర కార్యకలాపాలన్నింటిపై పరిశీలన చేయడం జరిగింది. అలాగే గౌరవ సభ్యులు జోగేశ్వరరావు గారు ఇంగ్లీషు మీడియం స్కూల్ అడుగుతున్నారు. అక్కడే కాకుండా అన్ని హైస్కూల్స్‌లో తెలుగు మీడియం స్కూల్స్‌తో సమానంగా ఇంగ్లీషు మీడియం స్కూల్స్ పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నాం. అలాగే సభ్యులు గద్దె రామ్మోహన్ రావు గారు చెప్పిన డిగ్రీ కళాశాల విషయంపై ఇప్పుడు మరో ప్రశ్నకు సమాధానం చెప్పాల్సి ఉంది అందులో భాగంగా చెప్పగలను.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నంబరు 3967 మినిష్టర్ ఫర్ అగ్రికల్చర్..

ప్రశ్న నంబరుః 3967 (34)
సభ్యులు
శ్రీ జనార్ధన్ రెడ్డి బి.సి.

బిందు, తుంపర్ల సేద్య పరికరాలు, రెయిన్‌గన్‌లను సబ్సిడీపై రైతులకు అందించుట

గౌరవ నీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారుః

ఎ) నీటి వినియోగం తగ్గించడానికి మరియు ఎక్కువ దిగుబడిని పొందడానికి రాష్ట్రంలో సన్న మధ్య తరగతి మరియు పెద్ద రైతులందరికి 90 శాతం సబ్సిడీతో బిందు, తుంపర మరియు రైన్‌గన్‌లను సమకూర్చడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా ఃఃః

రైతులు ఎక్కువగా ఉండరు కాబట్టి తక్కువగా ఉంటారు. కాబట్టి 90 శాతం సబ్సిడీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ఃరవికుమార్ గారు..

శ్రీ జి.రవికుమార్ (అద్దంకి)ఃఅధ్యక్షా వ్యవసాయానికి సంబంధించి నీటి వినియోగం తగ్గించి, వ్యవసాయ దిగుబడులు పెంచాలంటే కచ్చితంగా వ్యవసాయ పరికరాలకు సంబంధించి సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. కేవలం 50 శాతం మాత్రమే ఇస్తున్నారు. ప్రకాశం జిల్లా వంటి ప్రాంతాల్లో వర్షాభావం తక్కువుగా ఉన్నందున రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం డ్రిప్ ఇరిగేషన్‌కు వచ్చేసరికి పది ఎకరాల వరకు 90శాతం సబ్సిడీ ఇస్తున్నారు. గతంలో పండ్ల తోటలకు మాత్రమే డ్రిప్ ఇరిగేషన్ వాడే వారు. ఈరోజు నీటి కొరత కారణంగా మిర్చిపంట సాగుకు కూడా నీరు అందిస్తున్నారు. Sprinklers and Rain guns కు వచ్చే సరికి 50 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. శనగ వంటి మెట్ట పంటల సాగుబడికి కూడా Sprinklers వాడుతున్నారు. వాటికి కూడా 50 నుండి 90 శాతం వరకు సబ్సిడీ ఇవ్వాలని తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ఃమినిష్టర్ గారు..

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఃఅధ్యక్ష , సభ్యులు బీసీ జనార్థన రెడ్డి గారు, రవికుమార్ గారు వ్యవసాయ పరికరాలపై సబ్సిడీ విషయంలో Sprinklers కు కూడా 90 శాతం చేయమని కోరారు. ఈరోజు Andhra Pradesh Micro Irrigation Projects (APMIP)లో కేంద్ర ప్రభుత్వం నిర్ధారించిన సబ్సిడీ కన్నా మనం చాలా ఎక్కువుగా ఇస్తున్నాము. ఉదాహరణకు ఈరోజు చిన్న మరియు సన్నకారు రైతులకు కేంద్రప్రభుత్వ వాటా 33 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 22 శాతం, టోటల్ సబ్సిడీ 55 శాతం. చిన్న, సన్నకారు రైతులు కాకుండా ఇతర రైతులకు కేంద్రప్రభుత్వం 27 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 18 శాతంతో 45 శాతం సబ్సిడీ ఇవ్వాలి. ఈ రోజు మనం డ్రిప్ ఇరిగేషన్‌కు ఎస్సీ, ఎస్టీలకు చెందిన చిన్న, సన్నకారు రైతులకు నూరు శాతంతో అయిదు ఎకరాల వరకు రూ.2లక్షలు సబ్సిడీ ఇస్తున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మ్యాగ్జిమమ్ 55 శాతం సబ్సిడీని ఫిక్స్ చేసింది. ఎస్సీ, ఎస్టీ కాకుండా ఇతర చిన్న, సన్నకారు రైతులకు అయిదు ఎకరాల వరకు 90 శాతం అంటే రూ.2లక్షల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నాం. అలాగే మధ్యతరహా రైతులు రాయలసీమలోని నాలుగు జిల్లాలు మరియు ప్రకాశం జిల్లా రైతులు, ఐటీడీఏ ప్రాంతాల్లోని రైతులకు అయిదు ఎకరాల నుండి పది ఎకరాల వరకు 90 శాతం అంటే రూ.2.80లక్షలు సబ్సిడీ ఇస్తున్నాం. కోస్తా జిల్లాల్లోని మధ్యతరహా రైతులకు అయిదు నుండి పది ఎకరాల వరకు ప్రకాశం

జిల్లా తప్ప రూ.2.80 లక్షలతో 70 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. వారికి 90శాతం సబ్సిడీ ఇస్తే, ఇక్కడ 70శాతం సబ్సిడీ ఇస్తున్నాం. అలాగే పెద్ద రైతులకు 50శాతం సబ్సిడీ ఇస్తున్నాం. అమౌంట్ రూ.4లక్షలు ఇస్తున్నాం. Sprinklers విషయంలో total irrespective of all categories అయిదు ఎకరాల వరకు 50 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. Sprinklers లో మీడియం ఫార్మర్స్ అయిదు నుండి పది ఎకరాల పైబడిన రైతులకు కూడా 50 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం రూ.420కోట్లు ఇస్తే, గత సంవత్సరం రూ.740 కోట్లు మనం పెట్టాం. ఈ సంవత్సరం రూ.980కోట్లు నాబార్డ్ లోన్ తీసుకుని మనం ఇస్తున్నాం. ఈ సంవత్సరం ఏడు లక్షల ఎకరాల్లో Drip and Sprinklers కు టార్గెట్ పెట్టాం. ముఖ్యమంత్రి గారు Horticulture conversion ఒకటి అవి ఇప్పటికే 40 లక్షల ఎకరాల్లో చేపట్టాం. దానిని కోటి ఎకరాలకు హార్టికల్చర్ కింద మార్చాలని, అందులోనూ బిందు, తుంపర్ల సేద్యంలో ముఖ్యమంత్రి గారు అత్యధిక లక్ష్యాన్ని నిర్ధారించి ఉన్నారు. 2019లోగా 32లక్షలకు తీసుకు వెళ్లాలనేది ముఖ్యమంత్రి గారి లక్ష్యం అని నేను తెలియజేస్తున్నాను. అయితే నేను ఏమంటున్నాను అంటే ఈ డ్రిప్ విషయంలో చాలా లిబరల్‌గా మనం సబ్సిడీ ఇస్తున్నాం. Sprinklers కు మాత్రం 50 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. మన గౌరవ సభ్యులు ఆ సబ్సిడీని పెంచాల్సిందిగా కోరుతున్నారు, దానిని కూడా పరిశీలిస్తాము.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నంబరు 4035 మినిష్టర్ ఫర్ మైన్స్..

ప్రశ్న నంబరు.4035 (35) **కావలి నియోజకవర్గంలో అక్రమంగా గనుల తవ్వకం**

సభ్యులు
శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

గౌరవనీయులైన గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా :

ఎ) కావలి నియోజకవర్గం దగదర్తి మండలం లోని కౌర్ గుంటలో మైనింగ్ కొనసాగుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా :

బి) అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి :

సి) అక్రమ మైనింగ్ కోసం త్రవ్విన గుంటలలోకి పిల్లలు పడి చనిపోయేందుకు ఆస్కారం ఉందన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా, అయితే ప్రభుత్వం ఆ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి శ్రీ వెంకట సుజయకృష్ణ రంగారావు గారి సమాధానం ఃఃః

శ్రీమతి కిమిడి మృణాళినిః అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్. మాట్లాడేందుకు సభ్యులు ఎవరూ లేవలేదని..

మిస్టర్ స్పీకర్ః ఇంకొక క్వశ్చన్ రూపంలో, ఇంకొక ఫార్మ్‌లో రండి మీరు.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః బుచ్చయ్య చౌదరిగారూ

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, ఏదైతే క్వారీయింగ్ జరుగుతుందో, రాష్ట్రంలో క్వారీయింగ్ జరిగిన తర్వాత కొన్ని ప్రాంతాల్లో 60 అడుగులు, 80 అడుగులు గోతులు తీసి వదిలేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః బుచ్చయ్యచౌదరిగారూ, please listen. ఇంతకుముందు జనార్థనరెడ్డిగారు ఒక LAQ రూపంలో వచ్చారు. థరోగా అప్పుడు డిస్కషన్ జరిగింది. విష్ణుకుమార్‌రాజుగారు చెప్పినట్టు వైడ్ పరిధిలో కూడా జరిగింది. ప్రతీ క్వశ్చన్ కూడా పరిధి దాటి అడిగితే మినిష్టరుగారు ప్రిపేర్ అయి ఉండకపోవచ్చు. మీరు ఇంకోరూపంలో రండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః ఒక్కటే సజిషన్ ఇస్తాను సర్.

మిస్టర్ స్పీకర్ః ఏమి సజిషన్ ఇస్తారు?

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః ఎప్పుడైతే ఈ గోతులు తీసి వదిలేస్తున్నారో..

MR.SPEAKER: No, the thing is within the ambit of the Question మీరు అడగండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః ఓకే సార్. ఏదైతే క్వారీ గోతులు చేశాక దానిని పూడ్చాల్సిన బాధ్యత యజమాని మీద ఉంది సర్. అలా చేయకుండా ఎప్పుడైతే వదిలేశారో వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇతరత్రా వాటికి ఉపయోగించుకోడానికి పరిశీలిస్తారా అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మృణాళినిగారూ.

శ్రీమతి కిమిడి మృణాళినిః అధ్యక్షా, మంత్రివర్యుల దృష్టిలో పెట్టడానికి, గతంలో ఏవైతే మాంగనీస్ గనులు శాంక్షన్ చేయటం జరిగిందో వాటిలో కొన్ని ప్రభుత్వ స్థలాలు, కొన్ని ప్రైవేటుగా కొనుక్కున్నవి సర్. లీజు అయిపోయిన తర్వాత కూడా ప్రభుత్వ స్థలాలు వాళ్ల ఆధీనంలో ఉన్నాయి. వాళ్ల లీజు అయిపోయింది గనుక క్యాన్సిల్ చేసినట్లయితే పేదవారికి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి వాటిని పరిశీలించాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. (మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో బిజెపి సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్‌రాజు గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ఃవిష్ణుకుమార్‌రాజుగారూ

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుఃఅధ్యక్షా, దయచేసి కొంచెం... ఎందుకంటే క్వశ్చన్స్ ఎక్కువగా రావడం లేదు. Illegal Mining మీద కాబట్టి దయచేసి..

MR.SPEAKER: You come with another Question విష్ణుకుమార్‌రాజు గారూ.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుఃక్వశ్చన్స్ రావు కదా అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ఃమీరు క్వశ్చన్ ఇవ్వండి. మీరు క్వశ్చన్ ఇస్తే ఏది రాకుండా ఉంటుంది మీకు? Yes, Minister garu.

(ఈ సందర్భంలో (మైకు లేకుండా) విష్ణుకుమార్‌రాజు గారు మాట్లాడుతూ మినిష్టరుగారూ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, మంత్రిగారి దృష్టిలో పెట్టడానికి మాత్రమేనని, మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తన స్థానం నుంచి మాట్లాడుతూ ఈ ప్రశ్న కావలి నియోజకవర్గానికి సంబంధించినది అని అన్నారు)

(ఈ సమయంలో సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్‌రాజు గారికి మైకు కనెక్ట్ చేయబడింది)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో different places లో illegal mining బ్రహ్మాండంగా జరుగుతోంది. ముఖ్యంగా ఇది వరకూ శ్రీకాకుళం జిల్లాలో Heavy Minerals Beach sand విషయంలో.. (మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: Already I told you విష్ణుకుమార్ రాజు గారూ.. Yes మినిష్టరుగారూ..

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి)ః అధ్యక్షా, చీపురుపల్లి నియోజకవర్గం గౌరవ శాసనసభ్యురాలు మాట్లాడుతూ మాంగనీసు అక్రమ తవ్వకాల గురించి చెప్పటం జరిగింది. ఇప్పటికే నా దృష్టిలో కూడా పెట్టడం జరిగింది. తగిన చర్యలు తీసుకొంటున్నాము. ఎప్పుడైతే మేజర్ మినరల్ అయిందో కొత్తగా ఆక్షన్ పద్ధతి లేకుండా ఇవ్వలేకపోతున్నాము, దానికి డిమాండ్ పెరగటం వల్ల ఇవన్నీ కూడా చేసే పరిస్థితి. దానిని అరికట్టడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నాము. అదేవిధంగా వారు చెప్పినట్లుగా, ఇప్పుడు ఏవైతే లీజులు అయిపోయాయో, అక్కడ ఖనిజ సంపద ఇక లేదు అని తేలిస్తే ఇతర అవసరాలకు వాడుకునే అవకాశం ఉంటుంది. అలాంటివి కూడా పరిశీలించడం జరుగుతుంది.

అదేవిధంగా పెద్దలు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారు చెప్పినట్లుగా తవ్వకాలు అయిన తర్వాత ఏదైతే లోతుగా, గుంతలు లాగా ఏర్పడి ఉన్నాయో అవి ఇతర అవసరాలకు కూడా వాడుకోడానికి, బొబ్బిలి నియోజకవర్గంలో ఒక ఇరిగేషన్ ట్యాంకు కింద తయారుచేయటం జరిగింది. ఆ విధంగా కూడా మనం వాడుకోడానికి అవకాశం ఉంటుంది. తప్పనిసరిగా, ఎందుకంటే ఆ లోతు గుంతల వల్ల ఒక్కొక్కసారి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి కూడా ఉంది అని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.4099, Minister for Agriculture.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం

ప్రశ్న నెం.4099(36) శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రింద రైతులు ప్రీమియంను డిపాజిట్ చేస్తున్నప్పటికి, నిర్ధారించిన ప్రమాణాల ప్రకారంగా వారు పంటలను నష్టపోయిన సందర్భంలో ప్రభుత్వం రైతులకు పరిహారం చెల్లించని విషయం వాస్తవమేనా ;

బి) అయితే ; గుంటూరుతో సహా జిల్లా వారీగా 20-16-17 మరియు 2017-18 సంవత్సరాలలో రైతులకు చెల్లించిన పరిహారం మరియు ఇంకా చెల్లించాల్సిన బకాయిల వివరాలేమిటి ;

సి) తన వ్యవసాయ క్షేత్రం యూనిట్ గా పరిగణిస్తూ రైతులు ప్రీమియంను డిపాజిట్ చేస్తున్నారా, అయితే యూనిట్ ఆధారంగా పంట నష్టాలకుగాను రైతులకు పరిహారాన్ని చెల్లించకపోవడానికి గల కారణాలేమిటి ?

గౌ॥ వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి) గారు
సమాధానం

ఎ) లేదండీ.

బి) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

సి) లేదండీ.

మార్గదర్శకాల ప్రకారంగా, బీమా యూనిటుగా గ్రామ/మండల/జిల్లాలతో పంటల ప్రకటనను చేయడమవుతున్నది. పంటల కోత ప్రయోగాల ఫలితాలు మరియు వాతావరణ డేటా ఆధారంగా, ప్రకటించిన యావత్ బీమా యూనిట్ రైతులకు అర్హమైన క్లెయిములను పరిష్కరించడమవుతున్నది.

పి.ఎం.ఎఫ్.బి.వై క్రింద, సుదూర వ్యవసాయ క్షేత్రాలను దెబ్బతీసే స్థానికంగా గుర్తించబడిన వడగండ్లవాన, కొండచరియలు విరిగిపడడం మరియు ముంపు సమస్యల వల్ల వాటిల్లే నష్టాన్ని/హామీని వ్యక్తిగత ప్రాతిపదికన పరిష్కరించడమవుతున్నది.

ప్రశ్న నెం. 4099 లోని (ఐ) ఖండానికి సమాధానం

2016-17 సంవత్సరంలో పరిష్కరించిన మరియు బకాయిఉన్న జిల్లావారీ పంట బీమా క్లెయిములను చూపే వివరణ పట్టిక

వరుస సంఖ్య	జిల్లా	అర్హమైన మొత్తం క్లెయిములను		ఇప్పటి వరకు పరిష్కరించిన క్లెయిములు		మిగులు/బకాయి	
		క్లెయిముల మొత్తం (రూ. లక్షలలో)	రైతుల సంఖ్య	క్లెయిముల మొత్తం (రూ. లక్షలలో)	రైతుల సంఖ్య	క్లెయిముల మొత్తం (రూ. లక్షలలో)	రైతుల సం
1	శ్రీకాకుళం	47.56	423	42.62	368	4.94	
2	విజయనగరం	259.00	2446	252.17	2382	6.83	
3	విశాఖపట్టణం	27.61	610	27.49	609	0.11	
4	తూర్పుగోదావరి	1184.85	5404	1171.56	5254	13.29	1
5	పశ్చిమగోదావరి	418.26	5539	416.14	5532	2.12	
6	కృష్ణా	594.58	5328	592.47	5307	2.12	
7	గుంటూరు	2711.07	25574	2705.33	25524	5.74	
8	ప్రకాశం	3829.73	15907	3664.10	15219	165.63	6
9	నెల్లూరు	1537.20	6895	903.51	5706	633.68	11
10	కడప	27371.16	192947	24688.91	184203	2682.25	87
11	అనంతపురము	44513.03	521474	44495.28	521454	17.75	
12	కర్నూలు	4717.40	64482	4715.61	64440	1.78	
13	చిత్తూరు	3410.10	19947	3379.95	19077	30.16	8
	మొత్తం	90621.54	866976	87055.15	855075	3566.39	119

2017-18 సంవత్సరంలో పరిష్కరించిన మరియు బకాయివున్న జిల్లా వారీ పంట బీమా క్లెయిములను చూపై వివరణ పట్టిక

వరుస సంఖ్య.	జిల్లా	అర్హమైన మొత్తం క్లెయిములు		ఇప్పటి వరకు పరిష్కరించిన క్లెయిములు		మిగులు/బకాయి	
		క్లెయిముల మొత్తం (రూ. లక్షలలో)	రైతుల సంఖ్య	క్లెయిముల మొత్తం (రూ. లక్షలలో)	రైతుల సంఖ్య	క్లెయిముల మొత్తం (రూ. లక్షలలో)	రైతుల సంఖ్య
1	అనంతపురము	16503.63	350760	16431.69	348670	71.95	2090
2	చిత్తూరు	336.16	30747	231.57	25972	104.58	4775
3	తూర్పుగోదావరి	205.82	2340	198.19	2205	7.63	135
4	గుంటూరు	372.18	8699	248.30	7598	123.87	1101
5	ప్రకాశం	2647.07	11909	11.12	507	2635.95	11402
6	ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు	37.26	822	34.23	813	3.03	9
7	శ్రీకాకుళం	2398.8	20231	2398.8	20231	0	0
8	వై.ఎస్.ఆర్. కడప	19398.50	128382	18846.64	126115	551.86	2267
9	కర్నూలు	4476.85	47944	4453.51	47729	23.34	215
	మొత్తం	46376.26	601834	42854.04	579840	3522.22	21994

మిస్టర్ స్పీకర్: వేణుగోపాలరెడ్డిగారూ.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి (గుంటూరు పశ్చిమం): అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY), it's very prestigious. ఎందుకంటే ఇది దాదాపు 2016 నుంచీ వచ్చింది. ఇప్పుడు మంత్రిగారిని నేను అడిగేదేమంటే, what is the statistics that has been placed before the House. ఎక్కడా కూడా.. Number of farmers, number of claims, number of amount ఇచ్చారు. But, Minister has failed to give the "area" అనేది ఎక్కడా మెన్షన్ చేయలేదు. Because, ఈరోజు సెంట్రల్ మినిష్టరుగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం 2016-17

సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో 12.7 lakh hectares has been damaged, due to this Restructured weather Based Crop Insurance Scheme (RWBCIS). అయితే ఈరోజున 12.71 లక్షల ఎకరాలకు దాదాపు 30 లక్షల ఎకరాలు గనుక ఆంధ్రప్రదేశ్‌లో నష్టపోతే వీళ్లు ఇచ్చినటువంటి compensation almost Rs. 870 crores. అంటే దాదాపు ఒక ఎకరాకు రూ.2,800లు ఇచ్చారు. అయితే ఎక్కడ ఏ క్రాప్ నష్టపోయింది, ఏ జిల్లాలో ఏ రకమైన క్రాప్ నష్టపోయిందనేది ఎక్కడా కూడా చెప్పలేదు. అంటే దాదాపు వరికి ఎంత ఇస్తున్నారు, ప్రత్తికి ఎంత ఇస్తున్నారు, మిర్చీకి ఎంత ఇస్తున్నారు? అందుకనే నేను మంత్రిగారిని అడిగేదేమంటే, ఈ రాష్ట్రంలో 2 కోట్ల ఎకరాల భూమి ఉంటే ఎంతమంది రైతులు ఉన్నారు? Compulsory గా రైతులు ఇన్స్యూరెన్స్ చేయించాలనే విషయంలో ప్రభుత్వం ఎందుకు ఫెయిల్ అవుతోంది? ఎందుకంటే, 14, 15 లక్షల రైతుల కంటే కూడా ఇన్స్యూరెన్స్ ఎవరూ చేయించుకోవడం లేదు. రెండు కోట్ల ఎకరాల భూమి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు ఇన్స్యూరెన్స్ ఎందుకు చేయట్లేదు? తర్వాత చాలా ఫన్నీగా ఉంటుంది. కొంతమంది రైతులకు అయితే రూ.2 లు, రూ.5 లు కూడా కాంపెన్సేషన్ అకౌంట్‌లో పడిన సంఘటనలు మా దృష్టికి వచ్చాయి. అందుకనే ఈ స్టాటిస్టిక్స్ అనేవి placing before the Table, నేను ఇప్పుడు అడిగేదేమంటే దాదాపు అగ్రికల్చర్ అనేది before crop గాని, మధ్యలో వర్షం పడినప్పుడు మారటానికి గాని, రైతు అగ్రికల్చర్ ల్యాండ్‌ని క్షేత్రాలుగా చేసుకుని యూనిట్‌గా చేసినప్పుడు అక్కడున్న పంటలకు ఏ రకంగా వస్తుందనేది మీరు ఇచ్చారు, కరెక్టుగానే ఉంది. అయితే నేను మంత్రిగారిని ఒకటే నేరుగా అడగుతున్నదేమంటే రైతులను మీరు compulsory ఇన్స్యూరెన్స్‌కు ఎందుకు ఫోర్స్ చేయట్లేదు? తర్వాత వాళ్ల పరిధి దాటి ఈరోజు నష్టపోయినటువంటి రైతులకు మీరు పరిహారం... ఎందుకంటే Justice delayed is justice denied. ఏదైతే న్యాయం ఆలస్యమవుతుందో న్యాయం అన్యాయం అవుతోందనే భావంతో మీరు compulsory గా.... ఎందుకంటే, రెండు నెలలు లోపు గానీ క్లెయిమ్స్ చేయకపోతే we will pay the interest అని ఈమధ్యనే మంత్రిగారు కూడా చెప్పారు. అటువంటి ఇంట్రెస్ట్‌లు చెల్లించిన సంఘటనలు మీ ముందు ఉన్నాయా? అందుకనే నేను మంత్రిగారిని కోరేదేమంటే మీరు 2016-17వ సంవత్సరంలో ఒక ఎకరాకు రూ.2,800లు ఇచ్చినటువంటిది crop wise, hectare wise details ఈ సభ ముందు ఉంచండి. రైతులకు కంప్లసరిగా ఇన్స్యూరెన్స్ చేయించుకునేటువంటి ప్రణాళిక గాని, ఈరోజు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ కమిషనరేట్ గాని ఆ జిల్లాలో ఉన్నటువంటిది. దానితోపాటు జిల్లాలో ఉన్న District Level Committees (DLC) గాని, State Level Committees గాని only to monitor very closely. ఈ ఇన్స్యూరెన్స్ అనేది closely monitor చేయటానికి మీరు రాష్ట్రంలో గాని, జిల్లాలో గాని కమిటీలను ఇంతవరకు వేశారా లేదా? దానిలో ప్రజా ప్రతినిధుల యొక్క intervention ఉందా లేదా?

ఎందుకంటే ఈరోజు ప్రజా ప్రతినిధుల intervention లేకపోతే రైతులు, ప్రజా ప్రతినిధుల దగ్గరకు వచ్చినప్పుడు మేము కూడా సమాధానం చెప్పాల్సిన పరిస్థితి మామీద ఉంది. ఈ రెండు కమిటీలు closely monitor చేయడానికి, especially insurance అనేది చేయటానికి మీదగ్గరున్న ప్రణాళికలను ఈ సభ ముందు ఉంచాలని చెప్పి మీద్వారా నేను మంత్రిగారిని స్పష్టంగా అడగదలుచుకున్నాను.

10.40 AM

మిస్టర్ స్పీకర్ ः మినిష్టర్ గారూ, ఇది రైతులకు సంబంధించి చాలా ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే పంటల బీమా అన్నది, రైతుల దగ్గర నుంచి ప్రీమియం తీసుకోవడం అనేది లోన్ తీసుకున్న వారికే వర్తిస్తుంది. So far to my knowledge, కానీ లోన్ తీసుకోనివాళ్లకు కూడా వర్తించేవిధంగా డిజైన్ చేయాల్సిన అవసరం ఉంది.

రెండోది ఏమంటే, ఒకప్పుడు పంటల బీమాలో ఒక మండలం మొత్తం దెబ్బతింటేనే బీమా ఇచ్చేవాళ్లు, తరువాత గ్రామాలకు వర్తించారు, తరువాత సర్వే నంబర్ అంటున్నారు. తరువాత పంటలు వర్షాభావం వల్ల కావచ్చు, తుపాను వల్ల నష్టపోయినవి కాకుండా, వర్షాభావంతో పంటలు వేయకపోయినా వారికి కూడా బీమా వర్తిస్తుందని.. ఇన్ని రకాల మార్పులు వచ్చాయి. వీటిని యాక్చువల్ దృక్పథంతో రైతులను ఆదుకొనే కార్యక్రమాన్ని తీసుకుంటే బాగుంటుంది. లేదా బాగా నష్టపోయిన వాళ్లకు నష్టపరిహారం కన్నా బీమాను wide spread గా అమలుచేస్తే బాగుంటుందనేది అందరి ఉద్దేశం. Now, I request the Minister to answer.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిः ప్రస్తుతానికి తమరు చెప్పినట్లు గ్రామ, మండల, జిల్లా యూనిట్లు ఉన్నాయి. ఎక్కడైనా వరదలు, కొండచరియలు విరిగిపడడం జరిగితే మాత్రమే రైతుకు వ్యక్తిగతంగా బీమా వచ్చే అవకాశం ఉంది. సభ్యులు వేణుగోపాల్ రెడ్డి గారు ఏవైతే ప్రశ్నలు వేశారో వాటన్నింటికీ మేము సమాధానం చెప్పాం. మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఇన్స్యూరెన్స్ ప్రీమియం ఎవరు చెల్లించాలో దానిలో రెండు శాతం వాళ్లు చెల్లిస్తే సగం కేంద్ర ప్రభుత్వం, సగం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నాయి, ఎక్కడా లోటు చేయడం లేదు. అదేవిధంగా Prime Minister Fasal Bima Yojana or Weather based immediate గా రిలీఫ్ వచ్చేవిధంగా చర్యలు నిరంతరంగా మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే తీసుకుంటున్నాం. ఏవైనా పెండింగ్ ఇష్యూలు ఉన్నా బీమా సంస్థలతో చర్చిస్తున్నాం, ఇవన్నీ కూడా ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నాం. ఈరోజు ఆల్‌మోస్ట్ మనకు ఎంత రావాలో.. మొత్తం

చెల్లించాల్సిన పరిహారం 2016 గురించి సభ్యులు వేణుగోపాల్ రెడ్డి గారు అడిగారు. రూ.652 కోట్లు రావల్సివుంటే రూ.643 కోట్లు చెల్లించాం. ఇంచుమించు 7,71,973 మంది రైతులకు ఆ బెనిఫిట్ వచ్చింది. ఇంకా చెల్లించాల్సింది కేవలం రూ.8.52 కోట్లు, అందులో Agriculture Insurance Company Rs.8.00 crores pay చేయాలి, మినిమం వేరే కంపెనీ పే చేయాలి.

అలాగే 2016-17లో రబీ సీజన్‌లో రూ.254 కోట్లు చెల్లించాల్సివుంటే రూ. 226.92 కోట్లు 83,012 మందికి చెల్లించడం జరిగింది. ఇంకా రూ.27 కోట్లు చెల్లించాలి. ICICI, PMFBY లో వాళ్లు చెల్లించాల్సింది, దానికి కారణమేమంటే కడప జిల్లాలో శెనగ పంట విస్తీర్ణం సాగు విస్తీర్ణం కన్నా బీమా చేసిన విస్తీర్ణం ఎక్కువ వచ్చింది అని అది పెండింగ్ పెట్టారు. దానిని కూడా వాళ్లు ఎగ్జామిన్ చేస్తున్నారు. దానిని క్లియర్ చేయించేదానికి మేము కూడా చర్యలు తీసుకుంటున్నాం.

2017 ఖరీఫ్‌లో ఇంచుమించి 15,40,963 మంది రైతులు 20,88,000 హెక్టార్లకు బీమాలో చేరారు. వారికి చెల్లించాల్సింది రూ.463 కోట్లు అయితే రూ.447 కోట్లు చెల్లించాం, ఇంకా రూ.16 కోట్లు మాత్రమే చెల్లించాల్సివుంది. దానిని కూడా ఎగ్జామిన్ చేస్తున్నాం. ఈ రుణం పొందని రైతులు బ్యాంకు ఖాతాల వివరాలు సరిగా మ్యాచ్ కాలేకపోయినందువల్ల నెఫ్ట్ ద్వారా చెల్లించిన మొత్తాలు సాంకేతిక సమస్యలు ఉండడం వల్ల బ్యాంకు తిరస్కరించింది. అది కూడా పే చేసేటట్లు చర్యలు తీసుకుంటాం.

Agriculture Department, Commissioner every month దాని గురించి సమీక్షిస్తున్నాం. ఎక్కడా లోటు లేకుండా చూస్తున్నాం. బీమా విషయంలో గతంలోకంటే మా ప్రభుత్వం ఎక్కువగా చర్యలు తీసుకుంది. 2016లో రుణం తీసుకున్న అందరి రైతులకు బీమా వర్తిస్తుంది. 2016-17 రబీలో ఇంచుమించు 2.4 లక్షల హెక్టార్లు అడిగారు కాబట్టి, రబీలో 2,40,000 హెక్టార్లు ఉంది, ఖరీఫ్‌లో 18,45,000 హెక్టార్లు ఉంది. 2017 ఖరీఫ్‌లో 20.88 లక్షల హెక్టార్లు బీమా క్రింద వస్తుంది. జిల్లా స్థాయిలో మానిటరింగ్ కమిటి ఉంది, దానికి కలెక్టర్ గారు చైర్మన్‌గా ఉన్నారు, ఆల్ బ్యాంకర్స్ ఉన్నారు, బీమా కంపెనీలు ఉన్నాయి, economic and statistic department లో కూడా కమిటీ ఒకటి ఉంది, ఇందులో సభ్యులుగా ప్రజాప్రతినిధులు అయితే లేరు గానీ anytime people representatives, ఎక్కడైనా రైతులకు సమస్య వచ్చిందంటే ఈ కమిటీకి రెఫర్ చేసే అవకాశం వాళ్లకు ఉంది.

బీమా విషయంలో తమరు ఒక మాట అన్నారు అధ్యక్షా, రైత్వారి అనేది Government of India policy decision. రాష్ట్ర ప్రభుత్వం దానికి ప్రతిపాదనలు పంపించడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ఃమాణిక్యాల రావు గారూ.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు (తాడేపల్లిగూడెం)ఃధన్యవాదాలు అధ్యక్షా, వ్యవసాయం చేసే రైతులతోపాటు కౌలు రైతులకు సంబంధించి ఫసల్ బీమా గానీ, ఇన్‌పుట్ సబ్సిడీ దగ్గర గానీ చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి.భూమి చేసే ఆయనేమో రైతు, కానీ కౌలుదారు వేరు, అమౌంట్ ఏమో రైతు పేరున పోతుంది, కౌలుదారు పేరున, కౌలు సర్టిఫికేట్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టిన రెవిన్యూ యంత్రాంగంలో బర్డెన్ కారణంగా గానీ, అలసత్వం కారణంగా గానీ, ఈ కౌలు రైతులకు ఈ స్కీములు ఏవీ వర్తించని కారణంగా చాలా ఆర్థికపరమైన ఇబ్బందులపాటుగా ఆ కుటుంబాలు ఆత్మహత్యల వైపు పోయే పరిస్థితి చాలా స్పష్టంగా కనపడే పరిస్థితి ఉంది.

గత నెలల్లో మా పశ్చిమ జిల్లాలో ఎర్రకాలువ, తమ్మిలేరుకు వరదలు వచ్చిన కారణంగా పెద్దయెత్తున పంట నష్టపోవడం జరిగింది. ఈ నష్టం జరిగిన పంటలకు ఇంకా సర్వేలు జరుగుతూనే ఉన్నాయి. పంట నష్టం జరిగినపుడు చాలా త్వరగా నిర్ణయం తీసుకొని, సర్వే చేసి గుర్తించి, ఎవరైతే కౌలుదారు ఉన్నారో, వారిని వెంటనే గుర్తించి ఫసల్ బీమా గానీ, ఇన్‌పుట్ సబ్సిడీ వారి అకౌంట్‌కు వచ్చేటట్లు చూడాల్సిన బాధ్యత ఉంది. ఈ రెవిన్యూ యంత్రాంగం సరైన విధానంలో పనిచేయని కారణంగా చాలాచోట్ల తప్పుదారి పడుతుందని మీద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

ఎర్రకాలువ, తమ్మిలేరు, మా పశ్చిమ జిల్లాలో జరిగిన ముంపు సర్వే పూర్తి అయ్యిందా? పూర్తి అయితే ఎంత స్థాయికి పంట నష్టం జరిగింది? ఎంతమంది రైతులున్నారు, కౌలు రైతులుగా ఎంతమందిని గుర్తించారు, వారికి సంబంధించిన ఎక్స్‌గ్రేషియా ఎంత అనేది తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ఃమినిష్టర్ గారూ..

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు.)

సత్యనారాయణ మూర్తి గారూ.

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి)ః ధన్యవాదాలు అధ్యక్షా, తమరు ఛైర్ నుంచి ఒక మాట చెప్పారు. గౌరవ మంత్రి గారిని కోరేది, ఏదైతే ఫసల్ బీమా యోజన ఉందో.. మనకు ఎవరైతే లోన్ ఫార్మర్స్ ఉన్నారో వారికి బ్యాంక్ లోన్ వస్తుంది. నాన్‌లోన్ ఫార్మర్స్ ఎవరైతే ఉన్నారో బ్యాంకుల దగ్గర రుణం తీసుకోకుండా డైరెక్టుగా వ్యవసాయం చేసే వ్యక్తులకు లోన్ ఎంతవస్తుందో తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. చాలా తక్కువ. లోన్ ఫార్మర్స్‌కు 30 శాతం వస్తే నాన్‌లోన్ ఫార్మర్స్‌కు నాలుగు లేదా ఐదు శాతం వస్తుంది. ఎందుచేతనంటే దానికి ఒక టైం ఉంది. జూలై 15 తేదీ లోపల రిలీజ్ చేసి అమౌంట్ పే చేయాలి, ఆలోపు వర్షాలు పడకో, విత్తనాలు వేయకో, అవగాహన లేకో నాన్ లోన్ ఫార్మర్స్‌కు చాలా తక్కువగా ఫసల్ బీమా యోజన వస్తున్న విషయం వాస్తవమా కాదా అనే విషయాన్ని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. నా సూచన ఏమంటే, ఈరోజు అదృష్టవశాత్తు గ్రామాల్లో గ్రామదర్శిని అని ప్రతి వారం రెండు గ్రామాల్లో, ప్రతివారం వెళుతున్నారు. ఈ గ్రామదర్శినీలోనైనా ఈ ఫసల్ బీమా యోజన ఏరకంగా వెళ్లాలి, ఎప్పుడు వాళ్లు ప్రీమియం కట్టాలి, ఏరూపంలో కట్టాలో అవగాహణారాహిత్యం ఇప్పటికీ ఉంది. నేను ఎన్నిసార్లు మాట్లాడినా.. మా నియోజకవర్గంలో ఒకాయన యాక్టివ్‌గా ఉంటే ఆయనకు ఆ ఊర్లో ఐదారు కోట్లు వచ్చింది. పక్క గ్రామంలో తెలియక రూపాయి కూడా రాలేదు. విత్తనాలు చల్లారు, ఎండిపోయాయి.

తమరి ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే గ్రామదర్శినిలో అవేర్‌నెస్ క్యాంప్ క్రియేట్ చేసి కేంద్ర ప్రభుత్వం రెండు టైములిచ్చిందో, రబీకి, ఖరీఫ్‌కి దానిని విస్తృతస్థాయికి తీసుకొవెళ్లి నాన్‌లోన్ ఫార్మర్స్‌ను యాక్టివ్ చేయాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః శ్రీనివాసులు రెడ్డి గారూ.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు)ః అధ్యక్షా, మీద్వారా నేను గౌరవ మంత్రి గారికి తెలియజేసేదేమంటే, మోదీగారి నాయకత్వంలో ఫసల్ బీమా యోజన రైతుల కోసం అమలుచేస్తోందో

ఇది కేవలం రైతులు.. తమరు చెప్పినట్లుగా రైతులు రుణాలు పొందిన వారికే ఫసల్ బీమా యోజన వర్తించే విధంగా ఫ్రేమింగ్ చేయడం అన్నది కరెక్ట్ కానే కాదు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రప్రభుత్వానికి.. బీజేపీ సభ్యులు పెద్దలు మాణిక్యాల రావుగారు కూడా మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కాదు సిఫార్సు చేయాల్సింది, కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేసి ఈ ఫసల్ బీమా యోజన పథకం ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమం. ఈ కార్యక్రమం సక్రమంగా అమలు జరగాలంటే, రైతులకు ప్రయోజనం చేకూర్చాలంటే దీన్ని రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి సరైన సిఫార్స్ చేసి తద్వారా రైతులు ప్రయోజనం పొందేవిధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

10.50 PM

ఈ సందర్భంగా మీ ద్వారా మంత్రిగారికి మనవి చేసేది మా నెల్లూరు జిల్లాలో ప్రత్యేకంగా కోవూరు నియోజకవర్గంలో రెండవ పంటకు సంబంధించి రైతులు వరినాట్లు వేసుకున్నారు. బోరుల కింద నాట్లు వేసుకున్నవారు భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయి రెండవ పంటకి పూర్తి స్థాయిలో ఎండిపోయి దారుణంగా రైతులు నష్టపోయినటువంటి పరిస్థితుల్లో రెండవ పంటకు సంబంధించి ఏ ప్రాంతంలో అయితే పంటలు నష్టపోయి ఉన్నారో ఆ ప్రాంతంలో పంటలను గమనించాలని నేను గౌరవ మంత్రిగారికి, రాష్ట్ర ప్రభుత్వానికి నేను అభ్యర్థిస్తున్నాను. తప్పనిసరిగా ఎవరైతే రెండవ పంట వేసుకున్న రైతులు నష్టపోయారో వాళ్లని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సవినయంగా మీ ద్వారా మంత్రిగారికి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు శ్రీ పి. మాణిక్యాలరావు గారు, శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి , శ్రీ పోలం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం కౌలు రైతుల గురించి పట్టించుకోలేదు. మనం సిఓసిలు ఇచ్చాం. కల్టివేషన్ సర్టిఫికేటులు ఇచ్చాం. లోన్ ఎలిజిబిలిటి సర్టిఫికేటులు (ఎల్ఈసిలు) ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్‌లో ఇంచుమించు రూ.2800కోట్లు ఇచ్చిన హిస్టరీ. కౌలు రైతులకు రూ.2800కోట్లు రుణాల వసతి మనం కల్పించాం. తెలంగాణాలో అయితే చాలా క్లియర్‌గా చెప్పేశారు. కౌలు రైతులతో సంబంధం లేదని సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు, వ్యవసాయశాఖా మంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. మొన్న ఎకరాకి ఇంత ఇచ్చేటప్పుడు మాకు సంబంధం లేదని అన్నారు. ఇక్కడ కౌలు రైతులకు మాగ్జిమమ్ చాలా క్లియర్ డైరెక్షన్స్ ఇచ్చేశామంటే అక్కడ ఉండే

ఎంపిఓలు, ఫీల్డ్ లెవల్ ఆఫీసర్లు వాళ్లు తీసుకువెళ్లి రెవెన్యూ అధికారుల దగ్గర ఎవరైతే భూమిని సాగుచేస్తున్నారో వాళ్లకు ఎల్ఈసి స్లిప్, కల్టివేషన్ సర్టిఫికేట్లు ఇస్తున్నాం. ఈరోజు రూ.2800కోట్లు వాళ్లకు వచ్చేవిధంగా చేశాం. రుణాలు తీసుకోని రైతులకు సంబంధించి గౌరవ సభ్యులు చెప్పినట్లు వాళ్లల్లో అవేర్‌నెస్ తీసుకురావలసిన అవసరముంది. ఈరోజు ప్రతీ వెయ్యి హెక్టార్లకు ఎంపిఓలను పెట్టాం. ఫీల్డ్ లెవల్ ఆఫీసర్స్‌ని, Agriculture Officers, Horticulture Officers సిస్టమ్‌ని స్ట్రెంథెన్ చేశాం. వాళ్లందరూ కూడా రైతుల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు నాన్ లోన్ ఫార్మర్స్ 74వేల మంది బీమా చేసుకున్నారని మనవి చేస్తున్నాను. దీనికి కటాఫ్ డేట్ ఉంది. ఈ వాతావరణం బీమా పథకానికి చివరి తేదీ జులై 15. మెట్ట పంటలకు జులై 31తేది. వరికి అయితే చివరి తేది21.08.2018. ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు మాత్రం చివరి తేది 31.08.2018 వరకు ఇవ్వడం జరిగింది. ఈరోజు బీమాకి సంబంధించి గౌరవ సభ్యులు చెప్పిన దాంట్లో లోన్లు ఎవరైతే తీసుకోలేదో లక్షలాది మంది రైతులు బీమా ప్రీమియం కట్టుకోవడానికి ముందుకు రావడం లేదు. ఎంత మందికి ప్రీమియం అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా కూడా వెనుకాడటం లేదు. ఇది ఒక రకమైన నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి. ఒకటి, లోను తీసుకున్న రైతులు కూడా పైర్లు, పంటలు పెట్టుకున్నారో వాళ్లందరికీ బీమా వర్తించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకురావలసిన అవసరముంది, అటువంటి ప్రతిపాదనలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తాం.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం. 4115 మినిస్టర్ ఫర్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్

రాష్ట్రంలో డౌన్ సిండ్రోమ్ బాధిత పిల్లలు

ప్రశ్న నెం. 4115 శ్రీ పెన్మత్స విష్ణు కుమార్ రాజు, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) ప్రభుత్వం సమకూరుస్తున్న సౌకర్యాలతో కలుపుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డౌన్ సిండ్రోమ్ ప్రభావిత పిల్లల సంఖ్య ఎంత ;

బి) డౌన్ సిండ్రోమ్ ప్రభావిత పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటి ; మరియు

సి) సదరు పిల్లలను పాఠశాలలో చేర్చుకోవడానికి తిరస్కరిస్తున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా ;

డి) అయితే, అందుకు సంబంధించి తీసుకున్న చర్య ఏమిటి ?

మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ కడప శ్రీనివాసులు గారు)

సమాధానం

ఎ) 691 మంది డౌన్ సిండ్రోమ్ ప్రభావిత పిల్లలను గుర్తించి, వారిని సమ్మిళిత విద్యా వనరు కేంద్రాల (ఐ.ఇ.ఆర్.సిలు)లో నమోదు చేయడమయింది. వారికి సమకూరుస్తున్న సదుపాయాలను అనుబంధం – I లో పేర్కొనడమయింది.

బి) డౌన్ సిండ్రోమ్ ప్రభావిత పిల్లల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నది. వివరాలను అనుబంధం II లో పేర్కొనడమయింది.

సి) లేదండీ.

డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అనుబంధం – I

"రాష్ట్రంలో డౌన్ సిండ్రోమ్ ప్రభావిత బాలలకు" సంబంధించి శాసనసభ ప్రశ్న నెం. 4115 (ఎ) కు సమాధానం

ఆంధ్రప్రదేశ్ లో 691 మంది డౌన్ సిండ్రోమ్ ప్రభావిత బాలలున్నారని సర్వశిక్ష అభియాన్ సర్వే ద్వారా గుర్తించింది. వారిని సమ్మిళిత విద్యా పరిశోధనా కేంద్రాలలో (డౌన్ సిండ్రోమ్ బుద్ధి మాద్యం గల పిల్లలలో భాగమే) నమోదు చేయడమయింది.

- మ్యాపింగ్ : "సహిత యాప్" ద్వారా బాలలను గుర్తించి నమోదు చేయడం.
- బాలలను అంచనా వేయడం : కంటి వైద్య నిపుణుడు, ఇ.ఎన్.టి నిపుణుడు, న్యూరోసర్జన్, మానసిక వైద్యుడు, స్పీచ్ థెరపిస్ట్ మరియు ఫిజియోథెరపిస్ట్ మొదలగు వారితో కూడిన అంచనా బృందం వైకల్యం వ్యాప్తి మరియు రకం, బాలల ఎదుగుదల స్థాయి, అవసరమైన మద్దతు సేవల స్వభావం, బాలలకు అవసరమైన సహాయక పరికరాలు, బాలలకు ఇవ్వనున్న సముచిత ప్రత్యేక శిక్షణ నిర్ధారించుకొనును.
- పాఠశాలల్లో ప్రవేశం : అవసరమైన మద్దతు సేవలతో ప్రత్యేక అవసరాలతో ప్రతిబాలుని పాఠశాలలో చేర్చడమయింది.
- సహాయక పరికరాలు మరియు ఉపకరణాలు : వీల్ ఛైర్ లు/మూడు చక్రాల సైకిళ్ళు/కాలిపెర్స్/క్రచ్చస్/వినికిడి పరికరాలు/ప్రాస్థెసిస్/రోల్లాటర్స్/బ్రెయిలీ కేన్ ను అవసర ప్రాతిపదికపై బాలలకు సరఫరా చేయడమయింది.
- నిర్మాణ అడ్డు గోడలను తొలగించడం : రెయిలింగ్ తో ర్యాంప్ లను మరియు దివ్యాంగులకు అనుకూలమైన మరుగుదొడ్లు.
- నాణ్యత సౌలభ్యం : లింగ, కుల, సాంస్కృతిక మరియు మతంతో సంబంధం లేకుండా పాఠశాలలలో ప్రవేశ సౌకర్యాన్ని కల్పించడమయింది.
- మద్దతు సేవలు : రవాణా/ఎస్కార్ట్ సౌకర్యం, వసతి గది చికిత్స సేవ, సులువైన నమూనాలో పాఠ్య పుస్తకాలను అందిస్తూ బాలల పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడానికి సంరక్షణ స్వచ్ఛంద సేవకులను నియమించడమయింది.

- ఉపాధ్యాయులకు శిక్షణ : పాఠశాలలోని రెగ్యులర్ అధ్యాపకులందరికి ప్రతి సంవత్సరం ఇన్ సర్వీస్ అధ్యాపక శిక్షణను కల్పించడమవుతున్నది.
- వనరుల మద్దతు : మండల స్థాయిలో భవిత కేంద్రాలలో (ఐ.ఇ.ఆర్.సి) శిక్షణ పొందిన ప్రత్యేక బోధకులను నియమించడమయింది.
- వ్యక్తిగతమైన విద్యా ప్రణాళిక (ఐఇపి): తల్లిదండ్రులు మరియు నిపుణులను సంప్రదించి ఒక్కో బాలునికి ఐఇపిలను రూపొందించడమయింది.

అనుబంధం – II

రాష్ట్రంలోని "డౌన్ సిండ్రోమ్" బాధిత పిల్లలకు సంబంధించి ప్రశ్న నెం.4115 (బి)కు సమాధానం

- సమ్మిళిత విద్యా వనరుల కేంద్రం (ఐ.ఐ.ఆర్.సి) లో పిల్లలకు ఫిజియోథెరపి సర్వీసులను కల్పించడం.
- ఒక్కొక్క పిల్లవానికి రెండు జతల యూనిఫారంను కల్పించడం.
- పాఠశాలల్లోని పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని కల్పించడం.
- జిల్లా స్థాయిలో క్రీడలు మరియు ఆటల పోటీల నిర్వహణ. అదే విధంగా ఆటలు మరియు క్రీడా పరికరాల కల్పన.
- వారి స్వయం అభ్యసన మరియు ఐ.ఇ.ఆర్.సి వద్ద అదే మెటీరియల్ ను ప్రదర్శించడానికై పిల్లలకు బోధన అభ్యసన సామాగ్రి (టి.ఎల్.ఎం)ను కల్పించడం.
- ఐ.ఇ.ఆర్.సి లలో హాజరయ్యే వారికి 10 నెలలకు ఒక్కొక్క నెలకు ఒక్కొక్క పిల్లవానికి రూ.300 నెలవారీ రవాణా భత్యం కల్పించడం మరియు ఒక్కొక్క నెల ఒక్కొక్క పిల్లవానికి రూ.300 చొప్పున ఎస్కార్ట్ భత్యాన్ని కూడా కల్పించడం.
- వివిధ వైకల్యాలతో బాధపడే ఎవరేని పిల్లలకు గృహా ఆధారిత విద్యను కల్పించడం.
- పాఠశాలల వద్ద డౌన్ సిండ్రోమ్ పిల్లలను ఎలా చూసుకోవాలి అన్నదానిపై ప్రత్యేక ఉపాధ్యాయులకు బహుళ వర్గ వైకల్యాలపై 6 రోజుల నైవాసిక శిక్షణను నిర్వహించడం.
- తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం.
- ఆర్.టి.సి మరియు రైల్వే పాస్ తీసుకునేటట్లు తల్లిదండ్రులను సమీకరించడం.
- వికలాంగ సంక్షేమ స్కాలర్ షిప్ లను పొందేటట్లు తల్లిదండ్రులను సమీకరించడం.
- పిల్లలకు మెడికల్ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించడం మరియు పిల్లలకు సదరం ధృవపత్రాల పంపిణీ.

- ప్రజలలో అవగాహన కల్పించేందుకు అన్ని మండలాలలో మార్చి 21న వరల్డ్ డౌన్ సిండ్రోమ్ డేను నిర్వహించడం.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలపై కమ్యూనిటీ ప్రజలలో అవగాహన కల్పించేందుకు హోర్డింగుల ద్వారా ప్రచారం.
- ఐ.ఇ.ఆర్.టిలు మరియు పిల్లల హాజరు పర్యవేక్షణకై అన్ని ఐ.ఇ.ఆర్.సిలకు బయోమెట్రిక్ పరికరాలను బిగించడం.
- ప్రవర్తనా మార్పు.
- స్వయం సహాయ నైపుణ్యాలు.
- రోజువారీ జీవనశైలిలోని కార్యకలాపాలు (ఎడిఎల్)
- నీటుగా తయారవడంలో నైపుణ్యాలు.
- సాంఘిక నైపుణ్యాలు.
- సమాచార నైపుణ్యాలు.
- ప్రసంగ నైపుణ్యాలు.
- టాయిలెట్ నియంత్రణలో శిక్షణ
- క్రమరహితంగా తినడంపై కౌన్సిలింగ్
- చక్కని మోటార్ మరియు స్థూల మోటార్ నైపుణ్యాలు
- పట్టున్న నైపుణ్యాలు.
- నడకతీరు శిక్షణ (సమతుల్య నైపుణ్యాలు)
- సంవేదనాత్మక కార్యకలాపాలు
- క్రియాత్మక అకాడమీలు (గణితం, భాష, రంగు భావన, ఆకారాలు, సంఖ్యలు)
- పునరావాస కార్యకలాపాలు (అనుకరణ నైపుణ్యాలు మరియు నృత్యం)
- సూక్ష్మ చలన కార్యకలాపాలు.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఈడౌన్ సిండ్రోమ్ అనేది ఒక దురదృష్టం. ఇది genetic disorders వల్ల వచ్చేది. తమరికి కూడా తెలుసు. మోస్ట్ కామన్ కాజ్ ఏమిటంటే ఇది mental retardation వస్తుంది. అటువంటి పిల్లలకు స్కూల్స్‌లో అడ్మిషన్లు లేవు. ఏదో 690మందిని గుర్తించామని చెబుతున్నారు గానీ నాకు తెలిసినంతవరకు ఈ కాకినాడ, ఫ్రెండ్స్ కాలనీలో మాత్రం Sparsh Special School ఉంది. దాంట్లో అన్ని సదుపాయాలు పెట్టి స్కూల్‌ని నడుపుతున్నారు. దాంట్లో రకరకాల థెరపిలు, స్పీచ్ థెరపి, ఫిజియోథెరపి, ఆక్యుపేషన్ థెరపి అని చెబుతున్నారు. కానీ మిగిలిన చోట్ల ఇంకా ప్రభుత్వ రంగంలో ఎటువంటి కార్యక్రమం కూడా, విశాఖపట్నంలో స్కూల్స్ యాజమాన్యంతో నడుపుతున్న పరిస్థితి లేదు. దీని మూలాన ఎవరైతే డౌన్ సిండ్రోమ్‌తో బాధపడుతున్న పిల్లలకు ఆ తల్లిదండ్రుల పడుతున్న బాధ అయితే వర్ణనాతీతం. మా నియోజకవర్గంలోనే రేవంత్ అనే చిన్న బాబు ఉన్నాడు. అతను ఐదవ తరగతి వరకు చదివాడు. ఆ జివిఎంసి పాఠశాలలో చదివాడు. మళ్లీ

ఆరవ తరగతికి వచ్చేసరికి ఆ స్కూల్‌లో ఆ పిల్లాడికి అడ్మిషన్ ఇవ్వడం లేదు. ఎందుకంటే వీళ్ల బిహేవియర్ నార్మల్ బిహేవియర్ కాకుండా కొంచెం abnormal behaviour ఉంటుంది. అతని తల్లి పేరు అన్నపూర్ణ, వాళ్ల బాబుని తీసుకువచ్చి నాకు చూపించడం జరిగింది. అలాంటి పిల్లలు చాలామంది ఉన్నారనే విషయం ఆమె చెప్పారు. విశాఖపట్నంలో అయితే ఎంతమంది ఉన్నారనే విషయం నాకు తెలియదు. గౌరవ మంత్రివర్యులు చెప్పాలి. కాబట్టి ప్రభుత్వం ఇన్నిరకాలుగా మంచి కార్యక్రమాలు చేస్తోంది. అటువంటిది ఒక మానసిక బాధతో బాధపడుతోన్న లేకపోతే డౌన్ సిండ్రోమ్‌తో బాధ పడుతోన్న వారికి ఒక ప్రైవేటు స్కూల్‌ని పెట్టి టీచర్స్‌కి జీతాలు ప్రభుత్వం ద్వారా చెల్లించి, అటువంటి వారు ఎంతమంది ఉంటే అంతమందికి ఒక ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసిన అవసరముంది. తల్లి దండ్రులు చాలా ఇబ్బంది పడుతున్నారు, చాలా బాధపడుతున్నారు. కాబట్టి నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రిగారిని కోరేది దీనిని క్యాజువల్‌గా తీసుకోకుండా దురదృష్టవశాత్తు అటువంటి వారు ఉన్నారు. కాబట్టి వారి తల్లిదండ్రులకు ఉపశమనం కలిగించవలసిన అవసరం ప్రభుత్వంపైన ఉంది. పెన్షన్ అయితే ఇస్తున్నారు, కానీ పెన్షన్ ఒక్కటే కాదు, అతని తల్లి ఎక్కడైనా పనికి వెళ్లాలంటే బాబుని వదలి వెళ్లలేని పరిస్థితి ఉంది. కుటుంబమంతా కూడా టోటల్‌గా ఇబ్బంది పడుతున్నారు. నేను సూసైడ్ చేసుకోవాలి నాకు ఇంకొక దారి లేదనే భావన తల్లిదండ్రుల్లో వస్తున్న పరిస్థితుల్లో వారిని ఆదుకోవలసిన అవసరముందని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి డి.ఎ.సత్యప్రభ (చిత్తూరు)ః అధ్యక్షా, డౌన్ సిండ్రోమ్ అనేది స్పెషల్ కిడ్స్ పుట్టుకతోనే వస్తాయి. కాబట్టి ప్రభుత్వం సహాయసహకారాలు అందిస్తే అలాంటి పిల్లలు మంచిగా తయారయ్యే అవకాశం ఎంతో ఉంటుంది. మా వైదేహి మెడికల్ ఇనిస్టిట్యూట్‌లో కూడా పిల్లలకు స్పెషల్ క్లాసులు ఇస్తున్నాం. నెలల పిల్లలప్పుడు లోపాలు ఉన్నట్లుగా తల్లిదండ్రులకు తెలిసిపోతాయి. డాక్టర్ చెప్పిన ప్రకారం పిల్లలకు ఫిజియోథెరఫి ఇపిస్తారు. కొంచెం లేచి కూర్చొని నడవలగలిగే పిల్లలకు అక్కడే ఫిజియోథెరపి ఇచ్చి ట్రీట్‌మెంట్ చేసి వెళుతుంటారు. మాకు సంవత్సరానికి 150మంది పిల్లలు వచ్చి అడ్మిట్ అయితే 30 నుంచి 40మంది పిల్లలు దాదాపుగా నార్మల్ స్కూల్‌కి వెళ్లేలాగా అవుతారు. డౌన్ సిండ్రోమ్ పిల్లలు మాత్రం స్లోగా అలాగే ఉంటారు. వాళ్లను వీలైనంతవరకు థెరపి ఇచ్చి బాగు చేయడానికి అవకాశం ఉంటుంది. అదేకాకుండా వైదేహి మెడికల్ ఇనిస్టిట్యూట్‌లో ఫారిన్ నుంచి చాలా మంది డాక్టర్లు వచ్చి సహాయపడుతుంటారు. వారు వాలంటరిగా వచ్చి అక్కడ ఉన్న పిల్లల్ని ప్రతీ సంవత్సరం చెకప్ చేస్తుంటారు. చాలామంది పిల్లలకు కనపడనవి, మన డాక్టర్స్‌కి తెలియని సైలెంట్ ఫిట్స్ వస్తుంటాయి. సైలెంట్ ఫిట్స్ వల్ల వ్యాధి ఎక్కువయ్యే అవకాశముందని దానికి ట్రీట్‌మెంట్ ఇచ్చి

పిల్లలను అదుపులోకి తెస్తారు. ఈమధ్య మన స్కూల్‌లో స్టీవ్ అనే డాక్టర్ వస్తే కామన్‌గా చుట్టుపక్కల ఉండే గ్రామాల నుంచి డిజేబుల్డ్ పిల్లలందరికీ చెకప్ చేయించాం. కొన్ని మండలాలకు వెళుతుంటే చాలా మంది తల్లిదండ్రులు అడుగుతున్నారు, మళ్లీ ఆ క్లాసు పెట్టించండి, ఆ ఫిజియోథెరఫి మా పిల్లలకు ఇచ్చినందువల్ల చాలా సంతోషంగా ఉందని చెబుతున్నారు, దీనికి సంబంధించి ప్రభుత్వ సహకారం కూడా ప్రతీ ఒక్క స్టేట్‌లో వస్తే బాగుంటుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు, గౌరవ సభ్యులు శ్రీమతి సత్యప్రభగారు కూడా డౌన్ సిండ్రోమ్ మీద కన్సర్న్ చూపించారు. రాష్ట్రంలో ఎవరైతే చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ ఉన్నారో వాళ్లందర్నీ గుర్తించడం కోసం సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో "సహిత" అనే యాప్‌ని 2018న లాంఛ్ చేశాం. దీని ప్రకారం సర్వేలను నిర్వహించి రాష్ట్రంలో మొత్తం చూస్తే 1,62,953 మంది చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ ఉన్నారు.

ఉ.11.00

విష్ణుకుమార్‌గారు అడిగినట్లు డౌన్‌సిండ్రోమ్ పిల్లలు 691 మంది ఉన్నారు. ఇందాక విష్ణుకుమార్‌గారు చెప్పినట్లుగా డౌన్‌సిండ్రోమ్ కాకుండా అంగవైకల్యం, పూర్తి దృష్టిలోపం, కుష్టువ్యాధి, వినికిడిలోపం, శారీరకలోపం, మరగుజ్జు, బుద్ధి మాంధ్యత, పిచ్చి, ఆటిజం, మెదడు పక్షవాతం, కండరాలలోపం, నరాల బలహీనత, అభ్యసన సమస్యలు, ఒకటికన్నా ఎక్కువ సమస్యలు, మాటలు మరియు భాష, తలసేమియా, రక్తహీనత, గుడ్డి, చెవిటితోబాటు బహువైకల్యం, యాసిడ్ సమస్యలు, వణుకు వ్యాధి లాంటి అంగవైకల్యాలు చాలా ఉన్నాయి. ఈ యాప్ వచ్చిన తరవాత ఏ జిల్లాలో ఎంతమంది ఉన్నారనే పూర్తి వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. విష్ణుకుమార్‌రాజుగారు చెప్పినట్లు కాకినాడలో Sparsh Special School ను అన్ని ప్రత్యేక సౌకర్యాలతో 2015లో ప్రారంభించడం జరిగింది. ఆందులో స్పీచ్ థెరపీ, ఫిజియోథెరిపీ, ఆక్యుపంక్చర్ లాంటి సౌకర్యాలు వారికి కావాల్సినవన్నీ ఉన్నాయి. ఇవి కాకుండా రాష్ట్రంలోని ప్రతి మండలంలో భవిత, నాన్‌భవిత సెంటర్లు 680 ప్రారంభించడం జరిగింది. అందులో భవిత సెంటర్లు 226, నాన్‌భవిత సెంటర్లు 454 ఉన్నాయి. అవి కాకుండా హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి పాఠశాలలకు హాజరుకాలేనివారు సమారు 56మంది పిల్లలు ఉంటే వారికి వారానికి ఒకటి, రెండు సార్లు ప్రత్యేకంగా శిక్షణ పొందిన టీచర్లను వారి ఇళ్లకు పంపించడం జరుగుతున్నది. అందుకోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన టీచర్లను 1360మందిని నియమించి వారికి శిక్షణ ఇప్పించడం జరుగుతున్నది.

అటువంటి ప్రత్యేక అవసరాలున్న పిల్లల ప్రభుత్వం తప్పకుండా కన్సర్న్ చూపిస్తున్నది. నేను కూడా అలాంటి పిల్లలను చాలా సందర్భాలలో అనగా కల్చలర్ కాంపిటీషన్స్‌లో, క్రీడలు, ఆటలలో చూశాను. వారికి ఇంకా కొంచెం శిక్షణ అందిస్తే వారింకా చాలా బ్రహ్మాండంగా చేస్తారు. ఆ విషయంలో ప్రభుత్వం తప్పకుండా కన్సర్న్ చూపిస్తుంది. ఇందాక గౌరవ సభ్యులొకరు మాట్లాడుతూ ఒక పాపకు అడ్మిషన్ ఇవ్వలేదని చెప్పారు. అటువంటివేమైనా నా దృష్టికి తీసుకొస్తే తప్పకుండా మాట్లాడి అడ్మిషన్ ఇప్పిస్తాం. సత్యప్రభ గారు మాట్లాడుతూ ప్రత్యేకావసరాలకోసం వారి వైద్యకళాశాల నుంచి ఏ విధంగా చేస్తున్నదీ వివరించారు. ప్రభుత్వంతోబాటు సామాజిక బాధ్యత కింద కార్పోరేట్ కంపెనీలు కూడా సహాయం చేయడానికి ముందుకొస్తున్నారు. ప్రభుత్వం చాలా సానుకూలంగా కన్సర్న్ చూపిస్తున్నదని మీద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నెం.4026 (39) **రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేటు పరిశ్రమలు**

శ్రీ పంచకర్ల రమేశ్‌బాబు (ఎలమంచిలి): అధ్యక్షా, ధన్యవాదాలు. గౌరవ మంత్రిగారు 728 ప్రైవేట్ ప్రాజెక్టులు రావడం గురించి, 5,34,367 మందికి ఉద్యోగాలు రావడం గురించి చాలా స్పష్టంగా, వివరంగా సమాధానమిచ్చారు. మన రాష్ట్రం విడిపోయిన తరవాత విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పెట్టుబడులు వచ్చి పరిశ్రమలు రావడమే ఒక పెద్ద అవసరంగా భావించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు విశాఖపట్నంలో పెట్టుబడిదారుల సదస్సు పెట్టి సుమారుగా రూ.4,67,000కోట్ల పెట్టుబడి తెచ్చి ఈ పరిశ్రమలు రావడానికి వారు పడ్డ శ్రమ, వారు చూపించిన చొరవ అభినందనీయం. ఇంత పెట్టుబడులు వచ్చి ఇంతమందికి ఉపాధి కల్పించినా కూడా కొంతమంది మిత్రులలో ఇంకా కొంత అన్‌రెస్ట్ ఉన్న మాట వాస్తవం. ఉద్యోగాలు కల్పించామని చెబుతున్నవారిలో స్థానికంగా పరిశ్రమలు రావడంవలన భూములు కోల్పోయి ఉపాధి కోల్పోయినవారికి, గ్రామాలు తరలించినవారికి, పిఎఫ్ఎఫ్, పిడిఎఫ్‌వారికి ప్రాధాన్యతనివ్వాలని ఈ శాసనసభ ఏర్పాటైన నాటినుంచి నేను నాల్గోసారి ఈ అంశంపై మాట్లాడుతున్నాను.

ఉద్యోగాలు కల్పించడం ఎంత ముఖ్యమో స్థానికంగా భూములు, ఉపాధి కోల్పోయినవారికి ప్రాధాన్యత ఇవ్వడం కూడా అంతే ముఖ్యం. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లినపుడు వారు జిల్లా అధికార యంత్రాంగాన్ని, జిల్లాకు చెందిన మంత్రులకు ఉద్యోగాలలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించమని ఆదేశించారు. కానీ అది సరిగా అమలుకావడంలేదు. ఎపిఐఐసికి ఎకరా మూడు, నాలుగు లక్షల రూపాయలకు భూములిచ్చిన రైతులు ఆ ప్రాంతంలో ఆయా పరిశ్రమలు వచ్చిన తరవాత ప్రస్తుతం కోటి రూపాయలకు పైగా ఎకరం ధర పలుకుతున్నా కూడా కనీసం వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోతేవారికి అన్యాయం చేసినవారవమవుతాం. ఈ విషయంలో మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ విషయంలో మంచి నిర్ణయం తీసుకొని ఒక కమిటీ వేసి

రాబోయే పరిశ్రమలలో, ఇప్పటికి వచ్చిన పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ వాటా ఎంతో తెలియజేయాల్సిన అవసరముంది. అన్ని ప్రాంతాలలో మరీ ముఖ్యంగా బిజినెస్ సమ్మిట్స్ జరిగి పారిశ్రామికంగా దినదినాభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం జిల్లాలోనే అది అమలుకావడం లేదు. కాబట్టి దానిని త్వరితగతిన అమలుచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యరపతినేని శ్రీనివాసరావు (గురజాల)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో పరిశ్రమలు పెడతామని ముందుకు వచ్చిన తరవాత రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్థలకు పరిశ్రమల స్థాపనకోసం భూకేటాయింపులు చేస్తున్నది. ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలు పెడతామని వివిధ కంపెనీలు ముందుకు వచ్చిన తరవాత దాదాపు రెండు దశాబ్దాల క్రితమే అంటే 1997-98లో కొన్ని సంస్థలకు, అదే విధంగా 2000-2001లో కొన్ని సంస్థలకు, 2005-06, 2007-08లో దాదాపు ఐదారు సంస్థలకు ప్రభుత్వం భూకేటాయింపు చేసింది. 1997-98లో అంబుజా సిమెంట్స్‌కు 2500 ఎకరాలు, సంఘీ సిమెంట్స్‌కు 4200 ఎకరాలు కేటాయించారు. మై హోం సిమెంట్స్‌కు 1500 ఎకరాలు, సరస్వతీ సిమెంట్స్‌కు 1500 ఎకరాలు కేటాయించారు. అలా నాలుగైదు కంపెనీలు దశాబ్దాల క్రితం ప్రభుత్వం నుంచి భూములు తీసుకొని సిమెంట్ కర్మాగారాలు స్థాపించలేదు. అపుడు కేవలం రూ.50, 60వేలకు రైతుల నుంచి కొన్ని సంస్థలు భూములు కొన్నాయి. మూడు సంవత్సరాలలో కర్మాగారాలు స్థాపించి ఆ సంస్థలలో రైతుల పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తామని సంస్థల యాజమాన్యాలు చెప్పడంతో తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని రైతులు ఆశించారు. దాదాపు 15 నమంచి 20 సంవత్సరాలైనా అక్కడ సిమెంట్ కంపెనీలు రాకపోవడంతో ప్రస్తుతం ఆ భూముల విలువలు పెరిగాయి, రైతులందరూ రైతు కూలీలుగా మారిపోయారు. వారి పిల్లలకు కూడా వయస్సు పెరగడంతో వారికి కూడా ఉద్యోగాలు వచ్చే అవకాశం లేకుండా పోయింది.

పల్నాడులోని నా నియోజకవర్గంలో సుమారు పదివేల ఎకరాలు సిమెంట్ కర్మాగారాల కోసం తీసుకోవడంతో ప్రస్తుతం ఆ భూమి నిరుపయోగంగా ఉంది. పంట వేసుకోవడానికి కూడా వీలులేకుండా బీడు భూములుగా మార్చేశారు. ఆవిధంగా భూములు పొందిన యాజమాన్యాలతో ఒక సమావేశం ఏర్పాటుచేసి వారు ఏ సంవత్సరంలో భూములు తీసుకున్నారు, మూడు సంవత్సరాలలో ఫ్యాక్టరీలు పెడతామని చెప్పి ఎందుకు పెట్టలేకపోయారు, దానికి కారణాలు కూడా కనుక్కొని అక్కడ ఫ్యాక్టరీలు పెట్టి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తారా, లేదా అని వారినుంచి లిఖితపూర్వకంగా తీసుకోవాల్సిన అవసరముంది. ఇది ప్రస్తుతం వేలాదిమంది రైతుల సమస్య. ఎకరం, రెండు, మూడు ఎకరాల రైతులు తమ భూములు అమ్ముకుని ప్రస్తుతం రైతు కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. ఉపాధి దొరక్క ఉపాధి హామీ పనులకు కూడా వెళ్తున్నారు. భూములు పొందిన కంపెనీల యాజమాన్యాలు బ్యాంకుల నుంచి రుణం తీసుకొని కూడా ఫ్యాక్టరీలు నిర్మించకుండా రైతులను దగా చేశారు.

11.10 AM

అధ్యక్షా, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని వాళ్లు ఎప్పుడు ఫ్యాక్టరీలు నిర్మిస్తారో స్పష్టంగా తెలియచేయవలసిన అవసరముంది.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు)ః ధన్యవాదాలు అధ్యక్ష. పరిశ్రమలు రావడమనేది ఆ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి సూచిక. ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తారు. ముఖ్యంగా మా రాయలసీమ ప్రాంతం నుంచి గత ప్రభుత్వాలు చేసిన పాపం ఏదైతే పవర్ హాలిడే పేరుతో పరిశ్రమలు మూతపడటం జరిగింది. ఈరోజు హేతుబద్ధత లేని విభజన తరువాత ముఖ్యంగా అనంతపూర్ జిల్లాను, కర్నూలు జిల్లాను పరిశ్రమల హబ్‌గా చేయడం అభినందనీయం. తమరి ద్వారా మంత్రివర్యులను అడిగేది, ముఖ్యంగా మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 96 ఎకరాల్లో టెక్స్‌టైల్ పార్కు కొరకు ముఖ్యమంత్రి గారు హామీ మేరకు కేటాయించడం కూడా జరిగింది. ఇప్పుడే మంత్రివర్యులు సమాధానమిస్తూ కూడా ఎంఎస్ఎంఇ పార్కులకు డిపిఆర్ తరువాత వాటిని ప్రణాళికాబద్ధంగా చేస్తామని చెప్పడం జరిగింది. గత సభలో కూడా మంత్రి గారు చెప్పడం జరిగింది. ప్రతిపాదన కూడా ఐఎల్ఎఫ్ ద్వారా డిపిఆర్ వచ్చి ఈరోజు టెక్స్‌టైల్ పార్కుకు అది హ్యాండ్లూమ్స్ డిపార్ట్‌మెంటులో ఉందా, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటులో ఉందా తెలియడం లేదు. ఆ రెండు శాఖల మధ్య సమన్వయం లేక మూడున్నర సంవత్సరాలు గడచిపోతోంది. అధ్యక్షా, ముఖ్యంగా మాదగ్గర స్కిల్డ్ లేబర్ ఉన్నారు. ఈ విలువైన భూమిని ఈరోజు ప్రభుత్వం కేటాయించిన తరువాత అక్కడ పరిశ్రమ వస్తే కొన్ని వందల, వేల మంది చేనేతలకు ఉపాధి కలిగే అవకాశం. తమరిద్వారా ప్రభుత్వాన్ని, మంత్రి గారిని కోరడం ఈ పరిశ్రమ వలన అనేక మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో మా ఎమ్మిగనూరు ప్రాంతం బాగా వెనుకబడిన ప్రాంతం. టెక్స్‌టైల్ పార్కుకు కేటాయించిన భూమిని, ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు ఏవైతే మా నియోజకవర్గంలో కేటాయించారో స్టేక్ హోల్డర్స్‌తో ఒక సమావేశం ఏర్పాటు చేసి వెంటనే ఆ పరిశ్రమను కార్యరూపం దాల్చేలా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.అమరనాథరెడ్డి (పలమనేరు)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు రమేష్‌బాబు గారు స్థానికంగానే ఎంప్లాయ్‌మెంటు ఇవ్వాలని అడిగారు. ఎంఒయులు చేసేటప్పుడే మేజర్ కంపెనీలన్నింటికీ కూడా 80 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలనేది చెప్పడం జరిగింది. ఎంఒయులో కూడా పొందుపరచడం జరిగింది. అదే విధంగా ఏదైతే ఎపిఐఐసికి ల్యాండ్ ఇచ్చిన రైతులున్నారో, ఎవరైతే ప్రాజెక్టు వలన ల్యాండ్ పోగొట్టుకున్న రైతులకు కచ్చితంగా 20శాతం ఉద్యోగాలు వాళ్లకు ఇవ్వాలని mandatoryలో కూడా ఉంది. గౌరవ సభ్యులు ఏదైతే చెప్పారో తప్పనిసరిగా అది ఎక్కడైనా జరగకపోతే, జరిగే విధంగా తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగతుందని తెలియజేసుకుంటున్నాను. శ్రీనివాసరావు గారు అడిగారు. ల్యాండ్ తీసుకున్న తరువాత వాళ్లు ఇండస్ట్రీ పెట్టడం లేదు అని. పెట్టే పరిస్థితి చేయమని

చెప్పారు. దాంట్లో ఎమ్ఎస్ఎమ్ఈలకు ఏవైతే ల్యాండ్ ఇస్తామో దానికి ఒక సంవత్సరం ఉంది. పెద్ద కంపెనీలకు రెండు సంవత్సరాలు, మెగా ప్రాజెక్టులకు మూడు సంవత్సరాల సమయం ఉంది. దానికి సంబంధించి ఎవరైనా ఆ సమయంలోగా పరిశ్రమ పెట్టకపోతే తప్పనిసరిగా ఆ ల్యాండ్‌ని వెనక్కు తీసుకునే అవకాశం ఉంది. ఆ విధంగా ఏదైనా ఉంటే తప్పనిసరిగా ఆ ల్యాండ్‌ని వెనక్కు తీసుకునే ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, నాగేశ్వరరెడ్డి గారు చెప్పారు. పొద్దున్నే నాగేశ్వరరెడ్డి గారు అడిగినప్పుడు మంత్రి గారు సమాధానం కూడా ఇవ్వడం జరిగింది. టెక్స్‌టైల్‌కు సంబంధించిన ల్యాండు ఆనాడు వాళ్లకు హేండోవర్ చేయడం జరిగింది. గతంలో నేను కూడా అసెంబ్లీలో చెప్పాను. ఆ ల్యాండ్‌ని ఎపిఐఐసి తీసుకున్న తరువాత దాంట్లో ఎమ్ఎస్ఎమ్ఈకి సంబంధించిన పార్కును తయారు చేస్తాం. ఇప్పుడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో 175 నియోజకవర్గాల్లో కూడా ఎమ్ఎస్ఎమ్ఇ పార్కులను చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం వెళుతోంది. దాంట్లో భాగంగానే ఎమ్మిగనూరు దగ్గర ఉండే ల్యాండుని కూడా త్వరలోనే తీసుకుని అక్కడ ఎమ్ఎస్ఎమ్ఇ పార్కుని ఏర్పాటు చేయడం, ప్రభుత్వం నుంచి ఎకరాకు పది లక్షల రూపాయలు గ్రాంట్‌గా కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.3958, Minister for Human Resources Development.

ప్రశ్న నెం.3958 (40) **రాష్ట్రంలో కొత్త డిగ్రీ కళాశాలల స్థాపన**
శ్రీ అశోక్ బెందాళం– ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో కొత్త డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా ;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) ఃఃః

ఆ) రాష్ట్రమంతటా కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయడ కోసం పెద్ద సంఖ్యలో ప్రతిపాదనలు అందాయి. అవి పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ బెందాళం అశోక్ (ఇచ్ఛాపురం)ः ధన్యవాదాలు అధ్యక్ష. ముఖ్యంగా ఈరోజు ప్రభుత్వం తీసుకున్న అనేక సంచలనమైన సంస్కరణలు విద్యాశాఖలో మనందరికీ తెలిసినదే. మంత్రి గారు కూడా సమాధానం చెబుతూ 15 శాతం మన రాష్ట్ర బడ్జెట్ విద్యాశాఖకు ఖర్చు పెట్టడం జరుగుతోందని చెప్పారు. ఈరోజు మనం చేస్తున్న ఈ ఉచిత యూనిఫామ్స్ గానీ, డిజిటల్ క్లాస్ రూమ్స్ లాగా అనేక సంస్కరణలు తీసుకు వస్తున్న పరిస్థితుల్లో ఈరోజు రూరల్ ఏరియాల్లో చాలా వరకూ ప్రత్యేకంగా డిగ్రీ కాలేజీలు లేకపోవడం వలన ఇంటర్మీడయట్ విద్యతోనే వాళ్లందరూ చదువు మానేసే పరిస్థితి ఉంటుంది. అధ్యక్షా మహిళా డిగ్రీ కళాశాలలను కూడా పెద్ద యెత్తున తీసుకురావలసిన అవసరముందని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే విమెన్ ఎంపవర్మెంటుకి ఏదైతే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందో, దానికి కొనసాగింపుగా ఈరోజు మహిళా కళాశాలలను తీసుకుని వస్తే కచ్చితంగా మంచి జరుగుతుందనే ఒక ఉద్దేశం ఉంది. అందువలన పెద్ద యెత్తున మహిళా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ గద్దె శ్రీ గద్దె రామ్మోహన్ రావు (విజయవాడ తూర్పు)ः సార్, తమరు నన్ను మన్నించాలి. ఇందాక పొరపాటున ఈ ప్రశ్నకు అడగాల్సిన అనుబంధ ప్రశ్నను, ప్రశ్న నెం.3997కి అడగటం జరిగింది. ఎందుకంటే శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన ప్రశ్న మీద చర్చించిన తరువాత ఇది అడిగారు కాబట్టి దాని తరువాతదే అనుకుని నేను అడగటం జరిగింది. ఇందాక అడిగిన ప్రశ్న మా కృష్ణలంక ప్రాంతం విజయవాడకు ఇటు పక్క ఉంటుంది. కాలేజీలన్నీ విజయవాడకు అటు పక్కన ఉంటాయి. ఇక్కడున్న పిల్లలందరూ below poverty line లో ఉన్న పిల్లలు. వాళ్లకు చదువుకుకోడానికి అవకాశం కల్పించే విధంగా డిగ్రీ కాలేజీకి చక్కటి భవనాలున్నాయి, ఐదెకరాల స్థలం ఉంది. దానిని డిగ్రీ కాలేజీగా ప్రారంభిస్తే చాలా బాగుంటుంది. ప్రజలకు మేలు చేసినవాళ్లమవుతాం. మంత్రి గారు గతంలో జూనియర్ కాలేజీని ఆయనే ఓపెన్ చేశారు, ఆ బిల్డింగులను కూడా ఆయనే ఓపెన్ చేశారు. ఆయన చేతుల మీదుగానే డిగ్రీ కాలేజీ కూడా ఇచ్చి ఓపెన్ చేయమని మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ జి.శంకర్ (తంబళ్లపల్లె) ः ధన్యవాదాలు అధ్యక్ష. మాది తంబళ్లపల్లి నియోజక వర్గం. చిట్టచివరి ప్రాంతం. ఆరు మండలాల్లో రైతాంగం ఉన్న ప్రాంతం. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కావాలని ప్రజలు ఎన్నో రోజుల నుంచి కోరుతుంటే ప్రప్రథమంగా 2014లో గౌరవ ముఖ్యమంత్రి గారు చిత్తూరు జిల్లాకు వచ్చినప్పుడు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో డిగ్రీ కాలేజీని మంజూరు చేయడం జరిగింది. నాలుగు సంవత్సరాలైంది. గౌరవ మంత్రి గారు చాలా రోజుల తరువాత ఈ మధ్యనే జీఓ ఇచ్చారు. కానీ గత అకడమిక్ సంవత్సరంలో రెడీ చేసుకుని అడ్మిషన్స్ తీసుకోమని చెప్పారు. సుమారు 25, 30 మంది

స్టూడెంట్స్ అక్కడ ఎన్‌రోల్ చేసుకున్న తరువాత చివరిగా స్టాఫ్ రాలేదు, బిల్డింగ్స్ మొదలు కాలేదు. ఏమీ కాలేదు. చాలా అననుకూలంగా ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చి నాలుగు సంవత్సరాలైంది. ఈ మధ్యనే జీఓ ఇచ్చారు. త్వరగా బిల్డింగ్సు, కావలసిన సిబ్బందిని వెంటనే ఇచ్చి ప్రభుత్వ డిగ్రీ కాలేజీని బి.కొత్తకోటలో ఏర్పాటు చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట)ః ధన్యవాదాలు అధ్యక్ష. ముఖ్యంగా ఏదైతే కొత్త డిగ్రీ కాలేజీలు గౌరవ మంత్రి గారి ప్రతిపాదనల్లో ఉన్నాయి, ఇస్తామన్నారో అందులో మా నియోజకవర్గానికి సంబంధించి కెర్లంపూడి మండలం హెడ్‌క్వార్టర్స్‌లో ఒక డిగ్రీ కాలేజీ ఇస్తామని గతంలోనే గౌరవ ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చి ఉన్నారు. అటువంటి ప్రతిపాదన ఏదైనా ఉంటే వెంటనే ఆ డిగ్రీ కాలేజీని రాబోయే అకడమిక్ సంవత్సరానికన్నా వచ్చేలాగ చూడాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మొడియం శ్రీనివాసరావు (పోలవరం)ః అధ్యక్షా, మా పోలవరం నియోజకవర్గంలో ఎన్నికల ముందు కోయలగూడెం గ్రామంలో మరియు పోలవరం గ్రామాల్లో రెండు డిగ్రీ కాలేజీలు మంజూరు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చి ఉన్నారు. ఎన్నికల తరువాత ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మా ప్రాంతానికి వచ్చినప్పుడు కూడా ముఖ్యమంత్రి గారు ఈ రెండు కాలేజీలకు సంబంధించి వేలాది మంది ముందు హామీ ఇచ్చివున్నారు. ఈ విషయాన్ని గౌరవ మంత్రి గారికి కూడా తెలియచేయడం జరిగింది. మా ప్రాంతం నుంచి రాజమండ్రి, ఏలూరు సుదూర ప్రాంతాలకు డిగ్రీ చదువుకోసం వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. అక్కడ ఈ రెండు, కోయలగూడెం, పోలవరం గ్రామాల్లో స్థలాలు కూడా మేము సేకరించి ఉన్నాం. దయచేసి గౌరవ మంత్రివర్యులు ఈ రెండు ప్రాంతాల్లో కాలేజీలను మంజూరు చేసి విద్యార్థులకు ఇబ్బందిలేకుండా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి గిడ్డి ఈశ్వరి (పాడేరు)ః ధన్యవాదాలు అధ్యక్ష. నా నియోజకవర్గంలో డిగ్రీ కాలేజీలు చింతపల్లిలో ఒకటి, పాడేరులో ఒకటి, కొయ్యూరులో ఒకటి ఉంది. దయచేసి తమరి ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. స్థలమైతే చాలా పెద్దది ఉంది. కానీ అక్కడ విద్యార్థులందరూ చాలా ఎక్కువ మంది నా దగ్గరకు రావడం జరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తి స్థాయిలో లేదు. ముఖ్యంగా అది కో–ఎడ్యుకేషన్ డిగ్రీ కాలేజీ కావడం వలన కాంపౌండ్ వాల్ లేదు, టాయిలెట్స్ లేవు. రన్నింగ్ వాటర్ కూడా లేదు. మౌలిక సదుపాయాలు లేక వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. తమరి ద్వారా నేను మంత్రి గారిని దయచేసి పాడేరు, చింతపల్లిలో ఉన్న డిగ్రీ కాలేజీలకు మౌలిక సదుపాయాలు కల్పించవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

11.20 AM

శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి)ః అధ్యక్షా గౌరవ సభ్యులు శ్రీ బెందాళం అశోక్ గారు, శ్రీ గద్దె రామ్మోహన్ రావు గారు, సోదరులు శంకర్ యాదవ్ గారు, జ్యోతుల నెహ్రు గారు, శ్రీనివాస్ గారు, గిడ్డి ఈశ్వరి గారు అందరు కూడా డిగ్రీ కళాశాలల గురించి మాట్లాడటం జరిగింది. ప్రస్తుతం మొత్తం 148 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు రాష్ట్రంలో ఉన్నాయి. వీటితోబాటు కొత్తగా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా ఎక్కువ ఉంది. అయిదుగురు గౌరవ సభ్యులు మాత్రమే ఇక్కడ అడిగారు. కానీ దాదాపు 60 మంది గౌరవ సభ్యులు వారి నియోజవర్గాల్లో అవసరముందని కంటిన్యూగా ఫాలోఅప్ చేస్తున్నారు. ఒక డిగ్రీ కళాశాలను శాంక్షన్ చేయాలంటే దానికి కొన్ని మార్గదర్శకాలను ప్రభుత్వం ఫిక్స్ చేసింది. అయిదు నుండి 10 ఎకరాల ల్యాండ్ ఉండాలి. లాబ్ ఎక్విప్‌మెంటు ఇవన్నీ కలిపి ఒక 40 లక్షలు, కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బిల్డింగ్స్ నిమిత్తం రూ.11 కోట్లు, ఆ విధంగా మొత్తం రూ.11 కోట్ల 40 లక్షలు ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిమిత్తం అవసరం ఉంటుంది. అలాగే రికరింగ్ ఎక్స్‌పెండీచర్ ఉంటుంది. జీతాలు గానీ, మిగిలిన వేతనాలు గానీ కలుపుకొని అవి ఒక కోటి 83 లక్షలు అవసరమవుతుంది. కాబట్టి ఒక డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలంటే మొత్తం అన్ని కలిపి రూ.13 కోట్ల 23 లక్షలు ఫైనాన్షియల్‌గా రిక్వయిర్‌మెంటు ఉంటుంది.

వాటితోబాటు ప్రధానంగా, ఒక డిగ్రీ కళాశాలను ఎస్టాబ్లిష్ చేయాలంటే ఏయే గైడ్‌లైన్స్‌ని మనం చూస్తున్నామంటే 1) Demand from Public. 2) ఆ ఏరియాలో ఎంత పాపులేషన్ ఉంది. 3) ఆ కళాశాలలో చేరడానికి ఎంత మంది విద్యార్థినీ విద్యార్థులు ఆ ప్రాంతంలో ఉన్నారు. 4) ఆ చుట్టు ప్రక్కల ఇంటర్మీడియట్ ఫీడర్ కళాశాలు ఎన్ని ఉన్నాయి. 5) Existing Government Degree College ఎంత దూరంలో ఉంది. 6) ఆ ల్యాండ్ దీనికి సూటబుల్ అవుతుందా కాదా, ఇవన్నీ కూడా మార్గదర్శకాల్లో పొందుపరచడం జరిగింది. దానితోబాటు Higher Education Council Secretary వరదరాజన్ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని Constitute చేశాము. ఆ కమిటీలో Sri Sundara Krishna, Dean, College Development Council, Krishna University, Sri Prasada Rao, RJD, Guntur, Sri Mastanaiah, Principal D.K Degree College for Women, Nellore సభ్యులుగా ఉంటారు. వీళ్ల ఆధ్వర్యంలో ఒక కమిటీని constitute చేశాము. ఈ విధంగా కావాలని వచ్చిన దరఖాస్తులను ప్రాసెస్ చేసి ఏవైతే గైడ్‌లైన్స్ మరియు నార్మ్స్ ప్రకారం ఉన్నాయో పరిశీలించి నివేదికను ఇవ్వమని కోరాము. ఆ నివేదికను కూడా వారు సమర్పించడం జరిగింది. ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రిగారు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటు మీద రెవ్యూ చేసినప్పుడు, కొన్ని కొత్త జూనియర్ కళాశాలలకు, డిగ్రీ కళాశాలలకు, పాలిటెక్నిక్‌లకు అనుమతినిచ్చారు. రాష్ట్రంలో ఒక 50 కొత్త జూనియర్ కళాశాలలు, 15 డిగ్రీ కళాశాలను, ఆరు పాలిటెక్నిక్ కళాశాలలను పెడుతున్నాము.

అయితే ఇప్పుడే మన సోదరులు శంకర్ గారు చెప్పారు. ఏదైతే డిగ్రీ కళశాలను శాంక్షన్ చేసి కూడా వాళ్లకు ఇంకా ఏమి ఇవ్వలేదని చెప్పారు. ఎందుకంటే కళాశాలను శాంక్షన్ చేయడం ఇంపార్టెంట్ కాదు. శాంక్షన్ చేసిన తర్వాత దానిని ఎస్టాబ్లిష్ చేయాల్సిన అవసరం ఉంది. నిధులివ్వాలి, అవసరమైన

సిబ్బందినివ్వాలి, దానికి అన్నీ కూడా చేయాల్సిన అవసరం ఉంది. అట్లా చేయకుండా కళాశాలలను మంజూరు చేస్తే ఇబ్బందవుతుంది. కాబట్టి మొత్తం అన్నీ ఫైనాన్షియల్‌గా అరేంజ్‌మెంట్స్ చేసుకున్న తర్వాత నార్మ్స్ ప్రకారం ఉన్న ప్రాంతాల్లో కళాశాలను మంజూరు చేద్దామనుకొంటున్నాం. శంకర్ యాదవ్ గారి నియోజకవర్గంలో కళాశాలను మంజూరు చేశాము. అయితే అక్కడ ఇద్దరు విద్యార్థులు మాత్రమే అడ్మిషన్ తీసుకున్నారని మాకు నివేదిక వచ్చింది. అక్కడ తగినంత మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఆ కళాశాలకు అవసరమైనవన్నీ ఇవ్వడం జరుగుతుంది. శాంక్షన్ చేశాము కాబట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అలాగే సిబ్బందిని కూడా కేటాయిస్తాం. అలాగే సభ్యులు శ్రీ గద్దె రామమోహన్ గారు మాట్లాడుతూ కృష్ణలంక గురించి మాట్లాడారు. దాని ప్రతిపాదనలు ఇంకా ప్రభుత్వానికి అందలేదు. వారు ఆ ప్రతిపాదనలను మాకు పంపించినట్లయితే ఎగ్జామిన్ చేసి శాంక్షన్ చేస్తాం. అలాగే మిగిలిన సభ్యులు అడిగిన మహిళా కళాశాలల విషయంలో కొంత ప్రయారిటీగా పెట్టుకున్నాము. ఎందుకంటే కో–ఎడ్యుకేషన్‌తోబాటు exclusiveగా girls కి ప్రయారిటినివ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. కాబట్టి అవి కూడా కొంత కసరత్తు చేస్తున్నాం. ఈ మొత్తం వచ్చిన ప్రపోజల్స్‌లో కమిటీ రికమెండ్ చేసిన ప్రతిపాదనలను చూసుకొని, వీటితోబాటు సిఎం గారి అష్యూరెన్స్‌లు ఉన్నాయి. కొన్ని ఆయన ఆయా ప్రాంతాలకు వెళ్లినప్పుడు పబ్లిక్ డిమాండ్‌ని చూసినప్పుడు కొన్ని ప్రాంతాల్లో ఆయన అష్యూరెన్స్‌లు ఇచ్చారు. అటువంటివి ఒక ఆరు కళాశాలలు ఉన్నాయి. వాటితో బాటు మిగిలిన ఫీజిబిలిటీ ఉన్న కళాశాలలను కూడా ఒక వారం రోజుల్లో ఫైనలైజ్ చేసి శాంక్షన్ చేయడం జరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.268

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ - ఎమ్మెల్యే

గౌరవనీయులైన పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని వివిధ శాఖలలో రిజిస్టరైన ఎస్సీ/ఎస్టీ కమ్యూనిటీకి చెందిన కాంట్రాక్టర్ల సంఖ్య వివరాలను ప్రభుత్వం తెలియజేస్తుందా?

ఆ) ఉత్తమ పనితీరు కోసం ఎస్సీ/ఎస్టీ కాంట్రాక్టర్లకు శిక్షణనివ్వటానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఇ) రాష్ట్రంలోని ఎస్సీ/ఎస్టీ కమ్యూనిటీ కాంట్రాక్టర్లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖామంత్రి (శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి) గారి సమాధానం:

అ) ప్రస్తుత వ్యవస్థలో రిజిస్టరైన కాంట్రాక్టర్ల సామాజిక స్థితికి సంబంధించిన సమాచారం ప్రభుత్వ శాఖల వద్ద లభ్యంగా లేదు.

ఆ) అవునండీ.

ఇ) ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ శాఖలు మొదలగు వాటిలోని క్లాస్– V పనులకు సంబంధించిన టెండర్లలో పాల్గొనటానికి, ఎన్.ఎ.సి, ఎల్ అండ్ టి, జిఎంఆర్ మొదలగు ప్రసిద్ధ సంస్థలు / ఇన్‌స్టిట్యూషన్లలో అవసరమైన శిక్షణను ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 20.07.2018 తేదీ గల పరిశ్రమలు మరియు వాణిజ్య (పి అండ్ ఐ) శాఖ, జీఓఎంఎస్ నెం.85 ద్వారా మార్గదర్శకాలను జారీ చేసింది.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ)ః అధ్యక్షా నమస్కారం. ఈ ప్రశ్న యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలోని వివిధ శాఖలలో రిజిస్టరైన ఎస్సీ/ఎస్టీ కమ్యూనిటీకి చెందిన కాంట్రాక్టర్ల సంఖ్య వివరాలను ప్రభుత్వం తెలియజేస్తుందా? వారికి శిక్షణనివ్వటానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా? ఎస్సీ/ఎస్టీ కమ్యూనిటీ కాంట్రాక్టర్లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో తెలియజేయాల్సిందిగా అడిగాము. ఇది లేదనేది సభకు వాస్తవాలు రాలేదని నేను కొంత భావిస్తున్నాను. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటులో ఏపీఎస్ఇబి, ఏపీ జెన్‌కో మరియు ఏపీ ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంటులో ఉంది. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సంక్షేమం మరియు అభివృద్ధి నిమిత్తం ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేసింది.

ఈ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కి సంబంధించి ఇదే గౌరవ మంత్రిగారి డిపార్ట్‌మెంటు నుండి జీఓ.36, జీఓఎంఎస్ నెం.61 జారీ చేయడం జరిగింది. వీటిల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్‌లు ఇవ్వడానికి వివిధ దశల్లో కాంట్రాక్టర్లుగా నమోదైనా వాళ్లను ఏదైనా సర్వీస్ సెక్టార్ క్రింద గుర్తించి, ఆ సర్వీస్ సెక్టార్‌లో సహాయం చేయడానికి అవకాశం ఉంది. అంతేకాదు ఈ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వాలు, వివిధ సందర్భాల్లో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన ప్రకారం, కాంట్రాక్టర్ల అభివృద్ధి కోసం ఇందులో స్పష్టంగా ఉంది. Members of the Labour Contract or Harijan or Girijan Cooperative Society may be treated as Class-III contractor. ఇది కొన్ని డిపార్ట్‌మెంట్స్‌లో అమలవుతోంది. ఎవరైనా షెడ్యూల్డ్ కులాలకు లేక షెడ్యూల్డ్ తెగలకు చెందిన ఇంజనీర్ వాళ్లు సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ లేక ఇతర ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్, డాక్టరేట్లు కూడా అందుబాటులో ఉన్నారు. వాళ్లను ప్రత్యేకంగా రిజిష్టర్ చేయించే ఆలోచన చేయాలి. అంతేకాకుండా

వాళ్లు డైరెక్ట్‌గా క్లాస్–III కాంట్రాక్టర్లుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఈ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంటు ద్వారా జారీ చేసిన జీఓలో ఆ ప్రొవిజన్ ఉందని నేను భావిస్తున్నాను. అంతేకాదు Exemption from the collection of Earnest Money Deposit upto Rs.1 lakh in case of individuals and Rs.3 lakh in case of Societies may be allowed. యాక్చ్యువల్‌గా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తోన్న వివిధ విభాగాధిపతులు ఈ type of activitiesని encourage చేయాల్సిన అవసరం ఉంది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పేరు మీద వేల కోట్ల రూపాయల నిధులను వీరి సంక్షేమం మరియు అభివృద్ధి కోసం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. కనీసం ఆ ఫండ్స్ ద్వారా జరిగే పనులకు ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లను నమోదు చేయంచి, ఆ నమోదు ద్వారా వీరికి అవకాశం కల్పించాల్సిందిగా ఈ సభ ద్వారా నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా న్యాక్ ద్వారా అంటే పక్కనున్న రాష్ట్రాల్లో, కర్ణాటక రాష్ట్రంలో 2016లో 24.1 పర్సెంట్, Karnataka transparency in Public Procurement and Amendment Act 2016 which reserves 24.1% for SC, ST contractors in all Government works, public contracts upto Rs.50 lakh. అది ఒక అవకాశం ఉంది. రీసెంట్‌గా తెలంగాణా గవర్నమెంటు కూడా 86 మంది కాంట్రాక్టర్లకు NAC ద్వారా శిక్షణనిప్పించింది.

11.30 AM

నేను ప్రత్యేకంగా ఈ సభ దృష్టికి, మంత్రివర్యుల దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాదలచినదేమిటంటే, దాదాపు మన రాష్ట్రంలో రూ. 20 వేల కోట్లు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన సబ్ ప్లాన్స్ అమలు అవుతున్నాయి. అంతేకాకుండా ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌లో గానీ, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో గానీ లేకపోతే ఇప్పుడు మన రాజధాని అమరావతిలో గానీ ప్రభుత్వపరంగా వేల కోట్ల రూపాయల పనులు ఇక్కడ జరుగుతున్నాయి. లోకల్ బాడీస్‌లో గానీ, ఎందుకు మనం ఈ యొక్క పాలసీని డిజైన్ చేసి ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయకూడదు? ఎందుకంటే, అందరు కూడా ఇంజనీరింగ్ విద్యను చదువుకున్నారు. ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్నారు. ఇవే గైడ్‌లైన్స్ ట్రాన్స్‌కో మరియు జెన్‌కో డిపార్ట్‌మెంట్లలో అమలు అవుతున్నాయి. అంతేకాకుండా ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌లో కూడా ఒక మోసం ఈ మధ్య కాలంలో జరిగితే నేను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చాను. సబ్ స్టేషన్ వారీ మెయింటెనెన్స్ తీసివేసి జోన్ల వారీగా మెయింటెనెన్స్ ఇచ్చి Earnest Money Deposit (EMD) ధరావత్తు సొమ్ము కట్టలేని స్థాయికి తీసుకువెళ్లడం చేత సదరు అంశాన్ని సంబంధిత డిపార్ట్‌మెంట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా మరలా సబ్ స్టేషన్ వారీ మెయింటెనెన్స్ క్రింద పెట్టారు. చాలా సంతోషం. ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలను కాంట్రాక్టర్స్‌గా తీర్చిదిద్ది, తద్వారా వాళ్లే ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే విధంగా డెవలప్ చేయాలని అనేక రకాలైన జి.వొ.ల

ద్వారా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తున్నప్పుడు మరి ఎందుకు ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం ఖర్చు పెడుతున్నప్పుడు గౌరవంగా, రాజ్యాంగం ప్రతిపాదించిన ఏదైతే percentage of reservations 15% for SCs, 7.5% for STs. కు ఉందో, కాంట్రాక్టర్లుగా వాళ్లను అభివృద్ధి చేయడానికి అవసరమైన ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ take up చేసి, ఆ శిక్షణా ప్రోగ్రామ్‌లో బాగా perform చేసిన వాళ్లను డైరెక్టుగా Class-III, Class-IV కాంట్రాక్టర్లుగా రిజిస్టర్ చేసి ఈ ఖర్చు పెట్టే డబ్బులో వారి వాటాను వారికి ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా వచ్చే డబ్బుల్లో మెజారిటీ వర్క్స్‌ను ఈ కాంట్రాక్టర్ల ద్వారానే చేయించాలని నేను ప్రత్యేకంగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: సూర్యారావు గారూ.....

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: ధన్యవాదాలు అధ్యక్షా, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన ఎవరైతే unemployment youth ఉన్నారో, ఉదాహరణకు సివిల్ ఇంజనీరింగ్ చదువు గానీ, వేరే ఇతర కోర్సులకు సంబంధించినటువంటి educational qualifications ఉన్నటువంటి వాళ్లు గానీ, లేదా కొన్ని సొసైటీల అధ్యక్షులు కూడా, ఫీల్డ్ లేబర్ కోఆపరేటివ్ సొసైటీలున్నాయి. వాళ్లందరికి కూడా ఆయా పరిధిలో ఉన్నటువంటి పనుల్లో ప్రభుత్వపరంగా సంబంధించినటువంటి పనులు ఏవైతే ఉన్నాయో ఆ పనుల్లో వీళ్లను భాగస్వామ్యులను చేయాలని, టెండర్లలో పాల్గొనే అవకాశం ఇచ్చి కాంట్రాక్ట్ పనులను అప్పగించాలని కోరుతున్నాను. యువకులు కూడా వాళ్లకు అప్పగించిన పనులను చేసే సందర్భాల్లో వాళ్ల ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉండాలనే అంశమై Constitutional గానే ఒక right ఉంది. ఆ సందర్భంగా నేను బేసికల్‌గా ఒక విషయం చెబుతున్నాను. ఏమిటంటే, ఈ సమాజంలో ఆర్థిక అసమానతలు పోవాలంటే, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన ఎవరైతే చదువుకున్న యువత ఉందో, వాళ్లందరికి కూడా ఆర్థికపరమైనటువంటి పురోగతికి కొన్ని మార్గాలు చూపించాలి. ఆ విధంగా చూపించే తరుణంలోనే ఈ కాంట్రాక్టింగ్ వ్యవస్థలో కూడా ఈ వర్గాలకు సంబంధించినటువంటి, చదువుకున్నటువంటి నిరుద్యోగ యువతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనేదే. ఉదాహరణకు ఒక డిపార్ట్‌మెంట్‌లో పది వర్క్స్ ఉంటే, అందులో కనీసం ఒక వర్క్‌నైనా ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్స్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ, ఈ నిబంధనలను ఎక్కడ కూడా అధికారులు పాటించడం లేదు. దయచేసి నేను మంత్రి గారిని కోరుతున్నాను. తమ ద్వారా ప్రభుత్వాన్ని కూడా కోరుతున్నాను. తప్పకుండా కాంట్రాక్ట్ పనుల అప్పగింత విషయంలో ప్రభుత్వాధికారులు ఎస్సీ, ఎస్టీ రేషియోను పాటించాలి. ఎస్సీ, ఎస్టీ యువతలో కూడా మంచి skilled ఉన్నటువంటి వాళ్లున్నారు. చాలా మంది మంచి, చక్కటి నైపుణ్యం కల్గినటువంటి, చదువుకున్నటువంటి వాళ్లున్నారు. ఈ కాంట్రాక్టింగ్ వ్యవస్థలో కూడా కొంత మంది కాంట్రాక్టర్ల దగ్గర ఏదో గుమాస్తా పని చేసే యువకులు కూడా చాలా మంది ఉన్నారు. అటువంటి వాళ్లను ప్రభుత్వం కాస్తా ప్రోత్సహించేట్టుగా ఉంటుంది. బాధ్యతగా, విధిగా ఈ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించినటువంటి యువకులను ప్రభుత్వపరంగా

జరుగుతున్నటువంటి పనుల్లో వాళ్లను కూడా కాంట్రాక్టర్లుగా నియమించే చర్యలను చేపట్టాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ ఎన్. అమరనాథ్ రెడ్డి: అధ్యక్షా, సభ్యులు శ్రీ శ్రావణ్ కుమార్ గారు కోరినట్టు మొదటగా కాంట్రాక్టర్‌ను రిజిష్టర్ చేసేటప్పుడు కులాల వారీగా రిజిష్టర్ చేయలేదు. అందువల్ల సరైన సమాచారం తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. ఇంకొకటి దీని ముఖ్య ఉద్దేశమేమిటంటే, ఈరోజున పరిశ్రమల శాఖ ఇచ్చినటువంటి జి.వొ. నంబర్ 184 ఏదైతే ఉందో, ఆ జి.వొ. ఉద్దేశమేమిటంటే, కాంట్రాక్టర్లుగా ఎస్సీ, ఎస్టీ యువతను ట్రైనింగ్ చేయాలనేది జి.వొ. యొక్క ప్రధాన ఉద్దేశం. ట్రైనింగ్ చేసిన తర్వాత ఎస్సీ, ఎస్టీ యువత ఆ ట్రైనింగ్ ద్వారా పొందిన అనుభవంతో క్లాస్–V కాంట్రాక్ట్ పనులను చేసుకోవడానికి ఆ అనుభవం ఉపయోగపడుతుందనేటటువంటి ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వం ఈ జి.వొ. ను తీసుకురావడం జరిగింది. దానికి సంబంధించిన గైడ్‌లైన్స్‌ను కూడా జి.వొ. ఎం.ఎస్. నంబర్ 85 ద్వారా అమలులోకి తీసుకురావడం జరిగింది. అదే విధంగా ట్రైనింగ్ చేసేటప్పుడు ఏవైతే ముఖ్యమైనటువంటి సంస్థలకు ఈరోజు NAAC గానీ, GMR గానీ, L&T వంటి సంస్థలకు ప్రభుత్వం అప్పజెప్పిందో, దానికి గానూ లక్ష రూపాయలు ఒక వ్యక్తి పైన ప్రభుత్వం ఖర్చుపెట్టడం జరుగుతోంది. వాళ్లు ట్రైనింగ్‌లో చేరే ముందే అడ్వాన్స్‌గా రూ. 50 వేలు సంబంధిత సంస్థకు ఇవ్వడం జరుగుతుంది. ట్రైనింగ్ కాలం పూర్తి అయిపోయిన తరువాత మిగతా రూ.50 వేలు ఆ సంస్థకు ఇవ్వడం జరుగుతుంది. కచ్చితంగా మూడు మాసాలకు తక్కువ కాకుండా ట్రైనింగ్ పీరియడ్ ఉండాలనేదే ప్రధాన ఉద్దేశం. ఆ ఉద్దేశంతో ప్రభుత్వం జి.వొ.లను జారీ చేసి అమలు చేయడం జరుగుతోంది. మిగతా సభ్యులు కోరినట్టుగా వారు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రక్రియ కేవలం పరిశ్రమల శాఖ మాత్రమే చేసేది కాదు. మిగతా అన్ని శాఖల సమన్వయంతో కలిసి చేయాల్సినటువంటి అంశాలను కూడా గౌరవ సభ్యులు ప్రస్తావించారు. సంబంధిత శాఖలకు కూడా సమాచారాన్ని అందించి అన్ని శాఖల సమన్వయంతో ఎస్సీ, ఎస్టీ యువతకు రేపియో మేరకు కాంట్రాక్ట్ పనులను అప్పగించడం జరుగుతుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question Hour is over. Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

1. A copy of the “1 st Annual Report of the Andhra Pradesh Township and Infrastructure Development Corporation Limited for the year 2016-17 (APTIDCO), as required under Section 394 of the Companies Act, 2013.

2. A copy in each of the “Annual Audit Reports along with Audited Annual Accounts of Tirupati Urban Development Authority for the Financial Year

2014-15 and 2015-16 as required under Section 108(5) of A.P.Metropolitan Region and Urban Authorities Act, 2016."

Now, Zero Hour. పీతల సుజాత గారూ .....

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి): ధన్యవాదాలు అధ్యక్షా. మా చింతలపూడి నియోజకవర్గం అంతా మెట్ట ప్రాంతం. అక్కడ సన్న, చిన్న కారు రైతులందరు కూడా బోర్ల ద్వారా వచ్చే నీటితో వ్యవసాయం, హార్టికల్చర్ వంటి వాటివన్నీ చేస్తూ ఉంటారు. అయితే వెస్ట్ గోదావరి జిల్లాలో ఒక సమస్య ఉంది. ముఖ్యంగా మెట్ట ప్రాంతంలో ఒక సమస్య రైతులపరంగా ఉంది. ఇక్కడ బోర్ల సమస్య ఒకటి ఉంది. ఇప్పుడు అగ్రికల్చర్ రైతులకు గానీ, మిగతా వారందరికి కూడా బోర్లు ఇచ్చే దగ్గర గానీ, కరెంటు కనెక్షన్స్ ఇచ్చే దగ్గర గానీ తప్పనిసరిగా రెవెన్యూ అధికారుల యొక్క పర్మిషన్ కావాలి. అయితే రెవెన్యూ అధికారులు పర్మిషన్ ఇవ్వకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి దయతో బోర్ కనెక్షన్ ఇప్పించి రైతులను ఆదుకోవాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ఃఅగ్రికల్చర్ మినిస్టర్ గారూ ...

(ఆ సందర్భంలో గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గారు గౌరవ సభ్యులతో ముచ్చటించసాగారు)

Minister for Agriculture to respond to the Zero Hour issue.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: సార్, గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాను.

మిస్టర్ స్పీకర్: బోడె ప్రసాద్ గారూ .....

(ఆ సందర్భంలో గౌరవ ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు వారి స్థానంలో నిల్చొని "అధ్యక్షా, మీరు కూడా నోట్ చేసుకోవాలి. ఇటువంటి మంత్రులనందరిని " అని అనగా సభలోని సభ్యులంతా నవ్వారు)

మంత్రి గారు తన్మయత్వంలో ఉన్నారు. బోడె ప్రసాద్ గారూ .....

శ్రీ బోడె ప్రసాద్ (పెనమలూరు): ధన్యవాదాలు అధ్యక్షా, చాలా సివియర్ ప్రాబ్లమ్. విజయవాడకు శాపం బైపాస్ రహదారు లేకపోవడం. ఈరోజు నా నియోజకవర్గంలోనే దాదాపు రూ. 40 కోట్ల

విలువైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. NREGS క్రింద నరేగ పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకురాకపోతే ఎలాగోలా వాళ్లను బతిమలాడి ఆ పనులను చేయిస్తున్నాం. కానీ, ఇబ్రహింపట్నం నుంచి వచ్చే ఏవైతే క్వారీ లారీలు గానీ, శాండ్ లారీలు గానీ ఇట్లా మిల్క్ ప్రాజెక్టు చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా రానివ్వకపోవడంతో ఆ లోడ్ లారీలు జి.కొండూరు మీదకు తిరిగి రావడం వల్ల 20 కిలోమీటర్ల దూరం ఎక్కువౌతోంది. దాని వలన లారీ లోడ్‌కు రూ. 2 వేల కిరాయి ఎక్కువ అవుతోంది. ఉదాహరణకు రూ. 2 లక్షల పనిచేస్తే, పది, పదహేను లారీల లోడు అటు నుంచి రావల్సి ఉంటే, రెండు వేల రూపాయల అదనపు కిరాయి చొప్పున సుమారు రూ. 30 వేలు కాంట్రాక్టర్లకు అదనంగా ఖర్చు అవడంతో పనులు మందగించాయి. కాంట్రాక్టర్లు మేం ఈ పనులను చేయలేమని చెప్పేసి చెబుతున్నారు. మనం ఎన్నికలకు సమీపంలో ఉన్నాం. ఏదైతే ఈస్ట్ క్రిష్ణా నియోజకవర్గం ఉందో, మొత్తం కూడా మనకు బ్యారేజి నుంచి ఇవతలకు వచ్చే ఏరియా అంతా కూడా అభివృద్ధి కార్యక్రమాలు జరగవల్సి ఉంది కాబట్టి ఏవైతే క్వారీ లారీలున్నాయో వాటిని చనుమోలు వెంకట్రావు గారి ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదుగా రామవరప్పాడు రింగ్ రోడ్డుదాక అనుమతించమని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ .....

శ్రీ పి.నారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత అంశాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: రామాంజనేయులు గారూ ....

శ్రీ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) (భీమవరం): అధ్యక్షా, ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వలన పంచాయతీరాజ్ రోడ్లు మరియు ఆర్ అండ్ బి రోడ్లు మా భీమవరం నియోజకవర్గ పరిధిలో బాగా పాడైపోయినాయి. ఏ రోడ్డు చూసినా చేపల చెరువును తలపించే పరిస్థితికి వచ్చాయి. మా ప్రాంతం ముఖ్యంగా ఆక్వా హబ్‌గా ఉండటం వల్ల నిత్యం ఆ రోడ్ల మీద వేలాది వాహనాలు తిరుగుతాయి. తక్షణమే యుద్ధప్రాతిపదికన పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి రోడ్లను వెంటనే వేయాలని చెప్పి నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ .....

శ్రీ కాలవ శ్రీనివాసులు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సత్వర చర్యలు ప్రభుత్వపరంగా తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: డా. ఆకుల సత్యనారాయణ గారు.

డా. ఆకుల సత్యనారాయణ (రాజమహేంద్రవరం నగరం): జీరో అవర్‌లో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. అధ్యక్షా, ఇవాళ మీ అందరికీ తెలుసు. ఇవాళ రాష్ట్రంలో అర్బన్ హెల్త్ సెంటర్స్. అలాగే రాష్ట్రీయ బాల సురక్ష యోజన పథకం క్రింద "ముఖ్యమంత్రి బాల సురక్ష యోజన " అనే కార్యక్రమం ఏదైతే మన రాష్ట్రంలో జరుగుతుందో ఆ కార్యక్రమం మిగతా రాష్ట్రాలతో పోల్చిచూసుకుంటే ఒక్కొక్క అర్బన్ హెల్త్ సెంటర్‌ను మెంటెయిన్ చేయడానికి మన రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ. 4.00 లక్షల పైన ఖర్చు పెడుతోంది. అదే వేరే రాష్ట్రాల్లో రూ. 1.70 లక్షల నుంచి రూ. 2.00 లక్షల వరకు నెలకు ఖర్చు అవుతోంది. ఖర్చు మన రాష్ట్రంలో ఈ విధంగా పెరగడానికి కారణమేమిటి? ప్రైవేట్ వ్యక్తులకు దాని నిర్వహణ ఇవ్వడం వల్లా లేకుంటే వేరే కారణం ఏమైనా ఉందా? హెల్త్ మినిస్టర్ మనకు లేరు. అలాగే, సబ్జెక్ట్ ఏదైతే వైద్య, ఆరోగ్య శాఖ గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గర ఉంది.

11.40 AM

వారికి తీరిక లేని షెడ్యూల్ కారణంగా ఆరోగ్యం అనేది పూర్తిగా అశ్రద్ధ కాబడుతోంది. ఏదైతే ఈ కార్యక్రమం తీసుకున్నారో స్క్రీనింగ్ కోసం ఒక వైపు ఏదైతే అర్బన్ ఏరియాల్లోని, పేటల్లోని పేదవారి కోసం మందులకు కానివ్వండి, ఆరోగ్య పరీక్షా కేంద్రాలకు కానివ్వండి, చిన్నచిన్న, కొద్దిపాటి జ్వరాలు వంటి రోగాలకు విపరీతమైన ఖర్చు అవుతుంది. ఇందులో అవినీతి దాగి ఉందేమోనన్న అనుమానం ఉంది. మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఏమనగా తప్పకుండా ఆ పాలసీని రెవ్యూచేసి సరైన ప్రైస్ ఇస్తే బాగుంటుంది. ప్రైవేట్ వ్యక్తులకు అంత ఎక్కువగా ధనం ఇవ్వ వలసిన అవసరం కూడా లేదన్నదే నా భావన సార్, ధన్యవాదములు.

మిస్టర్ స్పీకర్ ఃమినిస్టర్ గారు..

శ్రీ కాలువ శ్రీనివాసులుఃనోట్ చేసుకున్నాను అధ్యక్షా, తప్పకుండా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకుపోతాను.

మిస్టర్ స్పీకర్ ః జి.వి. ఆంజనేయులు గారు..

శ్రీ జి.వి.ఆంజనేయులు (వినుకొండ)ః ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్రంలో చుక్కలు భూములు కలిగిన రైతాంగం భూములు ఆన్‌లైన్ చేయించుకునేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందులో ప్రభుత్వం కొన్ని సవరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉంది. 1977 తరువాత 9/1977 ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చినటువంటి అసైన్‌మెంట్ భూములు కొనడానికి వీలు లేదు అని ఒక చట్టం తీసుకువచ్చారు. అంతకు మునుపు ఈ చట్టం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత, స్వాతంత్ర్యం రాక మునుపు ఈ అసైన్డ్ భూములు కొనుగోలు చేసినటువంటి వారికి కూడా ఈనాడు ఆ రైతుల పేరుతో పట్టాలు ఇవ్వడం లేదు. నేను ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే అసైన్‌మెంట్ భూములు కొనడానికి వీలు లేదనే ఈ ప్రభుత్వ చట్టం 1977లో వచ్చింది కాబట్టి 1977వ సంవత్సరంనకు ముందు అమ్మకాలు, కొనుగోలు జరిగిన భూములను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. హైకోర్టు కూడా దీని మీద జడ్జిమెంట్ ఇచ్చింది. 1954కు ముందు ఇచ్చిన అసైన్‌మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాల్సిందిగా తీర్పు ఇచ్చింది. చాలా చుక్కల భూములు ఆన్‌లైన్ కాక రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం దీనిని రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉంది. దీనిని సులభతరం చేసి ప్రతీ రైతుకు చుక్కల భూములు సులువుగా వారి పేరుతోటి ఆన్‌లైన్ చేయాల్సిందిగా, పట్టాలు ఇవ్వాల్సిందిగా తమద్వారా కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారు..

శ్రీ కాలువ శ్రీనివాసులు ః నోట్ చేసుకున్నాను అధ్యక్షా తప్పకుండా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాను.

మిస్టర్ స్పీకర్ ః వెంకటేష్ గారు..

శ్రీ పెందుర్తి వెంకటేష్ (రాజానగరం)ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మా యువనేత, మా మంత్రి శ్రీ నారా లోకేష్ గారు తీసుకున్న చర్యలలో భాగంగా గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులు వాడకం, గ్రామల్లో ఎల్ఈడీ విద్యుత్ దీపాలు వాడకం కారణంగా రాత్రి, పగలు అన్న తేడా లేకుండా గ్రామాలు వెలుగులు విరజిమ్ముతున్నాయి. అయితే ఈ మధ్య కాలంలో వర్షాలు ప్రారంభం అయినప్పటి

అధ్యక్షా ఏదైనా కొత్త పని ప్రారంభం చేసినప్పుడు సమస్యలు రావడం సహజమే. అయితే వర్షాకాలం ప్రారంభం అయినప్పటి నుండి చాలా ఎల్ఈడీ బల్బులు వెలుగక పోవడం వలన గ్రామాల్లో ఇబ్బందికర పరిస్థితులు వచ్చాయి. గతంలో పంచాయితీల్లోనే ఎలక్ట్రీషియన్స్ ఉండటం జరిగేది, అక్కడే మరమ్మతులు చేపట్టే విధానం ఉండేటిది. ప్రస్తుతం మండలం మొత్తాన్ని కలిపి ఒక యూనిట్‌గా తీసుకుని ఆ పనులు ప్రైవేట్ వారికి ఇవ్వడం వలన ఒకే ఒక వ్యక్తిని ఎలక్ట్రీషియన్‌గా పెట్టడం వలన గ్రామాల్లో చాలా రకాలు అయిన ఇబ్బందులు ఏర్పడ్డాయి. అదే విధంగా ప్రతి 50 ఎల్ఈడీ విద్యుత్ బల్బులకు ఒక బాక్స్ ఉంచడం వలన, బాక్స్ విధానం కారణంగా ఆ బాక్స్‌లను వేరే కాంట్రాక్టర్ చూడటం వలన అదొక రకమైన ఇబ్బంది వచ్చింది. ఎంత పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చిన కార్యక్రమం అయినప్పటికీ కూడా మరమ్మతులు, నిర్వహణ దగ్గర ప్రైవేట్ కాంట్రాక్టర్లు కొద్దిగా నిర్లక్ష్యం వహించడం వలన చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. దానిపైన ప్రభుత్వం దృష్టి ఉంచాలని తమ ద్వారా కోరుకుంటున్నాను అధ్యక్షా. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు..

శ్రీ కాలువ శ్రీనివాసులు : నోట్ చేసుకున్నాను అధ్యక్షా, సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ : సుబ్బారావు గారు.

శ్రీ వరుపుల సుబ్బారావు (ప్రత్తిపాడు): సార్, ప్రధానమైన సమస్య ఇసుక సమస్య. మా ప్రాంతంలో ఎక్కడా కూడా ఇసుక పాయింట్ లేక ఇళ్ల నిర్మాణాల్లో కూడా చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉండి వెనుకబడి పోయింది, అలాగే రహదారుల నిర్మాణం కూడా ఎక్కడికక్కడ నిలుపుదల అయ్యాయి, పనులు జరుగటు లేదు. కాబట్టి మా బరివిడి గ్రామం ఏలేశ్వరం పక్కనే ఉంది. ఆ బరివిడి గ్రామంలో పాయింట్ ఏర్పాటు చేసి అనుమతులు ఇప్పించినట్లైతే రాబోయే రోజుల్లో తప్పకుండా అన్ని కార్యక్రమాలు కూడా చేసుకునేందుకు అవకాశం ఉంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు..

శ్రీ కాలువ శ్రీనివాసులు : నోట్ చేసుకున్నాను అధ్యక్షా, తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ : యామిని బాల..

శ్రీమతి యామిని బాల (శింగనమల): ధన్యవాదాలు అధ్యక్షా, బుక్కరాయ సముద్రం మండలం శింగనమల నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు జ్ఞానపు పీఠభూమి అన్న విధంగా ఎడ్యుకేషనల్ హబ్‌గా నవ్యాంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే క్రమంలో రూ.25వేల కోట్ల రూపాయలు ఆ శాఖకు కేటాయించడం, దళిత విద్యార్థులకు దూరపు విద్యకు కూడా రూ.15లక్షలు అందివ్వడం, రెసిడెన్సియల్ స్కూల్స్ ద్వారా ప్రాథమిక విద్యను బలపర్చడం, ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిర్ణీత సమయంలో ఇచ్చి బడుగు, బలహీనవర్గాలను ఆర్థికంగా ఆదుకుంటూ, విద్యాశాఖా మాత్యులు కూడా విద్యాభివృద్ధికి చాలా కార్యక్రమాలు చేపట్టారు. కానీ, మా శింగనమల నియోజకవర్గంలో ఉన్నటువంటి ఈ కళాశాలలో 2014 నుండి 09-09-2018వరకు మూడు మరణాలు సంభవించాయి. దళిత పిల్లలు తరగతి గదిలోనే మరణించడం, తరువాత ఆ విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రావడం జరిగింది. అక్కడ ఉన్న విద్యార్థుల్లో ఈవ్ టీజింగ్ అనేది ఉంది. తల్లిదండ్రులు కోటి ఆశలు, కోర్కెలు, తోటి పిల్లలను కళాశాలలకు పంపితే ఆ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యపు వైఖరికి ఇది నిదర్శనం. ఒకరు కాదు, ఇద్దరు కాదు ముగ్గురు విద్యార్థులు ఎంతో బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయవలసిన చోట సమాధి కావించబడటం చాలా శోచనీయం. సంబంధిత విద్యాశాఖ మాత్యులు ఈ సభలోనే ఉన్నారు. మరణించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఏడుస్తున్నప్పుడు చాలా దుఃఖం అనిపిస్తోంది. క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. మొన్న తొమ్మిదవ తారీఖున ఒక విద్యార్థిని చనిపోయింది. విద్యార్థుల తల్లిదండ్రులకు ఏరకమైన సమాచారం ఉండదు. వారు ఏకంగా హాస్పిటల్‌కు తీసుకుపోయిన తరువాత సమాచారాన్ని అందిస్తున్నారు. ఇది వారి హాస్టల్ పరిధిలో జరిగింది. అమ్మాయి మరణించింది అని చెప్పగానే ఆ అమ్మాయి నడవడిక గురించి చెప్పడం జరుగుతోంది. తల్లి దండ్రులు బ్రతికినంత కాలం వారి బిడ్డను కోల్పోవడం ఒక బాధ అయితే, ఆ బిడ్డ మీద వచ్చిన అప వాదిని భరించాల్సిన బాధ్యత వారు తీసుకుంటున్నారు. ఏ పాపం ఎరుగనటువంటి తల్లిదండ్రులు తీసుకుంటున్నారు. ఇక్కడ జరిగినటువంటి మూడు మరణాల విషయాల పైన కళాశాల యాజమాన్యం కూడా గట్టిగా చర్యలు చేపట్టాలని ఈ వరుస మరణాల క్రమానికి ఫుల్ స్టాప్ పెట్టాలని ముఖ్యంగా

దళితుల పైన జరుగుతున్న అమానుష చర్యలను ఖండిస్తున్నాను. ఆ తల్లిదండ్రులు కూడా చాలా దీనస్థితిలో ఉన్నారు. కాబట్టి దయచేసి ఈ పరిస్థితిని గమనించాల్సిందిగా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ఃమినిష్టర్ గారు..

శ్రీ గంటా శ్రీనివాసరావు ఃఅధ్యక్షా గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ ఃబుచ్చయ్య చౌదరి గారు..

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమహేంద్రవరం గ్రామీణం) ఃఅధ్యక్షా, ఉభయ రాష్ట్రాలో అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న చర్యలు వలన తెలుగు విద్యార్థినీ, విద్యార్థులు విదేశాలకు వెళ్లారు. ఈ మధ్య కాలంలో అనుకోకుండా అనేక సంఘటనల వలన వారు అసువులు బాస్తున్నారు, లేదా దుండగుల భారిన పడి మరణిస్తున్నారు. మరణించిన వారి పార్థివ దేహాలను భారతదేశానికి తీసుకు వచ్చి స్వస్థలానికి చేర్చడానికి చాలా కష్టం అవుతుంది, ఆర్థిక భారం భరించ లేని పరిస్థితి వస్తుంది. దానికోసం అక్కడ ఎన్ఆర్ఐలు ఎవరైతే ఉన్నారో Greater Indianapolis Telugu Association, America వారు కాని, నాటా వారు కాని, ఆటా వారు కాని వారంతా కొంత సహాయం చేసి పంపిస్తున్నా ఆర్థికంగా ఇంకా భారంగా ఉంది, కొంత కష్టం అవుతుంది. ఈ సందర్భంగా Greater Indianapolis Telugu Association, America వారి రిప్రజెంటేషన్ ముఖ్యమంత్రి గారికి పంపిస్తున్నాను. వారు కోరేది ఒక్కటే అధ్యక్షా. ప్రమాదవశాత్తు విదేశాల్లో కాలం చెల్లించి, మరణించిన తెలుగు వారి కోసం అత్యవసర సహాయ నిధి రూ.10కోట్లతో ఏర్పాటు చేసి మరణించిన వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా కోరుతున్నారు. తమరి ద్వారా నేను ఆ రిప్రజెంటేషన్ను ముఖ్యమంత్రి గారికి పంపిస్తున్నాను, దయచేసి ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ఃమినిష్టర్ గారు..

శ్రీ కె. అచ్చెన్నాయుడు ఃగౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. దానిపై చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ ః రాజగోపాల్ శ్రీరామ్ గారు..

శ్రీ రాజగోపాల్ శ్రీరామ్ (జగ్గయ్యపేట)ః ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్ల కొరత ఎక్కువగా ఉంది. ముఖ్య కారణం డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విషయంలో 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అన్న నిబంధనలు కచ్చితంగా ఉన్నందు వలన డ్రైవర్లు కొరత ఏర్పడుతోంది. ట్రాక్టర్లు, ఆటోలు వంటి వాహనాలు నడిపే సమయాల్లో యాక్సిడెంట్స్ జరిగి చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు, చనిపోయిన వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్స్ లేని కారణంగా ప్రమాద బీమా కూడా రావడం లేదు. నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమనగా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విషయంలో ఉన్న నిబంధనలు సడలించి పదవ తరగతి పాస్ అని కాకుండా కొంత శిక్షణ ఇచ్చి లైసెన్స్ ఇచ్చినట్లైతే డ్రైవర్ల కొరత ఏర్పడదు. కాబట్టి వాహనాల డ్రైవింగ్ లైసెన్స్ జారీ విషయంలో ఉన్న నిబంధనలు సడలించాలని తమ ద్వారా కోరుతున్నాను.

11.50 AM

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారూ.

శ్రీ కె. అచ్చెన్నాయుడుః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. మా అధికారులకు ఆదేశాలిస్తాను.

మిస్టర్ స్పీకర్ః నారాయణమూర్తిగారూ.

శ్రీ పులపర్తి నారాయణ మూర్తి (పి. గన్నవరం)ః ధన్యవాదాలు అధ్యక్షా. పి. గన్నవరం నియోజకవర్గంలో, పి. గన్నవరం మండలం నరేంద్రపురంలో 2014-15 లో గురుకుల పాఠశాలను ఓపెన్ చేశాము. కానీ దానికి సరైన నిధులు లేకపోవడం వల్ల రోడ్లు లేవు, అక్కడ సరైన సదుపాయాలు లేవు. రోడ్డు వేయడానికి ఆనాడు శ్రీ రావెల కిషోర్‌బాబుగారు మంత్రిగా ఉన్నప్పుడు రూ.5 కోట్లు ప్రకటించడం జరిగింది. అక్కడ తటాకం అంటే చెరువు ఉంది. మొన్న ఆ చెరువులో పడి ఇద్దరు పిల్లలు చనిపోవడం కూడా జరిగింది. అది ఫుల్‌ఫిల్ చేయడానికి సంబంధిత మినిష్టరుగారికి నేను రూ.5 కోట్లకు ఎస్టిమేషన్ వేసి ఇవ్వడం జరిగింది. దయచేసి తమరి ద్వారా ఈ గురుకుల పాఠశాల ఏదైతే ఉందో, రోడ్డుకు మరియు చెరువు ఫిల్లింగ్‌కు కూడా రూ.5కోట్లు ఎస్టిమేషన్ వేసి ఇవ్వడం జరిగింది. సంబంధిత మినిష్టరుగారు రూ.5కోట్లు ఇప్పించాలని తమరి ద్వారా కోరుతూ, ఆ రోడ్డును కూడా ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ఃమినిష్టరుగారూ

శ్రీ కాలవ శ్రీనివాసులుఃనోట్ చేసుకున్నాము అధ్యక్షా, సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాం.

మిస్టర్ స్పీకర్ఃమాణిక్యాల రావుగారూ.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు (తాడేపల్లిగూడెం)ఃధన్యవాదాలు అధ్యక్షా. నా నియోజకవర్గంలో నిన్న ఒక ఉప్పర కమ్యూనిటీకి చెందిన వ్యక్తి నిన్న కాలువలో పడి మరణించటం జరిగింది. తర్వాత మాట్లాడితే సాధికారిక సర్వే సమయంలో వారు వలస కార్మికులుగా బయటకు వెళ్లిన పరిస్థితిలో... రేషన్ కార్డు, ఆధార్ కార్డు అక్కడ ఉన్నా ప్రజా సాధికారిక సర్వేలో వారు నమోదు అవ్వని కారణంగా వారికి "చంద్రన్న బీమా" రిజిష్టరు కాలేదు అనేది మాకు ఫీడ్ బ్యాకు రావడం జరిగింది. నేను రాత్రి వారందర్నీ కూర్చోబెట్టి మాట్లాడినప్పుడు సుమారుగా 400 కుటుంబాలు ప్రజా సాధికారిక సర్వే సమయంలో వారు కూలీ నిమిత్తం బయటకు వెళ్లిన సందర్భంలో వారు నమోదు కానందువల్ల వారికి ఈ "చంద్రన్న బీమా" వర్తించని పరిస్థితి ఉంది. ఇది మంచి స్కీమ్. నిన్న చనిపోయిన తర్వాత వారికి డబ్బు రాని పరిస్థితి ఏదైతే ఉందో, ఒక పక్క మనిషి చనిపోవడమే కాకుండా, ఇది అందర్నీ బాధించి, భయభ్రాంతులను చేసే పరిస్థితి ఉంది. నేను మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. మరొక్కసారి రీ సర్వే చేసి ఇట్లాంటి వాళ్లు అక్కడే కాకుండా రాష్ట్రంలో మిగిలిన చోట కూడా ఉండే అవకాశం ఉంటుంది గనుక దీనిని రీ సర్వే చేసి వారిని కూడా అర్హులుగా తీసుకొచ్చే ప్రయత్నాన్ని వెంటనే చేపట్టాలని మీద్వారా మనవి చేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ఃమినిష్టరుగారూ

శ్రీ కాలవ శ్రీనివాసులుఃనోట్ చేసుకున్నాము అధ్యక్షా, తప్పకుండా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాం.

మిస్టర్ స్పీకర్ఃచిరంజీవులు గారూ.

శ్రీ బొబ్బిలి చిరంజీవులు (పార్వతీపురం)ఃధన్యవాదాలు అధ్యక్షా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉండేపటప్పుడు ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారు. దానిలో ఫలితంగా మన రాష్ట్రం సంపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా 23 జిల్లాలుగా ఉన్నప్పుడు ఉపాధ్యాయ నియామకాల్లో ప్రవేశ పరీక్షకు హాజరైనటువంటి ఉపాధ్యాయ మిత్రులు 511మంది తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు చేపట్టారు. అయితే

తద్వారా వారి యొక్క విన్నపాల మేరకు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు, మానవ వనరుల శాఖామాత్యులు గౌరవనీయులు, పెద్దలు శ్రీ గంటా శ్రీనివాసరావుగారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వానికి నివేదిక సమర్పించినా నేటి వరకూ తెలంగాణ ప్రభుత్వం వారు స్పందించకపోవడం శోచనీయమని తెలియజేస్తూ, ప్రత్యేకంగా విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, ఈ మూడు జిల్లాలకు చెందినటువంటి ఉపాధ్యాయులు ఈ తెలంగాణ ప్రభుత్వంలో చిక్కుకొని ఉన్నారు కాబట్టి తప్పనిసరిగా మీద్వారా మనవి చేసేదేమంటే 511 మంది ఉపాధ్యాయులను తెలంగాణ ప్రభుత్వం నుంచి మన రాష్ట్రానికి ఏదైతే ఉత్తర కోస్తా జిల్లాలకు తీసుకురావల్సిందిగా మీద్వారా మనవి చేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: మినిష్టరుగారూ.

శ్రీ గంటా శ్రీనివాస రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాం, పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాము.

MR. SPEAKER: Now, tea Break for 15 minutes.

(The House then adjourned at 11.55 a.m.)

12.20 PM

MR.SPEAKER: Under Rule 344 to raise the matter regarding "Seasonal Diseases in the State", Bala Veeranjaneya Swamy garu.

రాష్ట్రంలో "కాలానుగుణ వ్యాధులకు" సంబంధించి గౌరవ శాసన సభ్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి 344 నియమం క్రింద ఇచ్చిన నోటీసు నెం.87కు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చేయు వివరణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వివిధ సంస్థల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నది. అన్ని స్థాయిలలో ఆరోగ్య సంరక్షణ బట్వాడా వ్యవస్థను పటిష్టపరుస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నది.

హెచ్.ఎం.ఎఫ్.డబ్ల్యు శాఖ 7507 ఉప కేంద్రాలలో 1147 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య సేవలను ; 195 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, 28 ఏరియా ఆసుపత్రులు, 13 జిల్లా ఆసుపత్రుల ద్వారా మాధ్యమిక ఆరోగ్య సేవలు ; మరియు 23 బోధనా ఆసుపత్రుల ద్వారా తృతీయ ఆరోగ్య సేవలను అందిస్తున్నది.

సంక్రమణ వ్యాధి నివారణ – కాలానుగణ వ్యాధులు :

జూన్ నుండి సెప్టెంబరు వరకు గల వర్షాకాలం కాలానుగుణ వ్యాధులకు చాలా క్లిష్టమైన కాలం. నీటి ముంపు, నిల్వ మరియు కాలుష్యం వంటి క్షేత్రంలో అనుకూల పరిస్థితుల వల్ల ఈ కాలంలో మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా వంటి వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధులు అతిసారx, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు సంభవిస్తాయి.

షెడ్యూలు ప్రకారం పాటించిన కార్యకలాపాల క్యాలెండరు :

జనవరి నుండి మార్చి వరకు

- వాటర్ లైన్ లలో పగులు లేకుండా చూడటం.
- నీటి సరఫరా కోసం భూమిలో తవ్విన గుంటలు లేకుండా చూడటం.
- తదనుసారంగా గ్రామీణ నీటి సరఫరా శాఖకు (పంచాయతీ రాజ్) సమాచారమివ్వడం.
- ఓరల్-రీ-హైడ్రేషన్ థెరఫి సెషన్లను నిర్వహించడం.

- ఎడబ్ల్యుడబ్ల్యు, డబ్ల్యు.హెచ్.వి, సి.హెచ్.డబ్ల్యు మరియు గ్రామపంచాయతీ వంటి వాటి సిబ్బందితో గ్రామ, జనావాసాల స్థాయిలో ఓ.ఆర్.ఎస్ లభ్యత ఉండేలా చూడటం.
- వ్యాక్సిన్ సామర్థ్యాన్ని నిర్వహించటానికి పి.హెచ్.సిలు మరియు జిల్లాల ఐ.ఎల్.ఆర్/వ్యాక్సిన్ శకటాలలో కోల్డ్ చెయిన్ విధానాన్ని పటిష్టపరచడం.
- ఐ.డి.ఎస్.పి మార్గదర్శకాల ప్రకారం క్రమబద్ధంగా పర్యవేక్షణ కార్యకలాపాన్ని నిర్వహిస్తూ, నివేదికను పంపించడం.

ఏప్రిల్ మండి జూన్ వరకు

- ఏవేని పగుళ్ళు కోసం మరియు భూమిలో గుంటల కోసం వాటర్ లైన్ల సర్వే.
- పైపులైన్ల పగుళ్ళు, భూమిలో గుంటలు, సమగ్ర క్లోరినేషన్ వల్ల నీటి ద్వారా వ్యాపించదగు వ్యాధుల గురించి అవగాహనను కల్పించడం.
- అవశేష క్లోరిన్ ప్రమాణికం (0.2 నుండి 0.5 పిసిఎం) కంటే తక్కువ ఉన్నప్పుడు పాట్ క్లోరినేషన్ ను ప్రోత్సహించడం.
- అన్ని నీటి వనరులలో క్లోరినేట్ ఐయాన్ ఉండేలా చూడటం. గ్రామం/వార్డులలో పారిశుద్ధ్య పరిస్థితుల స్థితిని సర్వే చేయడం. డ్రైయిన్ లలో వ్యర్థ పదార్థాలు లేకుండా డ్రైయిన్స్ శుభ్రంగా ఉండేలా చూడటం.
- పంచాయతీల నుండి పారిశుద్ధ్య సిబ్బందిని క్రియాశీలకంగా నిమగ్నమయ్యేలా చూడటం.

జూలై మండి డిసెంబరు వరకు

- పై కార్యక్రమాలు చేయడమే కాకుండా మరింత ముమ్మర విధానంలో కొన్ని కార్యకలాపాలను చేపట్టడమయింది.
- మలేరియా, ఇతర వెక్టార్ ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించే కార్యకలాపాలలో భాగంగా వినియోగిత ఆయిల్స్ బాల్స్, లార్విసిడాల్ స్ప్రే, స్పేస్ స్ప్రే, ఫాగింగ్, ఇండోర్ రెసిడ్యుయల్ స్ప్రేయింగ్ ల వినియోగం వంటి లార్వా నిరోధక కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించడం.

- గృహ సంబంధ, దాని చుట్టు ప్రక్కల ఉండే నీటి కంటెయినర్ల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికిన్ గున్యా జ్వరాలకు కారణమయ్యే దోమల ఉత్పాదక మూలాధారాల గురించి ప్రజలను చైతన్యవంతులను చేయడం.
- కరపత్రాలు, హ్యాండ్ బిల్స్, పోస్టర్లు, బ్యానర్ల ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించటానికి చేయవలసిన మరియు చేయకూడని వాటిపై ఐఇసిని కట్టుదిట్టం చేయడం.
- ప్రింట్ మిడియా, వార్తాపత్రికల ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా, టి.వి స్క్రోల్లింగ్ మరియు సినిమా స్లైడ్స్, సాంప్రదాయ డ్రమ్ బీటింగ్, కాలాజాతాలు.
- జిల్లా, మండల మరియు గ్రామస్థాయిలో నియతకాలిక అంతర్ శాఖల సమావేశాలను నిర్వహించడమయింది.
- ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ఎన్.జి.ఓలు, యూత్ క్లబ్ లు, స్వయం సహాయక బృందాలు, మహిళా సంఘాలు, అంగన్ వాడీ, డబ్ల్యు.హెచ్.విలు, రెడ్ క్రాస్, ఐఎంఎ మున్నగు వంటి వారి ప్రమేయాన్ని కల్పించడం.
- సిండ్రోమిక్ వ్యాధుల క్లస్టర్ యొక్క ఉనికిని పరిశోధించడం ద్వారా జిల్లా స్థాయిలో ఐ.డి.ఎస్.పి క్రింద డేటా ద్వారా మద్దతు ఇవ్వబడే అంటువ్యాధి కణాలు వివిధ వ్యాధుల ట్రిగర్ స్థాయిలకు ప్రతిస్పందిస్తాయి.

2017, 2018 మధ్య మలేరియా స్థితి క్రింది విధంగా ఉంది.



జిల్లా	మలేరియా		
	2017	2018	
	35 వారాలు (జనవరి – ఆగష్టు)	35 వారాలు (జనవరి – ఆగష్టు)	మార్పు శాతం
శ్రీకాకుళం	379	215	-43% ▽
విజయనగరం	1682	297	-82% ▽
విశాఖపట్టణం	3966	1752	-56% ▽
తూర్పుగోదావరి	4614	1340	-71% ▽
పశ్చిమగోదావరి	389	182	-53% ▽
కృష్ణా	635	26	-96% ▽
గుంటూరు	404	280	-31% ▽
ప్రకాశం	96	123	28% △
ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు	73	44	-40% ▽
చిత్తూరు	38	28	-26% ▽
వై.ఎస్.ఆర్ కడప	254	157	-38% ▽
అనంతపురము	286	164	-43% ▽
కర్నూలు	50	37	-26% ▽
మొత్తం	12866	4645	-64% ▽

ఎ. 2017 లో జనవరి నుండి ఆగష్టు కాలానికి గాను, రాష్ట్రంలో 12,866 మలేరియా కేసులను నమోదు చేయడమయింది. 2018 లోనూ, అదే కాలానికి గాను 4,645 మలేరియా కేసులను నమోదు చేయడమయింది. అదే కాలానికి 2017 లో నమోదైన కేసుల కన్నా 64 శాతం తక్కువగా 2018లో నమోదు అయింది.

బి. 2017 తో పోల్చినపుడు 2018లో రాష్ట్రంలోని 13 జిల్లాలకు గాను 12 జిల్లాలలో తక్కువ సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. కృష్ణ, తూర్పు గోదావరి, విజయనగరం జిల్లాలు 70 శాతం కన్నా ఎక్కువ తగ్గుదలను నమోదు చేశాయి.

సి. విశాఖపట్టణం, పశ్చిమగోదావరి జిల్లాలు 50 శాతం కన్నా ఎక్కువ కాని 70 శాంత కన్నా తక్కువ తగ్గుదలను నమోదు చేశాయి.

డి. మొదటి 35 వారాల కాలంలో 2017తో పోల్చినప్పుడు 2018లో ప్రకాశం జిల్లా 29 శాతం కేసుల పెరుగుదలను నమోదు చేసింది.

2017, 2018 మధ్య డెంగ్యూ స్థాయి క్రింది విధంగా ఉంది

డెంగ్యూ కేసులు (వారం వారీగా) 2017, 2018 మధ్య



జిల్లా	డెంగ్యూ		
	2017	2018	
	35 వారాలు (జనవరి – ఆగస్టు)	35 వారాలు (జనవరి – ఆగస్టు)	మార్పు
శ్రీకాకుళం	15	44	△
విజయనగరం	9	85	△
విశాఖపట్టణం	203	1939	△
తూర్పు గోదావరి	30	295	△
పశ్చిమగోదావరి	7	59	△
కృష్ణా	102	77	▽
గుంటూరు	155	99	▽
ప్రకాశం	185	55	▽
ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు	71	17	▽
చిత్తూరు	207	13	▽
వై.ఎస్.ఆర్ కడప	26	10	▽
అనంతపురము	370	66	▽
కర్నూలు	39	5	▽
మొత్తం	1419	2764	△

ఎ. 2017 లో జనవరి నుండి ఆగష్టు వరకు రాష్ట్రంలో 1,419 డెంగ్యూ కేసులు నమోదయ్యయి. 2018 లోను అదే కాలానికిగాను 2,764 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అదే కాలానికి 2017లో నమోదైన కేసులు కంటే 95 శాతం ఎక్కువగా 2018లో నమోదు అయ్యింది.

బి. 2017 తో పోల్చినపుడు 2018లో డెంగ్యూ కేసుల సంఖ్యలో పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు పెరుగుదలను చూపాయి.

సి. 2018లో విశాఖపట్టణం జిల్లా అత్యధికంగా 1939 డెంగ్యూ కేసులను నమోదు చేసింది. రాష్ట్రంలో మొత్తం 2764 కేసులలో ఇది 70 శాతంగా ఉంది.

డి. 2017 సంవత్సరం జనవరి నుండి ఆగష్టు కాలంతో పోల్చినపుడు 2018లో అనంతపురము, చిత్తూరు, గుంటూరు, కడప, కృష్ణా, కర్నూలు, నెల్లూరు ప్రకాశం జిల్లాలు తగ్గుదలను నమోదు చేశాయి.

ప్రైవేటు సెక్టర్ల దోపిడిని నిరోధించేందుకై ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోంలు, డయాగ్నోస్టిక్ ల్యాబ్ లు, ఏ.పి.ఎన్.ఏ మరియు ఐఎంఐ లతో ఒక సమావేశాన్ని నిర్వహించి డెంగ్యూ మరియు మలేరియాలను ప్రకటించదగు వ్యాధులుగా ప్రతి డెంగ్యూ మరియు మలేరియాను జిల్లా అధారిటీలకు తెలియజేయవలసిందిగా వారికి సూచించడమయింది.

డెంగ్యూ మరియు మలేరియా పాజిటివ్ క్రేసులను ఎదుర్కొనేందుకు తగిన చర్యలు తీసుకోవడమయింది మరియు అన్ని ఆసుపత్రులను అప్రమత్తం చేసి, సాధన సామాగ్రిని సమకూర్చినందున రాష్ట్రంలో అధిక సంఖ్యలో కేసులు నమోదైనప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి మరణం సంభవించలేదు.

ఎం.ఏ & యుడి, పి.ఆర్ & ఆర్.డి, గిరిజన సంక్షేమం, ఆర్.డబ్ల్యు.ఎస్ మరియు ఇతర సంబంధిత శాఖల సహకారం మరియు సమన్వయంతో రాష్ట్రంలోని మరియు వెక్టర్-బోర్న్ మలేరియా, డెంగ్యూ మరియు ఏవేని ఇతర వెక్టర్ వ్యాప్త వ్యాధులను నివారించేందుకై, గ్రామ స్థాయిలో క్రింద సూచించినట్టి నివారణ చర్యలు/ కార్యకలాపాలను ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ తీసుకుంటున్నది.

- గ్రామ స్థాయి వరకు మలేరియా వ్యాధుల సంఘటనలను తెలిపే రోజు వారీ మరియు వారంవారీ నివేదికలు రూపొందించడమయింది. అంటురోగాల అభివృద్ధి సంఘటనల్లో నెలవారీ ఎస్.ఓ.ఎస్ నివేదికలు వారంవారీ పోకడలను చూపిస్తున్నాయి.

- మలేరియా అధికంగా ఉన్న గ్రామాలు, వార్డులు, మండలాలు మరియు మునిసిపాలిటీలలో నివారణా క్యాంపెయిన్లను నిర్వహించడానికై, ఈ నివేదికలను ఆర్.టి.జి.ఎస్ బృందంతో పంచుకోవడమవుతుంది.
- సంబంధిత అధికారులు పరిస్థితిని మంచిగా నియంత్రించేటట్లు చూడడానికి నిర్ధారించేందుకుగాను ఈ నివేదికలను కైజాలా ద్వారా కూడా పంచుకోవడమవుతుంది.
- చర్య తీసుకొనేందుకు 50 టాప్ హాట్ స్పాట్ గ్రామాలు మరియు 25 హాట్ స్పాట్ మండలాలను గుర్తించడమయింది.
- గ్రామాలలోని పి.హెచ్.సి వైద్యాధికారి మరియు ఆశా/ఎం.పి.హెచ్.ఎ (పు)/ఎం.పి.హెచ్.ఎ (స్త్రీ) మరియు చంద్రన్న సంచార చికిత్సా వాహనాలు (ఎం.ఎం.యులు) నివేదించినపుడు జ్వరం కేసులకు చికిత్స చేయడమవుతున్నది.
- అన్ని జిల్లాలలో గుర్తించిన 16 సెంటినెల్ సర్వేలెన్స్ ఆసుపత్రులలో డెంగ్యూ కేసులను నిర్ధారించడం కోసం మాక్, ఎలీసా వంటి అవసరమైన డయాగ్నోస్టిక్ పరీక్షలను చేయడమవుతున్నది. ఆ ఆసుపత్రులలో డెంగ్యూ లక్షణాలు గల కేసులకు కూడా చికిత్సను ఇవ్వడమవుతున్నది.
- సంబంధిత జిల్లాలోని హాట్ స్పాట్ ప్రాంతాలలో జోనల్ మలేరియా అధికారులు మరియు అసిస్టెంట్ డైరెక్టర్లు అంటువ్యాధుల నిర్మూలన మరియు కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధుల నిర్మూలన కార్యకలాపాలను నిర్వహించడమవుతున్నది.
- పంచాయతీరాజ్, ఎంప & యుడి, ఆర్.డబ్ల్యు.ఎస్, గిరిజన సంక్షేమం మరియు విద్య మున్నగు వంటి అనుబంధ శాఖలన్నింటితో కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు అధ్యక్షతన జిల్లా సమన్వయ సంఘం సమావేశాలను నిర్వహించడమయింది.
- 16-06-2018 నుండి పట్టణ ప్రాంతాలలో కాలానుగణ వ్యాధులను నిర్మూలించేందుకు ఇప్పటికే 410 బృందాలతో సంచార మలేరియా మరియా డెంగ్యూ క్లినిక్ లు (101 వాహనాలు) పనిచేస్తున్నాయి.

- ఎం.పి.హెచ్.ఇ.ఓలు/ఎం.పి.హెచ్.ఎస్.లు/ఎం.పి.హెచ్.ఏల తో కూడిన బృందాలు ఇంటింటినీ సందర్శించడం ద్వారా క్రియాశీల, క్రియారహిత సర్వే లైన్స్ ను నిర్వహిస్తున్నారు. ఈ బృందాలు 46,88,354 గృహాలను సందర్శించి, 138730 ఆడిస్ దోమల సంతానోత్పత్తి కంటెయినర్లను కనుగొని, యాంటీ లార్వా కార్యకలాపాలను చేపట్టారు.
- గ్రామీణ ప్రాంతాలన్నింటిలోని పి.హెచ్.సిలలో వైద్యాధికారుల పర్యవేక్షణ క్రింద ఈ బృందాలు ఇంటింటిని సందర్శిస్తూ, కాలానుగుణ వ్యాధులను నిర్మూలించేందుకు అన్ని చర్యలను తీసుకుంటున్నారు.
- ఈ బృందాలు దోమల సంతానోత్పత్తి ప్రదేశాలను గుర్తించి, ఉపయోగించని తొట్టెలను తొలగించడం, గుంతలను పూడ్చడం మున్నగు వంటి మూలాధార తగ్గింపు చర్యలను నిర్వహిస్తున్నారు.
- 10 జిల్లాలలో 1వ విడత పిచికారి కార్యకలాపాలు పూర్తయ్యాయి, నివాసితుల ఇళ్లలో మిగిలిన 2వ విడత పిచికారి కార్యకలాపాలు పురోగతిలో ఉన్నాయి. 6412 గ్రామాలకుగాను 3014 గ్రామాలకు వర్తింపచేయడమయింది. 471792 గృహాలకుగాను, 244380 గృహాలను వర్తింపచేయడమయింది.
- జోనల్ మలేరియా అధికారులు మరియు అసిస్టెంట్ డైరెక్టర్లు అంటువ్యాధుల నిర్మూలన మరియు కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధుల నిర్మూలన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.
- ఆరోగ్య సిబ్బంది జిల్లాలన్నింటికీ 2017లో 21.52 లక్షలు, 2016 లో 3.5 లక్షల పంపిణీ చేసిన ఎల్.ఎల్.ఐ.ఎన్ లను సక్రమంగా వినియోగించడంపై సత్వర పర్యవేక్షణ.
- కేసులు నమోదవుతున్నపుడు హాట్ స్పాట్ లను గుర్తించి, నివారణ చర్యలను చేపట్టడమయింది.
- ఇంటి లోపల పిచికారి మరియు ఇంటి వెలుపల పొగను వేయడం వంటి పెద్ద దోమల నిరోధక కార్యకలాపాలను నిర్వహించడమవుతున్నది.
- నీరు నిల్వ ఉండే ప్రదేశాలన్నింటిలో అనుబంధ శాఖలు, ప్రత్యేకంగా ఎంప & యుడి, పిఆర్ & ఆర్.డి శాఖల సమన్వయంతో లార్వా నిరోధక కార్యకలాపాలను నిర్వహించడమయింది.

రాష్ట్రంలో తదుపరి పటిష్టవంతమైన ఆరోగ్య భద్రతను అందించే నిమిత్తం, 2016, జనవరి, 1వ తేదీ నుండి ప్రభుత్వం అమలుపరచిన ప్రధాన కార్యక్రమాలు/పథకాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య కార్యక్రమాలు/సేవలు

తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ :

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవించిన నూతన తల్లులకు తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ అనే ప్రత్యేక వాహనాల ద్వారా (ఆసుపత్రి నుండి ఇంటికి) తరలించే సేవలను అందించడమవుతుంది. ఈ సర్వీసు సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన రవాణాను అందిస్తున్నది. ఎం.ఎం.ఆర్ మరియు ఐ.ఎం.ఆర్ లను తగ్గించేందుకు తోడ్పడుతుంది. ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇంటికి ప్రసవానంతర మహిళ, శిశువు మరియు ఒక అటెండెంటును పంపడమవుతుంది.

పురోగతి :

- ✓ ఈ కార్యక్రమం ప్రారంభించినప్పటి నుండి తల్లి బిడ్డ సర్వీసులను 6,33,724 మంది ప్రసవించిన మహిళలు వినియోగించుకొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 279 వాహన శ్రేణిని ఉపయోగించడమయింది.

ఎన్.టి.ఆర్ బేబి కిట్స్ :

ప్రజారోగ్య కేంద్రాలలో ప్రసవించిన గర్భిణీలందరికీ శిశు మరణాల రేటును (ఐఎంఆర్) తగ్గించే ఉద్దేశంతో ప్రసవం అయిన వెంటనే ఎన్.టి.ఆర్ బేబి కిట్ ను అందించడమయింది. బేబి కిట్ లోని వస్తువుల జాబితాలు ఈ విధంగా ఉన్నాయి.

- ➢ బేబి రాప్, బేబి టవల్, యాంటిసెప్టిక్ లోషన్ (తల్లి చేతులు కడుక్కోవడం కోసం), అంబ్రెల్లా నెట్.
- ➢ ఇప్పటి వరకు మొత్తం 5,99,518 బేబికిట్లను సమకూర్చడమయింది.

చంద్రన్న సంచార చికిత్స (సి.ఎస్.సి) :

సి.ఎస్.సి అంటే "ప్రైమరీ మెడికల్ కేర్ ఆన్ వీల్స్" అని అర్థం. 5 కి.మీ వ్యాసార్థం లోపల (గుర్తించబడిన 1200) ఎటువంటి ఆసుపత్రులులేని ఏదేని గ్రామానికి 289 మొబైల్ మెడికల్ యూనిట్ల సహాయంతో ప్రతినెలా నిర్ణయించిన రోజులలో వైద్య సేవలను సమకూర్చడమవుతుంది. డయాబెటీస్, హైపర్ టెన్షన్, మూర్ఛ వ్యాధి, అంటువ్యాధులు, ఎ.ఎన్.సి/పి.ఎన్.సి చెక్ అప్ లను మరియు సాధారణ వ్యాధులను పరిశీలించి, చికిత్స చేయడమవుతుంది.

మొబైల్ మెడికల్ యూనిట్ లో వైద్యుడు, నర్సు, ల్యాబ్ టెక్నిషియన్ మరియు ఫార్మాసిస్టు ఉంటారు. 50 రకాల ఔషధాలను పంపిణీచేయడమవుతున్నది. సి.ఎస్.సిలో ఇ.సి.జి తో సహా 9 డయాగ్నస్టిక్ పరీక్షలను నిర్వహించడమవుతుంది.

పురోగతి :

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుండి :

- 3,60,394 క్లినిక్ లను నిర్వహించడమయింది.
- ఈ సేవలను 1,14,08,950 మంది రోగులు వినియోగించుకున్నారు.
- 39,86,542 పరీక్షలను నిర్వహించడమయింది. 89,64,222 ఔషధాలను జారీ చేయడమయింది. మారు మూల గ్రామాలలో అవసరమైన వారి కోసం వైద్య సేవల లభ్యత అందుబాటుకు సి.ఎస్.సి వీలుకల్పించస్తుంది..

ఇప్పటి వరకు ఈ సేవలను 1.09 కోట్ల మంది లబ్దిదారులు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఒక్కో లబ్దిదారు సేవింగ్సు 174.40 ఐ.ఎన్.ఆర్ గా ఉంది.

జాతీయ ఉచిత డయాలసిస్ కార్యక్రమం

పేదలకు ఉచిత డయాలసిస్ సర్వీసులు కల్పించడానికి జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) లో భాగంగా 2016లో డయాలసిస్ కార్యక్రమాన్ని ప్రారంభించడమయింది. రాష్ట్ర సహాయంతో ప్రస్తుతం పని చేస్తున్న కేంద్రాలకు అదనంగా కిడ్నీ వ్యాధి రోగులకు నాణ్యమైన సేవలు

అందుబాటులో ఉంచుతూ పిపిపి పద్ధతిలో 13 జిల్లాలన్నింటిలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది. లేనట్లయితే ఇది వారికి జీవితాంతం భరించలేని ఖర్చుగా ఉంటుంది.

పురోగతి :

ఇప్పటి వరకు 2,08,144 కంటే ఎక్కువ సెషన్లు నిర్వహించడమయింది. 3,331 మంది రోగులు ఉచిత డయాలసిస్ ను వినియోగించుకున్నారు.

ప్రభుత్వ రంగంలోని 13 జిల్లాలలో మొత్తం 47 ఉచిత డయాలసిస్ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఎన్.టి.ఆర్ భరోసా క్రింద మొత్తం 3043 మంది డయాలసిస్ రోగులకు రూ.2500/-ల నెలవారీ ఫించనను అందించడమయింది. ఇప్పుడు ఎన్.టి.ఆర్ వైద్య సేవ క్రింద ప్రైవేటు ఆసుపత్రులలో డయాలసీస్ చేయించుకుంటున్న రోగులకు పింఛను సదుపాయాన్ని అందించడమవుతున్నది. ఈ సేవింగ్స్ 2018, ఏప్రిల్ నాటికి ఒక్కో లబ్దిదారుకు ఐ.ఎన్.ఆర్ 23,767.8 గా ఉంది.

ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు

స్వంత వ్యయాన్ని తగ్గించడానికి మరియు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడానికి, పట్టణ పేదలకు, మురికివాడల నివాసితులకు ఉచితంగా స్పెషాలిటీ సర్వీసులు అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ సర్వీసులు 365 రోజుల అందుబాటులో ఉంటాయి.

ఇ.యు.పి.హెచ్.సి సందర్శించే ఎవరైనా లబ్ధిదారు మొదటి కౌంటరులో నమోదు చేసుకోని తరువాత డాక్టరు నుండి వైద్య సలహాను పొందుతారు. కార్డియాలజీ, అర్థోపెడిక్స్, రుమటాలజి, జనరల్ మెడిసిన్ లేదా ఎండో క్రినాలజిలో ఎవరికైతే స్పెషలిస్టు వైద్య సలహా సేవలు కావాలో వారికి టెలికన్సల్టేషన్ సదుపాయం సమకూర్చడమవుతుంది. ఆ తదుపరి, ల్యాబ్ పరీక్షలు మరియు ఫార్మసీ

వద్ద మందుల పంపిణీ జరుగును. ఇక్కడనే డెంగ్యూ, మలేరియా మరియు టిబి పరీక్షలు సహా మొత్తం 32 డయాగ్నస్టిక్ పరీక్షలు చేయబడును.

పురోగతి :

- 62,06,879 మంది ఔట్ పేషెంట్లకు వైద్య సేవలను అందించడమయింది. 5,09,013 టెలీ కన్సల్టెన్సీలను నిర్వహించడమయింది.
- 10,31,362 ఇమ్యునైజేషన్లను పూర్తి చేయడమయింది.
- ఇప్పటి వరకు 17,18,902 బయో కెమిస్ట్రీ టెస్టులు, 16,70,888 క్లినికల్ ఫాథాలజీ టెస్టులు, 4,29,062 హెమటాలజీ టెస్టులను నిర్వహించడమయింది.

ఇప్పటి వరకు ఈ సర్వీసును మొత్తం 62 లక్షల మంది లబ్దిదారులు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఒక్కో లబ్దిదారునికి అయిన సేవింగ్స్ ఐ.ఎన్.ఆర్ 214 గా ఉంది.

ఎన్.టి.ఆర్. వైద్య పరీక్ష (ల్యాబోరేటరీ సేవలు) :-

ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శిస్తున్న రోగులకు ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలను కల్పించేందుకు ఉద్దేశించినదే ఎన్.టి.ఆర్. వైద్య పరీక్ష లేబొరేటరీ సేవలు. రోగి సంరక్షణను పెంచి, లబ్ధిదారుల స్వంత వ్యయాన్ని తగ్గించడంలో ఇది తోడ్పడుతుంది. మొత్తం 13 జిల్లాల వ్యాపితంగా 7 మదర్ ల్యాబ్ లు, & 98 ప్రాసెసింగ్ ల్యాబ్ లతో సహా ప్రస్తుతం 105 ల్యాబ్ లు నిర్వహణలో ఉన్నాయి. అన్ని 105 ల్యాబ్ లు ఐఎస్ఓ 9001 : 2015 సర్టిఫికేషన్ కలిగి ఉన్నవి.

ఎన్.టి.ఆర్. వైద్య పరీక్ష లేబరేటరీ సేవల ద్వారా పి.హెచ్.సిలలో 19 డయాగ్నోస్టిక్స్ పరీక్షలకుగాను 7, గిరిజన పి.హెచ్.సిలలో 22 డయాగ్నోస్టిక్ పరీక్షలకు గాను 12, సి.హెచ్.సిలు మరియు ఏరియా ఆసుపత్రులలో 42 డయాగ్నోస్టిక్ పరీక్షలకుగాను 21, జిల్లా ఆసుపత్రులలో 62 డయగ్నోస్టిక్ పరీక్షలకుగాను 40 పరీక్షలు చేయడమయింది.

పురోగతి :

- ✓ ఇప్పటివరకు మొత్తం 1,38,56,640 మంది రోగులు ఈ సేవలను వినియోగించుకున్నారు.
- ✓ ఇప్పటివరకు మొత్తం 4,84,01,555 పరీక్షలను నిర్వహించడమయింది.

ఇప్పటి వరకు మొత్తం 13.3 లక్షల మంది రోగులు ఈ సేవను వినియోగించుకుంటున్నారు. ఒక్కొక్క లబ్దిదారుకు సేవింగ్స్ ఐ.ఎన్.ఆర్ 1357 గా ఉంది.

ఎన్.టి.ఆర్ వైద్య పరీక్ష టెలీ రేడియాలజీ ఎక్స్-రే :

ఈ కార్యక్రమం క్రింద లైసెన్సు పొందిన సాఫ్ట్ వేర్ తో ఎక్స్-రే ఫిల్మ్ డిజిటలైజేషను, డేటా ట్రాన్స్ మిషన్ ద్వారా టెలీ రేడియాలజీ సేవలను సమకూర్చడమయింది. రిమోట్ హబ్ లో అర్హతగల రేడియాలజిస్టు అధ్యయనం చేస్తారు. డిజిటల్ సంతకంతో చేసిన సవివరమైన నివేదికను సంస్థకు ఆన్ లైన్ లో పంపడమవుతుంది. రాష్ట్ర మంతటా 113 ప్రదేశాలలో సి.హెచ్.సి.లు, ఏరియా మరియు జిల్లా ఆసుపత్రులలో ఈ సౌకర్యం లభ్యంగా ఉంది

పురోగతి :

- ఈ సర్వీసును మొత్తం 11,71,199 మంది రోగులు వినియోగించుకున్నారు.
- మొత్తం 12,27,417 ఎక్స్-రేలను తీయడమయింది.

ఈ సేవను మొత్తం 11 లక్షల మంది రోగులు వినియోగించుకున్నారు. ఒక్కో లబ్ధిదారుకు సేవింగ్స్ ఐ.ఎన్.ఆర్. 82.12 గా ఉంది.

ఎన్.టి.ఆర్ వైద్య పరీక్ష టెలీ రేడియాలజీ సిటి స్కాన్ మరియు ఎం.ఆర్.ఐ :

9 ప్రాంతాలలో పిపిపి విధానంలో సిటి స్కాన్ మెషీన్లను ప్రారంభించడమయింది. మరియు మరో 5 కేంద్రాలకు టెలి రిపోర్టింగు సదుపాయాన్ని సమకూర్చడమయింది. అంతేగాక, జిల్లా

ఆసుపత్రులలో 7 ఎంఆర్ఐ స్కానర్లను ప్రారంభించడమవుతున్నది. ప్రధానంగా ఎహెచ్ పాడేరు, ఎహెచ్ పార్వతీపురం గిరిజన జనాభాకు సేవ చేస్తున్న ఆసుపత్రులలో ఉన్నాయి.

పురోగతి

- ఈ సర్వీసును మొత్తం 1,14,327 మంది రోగులు వినియోగించుకున్నారు.
- మొత్తం 1,14,327 సిటీస్కాన్ లను నిర్వహించడమయింది.

ఇప్పటి వరకు ఈ సేవను మొత్తం 1.08 లక్షల మంది రోగులు వినియోగించుకున్నారు. ఒక్కో లబ్దిదారులకు సేవింగ్స్ ఐ.ఎన్.ఆర్ 1560గా ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మొత్తం సేవింగ్స్ ఐ.ఎన్.ఆర్ సుమారు 77.45 లక్షలుగా ఉంది.

బయో మెడికల్ పరికరాల నిర్వహణ సర్వీసులు :-

అన్ని ప్రజారోగ్య కేంద్రాలలో వైద్య పరికరాలతో 24 గంటలూ సర్వీసు కొనసాగించడమే బయో వైద్య పరికరాల నిర్వహణ సర్వీసుల ఉద్దేశం. జిల్లా ఆసుపత్రులు, బోధనా ఆసుపత్రులకు 95 శాతం, సి.హెచ్.సి.లకు 90 శాతం, పి.హెచ్.సి.లకు 80 శాతం నిర్వహణ సమయం ఉండేలా చూడటం ఈ సర్వీసు ఉద్దేశం. ప్రతీ వైద్య పరికరానికి ఒక గుర్తింపు సంఖ్యను ఇవ్వడమవుతుంది.

పురోగతి :-

- ✓ 95 శాతం లక్ష్యానికిగాను, 99.5 శాతం అప్ టైంతో బోధన / స్పెషాలిటి / జిల్లా ఆసుపత్రులు 27,057 మొత్తం పరికరాలను కలిగి ఉన్నాయి.
- ✓ 90 శాతం లక్ష్యానికిగాను 99.5 శాతం అప్ టైంతో ఏరియా / కమ్యూనిటి ఆసుపత్రులు మొత్తం 11788 పరికరాలను కలిగి ఉన్నాయి.

80 శాతం లక్ష్యానికిగాను 99.9 శాతం అప్ టైం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొత్తం 13281 పరికరాలను కలిగి ఉన్నాయి.

ఆసుపత్రులలో నాణ్యమైన సంరక్షణ :

ఎ) **ఆసుపత్రి పారిశుద్ధ్యం & పర్యవేక్షణ వ్యవస్థ :-**

11 బోధనాసుపత్రులు, 11 స్పెషాలిటీ ఆసుపత్రులు, 8 జిల్లా ఆసుపత్రులు, 33 ఏరియా ఆసుపత్రులు, 3 ఎంసిహెచ్ కేంద్రాలు మరియు 2 సి.హెచ్.సి.ల పరిధిలో రాష్ట్ర వ్యాపితంగా 2016, జూన్ లో పారిశుద్ధ్యం, భద్రత మరియు చీడలు & ఎలుకల నియంత్రణ విధానాన్ని ప్రారంభించడమయింది. వివిధ చెక్ పాయింట్లను ఒక దగ్గరకు చేర్చి, పిదప సరాసరి పారిశుధ్య స్కోర్ లను తయారు చేయడానికి హెచ్.ఎస్.ఎం.ఎస్ అప్లికేషను ఉపయోగపడుతుంది.

- గత సంవత్సరాలతో పోల్చినప్పుడు ఆసుపత్రులలో పరిశుభ్రత & పారిశుద్ధ్యం స్థాయి 70 శాతం కంటే ఎక్కువగా మెరుగుపడింది.
- అన్ని ఆసుపత్రుల కట్టడాలు సి.ఎఫ్.యు (కాలిఫోరం యూనిట్లు) లలో 100 శాతం నెగిటివ్ స్వాబ్ కల్చర్స్ ఎయిర్ పోర్టు & సినిమా హాళ్ల కంటే మెరుగ్గా ఉన్నాయి.

బి) **సి.హెచ్.సి పారిశుద్ధ్యం :**

✓ పారిశుద్ధ్య కార్యక్రమం క్రిందకు మొత్తం 115 సి.హెచ్.సిలను తేవడమయింది.

2018-19లో పారిశుద్ధ్య కార్యక్రమం క్రింద మిగిలిన 80 సి.హెచ్.సిలు మరియు అన్ని పి.హెచ్.సి లను తేవడమవుతుంది.

108 సేవలు :-

ఏదేని అత్యవసరంలో ఉన్న ప్రజలకు 108 అత్యవసర స్పందన సర్వీసు 24/7 ఉచిత సర్వీసుగా ఉంది. ల్యాండ్ లైన్ లేదా ఏదేని మొబైల్ నుండి టోల్ ఫ్రీ నెంబరు అందుబాటులో ఉంటుంది. సేవల కోసం మొత్తం 468 అంబులెన్సులు ఉన్నాయి. సర్వీసులోని ముఖ్యంశాలు.

- అంబులెన్సు నుండి ఆసుపత్రికి రక్షణను కొనసాగించడానికి వీలుకల్పిస్తూ, ఆసుపత్రి ఫ్రెంట్ డెస్క్ ను 19 ఆసుపత్రులు - 8 జిల్లా మరియు 11 బోధనా ఆసుపత్రులలో ఏర్పాటు చేయడమయింది.
- ఇ-పేషెంట్ రక్షణ రికార్డు మరియు అత్యవసర రోగుల వివరాలను సకాలంలో నమోదు చేసేందుకు అంబులెన్సులలో ట్యాబ్.
- ఇఎంటిల కోసం ఆరోగ్య రంగ నైపుణ్య కౌన్సిల్ శిక్షణా ధృవీకరణ నిబంధన.

ముఖ్యమంత్రి ఇ-నేత్రా కేంద్రం

నేత్ర లోపం గల వారికి అత్యంత నాణ్యత కలిగిన నేత్ర చికిత్సను కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 115 ఇ-నేత్రా కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది. ఈ సేవను ఒక హబ్ లో మరియు మాట్లాడేరీతిలో కూడి అందించడమవుతుంది. ఈ కేంద్రాల ద్వారా ప్రత్యేకంగా అందించే సేవలలో ఫండస్, రెటినోపతి, గ్లైకోమా, రెఫ్రాక్షన్ పరిశీలన చేరివున్నాయి. లబ్ధిదారు తన నేత్రాలను పరీక్షించుకునేందుకు దగ్గరలోని ఇ-నేత్రా క్లినిక్‌లను సందర్శిస్తారు. హబ్‌లో నివేదికను రూపొందించడమవుతుంది. నివేదిక ఆధారంగా చికిత్సను ప్రారంభించడమవుతుంది. నివేదిక సిఫారసుల ఆధారంగా అద్దాలను మార్చడం / కళ్లజోళ్లు ఉచితంగా సమకూర్చడమవుతుంది.

పురోగతి :

- సందర్శించిన లబ్ధిదారులు 4,29,130
- రిప్రాక్షన్ పరీక్షలు 4,00,572 మరియు 90,999
- ఫండస్ పరీక్షలను పూర్తి చేయడమయింది.

2,56,915 కళ్లజోళ్ళను జారీ చేయడమయింది.

ఇ-ఔషధి :

ఔషధాలు మరియు శస్త్ర చికిత్సా పరికరాల సేకరణ మరియు పంపిణీ కోసం ఇ-ఔషధి అనేది పూర్తిగా ఆన్ లైన్ సరఫరా గొలుసు ప్రక్రియ. డిమాండ్‌ను సమకూర్చడం, కొనుగోలు ఆర్డర్లను తీసుకోవడం, సరఫరా, స్వీకరించడం మరియు పంపిణీ వంటి మొత్తం ప్రక్రియను అత్యంత పారదర్శక విధానంలో ఆన్‌లైన్‌లో చేయడమవుతున్నది. ప్రతి వస్తువు యొక్క బఫర్ నిల్వలను కేంద్ర ఔషధ స్టోర్లలో ఉంచడమవుతున్నది. దీని అవసరం దాదాపు మూడు (3) నెలలు ఉంటుంది. సరఫరా ఆలస్యం కావడం లేదా అవసరాలు పెరిగిన సందర్భాలలో ఈ బఫర్ నిల్వలను అత్యవసర పరిస్థతులలో వినియోగించడమవుతున్నది. 1855 ఆరోగ్య శాఖ సంస్థలు, సంచార వైద్య యూనిట్లు మరియు ఇ.యు.పి.హెచ్.సిలలో ఈ సాఫ్ట్‌వేర్‌ను అమలు చేయడమయింది.

సదరెం కార్యక్రమం :

ఎటువంటి అవాంతరాలు మరియు మధ్యవర్తులు లేకుండా లబ్ధిదారులు ధృవపత్రాలను పొందడానికి వీలుకల్పిస్తూ వ్యాపార ప్రక్రియ రీ-ఇంజరీంగు ద్వారా ప్రస్తుతమున్న వికలాంగుల ధృవపత్రాల జారీ విధానాన్ని పూర్తిగా పునరుద్దరించడమయింది. సదరెం కేంద్రాలుగా 55 ఆసుపత్రులను స్పెషాలిటీ వారీగా గుర్తించడమయింది. 589 మంది స్పెషలిస్టు వైద్యులను డిజిటల్ కీలతో ఏర్పాటు చేయడమయింది. ధృపత్రాలను ప్రతి శుక్రవారము మధ్యాహ్నం 12:30 నుండి సాయంత్రం 4:30 వరకు జారీ చేయడమవుతుంది.

లబ్ధిదారు మీ సేవా కేంద్రాలకు వెళతారు. అక్కడ నియమిత సదరెం కేంద్రం వద్ద ఆయనకు స్లాట్ ను కేటాయించడమవుతుంది. ఆ రోజు అతను కేంద్రానికి వెళతారు మరియు ఆన్ లైన్ ఆప్లికేషన్ ద్వారా ఆయన వైకల్యాన్ని మదింపు చేయడమవుతుంది. అటుపిమ్మట అతను అతని అభీష్టం మేరకు, ఏదైనా మీ సేవా కేంద్రానికి వెళ్ళి ప్రింటెడ్ ధృవపత్రాన్ని పొందుతారు. 2018, ఆగష్టు 3వ తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడమయింది. ఇప్పటి వరకు 2780 మంది లబ్ధిదారులను నిర్ధారించడమయింది.

స్వాస్థ్య విద్యా వాహిని :

24-12-2016 న ప్రభుత్వం స్వాస్థ్య విద్యా వాహిని అనే ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో ప్రతి గ్రామానికి ఇద్దరు విద్యార్థుల బృందాన్ని కేటాయించడమయింది. గ్రామ ఆరోగ్య స్థాయి నివేదికను రూపొందించడానికి పంచాయతీరాజ్, అంగన్ వాడీ కేంద్రాలు, పాఠశాలలతో సహా వివిధ శాఖల సహకారంతో ఈ బృందం పనిచేస్తుంది.

10 నెలలపాటు, నెలలో ఒకరోజు విద్యార్థుల బృందం గ్రామాన్ని సందర్శిస్తుంది. అంగన్ వాడి కేంద్రాలు, పంచాయతీ కార్యాలయం మరియు పాఠశాలలతో సహా వీరు పలు సంస్థలలో క్షేత్ర స్థాయి సందర్శనలు చేస్తారు. గర్భిణీలు, శిశువులు లేదా 5 సంవత్సరాలలోపు పిల్లలున్న 5 గృహాలను కూడా విద్యార్థులు సందర్శిస్తారు. క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం పరిశీలనలు మరియు సమాచారాన్ని సాఫ్ట్ వేర్ లో నమోదు చేయడమవుతుంది. దిద్దుబాటు చర్యల కోసం ఆరోగ్య సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకురావడమవుతుంది. 10 నెలల తరువాత గ్రామ ఆరోగ్య వివరాలపై ఒక నివేదికను రూపొందించడమవుతుంది.

పురోగతి :-

ఈ కార్యక్రమమం ప్రారంభించినప్పటి నుండి -

- 185 కళాశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయి.
- ఈ కార్యక్రమం కోసం మొత్తం 11,734 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు.

మహాప్రస్థానం:-

రాష్ట్ర పరిధిలోపు ఆసుపత్రుల నుండి మృతుల నివాసాలకు మృతదేహాలను గౌరవప్రదంగా తరలించడాన్ని 20-06-2017 తేదీనుండి ప్రారంభించడమయింది. ప్రస్తుతం 11 బోధనా ఆసుపత్రులు, 6 ఏపివివిపి ఆసుపత్రులలో 53 వాహనాలను నిర్వహణలో ఉంచడమయింది. ఈ వాహనాలు మొత్తం 21,513 ట్రిప్పులను వేసి 21,71,476 కి.మీ.ల దూరాన్ని వర్తింపులోకి తేవడమయింది.

భిన్న జాతుల నేపధ్యాన్ని కలిగివున్న వారి భావోద్వేగాలు, సాంస్కృతిక విశ్వాసాలకు భంగం కలిగించకుండా హోదాతో, గౌరవప్రదంగా మృతదేహాలను సక్రమంగా, భద్రంగా తరలించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత.

లినెన్, లాండ్రీ సర్వీసులు :-

7 రోజుల పాటు 7 భిన్న రంగుల కోడ్ లతో శుభ్రమయిన, ఆరోగ్యకరమయిన పక్కదుప్పట్లు, దిండు కవరులను రాష్ట్రంలో సరఫరా చేస్తున్నారు. ఈ కార్యక్రమం క్రింద 26,78,973 పక్కదుప్పట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 13,298 పడకలు వర్తింపులో ఉన్నాయి. పక్కదుప్పట్లను 60 ఉతుకుల తరువాత వాటి స్థానంలో క్రొత్త వాటిని ఉంచడమయింది.

ప్రభుత్వ ఆసుపత్రులలో సోలార్ రూఫ్ టాప్: –

ఆర్.ఇ.ఎస్.సి.ఓ విధానం క్రింద వైద్య సంస్థలు, ఆసుపత్రులలో సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థలను స్థాపించడమయింది. ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడమయింది. బోధనా ఆసుపత్రులలో 4930 కెడబ్ల్యుపి మరియు ప్రధాన కార్యస్థానం, ఏరియా ఆసుపత్రులలో 3062 కెడబ్ల్యుపిల మొత్తం సామర్థ్యాన్ని ప్రతిపాదించడమయింది. 25 సంవత్సరాలపాటు ఒక్కో యూనిట్ టారిఫ్ – రూ.3.939/-లు.

15 ఆసుపత్రుల కోసం ఎన్ఏబిహెచ్ గుర్తింపు :–

ఆరోగ్య సంరక్షణ బట్వాడా వ్యవస్థను పెంచి, స్వీయ, బాహ్య మదింపు ప్రక్రియ ద్వారా జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాల ఆధారంగా నిరంతరం, నాణ్యతా, రోగి భద్రతను ప్రోత్సహించడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిఎంఇ, ఏపి క్రింద గల 15 బోధనా ఆసుపత్రుల గుర్తింపు కోసం భారత నాణ్యతా మండలితో ఎంఓయును కుదుర్చుకుంది. ఎన్ఏబిహెచ్ కోసం 8 ఆసుపత్రులు ప్రీ-అసెస్ మెంట్ ప్రక్రియను పూర్తి చేశాయి. 7 ఆసుపత్రులు అంతర్గత స్వీయ మదింపులను నిర్వహిస్తూ, ప్రీ-అసెస్ మెంటును తయారు చేస్తున్నాయి.

డిహెచ్ / ఎహెచ్ / సి.హెచ్.సిల కోసం ఎన్.క్యూ.ఏ.ఎస్. (జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలు) : -

2013, నాణ్యతా హామీ కోసం నిర్వహణాపరమయిన మార్గదర్శకాల ప్రకారంగా జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలు అంటే ఎన్.హెచ్.ఎం క్రింద ప్రజా ఆరోగ్య సదుపాయాలలో నాణ్యతా ఆరోగ్య సంరక్షణ బట్వాడాను మెరుగుపరచేందుకు ఉద్దేశించిన ప్రమాణాలు. నాణ్యతా హామీ కార్యక్రమాన్ని 2015-16 లో ప్రారంభించడమయింది. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ క్వాలిటీ ఇన్ హెల్త్ కేర్ (ఐ.ఎస్.క్యూ.యు.ఏ) చే గుర్తించబడిన ఎన్ఏబిహెచ్ తో సమాన గుర్తింపును ఎన్.క్యూ.ఏ.ఎస్ కలిగివుంటుంది.

ఇప్పటివరకు, 7 జిల్లా ఆసుపత్రులలో 6, 34 ఏరియా ఆసుపత్రులలో 13 మరియు 3 మాతా, శిశు ఆసుపత్రులలో 2 ఎన్.హెచ్.ఎస్.ఆర్.సి. చే మదింపు చేయబడి, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖచే ధృవీకరణ పొందాయి. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ధృవీకరణ కోసం మరో 65 సదుపాయాలు వర్తింపులో ఉన్నాయి.

ఆటో-డిజేబుల్ సిరంజీలు :

వైద్య పరీక్షా సంబంధ ఉద్దేశాలన్నింటి కోసం ఆటో –డిజేబుల్ సిరంజీలను వినియోగించడాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి రాష్ట్రం. దీనిని 2018, ఆగస్టు 16 నుండి ప్రారంభించడమయింది. ఆటో-డిజేబుల్ సిరంజీ విధానం సిరంజీని ఒకసారి మాత్రమే వినియోగించేటట్లు కట్టుదిట్టం చేస్తుంది. సంక్రమణ నివారణలో భాగంగా అన్ని వైద్య పరీక్షా సంబంధ మరియు చికిత్సా సంబంధ కేసులన్నింటిలో ఆటో-డిజేబుల్ సార్వత్రిక వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ ఒక సిరంజీ నుండి ఒక ఇంజెక్షన్ ను ఇచ్చేలా చూడటమవుతున్నది. క్రాస్-ఇన్ ఫెక్షన్ సైకిలును అధిగమిస్తూ సంక్రమణల భారాన్ని తగ్గించడంలో దోహదపడుతుంది.

మౌలిక సదుపాయాలపై వ్యయం :

ఏపిఎంఎస్ఐడిసి అమలు ఏజెన్సీగా ఉంది. ఇది ఆసుపత్రులకు మరమ్మతులు, పునరుద్ధరణలతో కలుపుకొని ఉప-కేంద్రం మొదలుకొని వైద్య కళాశాలల వరకు వైద్య భవనాలన్నింటి నిర్మాణాన్ని చేపడుతుంది. మంజూరు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

1. నాబార్డు XX, XXI, XXIII:

- ఆసుపత్రులను పటిష్టపరచడం (స్థాయిని పెంచడం) నిర్మాణం కోసం అంచనా వేయబడిన 447.88 కోట్ల వ్యయంతో 94 పనులను మంజూరు చేయడమయింది.
- 94 పనులకు గాను, 67 పనులు పూర్తయ్యాయి. రూ.252.53 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయింది. మిగిలినవి పురోగతిలో ఉన్నాయి.

2. ఎన్.హెచ్.ఎం క్రింద ఎంసిహెచ్.లు :

- ఎన్.హెచ్.ఎం క్రింద రూ. 177.59 కోట్ల అంచనా వ్యయంతో 14 పనులను మంజూరు చేయడమయింది.
- 14 పనులకు గాను, 12 పనులు పూర్తయ్యాయి. రూ. 106.81 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయింది.

3. ఎన్.హెచ్.ఎం క్రింద పి.హెచ్.సి.లు:

- ఎన్.హెచ్.ఎం క్రింద రూ. 97.94 కోట్ల అంచనా వ్యయంతో 83 పనులను మంజూరు చేయడమయింది.
- 83 పనులకు గాను, 53 పనులు పూర్తయ్యాయి. రూ. 48.00 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయింది.

4. ఆధునీకరణ పనులు (డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్య సేవ)

- బోధనా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాల మెరుగుదల కోసం రూ.142.02 కోట్ల అంచనా వ్యయంతో 221 పనులను మంజూరు చేయడమయింది.
- 221 పనులకు గాను, 163 పనులు పూర్తయ్యాయి. రూ. 103.00 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయింది.

5. డిఎంఇ ప్రణాళిక పనులు :

- నెల్లూరు, పద్మావతి మెడికల్ కాలేజి, తిరుపతిలోని రెండు వైద్య కళాశాలలతో కలుపుకొని బోధనా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రుల మెరుగుదల కోసం రూ.670.25 కోట్ల అంచనా వ్యయంతో 38 పనులను మంజూరు చేయడమయింది.
- 38 పనులకు గాను, 17 పనులు పూర్తయ్యాయి. రూ. 498.26 కోట్ల వ్యయాన్ని ఖర్చు చేయడమయింది.

6. ఎన్ఏబిహెచ్

15 బోధనా ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల స్థాయి పెంపు కోసం రూ.167.70 కోట్లను మంజూరు చేయడమయింది. టెండర్లను పిలవడమయింది. పనులను ప్రారంభించడమయింది. 12.5 కోట్ల విలువ గల పనిని చేయడమయింది.

జిల్లా ఆసుపత్రిని పటిష్టపరచడం మరియు ప్రసవ సంబంధ ఐసియులు

సామాగ్రి మరియు సిబ్బందితోపాటు సర్వహంగులతో కూడిన 20 పడకల హైబ్రిడ్ ఐసియు/హెచ్.డి.యులను ఏడు జిల్లాల ఆసుపత్రులకు సమకూర్చడమవుతున్నది. త్వరలో 6 హైలోడ్ ప్రసూతి కేంద్రాలలో ప్రసూతి సంబంధ ఐసియు/ హెచ్.డి.యు ను ఏర్పాటు చేయడమవుతుంది. ఆదోనికి 50 పడకల ఎంసిహెచ్ కేంద్రం మంజూరైంది. నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుంది. ఉన్నత స్థాయి ప్రసూతి సంబంధ సామాగ్రితో కందుకూరు, కదిరి మరియు వినుకొండ లో మరో మూడు ఆసుపత్రులను ఏర్పాటు చేయడమవుతున్నది. సి.హెచ్.సిలలో 145 ప్రసూతి గదులను అదనపు సామాగ్రిని సమకూర్చుతూ పటిష్టపరచడమవుతున్నది.

గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి (టి.ఆర్.పై)

గిరిజన ప్రాంతాలలో 24 గంటలు ప్రాథమిక సంరక్షణ సేవలు :

గిరిజన ప్రాంతాలలో 153 పి.హెచ్.సిలను 24X7గా మార్చడమయింది.

84 మంది వైద్యాధికారులు, స్టాప్ నర్సులు, 4వ తరగతి మరియు సహాయ సిబ్బందితో కలిపి 604 మంది అదనపు సిబ్బందిని సమకూర్చడమయింది. ఈ పి.హెచ్.సిలలో అందుబాటులో ఉన్న సంబంధిత ఔషధాలను 125 నుండి 160 వరకు పెంచడమయింది. అనేక ఖరీదైన డయాగ్నోస్టిక్ పరీక్షలను కూడా 7 నుండి 11 వరకు పెంచడమయింది.

చిన్నతరహా అనారోగ్య నవజాత శిశు సంరక్షణ యూనిట్లు (ఎస్.ఎన్.సి.యు)

అనారోగ్య నవజాత శిశువుకు సంరక్షణ అందించేందుకు ఐఎంఆర్ ను తగ్గించేందుకు ఐటిడిఏ ప్రాంతాలలోని 18 సి.హెచ్.సిలు మరియు 3 ఏహెచ్ లలో పిల్లల వైద్య నిపుణుడు మరియు 5 గురు స్టాఫ్ నర్సులతో 5 పడకల ఎస్.ఎన్.సి.యులను ఏర్పాటు చేయడమయింది. నవజాత శిశు సంరక్షణ కోసం 28 కేటగిరీల సామాగ్రి మరియు అన్ని రకాల ఔషధాలు, వినియోగితాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ఇ.హెచ్.ఆర్ నిర్వహణా, వాస్తవ సమయానికి సేవలను పొందడం జరిగింది. దీనితో గిరిజన ప్రాంతాలలోని అన్ని 26 ఏ.హెచ్ & సి.హెచ్.సి లు ఎస్.ఎన్.సి.యులను కలిగివున్నాయి.

ఈ-ఉప కేంద్రాలు

సుదూర ప్రదేశాలలో మరియు రహదారి పాయింట్ల నుండి 6-9 కి.మీ.ల (ఐటిడిఎ పాడేరులో 20, ఐటిడిఎ రంపచోడవరంలో 10, ఐటిడిఎ పార్వతీపురంలో 10 చొప్పున) దూరంలో ఉన్న 40 ఉప-కేంద్రాలను టెలీ మెడిసిన్ విధానంతో వైద్య అధికారి సేవలు మరియు ఎఎన్ఎం సహాయంతో

ఔషధాలను ఇచ్చేందుకు ఔషధాల విక్రయ యంత్రాలను ఏర్పాటుతో ఈ-ఉప కేంద్రాలుగా మార్చడమయింది.

ఫీడర్ అంబులెన్సులు

108 అంబులెన్సుల వద్దకు సుదూర మరియు చేరుకోవడానికి వీలుకాని ఐటిడిఎ ప్రాంతాలలోని రోగులను చేర్చడానికి ఫీడర్ అంబులెన్సు సర్వీసులను ప్రారంభించడమయింది. రోగులను 108 అంబులెన్సులలోకి తరలించడంలో చేరుకొనే సమయాన్ని తగ్గించడం, ప్రమాద స్థితిలో ఉన్న రోగులను, గర్భిణీ మహిళల జీవితాలను కాపాడడం ఈ ఫీడర్ అంబులెన్సుల ఉద్దేశం. రోగుల ప్రాణాన్ని కాపాడేందుకు కీలక సమయాన్ని ఉపయోగించుకోవడానికి అత్యవసర ఆరోగ్య నిర్వాహణ మెళకువలలో పైలట్ కు శిక్షణ ఇవ్వడమయింది.

ఐటిడిఎ ప్రాంతాలలో తిరిగే 43 అంబులెన్సుల (108) కు అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ లోని 7 ఐటిడిఏ ప్రాంతాలలో మొత్తం 122 వాహనాలు ఉన్నాయి. ఈ ఫీడర్ అంబులెన్సులలో ప్రాణాధార ఔషధాలు, సేవల వివరాలు మరియు సర్జికల్ వినియోగ పరికరాలు ఉంటాయి. వాహనాల కదలికల పర్యవేక్షణను సకాలంలో చేయడమవుతుంది.

పురోగతి :

108 బైకు సర్వీసులను వినియోగిస్తూ 5,241 కేసులను తరలించడమయింది. 108 బైకుల ద్వారా మొత్తం 79,547.6 కి.మీ.లు ప్రయాణించడమయింది. ఫీడర్ అంబులెన్సు ద్వారా తరలించిన కేసులలో 24 శాతం గర్భిణీలకు సంబంధించినవే.

ముఖ్యమంత్రి బాల సురక్ష (ఆర్.బి.ఎస్.కె)

ముఖ్యమంత్రి బాల సురక్ష అనే చొరవను 0-18 సంవత్సరాల వయోవర్గంలోని బాలలను అశక్తతలతో కలుపుకొని 4 వ్యాధులు – జనన లోపాలు, వ్యాధులు, తగ్గుదలలు, ఎదుగుదల ఆలస్యాలను పరీక్షించడానికి ఉద్దేశించడమయింది. అస్వస్థతతో వుండి పరీక్షించబడిన బాలలకు ఉచితంగా టెర్షియరీ స్థాయిలో శస్త్ర చికిత్సలతో కలుపుకొని తదనంతర చికిత్సను అందిస్తారు. ఈ కార్యక్రమాన్ని 2018, జూన్ 21వ తేదీన ప్రారంభించడమయింది.

ప్రాసెస్ :

- తల నుండి పాదం వరకు పరీక్షించడానికి 28 కేటగిరీల పరికరాలు అందుబాటులో ఉన్నాయి.
- ప్రతి బృందంలో ఇద్దరు వైద్యాధికారులు (ఎంబిబిఎస్ & ఆయుష్) మరియు ఇద్దరు ఏఎన్ఎంలు పరీక్షలను జరుపుతారు.
- బాలల ఆరోగ్య వివరాలను రియల్ టైం లో స్వీకరించి, ప్రత్యేక ఉద్దేశిత వెబ్ సైట్ లో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డును నిర్వహించడమవుతుంది.
- ప్రతి శిశువుకు ఐదు సంవత్సరాల కోసం ప్రత్యేక ఆరోగ్య బుక్ లెట్ ను సమకూర్చడమవుతుంది.
- పాఠశాల బాలలందరిని వారి సంబంధిత పాఠశాలల్లోనూ, గ్రామంలోని ఎడబ్ల్యుసిలలో ప్రాధాన్యతపై పరీక్షించడమవుతంది.

450 సంచార ఆరోగ్య బృందాలు 55,604 ఎడబ్ల్యుసిలలో పుట్టిన వారి నుండి 5 సంవత్సరాల వరకు గల 35 లక్షల మంది బాలలను, 47,218 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి వరకు గల 39.84 లక్షల విద్యార్థులను, 572 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3.5 లక్షల మంది విద్యార్థులను పరీక్షించాయి.

ఎన్.టి.ఆర్. వైద్య సేవ : -

గుర్తించిన ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్ల నెట్ వర్క్ ద్వారా హాస్పిటలైజేషను, సర్జరీలు, థెరపీలు ప్రమేయం వున్న గుర్తించిన వ్యాధుల చికిత్స కోసం సంబంధితులకు గుణాత్మక వైద్య సంరక్షణను సమకూర్చడం పథకం ఉద్దేశం. పేదలకు అధునాతన శస్త్ర చికిత్స సంబంధ చికిత్సను అందుబాటులోకి తేవడానికి మరియు సేవలు తక్కువగా ఉన్న ప్రాంతాలలో ఆరోగ్య, వైద్య సంరక్షణ సదుపాయాలను మెరుగుపరచడానికి కూడా ఉద్దేశించడమయింది. ప్యాకేజీతో పరీక్ష నుండి డిశ్చార్జి తేదీ వరకు మరియు డిశ్చార్జి తరువాత 10 రోజులు రోగికి అయ్యే మొత్తం ఖర్చు వర్తింపు అవుతుంది.

డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ క్రింద మెరుగైన, పటిష్టవంతమయిన సేవలను సమకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 455 జాబితాపర్చబడిన ఆసుపత్రులలో దారిద్ర్యరేఖకు దిగువనగల పేద ప్రజలకు 1044 (873 సర్జికల్ మరియు 171 వైద్య) ప్రొసీజర్లను అమలు చేస్తున్నది.

ఆరోగ్య రక్ష : -

ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఆరోగ్య వర్తింపును పొందడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపిఎల్ కుటుంబాలన్నింటి కోసం "**ఆరోగ్య రక్ష**" పథకాన్ని ప్రారంభించింది. ప్రీమియం ఒక్కొక్కరికి నెలకు రూ.100/-లుగా ఉంటుంది. కుటుంబంలోని సభ్యులందరూ నమోదు చేసుకోవలసి ఉంది. 1044 ప్రోసీజర్ల కోసం 400 ప్రభుత్వ, కార్పొరేట్ నెట్ వర్క్ ఆసుపత్రుల ద్వారా ఏడాదికి ఒక్కో వ్యక్తికి రూ.2.00 లక్షలు అర్హతగా ఉంటుంది.

ఎన్.టి.ఆర్. కేన్సర్ కేర్ ట్రస్టు :-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరులకు సమగ్రమయిన, భరించదగు కేన్సర్ సంరక్షణము సమకూర్చడానికై డాక్టర్ నందమూరి తారక రామారావు కేన్సర్ కేర్ ట్రస్టు (ఎన్.టి.ఆర్ సిసిటి) ను స్థాపించడమయింది. ఈ ట్రస్టు ద్వారా చక్కటి చికిత్సను అందించి, కేన్సర్ ప్రభావిత వ్యక్తుల జీవన ప్రమాణాన్ని పెంచాలని ఉద్దేశిస్తున్నది. ఈ లక్ష్యం దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం :

- రాష్ట్రవ్యాప్తంగా పేదలందరికీ ఉచితంగా కేన్సర్ సంరక్షణ చికిత్సను అందిస్తున్నది.
- నేషనల్ ప్రోగ్రాం ఫర్ పల్లెటివ్ కేర్ (ఎన్.పి.పి.సి), నేషనల్ ఓరల్ హెల్త్ ప్రోగ్రాం (ఎన్.ఓ.హెచ్.పి), నేషనల్ ప్రోగ్రాం ఫర్ కార్డియోవాస్క్యులర్ డిసీజెస్ మరియు స్ట్రోక్ (ఎన్.పి.సి.డి.సి.ఎస్), జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (ఎన్.టి.సి.పి) వంటి కేన్సర్ సంబంధ ప్రజా ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.
- నాన్ – కమ్యూనికబుల్ వ్యాధుల (ఎన్.సి.డి) మార్గదర్శకాల ప్రకారం పౌరులకు పరీక్షలు నిర్వహించడం.

ఆరోగ్య సూచికలపై ప్రభావం

రాష్ట్రంలో ఆరోగ్య సూచికలలో స్థిరమైన పెరుగుదల ఉంది. అవుట్ పేషెంట్ సేవలు 38 శాతం మేరకు పెరిగాయి. ఇన్ పేషెంట్ సేవలు 97 శాతం మేరకు పెరిగాయి. సర్జరీలు, ల్యాబ్ టెస్టుల సంఖ్యలో వరుసగా 170 శాతం, 120 శాతం మేరకు పెరుగుదలను సూచించింది. ప్రసూతి మరణాల దామాషా 2014లో వున్న 92 నుండి 2018 లో 74కు గణనీయంగా తగ్గంది.

ప్రతి సంవత్సరం ఆరోగ్య సూచికలు

కెపిఐ పేరు	2014-15	2015-16	2016-17	2017-18
ఓపిడిల సంఖ్య	43,611,539	47,264,737	56,279,994	65,875,752
ఐపిడిల సంఖ్య	2,526,211	2,854,536	3,384,475	3,452,592
పూర్తిగా ఇమ్యూనైజేషన్ వర్తింపు చేయబడినవి (0-1 సంవత్సరాలు)	95.07 శాతం	96.23 శాతం	98.55 శాతం	99.65 శాతం
పూర్తిగా ఇమ్యూనైజేషన్ వర్తింపు చేయబడినవి (1-5సంవత్సరాలు)	79.78 శాతం	84.68	97.14 శాతం	98.74 శాతం
ప్రజా ఆరోగ్య సంస్థాగత ప్రసవాల శాతం	42.5 శాతం	44.22	45.29 శాతం	46.48 శాతం
ఎంఎంఆర్	83	8	81	74
ఐఎంఆర్	15	12	11	11

రాష్ట్ర ఆరోగ్య సూచికలపై శాఖీయ కార్యకలాపాల ప్రభావం

రాష్ట్రం యొక్క మొత్తం ఆరోగ్యాన్ని ఈ క్రింది అంశాలపరంగా 100 గుర్తించిన కెపిఐలలో విశ్లేషించడమయింది. కోర్ హెల్త్, సామాజిక ఆరోగ్యం, ఆరోగ్య మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, నాణ్యత మరియు ఆర్థికం. క్యూఓక్యూ తులనాత్మక మొత్తం ఆరోగ్య సూచిక 2017-18లో క్యూ1 మీద 2018-19 క్యూ1లో 10 శాతం మేరకు పెరిగినట్లు సూచించింది.

అవుట్ ఆఫ్ ప్యాకెట్ వ్యయం :-

ఆరోగ్యంపై అవుట్ ఆఫ్ ప్యాకెట్ వ్యయాన్ని ఆరోగ్య సంరక్షణను కోరుతూ సేవా కేంద్రం వద్ద వినియోగదారుచే చేసిన చెల్లింపుగా నిర్వచించడమయింది. సార్వత్రిక ఆరోగ్య వర్తింపుగా అంటే, భరించదగు, అందుబాటులో గల న్యాయోచిత, ఆరోగ్య సంరక్షణకు గల కొలమానాలలో ఇది ఒకటి. దీర్ఘకాలిక అస్వస్థతపై ప్రత్యేక దృష్టితో అస్వస్థత లేదా వ్యాధిపై అయిన వ్యయం; ప్రభుత్వ లేదా ప్రైవేటు

ప్రొవైడర్ తరహాలో తీసుకున్న చికిత్స (అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్, డెలివరీ) : సర్వీసు ఫీజు / కన్సల్టేషన్ ఫీజు, మందులు, పరీక్షలు, రవాణా, వసతి, అటెండెంట్ మొదలగువాటి బట్వాడాకు ఖర్చు పెట్టిన వ్యయం వంటి వివరాలను సేకరించడానికి నిర్దిష్టంగా సర్వేను రూపొందించడమయింది.

- ✓ 2015లో బేస్ లైన్ సర్వేను నిర్వహించడమయింది. ఆరోగ్య రంగంలో వివిధ ఇంటర్ వెన్షన్లను 2016, జనవరిలో ప్రారంభించడమయింది. చివరన మార్పును పరిశీలించడానికి 2017, ఆగస్టులో అంటే ఇంటర్ వెన్షన్ల 20 నెలల తరువాత సర్వేను నిర్వహించడమయింది.
- ✓ సర్వేను 13 జిల్లాలలో ఎంపిక చేసిన 26 గ్రామాలు, 16 పట్టణ ప్రాంతాలలో నిర్వహించడమయింది.

ప్రధాన సూచికల నుండి కీలక పరిశీలనలు :

- ✓ ఆరోగ్య సంరక్షణపై తలసరి ఒక్కింటికి ఓఓపిఇ 79 శాతం మేరకు, అంటే; 5,770ల (2015) నుండి 1,205ల (2017) కు తగ్గింది.
- ✓ లేబొరేటరీ టెస్టులపై ఓఓపిఇ ప్రభుత్వ సదుపాయాలలో 81.25 శాతం మేరకు (2015లో 861 నుండి 2017లో 388) మరియు ప్రైవేటు సదుపాయాలలో (2015లో 820 నుండి 2017లో 381కు) 53.5 శాతం మేరకు తగ్గింది.
- ✓ సి-సెక్షన్ డెలివరీల కోసం సగటు ఓఓపిఇ ప్రభుత్వ సదుపాయాలలో (2015లో 1451 నుండి 2017లో 646కు) 55.4 శాతం మేరకు మరియు ప్రైవేటు సదుపాయాలలో 32.3 శాతం మేరకు (2015లో 37,494 నుండి 2017లో 25,386కు) తగ్గింది.

ఆరోగ్యం కోసం బడ్జెట్ కేటాయింపు :

1. 2014-15 ఆర్థిక సంవత్సరం కోసం ఆరోగ్య శాఖ బడ్జెట్ రూ.4,387.94 కోట్లు. ఇది దాదాపుగా రూ. 8463.51 కోట్లతో రెట్టింపు అయింది.
2. రాష్ట్ర బడ్జెట్ 71 శాతం పెరుగుదలలో రూ.1,11,823.86 కోట్లు (2014-15) నుండి రూ.1,91,063.61 కోట్లకు (2018-19) పెరగగా, రాష్ట్ర ఆరోగ్య రంగానికి కేటాయింపు శాతం కేవలం 3.9 శాతం నుండి (2014-15) 4.4 శాతంకు (2018-19) పెరిగింది.

నాన్-కమ్యూనికబుల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ :

నాన్-కమ్యూనికబుల్ వ్యాధి నిర్వహణ :

మాస్టర్ హెల్త్ చెక్-అప్ : -

7 నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులు అంటే, నోటి క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్, డయాబెటిక్స్, హైపర్ టెన్షన్, విజన్, హార్మోన్ల డిజార్డర్ వంటి వాటిని ముందుగా గుర్తించడం కోసం 30 సంవత్సరాల పైబడిన పురుషులు, స్త్రీలను పరీక్షించడానికి ఎం.హెచ్.సి. కార్యక్రమాన్ని ఉద్దేశించడమయింది. పై ఎన్.సి.డి.లను పరీక్షించడానికి 12,000 ఏఎన్ఎంలకు శిక్షణ ఇవ్వడమయింది. ఏదేని అనుమానిత కేసును పరీక్ష, చికిత్స కోసం గుర్తించిన 57 రిఫరల్ ఆసుపత్రులకు నిర్దేశించడమవుతుంది.

పురోగతి :

- ఇప్పటి వరకు 19,64,764 మందిని స్క్రీన్ చేయడమయింది. స్క్రీన్ చేసిన పురుషులు, మహిళందరికి ఆరోగ్య కార్డులను సమకూర్చడమయింది.

- వ్యాధి నిర్ధారించి, చికిత్స కోసం 57 గుర్తించిన రిఫరల్ ఆసుపత్రులకు 54,700 మందిని రిఫర్ చేయడమయింది.
- మాస్టర్ హెల్త్ చెక్ అప్, చంద్రన్న సంచార చికిత్స, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు, ఎన్.టి.ఆర్. వైద్య సేవ, ఎన్.టి.ఆర్ వైద్య పరీక్ష వంటి వివిధ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల ద్వారా నమోదు చేసిన డేటా ఆధారంగా మధుమేహం, హైపర్ టెన్షన్, కార్డియోవాస్కులర్ వ్యాధి, ఆస్తమా మరియు అర్థరైటిస్ ప్రాబల్యతను నిర్ధారించిన డయాగ్నోసిస్ ఆధారంగా లెక్కకట్టడమయింది.
- విధాన మరియు పరిపాలన కార్యక్రమాల కోసం పైన సూచించిన అధిక ప్రాబల్యత వ్యాధులు ఉన్న జిల్లాలు, మండలాలు మరియు గ్రామాలను గుర్తించడమయింది. అంటే అధిక మధుమేహ ప్రాబల్యతగల 57 అగ్ర మండలాల్లో బ్రౌన్ రైస్ ను ప్రవేశపెట్టడం జరిగింది.
- మండల స్థాయి కార్యక్రమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అధిక ప్రాబల్యత గల 25 అగ్ర మండలాలను పరిశీలించడమయింది. గ్రామస్థాయి కార్యక్రమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక వ్యాధి ప్రమాదంగల 50 అగ్ర గ్రామాలను పరిశీలించడమయింది.

ఆరోగ్య విద్య

2018, మార్చి 4 న రాష్ట్ర, జిల్లా మరియు గ్రామ స్థాయి ఆరోగ్య బులిటన్ లను ప్రారంభించడం జరిగింది. ఆ ప్రాంతంలో ప్రభలంగా ఉన్న ప్రధాన ఆరోగ్య సమస్యల గురించి, మరియు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలను తీసుకోవడానికి వారికి సహాయపడేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలను చైతన్యపరచడమే ఈ బులిటన్ ముఖ్య ఉద్దేశ్యం. ఉచితంగా వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో వారు వినియోగించుకోగల ఆరోగ్య కార్యక్రమాలు, సేవలు గురించి, ప్రజలల్లో అవగాహనను కల్పించడం కూడా ఈ బులిటన్ ఉద్దేశ్యం. కాలానుగుణం వ్యాధుల నివారణను

కట్టుదిట్టం చేసే హెల్త్ టిప్స్ ను కమ్యూనికేట్ చేయటానికి కూడా దీనిని వినియోగించడమయింది. ఈ ఆరోగ్య బులిటెన్ ల తదనంతర ఎడిషన్స్ లను ప్రతి నెల 7వ తేదీన ప్రారంభించడమవుతుంది.

వైద్య విద్య

11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1750 యుజి సీట్లు, 18 ప్రైవేటు వైద్య కళాశాల్లో 2050 యు.జి సీట్లు ఉన్నాయి. ప్రభుత్వ దంత కళాశాలల్లో 140 బిడిఎస్ సీట్లు, ప్రైవేటు దంత కళాశాలల్లో 1300 సీట్లు ఉన్నాయి. గత సంవత్సరంలో పిజిలో తీసుకున్నవారి సంఖ్య 138కి పెరిగింది. ఇప్పుడు ప్రభుత్వం తరపున పిజి సీట్ల సంఖ్య 831, ప్రైవేటు తరపున 894 సీట్లు ఉన్నాయి.

పై దానికి అదనంగా, 62 సూపర్ స్పెషాలిటీ సీట్లు కూడా లభ్యంగా ఉన్నాయి.

సత్వరమే ఎఐఐఎంఎఎస్ ను నిర్వహణలోకి తీసుకురావడం కోసం 50 ఎంబిబిఎస్ సీట్లతో ప్రారంభించడానికి సిద్ధార్థ వైద్య కళాశాలలో ఒక తాత్కాలిక క్యాంపస్ ను ఏర్పాటు చేయడమయింది. మౌలిక సదుపాయాలను వీలుకల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 6 కోట్లను మంజూరు చేసింది. 30-8-2018 నుండి తరగతులు ప్రారంభమయ్యాయి.

ప్రత్యేక దృష్టి

ఉద్దానం :

దీర్ఘకాలిక మూత్ర పిండ వ్యాధి (సికెడి) :

ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో దీర్ఘకాలిక మూత్ర పిండ వ్యాధి ప్రాబల్యత అధికంగా ఉంది. 18 సంవత్సరాలు వయస్సు పైబడిన ప్రజలందరికి 42 రకాల స్క్రీనింగ్ పరీక్షల కోసం 15 ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేయడమయింది. ఉద్దానం ప్రాంతంలో దీర్ఘాకాలిక మూత్రపిండ వ్యాధి

ప్రాభల్యత ఉన్న 8 మండలాలను గుర్తించడమయింది. ఈ గ్రామాలలో 1 నుండి 50 కి పై బడి కేసుల వ్యత్యాసంతో కవిటి, పలాస, సోంపేట, వి.కోట్టూరు, మండస, రేగిడి, ఇచ్చాపురం, పాతపట్నం వంటి 8 మండలల్లో 14 గ్రామాలు ఉన్నాయి. 1,01,593 మంది ప్రజలకు స్క్రీనింగ్ చేసి, అసాధారణ పరీక్షల ఫలితాలతో ఉన్న 13093 మంది ప్రజలను తదుపరి మదింపు, నివారణ కోసం ఆ ప్రాంతంలోని (సిహెచ్.సి సోంపేట, సి.హెచ్.సి పలాస, సిహెచ్సి హరిపురం, సి.హెచ్.సి కవిటి) సిహెచ్.సిలకు నిర్దేశించడం జరిగింది. రిమ్స్, శ్రీకాకుళం, ఎహెచ్, టెక్కలి మరియు సి.హెచ్.సి పాలకొండలలో ప్రస్తుతం ఉన్న డయాలసీస్ కేంద్రాలకు అదనంగా మరో రెండు కేంద్రాలు, ఒకటి పలాస సిహెచ్.సి వద్ద మరొకటి సోంపేట సి.హెచ్ వద్ద జాతీయ ఉచిత డయాలసిస్ కార్యక్రమం క్రింద ప్రారంభమయ్యాయి. 2017, మే నుండి నిర్వహణలో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ లో టి.బి చికిత్స :-

2023 నాటికి టి.బి నిర్మూలించే లక్ష్యంతో ఆంధ్రప్రదే రాష్ట్రంలో టిబి నిర్మూలన కార్యక్రమాన్ని అమలుచేయడమయింది. రాష్ట్రంలో 13 జిల్లా టిబి కేంద్రాలతోపాటు, 234 ఉప జిల్లా స్థాయి మరియు 610 కఫం పరీక్షా కేంద్రాలను (నియమిత మైక్రోస్కోప్ కేంద్రాలు) ఏర్పాటు చేయడమయింది. 6 నుండి 8 నెలలపాటు చికిత్సకు కట్టుబడి ఉండటాన్ని పెంచడానికి, నిర్ధిష్ట మోతాదు కలయికతో రోజు వారీ ఆహార నియమాలతో రోగులందరికీ ఉచిత చికిత్స చేయడమయింది. మారుమూల ప్రాంతాలలోని చేరుకోలేని టిబి రోగులలో 289 చంద్రన్న సంచార చికిత్స సంచార వ్యానుల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయడమయింది. పట్టణాలోని మురికి వాడల ప్రజలలో వ్యాధిని నిర్ధారించి, 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలలో చికిత్స చేయడమయింది. సంబంధిత కార్యక్రమాలతో విలీనం చేయడం ద్వారా హెచ్.ఐ.వి, మధుమేహం, పోషకారహార లోపం వంటి హైరీస్క్ గ్రూపుల వారీలో టిబిని గుర్తించడంపై దృష్టిని కేంద్రీకరించడమయింది.

2017 సంవత్సరంలో 68,493 మంది రోగులలో టిబి వ్యాధిని గుర్తించి చికిత్స చేసి, 91 శాతం విజయానాన్ని సాధించడమయింది. 2018 సంవత్సరంలో, ఇప్పటి వరకు 43,700 టిబి కేసులను నిర్ధారించి చికిత్సకు పంపడమయింది. పూర్తి చికిత్స కోర్సుకు నెలకు రూ.500/-ల చొప్పున టిబి రోగులందరికి పోషకాహార మద్దతుకు ప్రణాళికను రూపొందించడమయింది.

మానవ వనరులు

మొత్తం 4043 మంది వైద్య, పారామెడికల్ మరియు 4వ తరగతి సిబ్బందిని రెగ్యులర్/కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికపై నియమించడమయింది. వీరిలో 55 మంది నిపుణులు, 941 సిఎఎస్, 2384 మంది స్టాఫ్ నర్సులు, 148 మంది ఫార్మసిస్ట్, 81 మంది ల్యాబ్ టెక్నిషియన్స్, 41 మంది ఎంపి.హెచ్.ఎ (పు), 208 మంది నర్సింగ్ అర్డర్లీ, 185 మంది 4వ తరగతి సిబ్బంది ఉన్నారు.

మెడికల్, పారామెడికల్ మరియు నాన్ మెడికల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను జీతాలను పెంచడమయింది.

పనితీరు ఆధారంగా నెలకు రూ. 3000/- చొప్పున గౌరవ వేతనాన్ని నిర్ధారించి, పనితీరు ఆధారంగా నెలకు రూ. 3000/- పరిమితికి నెలకు మొత్తం రూ. 6000/-లకు ఆశా వర్కర్ల గౌరవ వేతానాన్ని పెంచడమయింది.

అవార్డులు (నాణ్యమైన సేవల గుర్తింపు)

జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో శాఖ 35 అవార్డులను అందుకుంది. కొన్ని గమనార్హ అవార్డులు : లీడర్ షిప్ అవార్డు – హెల్త్ కేర్ సమ్మిట్, ఎఫ్.ఐ.సి.సి.ఐ క్రింద 2017 కోసం ఎఫ్.ఐ.సి.సి.ఐ అవార్డు, స్కోచ్ ప్లాటినం అవార్డులు, గ్రామీణ సర్వీసులో ఉత్తమ ఐసిటి వినియోగం, రాష్ట్రం యొక్క సుదూర, చివరి మైలుకు ప్రజా ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తరించేందుకోసం విశిష్ట అవార్డు, ప్రధాన మంత్రి మాతృవందన యోజన (పిఎంఎంవివై) కోసం కోనియాడదగిన నిర్వహకుడు

– ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, క్లినిక్ ఇంజనీరింగ్ అమెరికన్ కాలేజ్ (ఏసిసిఇ) – 2018 అంతర్జాతీయ అవార్డు, 2017-ఇన్నోవేటివ్ మెడ్ టెక్ జోన్ అవార్డు (అంతర్జాతీయ లిస్టింగ్)

ముగింపు

1400 పైగా ప్రభుత్వ ఆసుపత్రులు మరియు 22 నూతన చర్యల మద్దతుతో పౌరులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను కల్పించడానికి మరియు రాష్ట్రాన్ని "ఆరోగ్య ఆంధ్ర"గా చేయడానికి హెచ్.ఎం &ఎఫ్.డబ్ల్యు శాఖ నిరంతరం కృషి చేస్తున్నది.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (కొండేపి) : ధన్యవాదాలు అధ్యక్షా, సీజనల్ వ్యాధులపై చర్చను ప్రారంభించేందుకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు మీడియాలో చూస్తే రోజూ ఒక రకమైన కథనాలు వస్తున్నాయి. ఈమధ్య కేజీహెచ్‌లో అంటువ్యాధులపై 'బారులు తీరిన జ్వర బాధితులు' (పేపర్ క్లిప్పింగ్ కాపీని చూపిస్తూ) అని ఒక క్యాప్షన్ మీడియాలో వచ్చింది. అదేవిధంగా 'పారిశుద్ధ్యంపై పహారా' (పేపర్ క్లిప్పింగ్ కాపీని చూపిస్తూ) అని, 'కరాసవలసకు అధికారులు క్యూ' (పేపర్ క్లిప్పింగ్ కాపీని చూపిస్తూ) అని వచ్చాయి. ఇటువంటి వార్తలన్నీ కూడా ఈమధ్య వస్తూ ఉంటే, వీటిపై మన ముఖ్యమంత్రి గారు స్పందించి, ఇంత నిర్లక్ష్యమా, మీ అలసత్వానికి సామాన్యులు బలి కావాలా అని సమీక్ష చేసినపుడు పరిస్థితిని మనం చూశాం. రెండు రోజుల్లో పరిస్థితిని చక్కదిద్దండి, లేదంటే నేనే గ్రామాల్లో పర్యటిస్తానని ముఖ్యమంత్రి గారు మాట్లాడారంటే ఈ సీజనల్ వ్యాధులు ఎంత తీవ్రంగా ఉన్నాయో మనకు అర్థం అవుతున్నాయి.

మా జిల్లాలో చూస్తే మొన్ననే 'అమ్మో అంతుచిక్కని వ్యాధి, గొంతు నొప్పితో మొదలై చావుతూ ముగుస్తుంది' (పేపర్ క్లిప్పింగ్ కాపీని చూపిస్తూ) అని కథనాలు పేపర్లో రావడం చూశాం. వీటన్నింటికి కారణం, ఈమధ్యకాలంలో రాష్ట్రంలో రెండు రకాల వాతావరణ పరిస్థితులున్నాయి. ఒక్కొక్క నెలలో, ఒక్కొక్క పరిస్థితుల్లో వ్యాధులు వచ్చే పరిస్థితులున్నాయి. మన సిబ్బంది Medical & Health Calendar ప్రకారం చేస్తున్నట్లైతే వీటిని మనం కంట్రోల్ చేసే పరిస్థితి ఉంది.

ఉత్తరాంధ్ర మూడు జిల్లాలతోపాటు, రెండు ఉభయ గోదావరి జిల్లాల్లో డెంగ్యూ కేసులు చాలా ఎక్కువగా ఉన్నాయి. గత సంవత్సరంలో స్టాటిస్టిక్స్ ప్రకారం తీసుకుంటే, పోయిన సంవత్సరం ఆగష్టు నాటికి రాష్ట్రంలో 1419 డెంగ్యూ కేసులు నమోదైతే, ఈ సంవత్సరం ఇప్పటివరకు 2,764 కేసులు నమోదయ్యాయి. ఉత్తరాంధ్ర ఉభయ గోదావరి జిల్లాల్లో పోయిన సంవత్సరం ఇప్పటివరకు 764 కేసులు నమోదైతే ఈ సంవత్సరం ఎనిమిది నెలల్లోనే 2,437 కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా మిగిలిన ఎనిమిది జిల్లాల్లో పోయిన సంవత్సరం 1157 కేసులు నమోదైతే ఈ సంవత్సరం 342 నమోదయ్యాయి. ఈ స్టాటిస్టిక్స్ చూసుకుంటే విపరీతంగా వర్షాలు పడిన ప్రాంతాల్లో ఎక్కడైతే నీటి నిల్వలు ఉన్నాయో, ఎక్కడైతే mosquitoes breed చేస్తున్నాయో, ఎక్కడైతే లార్వాలున్నాయో ఆ ప్రాంతాల్లో ఇటువంటి కేసులు ఎక్కువగా నమోదయ్యాయన్నది చాలా స్పష్టంగా అర్థం అవుతోంది. ఈ లార్వాల కంట్రోల్‌ను తీసుకున్నట్లైతే ఒక్క విశాఖపట్నం జిల్లాలో మనకి ఈ1939 కేసులు ఉన్నాయి.

Teaching Hospital KGH లో ఎక్కువమంది నమోదయ్యారని తెలియజేస్తున్నాను. వీటిని కంట్రోల్ చేయాలంటే దోమలు ఎక్కడైతే గుడ్లు పెడతాయో వాటిని ఎలిమినేషన్ చేసినట్లైతే కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంది. ప్రభుత్వంతోపాటు, అధికారులతోపాటు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్, హెల్త్ శాఖలతోపాటు ప్రజల సహకారం చాలా అవసరం. ప్రభుత్వపరంగా మనం చేసే అవగాహన కావచ్చు, వాళ్ల అవేర్‌నెస్ క్యాంపులన్నీ కూడా చేస్తూ, కాలువలు, మురుగులు క్లీన్ చేయించడం, spraying, fogging చేస్తున్నాం. కొన్ని ఇళ్లల్లో చొరవగా ఇళ్లలోకి వెళ్లి, ఆ ఇళ్లల్లో బ్రీడింగ్ సోర్సెస్ ఉన్నాయో వాటిని ఎలిమినేషన్ చేయకుండా, కొన్ని ఇళ్లు నెలల తరబడి మూసేసి ఉంటాయి, ఆ ప్రాంతాల్లో breading places క్లీన్ చేయకపోవడం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయన్న విషయాన్ని మనం గమనించాలి.

మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ వ్యాధుల వల్ల చనిపోయిన వారి సంఖ్య అధికారికంగా లెక్కలు తెలియడం లేదు కానీ, ఒక విషయాన్ని తీసుకుంటే మొన్న ఆంధ్రజ్యోతి న్యూస్ పేపర్‌లో ఒక కథనం వచ్చింది. ఈ కథనంలో విజయనగరం జిల్లాలో కరాసవలస గ్రామంలో ఒక అబ్బాయి స్థానిక శాసనసభ్యుడి దగ్గరకు వెళ్లి వారం రోజుల నుంచి నాకు జ్వర వస్తోంది, నాకు ఏదో అయిపోతోంది, నాకు వైద్యం చేయించండి అని అడిగిన తరువాత మూడు రోజులకు ఆ వ్యక్తి చనిపోయినట్లు న్యూస్ పేపర్లో పబ్లిష్ చేశారు. దీన్నిబట్టి చూస్తుంటే ఆ అబ్బాయికి వ్యాధి నిర్ధారణలో జరిగిన పొరపాటు వల్ల ప్రాణం బలి అయ్యిందని అర్థం అవుతోంది. సిబ్బంది కష్టపడుతున్నారు, preventive aspect లో చేస్తున్నారు కానీ పీహెచ్‌సీకి వచ్చిన తరువాత ఒకే వ్యక్తి రిపీటెడ్‌గా ఎందుకు వస్తున్నాడని నిర్ధారణ చేయకపోవడం లోపమే ఆ వ్యక్తి మరణానికి కారణమైందన్న విషయం మనం గమనించాలి.

ప్రభుత్వం సంచార వ్యాధి నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా Dengue, Malaria diagnosis చేస్తున్నప్పుడు ఇటువంటి కేసులు వస్తున్నాయి. మీకు కూడా తెలుసు, iceberg phenomenon తీసుకున్నప్పుడు టిప్ వచ్చి.. ఒక కేసు మృతి చెందితే ఆ ప్రాంతాల్లో ఎన్ని కేసులు ఉన్నాయన్నది సబ్‌మెర్సిబుల్‌గా మనం గమనించాల్సిన అవసరం ఉంది. ఆ అబ్బాయి చనిపోవడానికి కారణమైన వ్యాధి ఏ కారణం వల్ల డయాగ్నొసిస్ చేయలేకపోయారు కాబట్టి భవిష్యత్తులో ఇటువంటివి సంభవించకుండా ఉండాలంటే మన సిబ్బంది పూర్తి స్థాయిలో అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.

Preventive aspect లో మనం చేస్తున్నప్పుడు curative aspect.. అది Area Hospital, District Hospital, Teaching Hospital ల్లో అడ్మిట్ అయిన వెంటనే వ్యాధి నిర్ధారణ చేసి ఆ వ్యాధిని సంబంధిత అధికారులకు పంపించినట్లైతే ఈ వ్యాధిని వ్యాప్తి చేయకుండా కొత్తగా కేసులు నమోదు కాకుండా చేసుకోవాల్సిన అవకాశం కూడా ఉంది.

మలేరియా కేసుల విషయాన్ని చూస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా మలేరియా కేసులను గత సంవత్సరంతో పోల్చుకుంటే గణనీయంగా తగ్గింది. ఈవిధంగా చేసినందుకు ప్రభుత్వాన్ని, సిబ్బందిని అభినందించాల్సిన అవసరం ఉంది. పోయిన సంవత్సరం ఆగష్టు నాటికి 12,866 మలేరియా కేసులు నమోదైతే ఈ సంవత్సరం 4,645 కేసులు నమోదయ్యాయి. దీనిని జిల్లాల వారీగా తీసుకున్నప్పుడు 12 జిల్లాల్లో ఈ వ్యాధి తగ్గుముఖం పడితే మా ప్రకాశం జిల్లాలో మాత్రం 28 శాతం అధికంగా నమోదైంది. దీనికి కారణం మా జిల్లాల్లో మైనింగ్ జరుగుతోంది. సీమకుర్తి ప్రాంతంలో గెలాక్సీ గ్రానైట్ ఉంది. మైనింగ్ చేయడం వల్ల ఆ ఏరియాలో Mining Malaria and Industrial Malaria చాలా ఎక్కువగా ఉంది. వీటి నివారణకు ఇందాక ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు మాట్లాడారు. ఏదైతే మైనింగ్ చేస్తారో ఆ క్వారీ గుంతను పూడ్చాల్సిన బాధ్యత ఆ మైనింగ్ శాఖది. అది చేయలేనందువల్ల, ఈ చిన్న పొరపాటు వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. మా ప్రాంతంలో ఒడిశా సరిహద్దు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మనుషులు వచ్చి పనిచేస్తుంటారు, వారందరూ జాండీస్‌తో రిపోర్ట్ చేస్తారు. వారందరినీ చూస్తే మలేరియా కేసులు అర్థం అవుతాయి. ప్రజారోగ్య శాఖతోపాటు, వైద్యఆరోగ్య శాఖ, మైనింగ్ శాఖ కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఉంది.

మా ప్రాంతంలోనున్న ఎర్రగొండపాలెం ఏజెన్సీలో ఈమధ్య వర్షాలు కురిశాయి. ఈ ప్రాంతంలో ఈ వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి. Gamblee fish ను వదలడం అనేది డిపార్ట్‌మెంట్ చేస్తుంది, అవి చాలా తక్కువగా ఉన్నాయి, మైనింగ్ గుంతలు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ ఉన్న లార్వాలను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ఉంది.

మన ప్రభుత్వం అంటువ్యాధుల నివారణకు చాలా చర్యలు తీసుకుంటున్నది. బడ్జెట్ పరంగా తీసుకున్నట్లైతే రాష్ట్ర బడ్జెట్‌లో 4.4 శాతం రెవెన్యూ రాబడి లేకపోయినా ఈ శాఖకు కేటాయించిందంటే ముఖ్యమంత్రి గారికి వైద్య, ఆరోగ్య శాఖపై ఉన్న శ్రద్ధను మనం గమనించుకోవాలి. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా, ఆరోగ్యమే మహాభాగ్యమనే సంకల్పంతో ముందుకు పోతూ, మనం ఈ వైద్య ఆరోగ్య శాఖలో

వచ్చిన సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నాం. ఈరోజు టెక్నాలజీలను వాడుకుంటూ పోతున్నాం. ఈరోజు రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా మన ప్రభుత్వం ముందుకు వెళుతోంది.

ఒక్క విషయం తీసుకుంటే రాష్ట్రంలో అంటువ్యాధుల్లో కంట్రోల్ వచ్చినప్పటికి కూడా సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఇవ్వడంలో సిబ్బంది దగ్గర కొంత మందులు షార్టేజ్ ఉంది. ఈరోజు పీహెచ్‌సీల్లో ఇచ్చిన బడ్జెట్‌లో కావచ్చు, ఆ బడ్జెట్ అయిన వెంటనే మళ్లీ బడ్జెట్ తీసుకోవడం కోసం అనుమతులకు సెంట్రల్ లెవెల్‌లో చేసినందువల్ల వాళ్లు ఇవ్వలేకపోతున్నారు. Preventive measures లో ఫీల్డ్‌లో ఒకప్పుడు ఉన్న malaria spraying ఈరోజు కనిపించడం లేదు. ఇవి క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలుగా మనం గమనించుకోవాలి.

మనకు Teaching Hospitals లో కొత్తగా 570 పడకలు పెంచుతూ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

12.30 PM

పీజీ సీట్లను 1700కు పెంచినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈరోజు ఆసుపత్రిలో శుభ్రత కోసం రోజుకో బెడ్‌షీట్లు మారుస్తూ వాళ్లకు సేవలందించడం చూస్తున్నాం. ఈరోజు మన ప్రభుత్వం వచ్చిన తరువాత వైద్య, ఆరోగ్య శాఖకు కేటాయించిన బడ్జెట్‌ని 4వేల కోట్ల నుంచి ఎనిమిదివేల కోట్ల రూపాయలకు పెంచడం చాలా సంతోషం. Preventive aspects మన ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా చాలా మందికి రూ.2.50 లక్షల వరకూ ఉచిత వైద్యం చేస్తున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కాని జబ్బులకు మన ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చాలా మందిని ఆదుకుంటోంది. మనకు ఎన్టీఆర్ కేర్, ఆరోగ్య రక్ష ద్వారాను, అదేవిధంగా ఎన్టీఆర్ కేర్ ట్రస్టు ద్వారాను రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి మన ప్రభుత్వం కృషి చేస్తోంది. కిడ్నీ వ్యాదిగ్రస్తులకు ఉద్దానం ప్రాంతంలో ప్రత్యేకంగా కిడ్నీ కేర్‌ని సోంపేటలో ఏర్పాటు చేయడం, అదేవిధంగా మా ప్రాంతంలో కనిగిరి, మర్రిపూడిలో కిడ్నీ వ్యాదిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారు. మా ప్రాంతంలో కూడా డయాలసిస్ సెంటర్స్‌ని పెంచాల్సిన అవసరముంది. మన ప్రభుత్వం గ్రామ స్థాయిలో ప్రాథమికంగా సమాచారం తీసుకువచ్చి ఏజెన్సీకి అందిస్తారు. ఆ ఏజెన్సీ వాళ్లు వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యల్లో పాల్గొంటారు.

ఆశావర్కర్లకు నెలకు మూడు వేల రూపాయలు వేతనం ఇస్తూ, పనిని బట్టి పారితోషికం పెంచితే ఆరు వేల రూపాయలు వారికి వచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకున్నందుకు చాలా సంతోషం వ్యక్త పరుస్తున్నాను. ఇంకా ముఖ్యంగా మనకు డాక్టర్ల కొరత ఎక్కువగా ఉంది. పారా మెడికల్ సిబ్బంది కూడా చాలా తక్కువగా ఉన్నారు. ఈ డిపార్ట్‌మెంట్‌లో స్కిల్డ్ ఎంప్లాయిస్ అవసరం. ఇటువంటి పరిస్థితుల్లో కాంట్రాక్టు బేసిస్‌లో ఉన్న వాళ్లు కొంతమంది రెగ్యులరైజ్ చేయమని అడుగుతున్నారు, కానీ ఇంకా ఎక్కువ మందిని నియమించుకునే అవకాశం ఉంది. చాలా పిహెచ్‌సీల్లో సిబ్బంది విధులు నామమాత్రంగానే ఉన్నాయి. వీళ్లందరినీ కూడా మనం భర్తీ చేసుకునే అవసరముంది. దీంతోపాటు 101 వాహనాలను డెంగ్యూ, మలేరియా కేసుల కోసం ప్రత్యేకంగా diagnosis కిట్స్ ఇచ్చినా కూడా వాటి సేవలు పూర్తి స్థాయిలో గ్రామీణులకు, అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి రావడం లేదు, కొన్ని ప్రాంతాలకు మాత్రమే వెళుతున్నాయి. ఎక్కడైతే ఆ ప్రాంతాలకు వెహికల్ ఇవ్వలేని పరిస్థితి ఉంటుందో ఆప్రాంతానికి కిట్ తీసుకొని వెళ్లి diagnosis చేసినట్లయితే వీటిని మనం పూర్తిగా అరికట్టే అవకాశముంటుందని తెలియజేస్తున్నాను. ఈ మధ్య కాలంలో మన ప్రభుత్వం టూ వీలర్ అంబులెన్సులను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. ఎక్కడైతే మారుమూల ప్రాంతాల్లో ఫోర్ వీలర్ అంబులెన్సులు వెళ్లటానికి అవకాశం లేదో ఆ ప్రాంతాల్లో సర్వీసు చేయడం కోసం టూ వీలర్ అంబులెన్సులను ఇచ్చారు. ఈమధ్య ఏజెన్సీ ప్రాంతాల్లో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒక కర్ర డోలులో ఆ మహిళను తీసుకురావడం, ప్రసవించడం. ఈరోజుకి మనం టూ వీలర్ అంబులెన్సుని తీసుకువచ్చినప్పటికీ అవి అందలేదంటే ప్రజలకు వీటిమీద అవగాహన తక్కువ ఉంది. వైద్య ఆరోగ్య శాఖలో వ్యాధులను అరికట్టాలంటే curative కాకుండా preventive గా అవగాహన కల్పించవలసిన అవసరముంది. ఈ అవగాహనను ప్రతీ ఇంటికి చేరే విధంగా ప్రభుత్వం ముఖ్యంగా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, వీళ్లందరూ కూడా కలిసి చేసినట్లయితే మనం ఈ వ్యాధులను అరికడతాం. ముఖ్యమంత్రిగారి కృషి వల్ల, ముఖ్యమంత్రిగారి చొరవతో సమీక్ష చేసిన తరువాత ఈ కేసుల నమోదు చాలా తగ్గిపోయింది. ఇందాక చెప్పినట్లుగా మా ప్రాంతంలో "అమ్మో అంతు చిక్కని వ్యాధి" అని చెప్పి తర్లపాడు మండలంలో జరిగింది. ఇది గొంతునొప్పితో మొదలై మృత్యువడికి చేరారని చెప్పారు. దీనిని స్థానికంగా ఎప్పుడూ డిప్తీరియా అని చెప్పి అనుమానం వస్తోంది. వాస్తవంగా డిప్తీరియా ఉందని అనుకోవడం లేదు గానీ వీళ్లందరూ కూడా గంగిరెద్దుల కుటుంబానికి చెందినవాళ్లు. మూడు కుటుంబాల్లో ఇలా జరిగింది. అందులో ఐదుగురు చిన్నారులు కూడా చనిపోయినట్టు వస్తోంది. దీని మీద కూడా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఏ వ్యాధి అయినా కూడా డయాగ్నోస్ చేయడంలో జాప్యాన్ని నివారించి ప్రజల్లో

భయాందోళనలు తొలగించి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అనకాపల్లి)ః అధ్యక్షా, ఈ సీజనల్ వ్యాధులకు సంబంధించి ఈరోజు సీజన్ వారీగా అనేక రకాలైన వ్యాధులు రావడం, ప్రజలందరూ వ్యాధుల భారిన పడటం జరుగుతోంది. ఏదైతే గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ స్థాయి గానీ, మున్సిపల్ వార్డు స్థాయిల్లో గానీ, పారిశుధ్యం గాని డ్రైనేజీ కావొచ్చు, నీరు నిలవ ఉండే చిన్న చిన్న నీటికుంటలు కావొచ్చు, లేకుంటే ప్లాస్టిక్ బ్యాగులు గానీ మెటీరియల్‌ని విరివిగా వాడుతున్నారో దాన్ని ఎప్పుడూ కూడా క్రమంలో శుద్ధిచేయకపోవడం వల్ల ఈరోజు దోమలన్నీ పెరిగిపోయి ఏ సీజన్ వచ్చినా కూడా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వర్షాకాలంలో దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి. నా నియోజకవర్గంలో మలేరియా చూసినట్లయితే తాడికొండ అనే గ్రామంలో సుమారు 60కుటుంబాలు ఈ మలేరియా వ్యాధితో బాధపడుతున్నాయి. మొన్న కూడా నేను ఆ ప్రాంతాన్ని సందర్శించాను. అంతకుముందు అలాగే సన్నవిల్లి గ్రామంలో కూడా పోయిన సీజన్‌లో ఇదే ఇష్యూ జరిగింది. ఎందుకంటే ఈ సిబ్బంది ఎవరైతే ఉన్నారో, గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న సిబ్బంది, లేకుంటే మెడికల్ డిపార్ట్‌మెంట్ స్థాయి సిబ్బంది గానీ మొదట "preventive better than cure" అనే విధానాన్ని తీసుకుంటే ఈ వ్యాధులు ప్రబలే విషయం తగ్గుతుంది. రాష్ట్ర స్థాయిలో చూసుకుంటే ఎప్పుడూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పరిపాలనలో ఉన్నా ఆయన తీసుకునే శ్రద్ధలో 20సంవత్సరాల క్రితం ఆయన ప్రవేశ పెట్టిన "క్లీన్ అండ్ గ్రీన్" లో ఈ తుప్పలు, అన్ని గ్రామాలు క్లీన్ చేయడం గానీ ఇది అసలైనటువంటి ఆరోగ్య సూత్రానికి మంచి విధానం. అది కాకుండా దోమలపై దండయాత్రగానీ ముఖ్యమంత్రిగారి స్థాయిలో, మంత్రుల స్థాయిలో ఇవన్నీ చేస్తున్నారు. ఏదైతే పై స్థాయిలో చేస్తున్నారో సమర్థత, అంత శ్రద్ధ, రెండూ కూడా గ్రామ పంచాయతీకి సంబంధించి కింద స్థాయిలో ఉండే ఈ పారిశుద్య సిబ్బంది, మున్సిపాలిటిలో ఉండే కింద స్థాయి సిబ్బంది, లేకుంటే హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో కింది స్థాయిలో ఈ సిబ్బంది ఉన్నారో వీళ్లు ఒక ఊరులో సమష్టిగా పీరియాడికల్‌గా శుభ్రంగా ఉందా లేదా, ఎక్కడెక్కడ చెత్త ఉంది, ఎక్కడెక్కడ ఈ దోమలు బలపడటానికి ఆస్కారం ఉంది, ఇలాంటి మీజర్స్ అన్నీ తీసుకోకపోవడం వల్లే ఈ వ్యాధులు రావడానికి కారణం. ఎప్పటి నుంచో, వేల సంవత్సరాల నుంచి జబ్బులు రావడం కామన్. కానీ ఇటీవల కాలంలో బాగా పెరగడానికి మా జిల్లా చూసుకుంటే.... తూర్పు గోదావరిలో గానీ, విశాఖపట్నంలో గానీ ఈ డెంగీ, మలేరియా వ్యాధులు ఇవి చాలా ఉన్నాయి. 2017వ సంవత్సరంలో విశాఖపట్నం జిల్లాలో 3,966 కేసులు ఉంటే తూర్పు గోదావరి

జిల్లాలో 4,614 కేసులు. అదే ఈ సంవత్సరం చూస్తే 1752కి తగ్గింది. అదే తూర్పు గోదావరి జిల్లాలో చూస్తే 1340కి తగ్గింది. అంటే మలేరియా విషయానికి వస్తే మా జిల్లాలో ఎక్కువ ఉంది. అందుకనే ఇవాళ రాష్ట్రంలో చూసినట్లయితే 2014–15లో వైద్య రంగానికి కేటాయించిన బడ్జెట్ చూస్తే సుమారు 4387కోట్ల రూపాయలు ఈ వైద్య రంగానికి కేటాయించారు. ఇప్పుడు చూసుకుంటే అది రెండింతలు చేసి రూ.8,463కోట్లకు పెంచారు. అంటే బడ్జెట్ ఎంత పెంచినా, ఎంత పట్టుదల ఉన్నా, గ్రామీణ స్థాయిలో, పట్టణ స్థాయిలో, వార్డు స్థాయిలో అవసరమైన కొత్త నిబంధనలు గాని, కొత్త సిస్టంగానీ, రెండు డిపార్ట్‌మెంట్‌లూ కలిసి మున్సిపల్ డిపార్ట్‌మెంట్, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్, ఆరోగ్య శాఖ గానీ ఒక ప్రత్యేక ప్రోగ్రాం కింద ఇన్నోవేటివ్‌గా తీసుకుంటే గానీ ఇవి నివారణ కావు. ఎందుకంటే వాడేసిన టైర్లుగానీ, లేకుంటే కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ సంచుల్లో ఉన్న వ్యర్థాలను తరోగా తరలించకపోవడమే ఈ సీజనల్ వ్యాధులకు కారణం.

ఏదైతే డ్రింకింగ్ వాటర్ ఉందో అది నీటితో కలుషితం కావడం వల్ల తద్వారా ఇవి వస్తున్నాయి. డ్రింకింగ్ వాటర్ చూసినప్పుడు, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు చూసుకుంటే వాళ్లు ఈ డ్రింకింగ్ వాటర్‌కి సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో ఏరోజూ చర్యలు తీసుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ పంచాయతీరాజ్ శాఖామంత్రిగారు ఇప్పుడు ప్రతీ నియోజకవర్గానికి సుమారు రూ.100నుంచి రూ.150కోట్ల రూపాయలను డ్రికింగ్ వాటర్‌ని సమగ్రంగా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా భవిష్యత్తులో నివారణ అవుతుంది. గత ప్రభుత్వంలో జరిగిన వైఫల్యం ఈ ప్రభుత్వాన్ని వెంటాడే పరిస్థితి ఈ వ్యాధుల్లో ఉందంటే ఇదీ ఈ రాష్ట్ర పరిస్థితి. ఇంతవరకు చూస్తే ఈ పని తీరులో ఆరోగ్య శాఖ గానీ, మిగిలిన శాఖల పనితీరు గానీ చూస్తే ఇవాళ అంతర్జాతీయ స్థాయిలో, జాతీయ స్థాయిలో సుమారు 35 అవార్డులు ప్రభుత్వానికి వచ్చాయంటే ఈ రంగంలో ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళుతుందన్నది ఇవాళ ముఖ్యమైన విషయం.

మ.12.40

కొత్త రాష్ట్రంలో ఏమి చేయాలన్నా మనకు నిధులు కావాలి. మనది కొత్త రాష్ట్రం కాబట్టి మన వద్ద నిధులు లేవు. లోటు బడ్జెట్ ఉన్న ఈ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా, అన్ని విధాలుగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నా రాష్ట్రంలోని గ్రామీణ స్థాయిలో, మునిసిపల్ స్థాయిలలో దోమలు ఇతర కీటకాల నివారణ, డ్రెయినేజ్, పారిశుద్ధ్యం చేపట్టాలంటే కేంద్ర ప్రభుత్వంనుంచి రాష్ట్రానికి నిధులు రావలసి ఉంది. కానీ కేంద్రం మాత్రం రాష్ట్రాన్ని వేధింపులకు గురిచేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు ఉద్దేశపూర్వకంగా నిధులు ఇవ్వకూడదనే ఆలోచనతో కేంద్రం వ్యవహరిస్తున్నదని వారి చర్యలు స్పష్టంగా కనబడుతున్నాయి.

విశాఖపట్నంలో మెడ్‌టెక్ జోన్‌కు రూ.20వేల కోట్లు ఇస్తామని కేవలం రూ.2000కోట్లు మాత్రమే ఇచ్చింది. ఈ రాష్ట్రం ఇంకా కొత్త రాష్ట్రం కావున మెరుగైన సదుపాయాలు ఇవ్వాలంటే వెనుకబడిన రాష్ట్రం కాబట్టి నిధులు లేవు. వైద్యకళాశాలల అభివృద్ధికి రూ.240కోట్లు ఇస్తామని చెప్పిన కేంద్రం కేవలం రూ.56కోట్లు మాత్రమే ఇచ్చింది. ఈఎస్ఐ ఆసుపత్రులకు రూ.400కోట్లు ఇస్తామని చెప్పి కేవలం రూ.25కోట్లు మాత్రమే ఇచ్చింది.

విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాదులోని నిమ్స్ తరహా ప్రభుత్వాసుపత్రి లేదు. వైద్యం అత్యవసరమైనది. ప్రధాన ప్రతిపక్షపార్టీ వైఎస్సార్‌సీపీ, భారతీయ జనతా పార్టీ సభ్యులు బయట మాట్లాడుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఎమర్జెన్సీ శాఖ కాబట్టి నివారణ చర్యలు బాగా తీసుకోవాలి, ప్రజలను కాపాడాలని చెబుతున్నారు. అలా చెబుతున్నారు కానీ కేంద్రం నుంచి నిధులు తేవాలని మాత్రం వారు చెప్పడంలేదు. అలా నిధులు ఇవ్వని కేంద్ర ప్రభుత్వాన్ని ఒక్క మాట కూడా అనడంలేదు. అమరావతి రాజధాని నిర్మాణం ఎంత వేగంగా జరుగుతున్నదో అందరికీ తెలుసు. రాజధాని నిర్మాణ పనులను ఎంతో వేగవంతంగా చేస్తున్న ముఖ్యమంత్రిగారిని వైస్సార్‌సీపీ, భారతీయ జనతా పార్టీ సభ్యులు మంగళగిరిలో నిర్మిస్తున్న ఎయిమ్స్ ఆసుపత్రికి సకాలంలో నిధులిచ్చి ఎందుకు పూర్తిచేయడం లేదో చెప్పాల్సిన బాధ్యత ఆ రెండు పార్టీలపై ఉంది. అన్ని రకాలుగా వైద్యరంగాన్ని బలోపేతం చేయడానికి ఈ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను రాష్ట్ర ప్రజలందరూ మెచ్చుకుంటున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ప్రభుత్వాసుపత్రులను ప్రజలు ఎలా వినియోగించుకున్నారో చూస్తే, ఉదాహరణకు మా అమలాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం రోజుకు 60మంది మాత్రమే ఓ.పి. రోగులు వచ్చేవారు. అసలు ఇన్‌పేషెంట్‌కు ఆస్కారం లేదు.

చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంవలన ప్రస్తుతం అమలాపురం ఆసుపత్రికి రోజుకు 600 మంది బయటిరోగులు వచ్చి చికిత్స పొందుతున్నారు. అదే విధంగా భారీస్థాయిలో ఆ ఆసుపత్రిలో ఆపరేషన్లు కూడా జరుగుతున్నాయి. ఆ ఆసుపత్రిలో అనస్థీషియస్టును కూడా నియమించలేని అప్పటి అసమర్థ కాంగ్రెస్ పాలన నుంచి ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన కొన్ని నియమనిబంధనల వలన ఆ ఆసుపత్రి ప్రస్తుతం మొదటి స్థానానికి వచ్చిందంటే కేవలం తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో, చంద్రబాబు నాయుడిగారి పాలనలో వైద్యఆరోగ్యశాఖలో చేసిన సంస్కరణల వలనే ఆ ఆసుపత్రికి మొదటిస్థానం వచ్చింది. అందువలన రాష్ట్రంలోని ప్రజలందరూ సంతోషంతో ఉన్నారు. క్లోరినేషన్ పరంగా గానీ, ఇతరత్రా చాలా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. నేను శాసనసభ్యునిగా గమనించినదేమంటే ప్రభుత్వం పై స్థాయిలో అద్భుతంగా పనిచేస్తున్నది గానీ కింది స్థాయిలోని ఉద్యోగులు, స్థానిక నాయకులు కృషి చేస్తేనే మనం అద్భుత ఫలితాలు సాధించగలం. కాబట్టి దీనిని ప్రత్యేక కార్యక్రమంగా తీసుకోవాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి (డా.)కె.మృణాళిని (చీపురుపల్లి)ః అధ్యక్షా, ఈరోజు సీజనల్ వ్యాధులపైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రజలకు భయాందోళనలను కలిగిస్తున్నది డెంగీ జ్వరం. డెంగీ జ్వరం రావడంవలన ప్రతి ఒక్కరిలో భయం కలుగుతున్నది. డెంగీ వ్యాధి వస్తే మరణిస్తారనే భయం ప్రజలలో కలుగుతున్నది. కానీ అది వాస్తవం కాదు. డెంగీ జ్వరం వచ్చినవారందయా మరణించే పరిస్థితి లేదు. డెంగీ జ్వరం వస్తే దానినుంచి బయటపడడానికి 99శాతం అవకాశముంది. డెంగీ జ్వరం రాగానే డాక్టర్లను సంప్రదించడం, అవసరమైతే ఆసుపత్రిలో చేరాలి. డెంగీ వ్యాధి వస్తే సెల్స్‌లోనుంచి నీరు వెళ్లిపోయే పరిస్థితి వస్తుంది. అందువలన డెంగీ జ్వరం వచ్చినవారికి నీరు ఎక్కువగా తాగించడం, ఐవి ఫ్లూయిడ్స్ ఎక్కువగా ఇవ్వడం వలన వారికి ఆ జ్వరం తగ్గించడానికి అవకాశాలున్నాయి. సీజనల్ వ్యాధులు ఎక్కువగా జూన్ నుంచి సెప్టెంబర్ నెల వరకు వర్షాలు ఎక్కువగా పడడంవలన అలాంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా చూస్తే చికున్‌గున్యా, స్వైన్‌ఫ్లూ, డెంగీ జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయి. వాటిని నివారించడానికి ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో అన్ని చర్యలూ చేపడుతున్నారు. ముఖ్యమంత్రిగారి నిరంతర పర్యవేక్షణలో రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య శాఖాధికారులందరూ ఎవరూ డెంగీ వ్యాధి బారినపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. గ్రామీణ స్థాయిలోని చిన్న అధికారులందరూ సమన్వయం చేసుకొని డెంగీ వ్యాధికి గురైన వారిని వెంటనే ఆసుపత్రులలో చేర్చడంవలన వారికి చికిత్స అందిస్తున్నారు. వారికి అవసరమైన ఓరల్, ఐవి ఫ్లూయిడ్స్ కూడా గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంచి రోగులకు చికిత్స అందించడం జరుగుతున్నది. Prevention is better than cure అన్నట్లుగా రోగాలు వచ్చినపుడు వైద్య ఆరోగ్యశాఖపైన, ప్రజాప్రతినిధులమైన మనందరి మీద ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. గ్రామస్థాయిలో కానీ, పట్టణ స్థాయిలో ఇలాంటి వ్యాధులు రావడానికి మూలకారణం పారిశుద్ధ్య లోపం. ప్రధానంగా గ్రామాలు, పట్టణాలలో పారిశుద్ధ్యాన్ని చక్కగా నిర్వహిస్తే ఇలాంటి వ్యాధులను రాకుండా నిరోధించవచ్చు. ముఖ్యమంత్రిగారు, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు చెప్పినట్లుగా ప్రతి గ్రామంలో రోజుకొక కార్యక్రమం నిర్వహిస్తే అనగా డ్రెయిన్లు శుభ్రం చేయడం, ఓడిఎఫ్ అమలుచేయడం, ఓవర్‌హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, చెత్తను సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు తరలించడం జరిగితే వ్యాధికారక దోమలను నివారించవచ్చు. అదేవిధంగా తాగునీటిద్వారా వచ్చే కలరా, టైఫాయిడ్ వంటి రోగాలనుంచి కూడా నివారించవచ్చు.

గ్రామ పంచాయతీలకు 13వ, 14వ ఆర్థిక సంఘంద్వారా నేరుగా వచ్చే 30శాతం నిధులను సక్రమంగా వినియోగిస్తే నూరు శాతం వీటిని నియంత్రించడానికి అవకాశం ఉంటుంది. ఆవిధంగా గ్రామాలు, పట్టణాలలో పారిశుద్ధ్యం గురించి ఆలోచించాలి. గత ప్రభుత్వ కాలంలో వైద్య ఆరోగ్య శాఖ బడ్జెట్ కేవలం రూ.4300కోట్లు ఉంటే మన ప్రభుత్వం వచ్చిన తరవాత దానిని 2018–19లో రూ.8400కోట్లకు ఆ శాఖకు బడ్జెట్ పెంచడం జరిగింది. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా చికిత్స పొందుతున్నవారికి ఈ బడ్జెట్‌లో రూ.4700కోట్లు కేటాయించడం జరిగింది. దారిద్ర్య రేఖకు

దిగువనున్నవారే కాకుండా ఎగువన ఉన్నవారు కూడా నెలకు రూ.100లు ఆరోగ్యరక్ష ద్వారా చెల్లిస్తే కార్పోరేట్ ఆసుపత్రులలో రెండు లక్షల రూపాయలవరకు చికిత్స పొందే అవకాశం ఉంది. జ్వరాల నియంత్రణకు కేవలం సబ్‌సెంటర్లు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులే కాకుండా 108 వాహనాలను కూడా డెంగీ క్లినిక్‌లుగా మార్చి గ్రామాలకు ఆ వాహనాలు వెళ్లి డెంగీ వ్యాధికి మందులు ఇచ్చే పరిస్థితి ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో సీజనల్ వ్యాధులను నియంత్రిస్తూ, వైద్య ఆరోగ్యశాఖకు అవసరవమైన నిధులను నూరుశాతం ఇస్తూ ఉన్నత విద్య, ఉత్తమ వైద్యం అనే నినాదంతో ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఆ విధంగా ప్రభుత్వం కృషి చేయడంవలన మనకు రాష్ట్ర స్థాయిలో అనేక ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగుపరచడం జరుగుతున్నది. పిహెచ్‌సీలు, సబ్‌సెంటర్లు, ప్రభుత్వాసుపత్రులు, కెజిహెచ్ లాంటి రాష్ట్ర స్థాయి ఆసుపత్రులలోని రోగులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ సీట్లు గతంలో వందల సంఖ్యలో ఉంటే వాటిని ప్రస్తుతం వేల సంఖ్యకు పెంచారు. గతంలో ఐటీని ముఖ్యమంత్రిగారు చాలా ప్రోత్సహించారు. ఇపుడు వైద్య రంగాన్ని ఆ విధంగా ప్రమోట్ చేస్తూ ముందుకు తీసుకెళుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి దక్కుతుంది.

12.50 PM

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఈరోజు సీజనల్ వ్యాధులను అదుపు చేసే బాధ్యతను పూర్తి స్థాయిలో వైద్య, ఆరోగ్యశాఖ తీసుకుని నియంత్రిస్తున్నది. దీనికోసం ఎవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదు. కానీ జ్వరాలు రాకుండా ఉండటానికి మనం తీసుకోవలసిన క్షేత్రస్థాయి జాగ్రత్తలు కచ్చితంగా పారిశుద్ధ్యం పైన తీసుకుంటే గనుక రాబోయే రోజుల్లో సీజనల్ వ్యాధులనేవే కాకుండా ఏ విధంగా అయితే గతంలో స్మాల్‌పాక్స్, చికెన్‌పాక్స్ ఇలాంటి వాటిని (బెల్) మనం అదుపు చేశామో అదే విధంగా సీజనల్ వ్యాధులను కూడా అదుపు చేసే స్థాయికి మన రాష్ట్ర ప్రభుత్వం వెళుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.కె.అప్పల నాయుడు (గజపతినగరం)ః అధ్యక్షా, మన ప్రభుత్వం ఏర్పడిన తరువాత గడచిన నాలుగు సంవత్సరాల్లో ప్రజలు ఎంతో భరోసాతో ఉన్నారు. ఈ వైద్య, ఆరోగ్య శాఖలో తీసుకున్న జాగ్రత్తల వలన నాలుగు సంవత్సరాల్లో ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారు. అలాగే ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా సుమారుగా రూ.8463 కోట్లు కేటాయింపులు జరగడం, జాతీయ స్థాయిలో కూడా మన వైద్య, ఆరోగ్య శాఖకు 35 అవార్డులు రావడం, మనమందరం గర్వించవలసిన సమయంలో ఈ ఏడాది ఏవైతే సీజనల్ వ్యాధులున్నాయో కొంచెం అధికంగానే వచ్చాయని చెప్పుకోవచ్చు. మరీ ముఖ్యంగా మా విజయనగరం జిల్లాలో మలేరియా కేసులు 297 నమోదయితే, డెంగ్యూ కేసులు సుమారు 85వరకూ రికార్డుల్లో చెబుతున్నారు. కాకపోతే గ్రామాల్లో చూస్తే కేసులు అధికంగానే ఉన్నాయి. ఈరోజు మేమందరం గ్రామదర్శిని, గ్రామ వికాసం కార్యక్రమం కోసం గ్రామంలో ఉండే ప్రతీ ఇంటికి వెళ్లి చూస్తే ప్రతీ ఇంటిలో

కూడా ఒకటి, లేదా రెండు జ్వరం తాలూకు కేసులు ఉండటం మాత్రం వాస్తవం. అయితే గ్రామ స్థాయిలో ఈ కేసులు ఉండటం, అవేర్‌నెస్ క్యాంపులు పెట్టడం, మెడికల్ క్యాంపులు పెట్టడం ఇవన్నీ చేస్తున్నా సరే క్యుమ్యులేటివ్‌గా కన్వర్జెన్స్‌తో ఆయా శాఖలు పనిచేయకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు.

అధ్యక్షా, ఈరోజు విజయనగరం జిల్లాలో ప్రైవేటు నర్సింగ్‌హోమ్‌ల్లో కూడా చూస్తే జ్వరం కేసులు చాలా ఉన్నాయి. అయితే జ్వరంతో ఉన్న కేసులన్నీ మలేరియా గాని, డెంగ్యూ కేసులని గానీ చెప్పలేము. కానీ కొన్ని పత్రికల్లో వస్తున్న వార్తల వలన ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు గానీ నిజానికి అన్ని మలేరియా, డెంగ్యూ కేసులైతే లేవు. అలాగే ఫీల్డులో కూడా డాక్టర్లు ఎలర్ట్‌గా ఉండటం కూడా చూశాం. మెడికల్ క్యాంపులు కూడా మా జిల్లాలో పెట్టి సాధ్యమైనంత వరకూ అవేర్‌నెస్ కలిగించి కేసులను తగ్గించడానికి మెడికల్ సిబ్బంది వాళ్ల వంతు ప్రయత్నం వాళ్లు చేస్తున్నారు. అధ్యక్షా, డెంగ్యూ కేసుల గురించి ఒకసారి మాట్లాడాల్సి వస్తే ఈ డెంగ్యూ ఫీవర్‌ని గుర్తించడానికి ఎలిసా టెస్టు అయితే మనం తప్పనిసరిగా తీసుకుంటాం. ఆ విషయం తమరికి కూడా తెలుసు. అలాంటి పరీక్షలు చేయడానికి మనం ఏదైనా అవకాశం ఉంటే సిహెచ్‌సి లెవల్లో గానీ, పిహెచ్‌సీ లెవల్లో గానీ సిబ్బంది అయితే ఉన్నారు. అలాంటి సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించగలిగితే మనం త్వరితగతిన ఆ కేసులను గుర్తించి మనం వాటికి సత్వరమైన చికిత్స ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఎందువల్లనంటే ఈరోజు అన్ని స్టేజెస్‌లో ఇన్‌స్టిట్యూషన్స్ గాని, జిల్లా హెడ్‌క్వార్టర్ ఆసుపత్రి గానీ, సిహెచ్‌సీ, పిహెచ్‌సీల్లో గానీ మనకు డాక్టర్లున్నారు. వారితోబాటు డయాగ్నోస్టిక్ సెంటర్లున్నాయి. ఆ సెంటర్లలో ల్యాబ్ టెక్నీషియన్లున్నారు. అయితే కన్ఫర్మేషన్ టెస్టులు చేయాల్సింది కొన్ని ప్లేసుల్లో సిహెచ్‌సీల్లో, పిహెచ్‌సీల్లో కూడా మనం ఎక్విప్‌మెంటు ప్రొవైడ్ చేయగలిగితే మనం త్వరితగతిన డెంగ్యూ, మలేరియా కేసులను అరికట్టడానికి అవకాశం ఉంటుందని మీద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఇటీవల దురదృష్టకరం ఏమిటంటే సాలూరు అనే ఏరియాలో ఎక్కువ మంది పిల్లలు అక్కడ జ్వరంతో బాధపడుతుండటం వలన, ఒకేసారి కేసులు ఎక్కువైతే బెడ్ కెపాసిటీని మించి వస్తే వైద్యం చేయం అని అనలేరు గానీ, వరండాలో కేసులు పెట్టారని కొన్ని పత్రికల్లో రాయడం మాత్రం కరెక్టు కాదు. అక్కడుండే కేసులన్నీ కూడా డాక్టర్లు చికిత్సనందించడం వారిని ఆదుకోవడం కూడా జరుగుతున్నది. ఏదేమైనా సరే మెడికల్ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది ఒక కన్వర్జెన్స్‌తో మీటింగులను పెట్టుకుని ముందుకు తీసుకువెళితే కచ్చితంగా భవిష్యత్తులో ఈ జ్వరాలను మనం తగ్గించగలుగుతామని మీద్వారా ప్రభుత్వానికి తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, దోమల బ్రీడింగ్ సెంటర్లను తగ్గించాలంటే ఇప్పుడున్న ఫాగింగ్ మెషీన్స్ అవసరం. మనం ఈరోజు గ్రామాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొరకు కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మంత్రి గారు అన్నీ ఇస్తున్నారు. వాటితోబాటు ఈ ఫాగింగ్ మెషీన్స్ కూడా ఇవ్వగలిగితే భవిష్యత్తులో అలాంటి బ్రీడింగ్ సెంటర్లన్నీ నిర్మూలించి భవిష్యత్తులో ఆ జ్వరాలను కూడా తగ్గించాల్సిన పరిస్థితి ఉంటుందని మీద్వారా

తెలియచేసుకుంటూ ముఖ్యంగా విజయనగరం జిల్లాలో డెంగ్యూ కేసులు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి విజయనగరం జిల్లాను కూడా మెడికల్ ఎమర్జన్సీని ప్రకటించి తక్షణమే దాంట్లో ఇన్‌స్టిట్యూషన్స్‌గానీ, ఐఎంయూలు గాని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గాని, ఇండియన్ హాస్పిటల్ అసోసియేషన్ గానీ వీళ్లందర్నీ ఇన్‌క్లూడ్ చేస్తే వార్‌ఫుట్ బేసిస్‌లో మనం ఈ జ్వరాలను తగ్గించడం జరుగుతుంది. అధ్యక్షా, నేను కూడా జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని నాలుగైదు రోజులు అన్ని ఏరియాలు తిరిగితే నేను కూడా మూడు రోజులు జ్వరంతో బాధపడి హాస్పటలైజ్ అవడం, ప్రాక్టికల్‌గా అవన్నీ చూసి వచ్చాను. ఈరోజు అక్కడుండే సిబ్బందిని కూడా డిఎం అండ్ హెచ్‌ఒని, డిసిహెచ్‌ఎస్‌ని అందర్నీ అలర్ట్ చేశాను. అయినా సరే వాళ్ల అలసత్వం వలన ఆ జిల్లాలో జ్వరాల సంఖ్య పెరిగింది. భవిష్యత్తులో ఇలాంటివి రాకుండా ఉండాలంటే ఆరోగ్య శాఖ, గ్రామీణ శాఖ రెండూ కూడా కన్వర్జన్స్ పెట్టుకుని భవిష్యత్తులో ఇలాంటి సందర్భం రాకుండా చూసుకోవలసిన బాధ్యత ఉందని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు)ః ధన్యవాదాలు అధ్యక్ష. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో, వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో సుమారుగా 7507 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1143 కమ్యూనిటీ హెల్తు సెంటర్లు, ముఖ్యంగా విశాఖ నగరంలో ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు కూడా చాలా చక్కగా నిర్వహించడం జరుగుతోంది. కానీ సాధారణంగా ఈ వర్షాకాలం సీజనులో ఈ సీజనల్ వ్యాధులు ఎక్కువగా విజృంభిస్తుంటాయి. ముఖ్యంగా వాటిలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్ గానీ వీటిన్నింటితో బాటు విశాఖ నగరంలో ముఖ్యంగా వైరల్ ఫీవర్లు చాలా ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా ఈ సీజనల్ వ్యాధులు నీటి సరఫరా విషయంలో గాని, నీరు నిలువ ఉండటం వలన గానీ, మెయిన్ నీటి కుంటల్లో నీరు నిలువ ఉండటం వలన ఎక్కువగా వస్తుంటాయి. పారిశుధ్య లోపం ఉన్నప్పుడు ఎక్కువగా వస్తుంటాయి. ముఖ్యంగా ఈ సీజనల్ వ్యాధులు దోమల వలన వస్తుంటాయి. దోమలపై దండయాత్ర కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది. కానీ యాంటీ లార్వా కార్యక్రమం కూడా విస్తృతంగా చేయవలసిన అవసరముంది. ఇంటి పరిసరాల్లోనే కాకుండా ఇంటి లోపల కూడా ఈ దోమల మందు స్ప్రే చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

1.00 PM

ముఖ్యంగా మా విశాఖనగరంలో, విశాఖపట్నం జిల్లాలో 13 జిల్లాల కంటే కూడా చాలా ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. 2017వ సంవత్సరలో జనవరి నుంచి ఆగష్టు వరకు 203 కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం జనవరి నుండి ఆగష్టు లోపు వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుమారు 1939 కేసులు నమోదు కావడం జరిగింది. ఇవే కాకుండా ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా అనేక డెంగ్యూ కేసులు

నమోదు కావడం జరిగింది. వీటి వలన ప్రజలు ఎక్కువగా భయాందోళనలకు గురవుతున్నారు. మనం అవగాహనా సదస్సులను ఏర్పాటు చేసి, ప్రజల్లో భయాందోళనలను లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. మొన్న శనివారం నాడు ప్రిన్సిపల్ సెక్రెటరీ గారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ గారి ఆఫీసులో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి తగిన చర్యలను తీసుకోవడం జరిగింది. డెంగ్యూ కేసులు అయితే పెరిగాయి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మలేరియా కేసులు సగం వరకు తగ్గుముఖం పాట్టాయి. దీని మీద తగు చర్యలను తీసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి బాల సురక్షా స్కీము ద్వారా 8 ఏళ్ల లోపు చిన్నారులకు అనేక వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించడంతోబాటు ఉచితంగా మందులను పంపిణీ చేయడం కూడా జరుగుతోంది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.2500లు పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే తలసేమియా, సికిల్‌సెల్ అనే వ్యాధులను ఎన్‌టిఆర్ వైద్య సేవలో చేర్చడం జరిగింది. వారికి కూడా రూ.2000లు పెన్షన్‌ని ప్రకటించడం జరిగింది. ఆ విషయాన్ని వివిధ డిపార్ట్‌మెంట్ల దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. సదరం క్యాంప్‌లో దానిని చేర్చాల్సిన అవసరం ఉంది. ఇంకా ఆ సదరం క్యాంపులో చేర్చలేదు. ఇకపోతే కెజిహెచ్‌లో ఈ వ్యాధులు/జ్వరాల కోసం శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారి వార్డులో సుమారు 140 పడకల వరకు ఏర్పాటు చేశారు. కానీ ఈ 140 పడకలు సరిపోవడం లేదు. దయచేసి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే విశాఖ జిల్లాలో ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతం నుంచి కూడా కెజిహెచ్‌కి ఎక్కువగా రోగులు వస్తుంటారు. కాబట్టి, ఈ మూడు జిల్లాల నుంచి కూడా వస్తుంటారు. కాబట్టి, ఈ సీజనల్ వ్యాధులకు ప్రత్యేకంగా ఒక వార్డును కేటాయించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా మరొక సమస్య ఏమంటే, కెజిహెచ్‌లో డాక్టర్లతోబాటు నర్సుల కొరత కూడా చాలా ఎక్కువగా ఉంది. ఆ విషయం గతంలో కూడా అనేకసార్లు స్థానిక ప్రజాప్రతిధులుగా మేము ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. నేను గత పది సంవత్సరాల నుండి అక్కడ శాసనసభ్యుడిగా ఉన్నాను. గత పదిపదిహేను సంవత్సరాల నుంచి విశాఖనగరంలో జనాభా అయితే విపరీతంగా పెరిగిపోతుంది గానీ మా జివిఎంసి పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు పెరగడం లేదు. ప్రజారోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ల పోస్టులకు ఇప్పటివరకు నియమాకాలు జరగలేదు. కేవలం ఇన్‌ఛార్జ్‌లను పెట్టి నడిపించడం జరుగుతోంది. పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్యను కూడా ఇంకా పెంచాల్సిన అవసరం ఉంది. ఏదేమైనా ప్రభుత్వం తగు చర్యలను తీసుకుంటున్నారు కాబట్టి, కొంత వరకు ప్రజల్లో భయాందోళనలు తగ్గాయి. ఇంకా జాగ్రత్తగా ఉండి ప్రజలకు భయాందోళనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (అనపర్తి)ః ధన్యవాదాలు అధ్యక్షా. ఏదైతే వర్షా కాలానికి సంబంధించిన సీజనల్ వ్యాధులు రాష్ట్రంలో ప్రబలడం జరుగుతోంది. ప్రధానంగా మలేరియా గానీ, డెంగ్యూ గానీ ఎక్కువ కేసులు నమోదవుతున్నాయి. డెంగ్యూ వ్యాధులు గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం కొంత పెరుగుదల ఉన్నప్పటికీ మలేరియా మాత్రం 64 శాతం తక్కువగా నమోదయ్యింది. ప్రధానంగా డెంగ్యూకి సంబంధించి తూర్పు గోదావరి జిల్లాలో ఈ సంవత్సరం 295 కేసులు నమోదు కావడం జరిగింది. నా నియోజకవర్గంలో కూడా 3 గ్రామాలలో ఈ డెంగ్యూ వ్యాధులు నమోదు కావడం జరిగింది. ప్రధానంగా పెదపూడి మండలంలోని అచ్యుతాపురత్రయం గ్రామం, కాండ్రేగుల గ్రామం ఈ రెండు గ్రామాల్లో డెంగ్యూ కేసులు నమోదు కావడం జరిగింది. ఈ కాండ్రేగులు గ్రామంలో ఒక 8 నెలల చిన్నారి చనిపోవడం కూడా జరిగింది. ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావడం, అక్కడ హెల్త్ క్యాంపులను నిర్వహించడం, పారిశుధ్య సిబ్బందిని, పంచాయితీ సిబ్బందిని, ఇతర అధికారులను అలర్ట్ చేయడం వలన వెంటనే కంట్రోల్‌లోకి రావడం జరిగింది. అదే విధంగా అచ్యుతాపురత్రయం గ్రామంలో కూడా డెంగ్యూ కేసులు నమోదు కావడం జరిగింది. అదే విధంగా బిక్కవోలు మండలం, కాపువరం గ్రామంలో కూడా దాదాపు 5 మంది బాలలు ఈ డెంగ్యూ వాధి బారిన పడటం జరిగింది. ఎక్కడ చూసినా కూడా ఎక్కువగా పెద్దల కంటే చిన్నారులు ఈ డెంగ్యూ బారిన పడటాన్ని ప్రధానంగా ప్రభుత్వం గమనించాలి. దీనిపైన ప్రభుత్వ స్థాయిలో ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రధానంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. వీళ్లు చాలా శ్రద్ధ వహిస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కొంత సమన్వయలోపం కనిపిస్తోంది. అటువంటి లోపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

ఈ సంవత్సరం నమోదైన డెంగ్యూ కేసుల విషయంలో ప్రధానంగా గమనించాల్సిందేమంటే, ప్రైవేటు ఆసుపత్రుల వారు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే పరిస్థితిని మనం గమనించాల్సిన అవసరం ఉంది. ఏదైతే ప్లేట్‌లెట్స్ కౌంట్స్ తగ్గుతున్నాయని ప్రైవేటు ఆసుపత్రుల వారు ప్రజలను భయభ్రాంతులను చేయడం తద్వారా వేలాది రూపాయలను వారి దగ్గర నుంచి వసూలు చేసే పరిస్థితిని మనం సరిదిద్దాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా ఇవాళ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వైద్య ఆరోగ్య శాఖకు ప్రాధాన్యతనిస్తూ వైద్య ఆరోగ్య రంగాన్ని ఈ రాష్ట్రంలో చక్కగా నడిపించాలనే ఆలోచనతో దాదాపు రూ.8300 కోట్లను బడ్జెట్లో కేటాయించి ప్రత్యేకమైన శ్రద్ధని తీసుకుంటున్నప్పటికీ, క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయం లోపం వలన కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనిని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అదే విధంగా ఇవాళ "ముఖ్యమంత్రి బాలసురక్షా" పథకాన్ని ముఖ్యమంత్రి గారు తీసుకురావడం జరిగింది. ఇది చాలా అత్యద్భుతమైన పథకం. 8 ఏళ్ల లోపు పిల్లలందరికీ స్క్రీనింగ్ టెస్టులను కండక్ట్

చేసి, తద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం పైన శ్రద్ధ వహించాలనే ఒక ఆలోచనను ముఖ్యమంత్రి గారు తీసుకొని ఈ అత్యద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దాంట్లో ఎంబిబిఎస్ చేసిన ఒక డాక్టర్ మరియు ఆయుష్‌కు చెందిన మరో డాక్టర్‌తోబాటు ఇద్దరు ఏఎన్ఎంలను కూడా నియమించి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతోంది.

అదేవిధంగా, ఎన్‌టిఆర్ వైద్య ఆరోగ్య సేవ పథకం క్రింద రూ.2 లక్షల 50 వేల వరకు ఉచితంగా ఆరోగ్యాన్ని అందించాలనేది ముఖ్యమంత్రి గారి ఆలోచన. అదేవిధంగా ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుంచి కూడా ఎవరైనా రోగులకు అత్యద్భుతంగా ముఖ్యమంత్రి గారు సహాయాన్ని అందించడం జరుగుతోంది. ప్రధానంగా ఈ సీజనల్ వ్యాధుల విషయంలో చూసినప్పుడు గత ఏడాదిలో 1419 డెంగ్యూ కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం 2764 కేసులు నమోదు కావడం జరిగింది. దీనిపైన మనం ప్రత్యేకమైన శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు దోమల పై దండయాత్ర అనే ప్రత్యేకమైన కార్యక్రమాన్ని తీసుకొని, దోమల వ్యాప్తిని అరికట్టాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో కొంత లోపభూయిష్టంగా ఈ కార్యక్రమం జరుగుతుందని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

అదే విధంగా ఇవాళ వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని సీట్లను పెంచడమే కాకుండా పీజీ సీట్లను కూడా పెంచి 'ఉన్నత విద్య – ఉత్తమ వైద్యం' అనే నినాదాన్ని ముఖ్యమంత్రి గారు తీసుకొని, అత్యుత్తమమైన వైద్యాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ముందుకుపోవడం జరుగుతోంది. ఈ రాష్ట్రం విడిపోయిన తర్వాత మనకు అనేక ఆసుపత్రులు హైదరాబాదులో ఉండిపోయిన నేపథ్యంలో కూడా ఇక్కడ అత్యుత్తమమైన వైద్యాన్ని అందించాలనే ముఖ్యమంత్రి గారి ఆలోచనకి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉంది. అదే విధంగా ప్రజల్లో ఈ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనను పెంచాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా తమరి ద్వారా తెలియజేసుకుంటూ ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దోమల పై దండయాత్ర కార్యక్రమం అట్టర్‌ఫ్లాప్ అయిపోయింది.

1.10 PM

కానీ, నేను ఎప్పుడూ వారు సక్సెస్ కావాలనే కోరుకుంటాను. కానీ, అట్టర్ ఫ్లాప్. క్రిందటి సంవత్సరంతో పోలిస్తే, రాష్ట్రంలో ఇప్పుడు వైరల్ డిసీజస్ వంటివన్నీ పెరిగిపోయినాయి. నా ఉద్దేశంలో ప్రతి దాంట్లో గౌరవ ముఖ్యమంత్రి గారు సక్సెస్ కావాలనే నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే, భారతీయ జనతా పార్టీ పైన లేనిపోని నిందలు వేసి రాష్ట్ర ప్రజానీకానికి మాపైన బురదజల్లే ప్రయత్నంలో మాత్రం అధికారపక్షం వాళ్లు సూపర్ సక్సెస్ అయ్యారు. మరి అక్కడ సక్సెస్ అయినప్పుడు దోమలపై

దండయాత్ర అనే కార్యక్రమ నిర్వహణలో కూడా సక్సెస్ అయి ఉంటే మేం చాలా సంతోషపడేవాళ్లం. కానీ ఇది ఎందుచేత సక్సెస్ అవలేదో, మన ఆలోచనా విధానంలో సక్సెస్ కావాలని కోరుకున్నప్పటికీ కూడా సక్సెస్ కాలేకపోయిన మాట వాస్తవం. దాంట్లో డౌట్ లేదు. మీరు గణాంకాలు చూసినా, అంతకు ముందు సంవత్సరంలో వ్యాపించిన వైరల్ ఫీవర్స్ చూసినా, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు ప్రజానీకం బాధపడుతోన్న వైరల్ ఫీవర్స్‌తో చూసినా లేకపోతే డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలను చూసినా, ఎందులో చూసినా కూడా ఈ సంవత్సరంలో దురదృష్టం కొద్ది ఎక్కడ సమన్వయ లోపం వచ్చిందో, లేకపోతే ఏ విధమైన లోపాలు వచ్చాయో గానీ, దోమలపై దండయాత్ర అనే ప్రభుత్వ కార్యక్రమం మాత్రం అట్టర్ ఫెల్యూర్ అయింది. నేను మళ్లీ మళ్లీ చెబుతున్నాను. దీనిపైన గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా వారు ఫెయిల్ అయిన విషయాన్ని చెప్పాల్సిన అవసరం ఉంది. ఒక్కోసారి దండయాత్ర చేసినప్పటికి కూడా ఓడిపోతుంటాం. దండయాత్రలు చేసినప్పుడు అన్ని సమయాల్లో గెలవాలనేదేమీ లేదు. మళ్లీ ఒకసారి దోమలపై ఒక డిఫరెంట్ దండయాత్ర చేస్తే తప్పనిసరిగా దీన్ని కంట్రోల్ చేసే అవకాశం ఉంది. నేను కూడా కోరుతున్నాను. గౌరవ మంత్రివర్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు కూడా సభలో ఉన్నారు. వారు కూడా దయచేసి వారంలో ఒకసారైనా కనీసం కె.జి.హెచ్.ను విజిట్ చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే, విశాఖపట్టణంలో ఎవరికైతే జ్వరాలు వస్తున్నాయో, వాళ్లు హాస్పిటల్‌కు వెళ్లి ఏదైనా బ్లడ్ టెస్ట్ చేయించుకోవాలనుకుంటే, డెంగ్యూ ఫీవర్ అయితే only K.G.H. లో టెస్ట్ చేస్తేనే గానీ దాన్ని నమోదుచేసే ప్రక్రియ లేదు. ప్రతి ఒక్కరికీ తెలుసు. కనీసం నాలుగు ఇండ్లు ఉంటే, ఇంటిలో ఒకరైనా జ్వరంతో బాధపడుతున్నారు. కానీ, ఇది వాస్తవం. దీంట్లో ఎవరు చేయగల్గింది ఎంత వరకంటే, దీంట్లో కంప్లీట్‌గా ప్రభుత్వం వైఫల్యం అని చెప్పడం కాకుండా ప్రకృతి రీత్యా, ఈ సీజనల్ రీత్యా ప్రజలకు ఈ రకమైన జ్వరాలు ఎక్కువగా రావడమనేది వాస్తవం. తరువాత ఇందాక ఎమ్మెల్యే గారు చెప్పారు. డా. అప్పల నాయుడు గారు కూడా జ్వరం రావడం మూలాన పి.ఎ.సి. కమిటీ సమావేశానికి వచ్చి మధ్యలో జ్వరంతో బాధపడుతూ వెనక్కి వెళ్లిపోయిన సందర్భం ఉంది. అట్లాగే మా కొడుకుకు కూడా గత నాలుగు రోజుల నుంచి విపరీతమైన high fever. ఇవాళే కె.జి.హెచ్.కు బ్లడ్ శాంపిల్స్ పంపించి డెంగ్యూ గురించి కె.జి.హెచ్.లో టెస్టులు చేయించడానికి పంపించడం జరిగింది. So, వాస్తవాలను మాట్లాడేటప్పుడు పరిస్థితి ఇలాగే ఉంటుంది. ఎందుకంటే, విశాఖపట్టణంలో ఏమి జ్వరాలు లేవనట్టుగా గౌరవ సభ్యులు నిన్న మాట్లాడటం జరిగింది. మా సౌత్ విశాఖపట్టణం ఎమ్మెల్యే శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ గారు మాట్లాడటం జరిగింది. ఎప్పుడైనా ఒక సమస్య ఉన్నప్పుడు ఆ సమస్యను మనం ప్రభుత్వం దృష్టికి కరెక్టుగా తీసుకువెళ్లకపోతే అది పబ్లిక్‌కు ఉపయోగపడేదిగా ఉండదు. తద్వారా మంచి రిజల్ట్స్ రావు. ఎంతసేపూ ప్రభుత్వం అన్నింటినీ బ్రహ్మాండంగా చేసిందని చెప్పడం, మంచి అవార్డులు ప్రభుత్వానికి వచ్చాయని మాత్రమే చెప్పడం కాదు. నీతి, నిజాయితీగా మన దగ్గరున్న లోపాలను కూడా ప్రభుత్వం దృష్టికి మనం తీసుకువెళ్లగల్గితే ప్రయోజనంగా ఉంటుంది. తద్వార ప్రజల సంక్షేమానికి దోహదపడిన వాళ్లమవుతాం.

అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలున్నాయి. మా నియోజకవర్గంలో కూడా తప్పనిసరిగా మరొక ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం అవసరం. మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేది మా నియోజకవర్గంలో "ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాన్ని" ఏర్పాటుచేయవల్సిన అవసరముంది. తరువాత ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో వైద్యానికి వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య ఫెసిలిటీస్ కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి గానీ, లేకపోతే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గానీ ప్రతి నెల సుమారు రూ. 4.50 లక్షలు మనం పే చేయడం జరుగుతోంది. కానీ, అక్కడున్న డాక్టర్స్ ఏదో టైంపాస్‌కు వచ్చినట్టుగా కనిపిస్తున్నారు. నేను చూసినప్పుడు నాకు అలా అనిపించింది. అక్కడ ఒక ప్రొఫిషనల్ డాక్టర్‌ను కాకుండా ఒక రిటైర్డ్ డాక్టర్‌ను తీసుకువచ్చి పెట్టడమనేది కొన్ని చోట్ల ఆ విధంగా జరుగుతోంది. నిత్యం ఎంత మంది వైద్యం కోసం వచ్చారనే స్టాటిస్టిక్స్‌ను కూడా తీసుకోవల్సిన అవసరముంది.

అధ్యక్షా, ప్రభుత్వం ఇంకొక ప్రత్యేకమైన శ్రద్ధను కె.జి.హెచ్. పైన పెట్టాల్సిన అవసరముంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు కె.జి.హెచ్. అనేది ప్రధానమైనది. ఒక మంచి హాస్పిటల్ అది. కానీ, దురదృష్టం కొలది ఒక బెడ్ మీదే ఇద్దరు పేషంట్లు పడుకునే పరిస్థితి, అదే బెడ్ క్రింద మరో ఇద్దరు పేషంట్లు పడుకునే పరిస్థితి ప్రస్తుతం కె.జి.హెచ్.లో ఉంది. అందుకు గానూ నేను ఎవరినీ నిందించడం లేదు. ఎవరైనా హాస్పిటల్‌కు వచ్చినప్పుడు పేషంట్‌ను డాక్టర్ గారు ఎక్కడో బెడ్ క్రింద పడుకోబెట్టడం బదులు ఇద్దరు పేషంట్లను ఒకే బెడ్ పైన పడుకోబెట్టే పరిస్థితి ఏర్పడింది. దానికి ఎవరినీ బ్లేమ్ చేయడం కాదు కానీ ఇంకా కె.జి.హెచ్.లో additional facilities create చేయవల్సిన అవసరముంది. దయచేసి గౌరవ మంత్రివర్యులను కూడా నేను కోరుతున్నాను. చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి మేం తీసుకురావడం జరిగింది. కె.జి.హెచ్.లో స్టాఫ్ లేరు. సత్వరమే స్టాఫ్‌ను రిక్రూట్ చేయండి. నాలుగవ తరగతి స్టాఫ్ లేరు. రిక్రూట్ చేయవల్సిన అవసరముంది. ఒక వార్డ్ నుండి ఇంకో వార్డ్‌కు పేషెంట్లను తీసుకువెళ్లాలంటే, స్టాఫ్ లేరు. అవసరమైనప్పుడు ఒక వార్డు నుంచి ఇంకో వార్డుకు పేషెంట్‌ను షిఫ్ట్ చేయాలంటే, పేషెంట్ తాలూకు బందువులో, చుట్టాలో లేకపోతే స్నేహితులో సహాయం చేయాల్సి వస్తోంది. ఎక్స్‌రే కోసం పేషెంట్‌ను ఎక్స్‌రే గదికి తీసుకువెళ్లాలన్నా అక్కడ వార్డ్ బాయిస్ లేరు. అటువంటి పరిస్థితి కె.జి.హెచ్.లో ఉంది. అది కూడా పేషెంట్‌ను స్ట్రెచ్చర్ మీద తీసుకువెళ్లేటప్పుడు రోడ్ అంతా విపరీతంగా పాడైపోయింది. మామూలుగానే మనం నడిస్తేనే క్రింద పడిపోయే పరిస్థితి అక్కడ కనబడుతోంది. పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రత్యేకమైన శ్రద్ధ వహించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. ముఖ్యమంత్రి గారు కూడా తప్పనిసరిగా కె.జి.హెచ్.ను ఒకసారి విజిట్ చేయాల్సిన అవసరముంది. తప్పనిసరిగా వారు విజిట్ చేయాలి. చాలాసార్లు విశాఖపట్టణానికి వస్తున్నారు. మొన్న కూడా వారు వైజాగ్‌కు వచ్చినప్పుడు నేను చెప్పాను. వారు విజిట్ చేయాల్సిన అవసరముంది. కె.జి.హెచ్.కు ఒక పర్మినెంట్ రెమిడీ క్రింద చేసి ఒక కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ ఎలా ఉంటుందో, అలా తీర్చిదిద్దాల్సిన అవసరముంది. అవసరమైతే ప్రభుత్వం అందు నిమిత్తం రూ.100 కోట్లు గానీ, రూ. 200 కోట్లు గానీ ఎంత డబ్బు అయినా సరే అక్కడ వెచ్చించాల్సిన అవసరముంది. ఓ.పి. విషయంలో ఒకటి చెప్పాలి.

ఏమిటంటే, కొన్ని స్పెషాలిటీస్ only alternate days లో కె.జి.హెచ్.లో ఉంటున్నాయి. అట్లాగే మధ్యాహ్నం 2.00 గంటలకు ఓ.పి. విభాగాన్ని ఆపి వేస్తున్నారు. అంటే మనం ఆ సమయంలో తలనొప్పితో గానీ, కడుపు నొప్పితో గానీ కె.జి.హెచ్.కు వస్తే ముందు తలనొప్పి గురించి ట్రీట్‌మెంట్ గానీ లేకపోతే బ్రెయిన్ గురించి ట్రీట్‌మెంట్‌కు ఒకరోజు, తరువాత కడుపు నొప్పి అంటే అది మనకు సంబంధంలేదని చెప్పి, దానికి మరొక రెండు రోజుల తరువాత ట్రీట్‌మెంట్ కొరకు ఏర్పాటు చేసే పరిస్థితి ఉంది. దయచేసి there is a need to recruit the doctors in K.G.H. and continuous గా అన్ని ఫ్యాకల్టీస్‌కు కూడా డాక్టర్లను ప్రభుత్వం రిక్రూట్ చేయాల్సిన అవసరముంది. అట్లాగే కె.జి.హెచ్.కు ఓ.పి. నిమిత్తం వచ్చిన పేషెంట్లకు కనీసం కూర్చోడానికి కూడా అక్కడ చైర్స్ లేవు. ఆ ఏర్పాటు గానీ, ఆ అవకాశమే అక్కడ లేదు. వచ్చిన వాళ్లందరు కూడా క్యూలు కట్టి పేషెంట్ అయి ఉండి కూడా మూడు, నాలుగేసి గంటలు అక్కడ ఓ.పి. లైన్లో నిల్చొనే పరిస్థితి చాలా దారుణాతి దారుణంగా ఉంది. అట్లాగే డాక్టర్స్ ఎవరైతే ఓ.పి.లో విధులు నిర్వహిస్తున్నారో ఆ డాక్టర్స్‌కు కూడా సరైన ఫెసిలిటీస్ అక్కడ లేవు. కేవలం అక్కడ ఒకే ఒక కుర్చీ ఉంటుంది. పాడైపోయిన old B.P. apparatus ఒకటి ఉంటుంది. అంతకంటే అక్కడ మరేమీ లేవు. మొత్తం అన్ని విధాలుగా కూడా కె.జి.హెచ్.ను గ్రౌండ్ లెవల్ నుంచి టాప్ లెవెల్ వరకు ప్రక్షాళణ చేయాల్సిన అవసరముంది. ఆ విధంగా కె.జి.హెచ్.ను గనుక సరైన రీతిలో మెరుగుపర్చకపోయినట్లైతే మన హెల్త్ డిపార్ట్‌మెంట్ గానీ, ఈ ప్రభుత్వం గానీ ఫెయిల్ అయిపోయిందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.

మిస్టర్ స్పీకర్: ఈశ్వరి గారూ.....

శ్రీమతి గిడ్డి ఈశ్వరి (పాడేరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఏదైతే ఈరోజు సీజనల్ జ్వరాల మీద మాట్లాడే అవకాశం ఇచ్చారో అందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మా గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికి, 2014వ సంవత్సరం ముందు చూసుకున్నా, ఇప్పుడు మన ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వైద్య, ఆరోగ్య శాఖ మీద దృష్టి పెట్టి ముఖ్యంగా గ్రామాలలో ఉన్నటువంటి సీజనల్ ఫీవర్స్ మాత్రమే కాదు మా గిరిజన ప్రాంతాల్లో ఆంత్రాక్స్ వ్యాధి కూడా ఒకటి వచ్చింది. ఒక విచిత్రమైన వ్యాధికి మా గిరిజన ప్రజానీకం గురై బాధ పడుతున్నారు. దానిపైన కూడా ప్రభుత్వం దృష్టి సారించవల్సిన అవసరముంది. అంతేకాదు పి.హెచ్.సి.లు అన్నీ కూడా 24X7 పనిచేయడం, ఆ పి.హెచ్.సి.లో ఇద్దరేసి డాక్టర్లను కూడా నియమించడం, అలాగే పాడేరు, అరకు, చింతపల్లి లాంటి గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి సి.హెచ్.సి.ల్లో కూడా ఈరోజున అన్ని విధాలైనటువంటి ఫెసిలిటీస్‌తో కల్పించడం జరిగింది. ముఖ్యంగా ఒక విధంగా వైద్యపరంగా ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాల వల్ల సమస్యలు కొంచెం మెరుగుపడినప్పటికి కూడా మరికొంత మెరుగుపడాల్సిన అవసరముంది. ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్టుగా పూర్తిగా అవగాహన లోపంతో చాలా మందికి awareness లేకపోవడం వల్ల, చైతన్యం లేక మా గిరిజన ప్రాంతాల్లో ఇంకా జ్వరాలే కాదు ఆంత్రాక్స్ వంటి వ్యాధులకు గురౌడం వాస్తవం. ఎందుకంటే, డెంగ్యూ ఫీవర్. గతంలో ఎప్పుడైనా

epidemic seasonలో చాలా త్వరితగతిన ప్రభుత్వం కూడా సత్వరమే డాక్టర్లను గానీ, వైద్య సిబ్బందిని ఎక్కువ మందిని నియమించి ఆయా ప్రాంతాల్లోని గిరిజన ప్రజానీకానికి వైద్య పరీక్షలు నిర్వహించి అందరికీ సరైనటువంటి మందులు ఇచ్చే పరిస్థితి ఉండేది. కానీ, ఈ మధ్య కాలంలో డెంగ్యూ ఫీవర్స్ విశాఖపట్టణం ఏజెన్సీ ఏరియాల్లో ఎక్కువైనాయి. నేను ఒకరోజు ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ గారు నిర్వహించిన సమావేశంలో చెప్పడం కూడా జరిగింది. సదరు అంశాన్ని సంబంధిత అధికారులకు కూడా చెప్పడం జరిగింది. ఎందుకంటే, ఈ డెంగ్యూ ఫీవర్స్ వలన అక్కడ దాదాపుగా నేను చెప్పినటువంటి విషయానికి అనుగుణంగా అక్కడి డాక్టర్స్ తదితరులు చెప్పేదేమిటంటే, విశాఖపట్టణం జిల్లా ఏజెన్సీలో డెంగ్యూ ఫీవర్‌కు సంబంధించినటువంటి దోమ లేదమ్మా, దిగువ ప్రాంతాల నుంచి వచ్చిన దోమల కాటు వల్లనే అక్కడ విశాఖ ఏజెన్సీలో డెంగ్యూ ఫీవర్ అనేది వస్తుందని చెప్పడం జరిగింది. Anyhow, దిగువ ప్రాంతంలో ఉన్నటువంటి దోమలా, లేదంటే ఎగువ ప్రాంతంలో ఉండేటటువంటి దోమలా అని కాదు కానీ, ఎక్కడైనా సరే మా గిరిజన ప్రాంతాల్లో ఈరోజున డెంగ్యూ మరణాలు జరిగాయనడానికి వాస్తవం. మరీ ముఖ్యంగా మా పాడేరులోనే దాదాపుగా 5 నుంచి 10 మంది వరకు డెంగ్యూ జ్వరాల వల్ల మరణించడం జరిగింది. అంతేకాకుండా మలేరియా ఫీవర్స్ సంభవించాయి. ఈరోజు వాటన్నింటికి కారణం ఏవైతే O.D.F. గ్రామాలుగా మనం ఈరోజున అనుకుంటున్నామో, మన ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా O.D.F. గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చాలా చర్యలు తీసుకుంటోంది. ఇక్కడ ఇంకో విషయం కూడా నేను ప్రస్తావించాల్సిన అవసరముంది. O.D.F. గ్రామాలుగా మనం తీర్చిదిద్దుతున్నామనే విషయాన్ని మనం రికార్డ్స్‌లో చెప్పుకుంటున్నప్పటికి కూడా ఆ గ్రామంలో టాయ్‌లెట్స్‌ను కట్టినప్పటికి కూడా అందరూ దాన్ని సద్వినియోగం చేసుకోవడం లేదు. సద్వినియోగం చేసుకోకపోవడం వల్ల ముఖ్యంగా మా గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా continuous గా వర్షాలు పడే పరిస్థితి ఉంటుంది. ప్రతి రోజు కూడా వర్షం పడే అవకాశం ఉంటుంది. దిగువ ప్రాంతం కాబట్టి ఎక్కువగా వర్షాలు పడటం వల్ల తదితర కారణాల వల్ల పారిశుద్ధ్యం లోపం వల్ల కూడా ఈరోజున గిరిజన ప్రాంతాల్లో సీజనల్ డిసీజెస్ త్వరితగతిన వ్యాపించడం వల్ల సరైన వైద్యం అందకపోవడం వల్ల చాలా మరణాలు సంభవిస్తున్నాయి.

1.20 PM

మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చినప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదు. మా గిరిజన ప్రాంతాల్లో ప్రతినిత్యం వర్షాలు పడుతుంటాయి. వీటన్నింటి వలన పారిశుద్ధ్య లోపం కారణంగా సీజనల్, కాలానుగుణంగా వచ్చే వ్యాధులు రావడం, మరణాలు సంభవించడం కూడా జరుగుతోంది. రోగులను మారుమూల ప్రాంతాల నుండి మండల స్థాయి ఆరోగ్య కేంద్రాలకు కానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వరకు తీసుకు రావాలంటే కొంత కష్టంగా ఉంటుంది. అందుకోసం గతంలో ప్రభుత్వం వారు పల్లకీలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పల్లకీ మోయడం అనేది బరువుతో కూడి ఉన్నందు వలన రోగులను

తీసుకు రావడం కష్టంగా ఉన్నందున ఈ మధ్యకాలంలో ఫీడర్ అంబులెన్స్ అనే బైకు అంబులెన్స్‌లు కూడా దాదాపుగా మా పాడేరు ఐటీడీఏకే 42 ఫీడర్ అంబులెన్స్‌లను ఇవ్వడం జరిగింది. ఒక ప్రాంతం నుండి ఒక ప్రాంతానికి తీసుకు వచ్చేందుకు అంబులెన్స్‌లు కావాలని కోరడం జరిగింది. మండల ఆరోగ్య కేంద్రంలో ఒక అంబులెన్స్ ఉంటే, అవసర సమయంలో ఆ అంబులెన్స్ మరో ప్రాంతంలో ఉండి అందుబాటులోకి రాలేకపోవడం, అందుబాటులో ఉన్నప్పటికీ మరమ్మతులకు గురై ఉండటం వంటివి జరుగుతున్నాయి. విశాఖ ఏజెన్సీలో ఏదైతే తల్లీ-బిడ్డా ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్‌లు పెట్టారు. అలాగే జ్వరాలు, ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో అంబులెన్స్‌లు అందుబాటులో ఉండకపోవడం వలన వైద్యం చేసుకోలేని పరిస్థితి ఉంది. అంతే కాకుండా ఈరోజు గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వేలాది మంది గిరిజన విద్యార్థులు చదువుకుంటున్నారు. గతంలో గిరిజన విద్యార్థులకు జ్వరం కాని, మరేదైనా ఇతర వ్యాధుల భారిన పడి మరణాలు కూడా సంభవించాయి. అందుకనే ఈరోజున మన ప్రభుత్వం గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ వర్కర్, ఏఎన్ఎంను కూడా నియమించడం జరిగింది. కానీ ఈ మధ్య కాలంలో ఎవరైతే అటువంటి హెల్త్ వర్కర్స్ పనిచేస్తున్నారో వారికి ప్రభుత్వం సుమారు రూ.17,000/- వరకు ఇస్తుంది. కాని మధ్యలో ఉండే అవుట్‌సోర్సింగ్ ఏజన్సీ వారు ఆ వర్కర్లకు రూ.6000/- మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన మొత్తం వివిధ దశల్లో ఖర్చు అవుతుంది, జీఎస్టీ వంటివి పోతుంది అని చెప్పడం వలన ఆ ఆరోగ్య కార్యకర్తలు ఈనాడు రోడ్డు మీదకు వచ్చి దీక్షలు కూడా చేస్తున్నారు. నేను తమ ద్వారా మంత్రివర్యులకు తెలియజేసుకునేది ఏమనగా ఎవరైతే స్టాఫ్ వర్కర్స్ కానీ, ఎఎన్ఎంలు కానీ, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే ఆరోగ్య సిబ్బంది ఎవరైతే ఉన్నారో వారికి జీతాలు చెల్లించే విషయంలో కాని, సరిపడా నియామకాల విషయంలో కాని తగు చర్యలు చర్యలు తీసుకుని ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని కోరుతున్నాను. ముఖ్యంగా సీజనల్, కాలానుగుణంగా సంభవించే రోగాలు, ముఖ్యంగా రక్షిత మంచినీరు లేని కారణంగానే వస్తుంటాయి. నిజంగా మాప్రాంతాల్లో చూసుకుంటే గతంలో నీటి కోసం ఊట గడ్డకు వెళ్లే వారము. నెత్తిన బిందె మీద మరో బిందె ఉంచుకుని చంకన బిడ్డను పెట్టుకుని కొన్ని కిలోమీటర్లు నడచి ఊట నీరు తెచ్చుకునే వారము. నిజంగా ఈరోజు ఉన్న ప్రభుత్వం దయవలన గ్రామాల్లో వాటర్ స్కీమ్స్, గ్రావిటీ పథకాలు పెట్టి, మంచి నీటి పైప్‌లైన్స్ నిర్మించి ఇంటింటికీ కుళాయిల ద్వారా మంచినీరు తెచ్చుకుంటున్నాము. కానీ గ్రామాల్లో ఇంకా అవగాహన లేకపోవడం నెలకొని ఉంది. గ్రామాల్లో ఒకరికొకరికి పడని కారణంగా పైప్‌లైన్స్ కట్ చేయడం వలన అక్కడ ఉండే ఇతర సదుపాయాలను ఉపయోగించుకోకపోవడం వలన కూడా రక్షిత తాగునీరు అందని కారణంగాను కూడా ఈ రోజు ప్రజలు జ్వరాలు భారిన పడుతున్నారు. పారిశుద్ధ్యం చూసుకుంటే, పంచాయితీ స్థాయిలో అక్కడ ఆరోగ్య సిబ్బంది తక్కువగా ఉంటున్నారు. పాడేరు వంటి మేజర్ పంచాయితీల్లో పారిశుద్ధ్య

పనులు చేసే సిబ్బంది తక్కువుగా ఉన్నప్పటికీ చెత్తా చెదారాలను తరలించే ట్రాక్టర్లు లేని కారణంగా పనులు నిలిచిపోతున్నాయి. దయచేసి ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో అవగాహన సదస్సులు పెట్టి మా గిరిజనులు అందరనూ చైతన్యవంతం చేసి ఇటువంటి సీజనల్, కాలానుగుణ వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాను, ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ః సూర్యారావు గారు..

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః అధ్యక్షా కాలానుగుణంగా వచ్చే ఈ వ్యాధుల మీద నేను కూడా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు తమరకు ధన్యవాదాలు. అధ్యక్షా సీజనల్ వ్యాధులు అనేవి సృష్టి నుండి, సృష్టి ద్వారా ఆవిర్భవించిన ప్రత్యేకమైన గుణం. చాలా మంది పెద్దలు మాట్లాడుతూ కాస్త ఏదో వ్యంగ్యంగా ప్రభుత్వం ఫెయిల్ అయినట్లుగా మట్లాడారు. ప్రభుత్వం ఏ వ్యాధి మీదనైనా ఆ వ్యాధి నివారణా కార్యక్రమాలు చేస్తుంటే అదేదో వ్యక్తగత ఫెల్యూర్స్ కింద మాట్లాడటం అనేది ఎవరికీ మంచిది కాదు. ఇక్కడ కూర్చొన్నటువంటి వాళ్లము సీనియర్స్‌మా, జూనియర్స్‌మా, రాజకీయ అనుభవం లేనటువంటి వారమా, చదువుకున్నటువంటి వాళ్లమా అనేది కాదు. కానీ సైకలాజికల్‌గా ఒకే ఫీలింగ్స్ ఇక్కడ కూర్చొన్నటువంటి సభ్యుల్లో ఉంటాయి. దానికి భిన్నమైనటువంటి భావాలు వ్యక్తం చేస్తుంటే అర్థం చేసుకోలేనటువంటి వాళ్లముగా మనం ఉండలేము. మైక్ ద్వారా బయట వింటున్నటువంటి వాళ్లకు సులువుగా అర్థం అవుతుంది. ఇది ప్రకృతి నుండి అనాధికాలం నుంచి వస్తున్నటువంటి మనుష్యులకు, ప్రకృతికి ఉన్న రిలేషన్ ఒకటి అయితే ఆ ప్రకృతిలో ఉన్నటువంటి అనేక జీవాల వలన వచ్చినటువంటి ప్రమాదాలు కొన్ని ఉంటాయి. వాటిని ఏరకంగా ప్రభుత్వాలుగా అధిగమించాలి. ఏమి చెయ్యాలి ఇది మనం బేసికల్‌గా ఆలోచించాల్సినటువంటిది. ప్రతీ మాటను.. ముఖ్యమంత్రి గారు చేపట్టిన దోమల మీద దండయాత్రను కామెంట్ చేస్తుంటే.. మనం ఒక బాధ్యత కలిగిన వ్యక్తులం. అయిదు కోట్ల మందికి రిప్రజెంట్ చేసే అతి కొద్ది 150మందిమి మనం ఇక్కడ కూర్చున్నాము. అందుచేత మనం ఎక్స్‌ప్రెస్ చేసే ప్రతి మాట, ప్రతి భావం కూడా అందరూ హర్షించాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి అయిదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఆరోగ్య సంస్థలు చాలా బాధ్యతగా పర్యవేక్షిస్తున్నాయి. నాకు కూడా తెలుసు, చాలా కాలం నుండి నేను కూడా ఈ సభలో ఒక ప్రజా ప్రతినిధిగా పని చేస్తున్నాను. చాలా సందర్భాల్లో సీజనల్ వ్యాధులు వస్తున్నప్పుడు భయంకరంగా ఒక విప్లవాత్మక తరహాలో ప్రజలు మన మీద తిరగబడిన రోజులు చూశాను. గ్రామాలకు వెళ్లలేక పోయాము. వరదలు వస్తున్నప్పుడు ఒకరమైన ఆర్తానాదాలు, వర్షాలు వస్తున్నప్పుడు, విపరీతమైన ఎండల సమయంలో ఒక రకమైన ఆర్తానాధాలు, అలాగే ఎక్కడైనా ఏదైనా ప్రమాదాలు సంభవించినప్పుడు ఒక

రకమైన ఆర్తనాధాలు మానవ సమాజంలో వస్తున్నటువంటి వైపరీత్యాలు ఈ అంశాలను మనందరం కూడా గమనిస్తూ వస్తున్నాము. బహుశా ఒక వైద్య వృత్తిని చేపట్టిన మహానుభావులు ప్రజల పక్షాన, ప్రజల అనారోగ్య పక్షాన వారి త్యాగంతో కూడిన సేవలు ఏవైతే అందిస్తున్నారో దానిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నటువంటి ప్రభుత్వాలను కూడా ఈవేళ అభినందించాలి. మనం నూటికి నూరు శాతం సక్సెస్ కాలేము. కొన్ని ఫెయిల్యూర్స్ ఉంటుంటాయి. ఉన్నంత మాత్రాన ఎవరినీ ఆపాదించడం మంచిది కాదు. సోదరులు చాలా విషయాలు మాట్లాడారు. చాలా విషయాలు తమ దృష్టికి తీసుకువచ్చారు అధ్యక్షా, తమరు కూడా వైద్యులు. ఈ ఆంధ్రప్రదేశ్‌లో పేరుప్రఖ్యాతులు పొందిన వైద్యులు. మీ దగ్గర వైద్యం గురించి, రోగుల గురించి ఆ తీరుతెన్నుల గురించి మాట్లాడేందుకు మేము చాలా చిన్నవారము అధ్యక్షా. అయినప్పటికీ తమరు పెద్ద మనసుతో దీనిమీద సుదీర్ఘమైన డిబేట్‌కు సమయం ఇచ్చారంటే ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన ఏదైతే ఉందో ఆ ఆలోచన ఏమిటంటే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్. ముఖ్యమంత్రి గారు కూడా రాష్ట్రంలో విద్య, వైద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇచ్చారు. సుమారు రూ.4900 కోట్ల రూపాయలు మనం 2015-16 బడ్జెట్ లోనే నిధులు పెట్టుకున్నాం. ఈ రోజు ప్రతీ సంవత్సరం 90 శాతం నిధులు పెంచుకుంటూ పోతున్నామంటే వైద్య, ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతటి కమిట్‌మెంట్‌తో ఉందనేది ఈ ఒక్క బడ్జెట్ నిదర్శనం. ఈ బడ్జెట్ అమలు, వినియోగంలోకాని, ప్రజల అనారోగ్య విషయంలో గాని, ఎక్కడైనా ప్రభుత్వం విఫలం అయిందా, లేదా ఏ అధికారి వైఫల్యం గురించి అయినా మనం ఇక్కడ చర్చించినా మంచిదే. ఈరోజు డెంగ్యూ జ్వరాలు వస్తున్నాయి, మలేరియా, చికున్‌గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి పలు రకాల సీజనల్ వ్యాధులు వస్తున్నాయి. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత వీటి నిష్పత్తిని మనం చూసినట్లైతే గత నాలుగు సంవత్సరాలుగా వాటిని క్రమీణా నివారించ గలిగారు.

1.30 PM

ఈమధ్య విపరీతంగా సుమారు 20, 25 రోజులు కంటిన్యూస్‌గా వర్షాలు పడ్డాయి. మరోపక్కన మాకు వరదలు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఇవన్నీ వరదలతో ఉండిపోయాయి. మేము ఏ ఒక్క రోజూ కూడా... మేము ఉదయమే టెన్షన్‌గా ఏడు గంటలకు బయటకి వెళ్లిపోయే వాళ్లం, మళ్లీ పన్నెండో, ఒంటి గంటకు ఇంటికి చేరేవాళ్లం. ఎందుకంటే ప్రజలు ఏ రకమైన ఇబ్బందులు పడుతున్నారో, ముఖ్యమంత్రిగారు ఎక్కడికక్కడ ప్రతీ గంట, వారు టెలికాన్ఫరెన్స్‌లో అధికారులతో మాట్లాడుతున్నారు. ఎక్కడెక్కడ ఏ రకమైన ప్రమాదాలు ఉన్నాయో, లేకపోతే ఏ రకమైన అనారోగ్యాలు వస్తున్నాయో, ఇంత concern తో పనిచేసిన ముఖ్యమంత్రిని,

ప్రభుత్వాలను ఎప్పుడూ కూడా చూడలేదు. ఇంత బాధ్యతగా వెళ్తున్న ఈ సందర్భంలో ఒక్కో జిల్లాకు ఒక్కో రకమైన వ్యాధులు. అందుచేత చాలా మంది పెద్దలు చెప్పారు. దీనికి తగ్గట్టుగానే, మరీ ముఖ్యంగా కేంద్రం అనేది కూడా... ప్రతీ మనిషి నుంచి, గ్రామ స్థాయి దగ్గరుంచి అనేక రూపాయలు, అనేక పైసలు వసూలు చేసుకొంటున్నటువంటి కేంద్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం అంటే ఏదో ఒక ప్రత్యేకమైన దేశం కాదు. ఈ భారతదేశంలో కేంద్రప్రభుత్వం అనేది అంతర్భాగంలోని ప్రభుత్వాలు ఇవన్నీ. నగటు మనిషి యొక్క జీవన విధానం, నగటు మనిషి యొక్క ఆరోగ్య స్థితిగతులు ఎలా ఉన్నాయనేది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉంది. రాష్ట్రాన్ని ఒక ప్రత్యేకమైనటువంటి, ఒక వెలివేసినటువంటి స్థాయిలో చూస్తున్నటువంటి నేపథ్యంలో ఇవాళ ఈ రాష్ట్ర ప్రజలందరూ చెప్పుకొంటున్నారు. (బెల్) మనం కూడా గమనిస్తున్నాము. ఇది చాలా దురదృష్టమైన పరిస్థితులు. ఏ సహాయసహకారాలు కేంద్రం నుంచి వచ్చినా రాకపోయినా... ముఖ్యంగా ఈ అంటురోగాలు గాని, లేకపోతే కాలానుగుణ వ్యాధులు రాకుండా ఉండటానికి ఒక main objective ను మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తాను. మన రాష్ట్రంలో నూటికి 90 శాతం గ్రామాల్లోనే స్లమ్ ఏరియాలు ఉన్నాయి. ఈ రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో సుమారు 10 జిల్లాలు ఈ నదీ పరీవాహక ప్రాంతాల్లో ఉన్నవే. వర్షాలు వచ్చినప్పుడే కాదు అధ్యక్షా, నిరంతరం సముద్రంలో వస్తున్నటువంటి విష వాయువుల వల్ల కూడా, మరీ ముఖ్యంగా రాజోలు, ముమ్మిడివరం, కాకినాడ, అమలాపురం, గన్నవరం ఇలాంటి కోస్తల్ నియోజకవర్గాల ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో ఈ మాటను మా జిల్లా వరకు చెబుతున్నాను. సముద్రం నుంచి వెలువడే విష వాయువుల వల్ల మాకు ఎప్పటికప్పుడు విష జ్వరాలు కూడా వస్తుంటాయి. అనుకోని సందర్భాల్లో ఈ జ్వరాలు వచ్చినప్పుడు మాకు ఏంటో తెలియని పరిస్థితి. ఉదయం జ్వరం వస్తే సాయంత్రానికి మరణించినటువంటి నేపథ్యాలు చూస్తున్నాము. ఒక దయానీకమైన, ఒక జీవన విధానం ఉన్నటువంటి పరిస్థితిలు ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. అందుచేత నేను మీద్వారా మనవి చేసేదేమంటే, ఏదైతే విద్య, వైద్యం, ఆరోగ్యం అనేవి ప్రధానమైన అజెండాగా ప్రభుత్వం తీసుకొని ఈ రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి, ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందించాలి, ప్రతీ కుటుంబం ఆనందంగా, సంతోషదాయకంగా ఉండాలీ అను అనుకున్నప్పుడు మొట్టమొదటిగా వాడి ఇంటికెదురుగుండానే ఆ పరిశుభ్రతను తీసుకురావాలి. అందుచేత ఆంధ్రప్రదేశ్‌లో స్లమ్ ఏరియాగా ఉన్న 90 శాతం గ్రామాలను మనం ముందు శుద్ధి చేసుకున్నాము, పరిశుభ్రం చేసుకున్నాము.

MR. SPEAKER: Please conclude.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః ఆ పరిశుభ్రం చేసుకున్న మూలంగానే ఈ అంటురోగాలు చాలావరకు తగ్గాయి. నిన్న, మొన్న, ఈ మధ్య కాలంలో మా ప్రాంతంలో వర్షాలు కురిసినప్పుడు, అలా వర్షం కురిస్తే మర్నాటికి ఆ నీళ్లు ఎక్కడికీ పోక భూమిలో ఇంకిపోతుందని భయపడ్డాము. అలాగే సముద్రం నుంచి కూడా కొన్ని కెరటాల రూపంలో ఒక్కోసారి పొంగు పొర్లుతూ వస్తుంటాయి. అక్కడ అందరూ మత్స్యకారులే. మత్స్యకారుల గ్రామాల్లో గాని, బీద వర్గాల వారు ఎవరైతే ఉన్నారో ఆ గ్రామాల్లో నేను గతంలో అనేక క్యాంపులు పెట్టాను. ఇప్పుడు కూడా మెడికల్ క్యాంపులు పెట్టాం. పెద్దగా అనారోగ్యాలతో వచ్చిన దాఖలాలు ఎక్కడా కనపడలేదంటే, చాలావరకు నివారించాం.

అధ్యక్షా నేను ఎక్కువ సమయం తీసుకోను. చాలా ఉన్నాయి. తల్లీ - బిడ్డ ఎక్స్‌ప్రెస్ కింద, చంద్రన్న సంచార చికిత్స, ఎన్.టి.ఆర్. వైద్య సేవలు ఇలా ఎన్నో చేస్తుంది ఈ ప్రభుత్వం. ముఖ్యంగా తమరికి మా కోనసీమలో.. అధ్యక్షా ఇది రాష్ట్రానికి సంబంధించిన విషయం అయినప్పటికీ ఒక చిన్న విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనుకొంటున్నాను.

కిడ్నీ వ్యాధులు. నేను మొన్న మా కోనసీమలో.... మాకు సుమారు 5 నియోజకవర్గాలు ఉన్నాయి. 5 నియోజకవర్గాల్లో ఎక్కడా కూడా ఈ కిడ్నీ వ్యాధి గ్రస్తులకు డయాలసిస్ సెంటరు లేదు. సుమారు 10, 12 లక్షల మందికి ఒక్క డయాలసిస్ సెంటరు కూడా లేదు. ఈ కిడ్నీ బాధితులు చాలామంది ఉన్నారు. (బెల్స్) నేను మొన్న ఆ మధ్య... మాకు అమలాపురంలో కిమ్స్ హాస్పిటల్ అని ఒకటి ఉంది, తమరికి కూడా తెలుసు. ఆ హాస్పిటల్‌లో ఈ ప్రొవిజన్ ఉంది. అక్కడ మాకు తెలిసిన ఒక స్నేహితుడు ఈ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని, ఆ హాస్పిటల్‌లో ఉన్నాడని నేను అక్కడికి వెళితే, డయాలసిస్ చేసుకోవడం కోసం వెయిటింగ్ రూమ్‌లో ఇరవై మంది కూర్చుని ఉన్నారు. ఆ ఇరవై మందిలో 15 మంది రాజోలు నియోజకవర్గానికి చెందినటువంటి ఈ కిడ్నీ వ్యాధికి సంబంధించిన వ్యాధిగ్రస్తులు ఉన్నారు. చాలా బాధ పడ్డాను. ఎందుకంటే వీళ్లంతా డయాలసిస్‌కు వెళ్లాలంటే భీమవరం వెళ్లాలి, లేకపోతే కాకినాడకు వెళ్లాలి, లేకపోతే అమలాపురం జనరల్ హాస్పిటల్‌కు వెళ్లాలి... ఉదాహరణకు మొన్న...

MR. SPEAKER: Please conclude.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః మొన్న ఒక యువకుడికి ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయింది. ఆ యాక్సిడెంట్ అయిన ఆ అబ్బాయిని కాకినాడ జనరల్ హాస్పిటల్‌లో చేర్పించాం. జనరల్ హాస్పిటల్‌లో ఉంచి ఇంకా ఏమైనా ప్రమాదం ముంచుకొచ్చి తనకు ఏదైనా ఇబ్బంది వస్తుందేమోనని కలెక్టరుగారితో

మాట్లాడితే కలెక్టరుగారు వెంటనే గౌరవ ముఖ్యమంత్రిగారి పేషీతో మాట్లాడి ఆ అబ్బాయిని కార్పోరేట్ ఆస్పత్రికి షిఫ్ట్ చేశాము అధ్యక్షా. బతికాడు, క్షేమంగా ఉన్నాడు.

MR. SPEAKER: O.K.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, ప్రభుత్వం ఈ ఆరోగ్యం విషయంలో ఎంత టెన్షన్‌తో ఉందో... ముఖ్యంగా ఒకే మాట సార్. దయచేసి ఈ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రాజోలు హెడ్‌క్వార్టర్‌లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అని ఉంది. అన్ని వసతులూ ఉన్నాయి. పోని అక్కడ కాకపోతే లక్కవరంలో కూడా చాలా అధునాతనమైన హాస్పిటల్‌గా పెట్టాము. ఈ లక్కవరం హాస్పిటల్‌ని ఈమధ్య కాలంలో ఇంతకుముందున్న మంత్రిగారు కూడా చూశారు, చాలా ఆశ్చర్యపోయారు. ఇంత అధునాతనమైన సౌకర్యాలతో ఈ హాస్పిటల్‌ని వీరు ఎలా నిర్మించారయ్యా అని మంత్రిగారు అడిగితే, ఇక్కడున్న ప్రజలంతా సహకరించారని చెప్పాను. అధ్యక్షా, ఇది రాజోలులో గాని, లేకపోతే లక్కవరపు పిహెచ్‌సి సెంటర్లో గాని ఈ కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఏదైతే డయాలసిస్ కోసం నిరంతరం అమలాపురమో, కాకినాడకో, ఇటు భీమవరానికో వెళ్తున్నారు, వాళ్ల కోసం ఇక్కడ కనీసం ఒక డయాలసిస్ సెంటర్‌ను మంజూరు చేయాలని మీద్వారా గౌరవ ఆర్థిక శాఖామంత్రిగారిని కోరుతున్నాను. (మైకు కట్ చేయబడింది) అధ్యక్షా, ఇలాంటివి చాలా ఉన్నాయి. ఏదేమైనా గతంతో పోలిస్తే ఈ అంటువ్యాధుల నివారణ, దానికి సంబంధించిన ప్రికాషన్స్ ప్రభుత్వ పరంగా అన్నీ తీసుకొంటుంది. (తిరిగి మైకు కనెక్ట్ చేయబడింది) ముఖ్యంగా గ్రామాలన్నీ పరిశుభ్రంగా, పారిశుధ్యంతో ఉన్నాయి. ఈమధ్య కాలంలో ఈ NREGS లో కూడా... అధ్యక్షా, (మైకు కట్ చేయబడింది) ఈ ఒక్క మాటే. (తిరిగి మైకు కనెక్ట్ చేయబడింది) ముఖ్యమంత్రిగారు కూడా చాలా స్పెసిఫిక్‌గా గైడ్‌లైన్స్ ఇచ్చారు. 14వ, 15వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చిన నిధుల్లో మీకు ఏదైనా అత్యవసరమైనట్లయితే ఫస్ట్ ప్రయార్టీ ఆరోగ్యానికి ఇవ్వండీ, దానికి సంబంధించిన శానిటేషన్ గాని, క్లోరినేషన్ గాని వీటికి ప్రాధాన్యత ఇవ్వండీ అని.

MR. SPEAKER: O.K, please conclude.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః సెకెండ్ ప్రయారిటీగా డ్రింకింగ్ వాటర్‌కు ఇవ్వండీ అని, గ్రామాల్లో ఈ అంటురోగాలు, అనారోగ్యాలు వస్తున్న సందర్భాల్లో వాటి నివారణ కోసం ఈ ప్రభుత్వం ... (మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER: O.K, గణబాబుగారూ. Two minutes please..

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) (విశాఖపట్నం పశ్చిమం)ః అధ్యక్షా, ఇది చాలా ప్రాధాన్యత సంతరించుకున్నటువంటి అంశం. ఈ సీజనల్ డిసీజెస్ అనేవి జులైలో ఆరంభమవుతాయి. ముఖ్యంగా మా విశాఖపట్టణంలో చాలా ఎక్కువ జ్వరాలు నమోదయ్యాయి. జులైలో అయితే చాలా పీక్‌కు వెళ్లాయి. ఆ తర్వాత ఆగస్టులో బాగా తగ్గుముఖం పట్టాయి. ఈ నెలకు వచ్చేటప్పటికి ఇంకా.. ముఖ్యంగా ఇక్కడ ముఖ్యమంత్రిగారి చొరవను ప్రస్తావించాలి, ఎందుకంటే నిరంతరం రెవ్యూస్, వీడియో కాన్ఫరెన్స్, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా... నేను ఎప్పుడూ కూడా ముఖ్యమంత్రిగారి ఆగ్రహాన్ని చూడలేదు. అవసరమైతే ఒకరిద్దరు అధికారుల్ని కూడా సస్పెండ్ చేస్తాం, ఈ విషయంలో అలసత్వం వహించొద్దు అని చెప్పి ముఖ్యమంత్రిగారు రెగ్యులర్‌గా మానిటర్ చేయటం వలన... ఈరోజు ఇందులో మనం ముఖ్యంగా చూడాల్సింది జ్వరాల విషయంలో ప్రజల్లో అవగాహన, బాధ్యత రెండూ కూడా పెంచాలి. ఎందుకంటే ఇందులో ఎక్కువగా డ్రైనేజెస్‌ల వలన, స్టాగ్నెట్ అయిన వాటర్ ద్వారా బాగా కుళ్లిపోయిన ప్రాంతాల్లో ఉండే దోమల వల్ల వచ్చేటటువంటి వ్యాధుల కంటే కూడా ఒక ఫ్రెష్ వాటర్, ఇంట్లో నిల్వ ఉండే ఫ్రెష్ వాటర్ వల్ల కూడా దోమ కుట్టడం వలన ఈరోజు అతి ప్రమాధకరమైన జ్వరాలు వస్తున్నాయనేది ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. అందుకనే ఈరోజు ఫీల్డ్‌లో కేవలం హెల్త్‌కు సంబంధించిన స్టాఫే కాకుండా మా GVMC పరిధిలో అయితే ఆల్‌మోస్ట్ అందరూ కూడా ఫీల్డ్‌లో ఉన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్స్ కూడా ఫీల్డ్‌లో ఉండి ఒక పాంప్లేట్ డిస్ట్రిబ్యూషనే కాకుండా డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి ప్రతీ ఒక్కరికీ ఈ విషయంలో అవగాహన పెంచే విధంగా ఈరోజు చర్యలు తీసుకొంటున్నాము. దానిద్వారా ఈరోజు చాలావరకు జ్వరాలు తగ్గాయి. అందుకనే ప్రతీఒక్కరిలో అవగాహన పెంచడమే కాకుండా, బాధ్యత కూడా పెంచాలి. ఇప్పుడే విష్ణుకుమార్‌రాజుగారు మాట్లాడారు. ఈరోజు విశాఖపట్టణానికి పట్టి పీడిస్తున్న సమస్య GVMC పరిధిలో ఉండే డిపార్ట్‌మెంట్ గాని, జిల్లా యంత్రాంగం గాని, ప్రభుత్వ యంత్రాంగం గానీ, ఈ క్లీన్ చేసే పరిస్థితిలో ఒక క్లీన్ విశాఖగా, పరిశుభ్రమైన విశాఖగా తీసుకొచ్చిన పరిస్థితి మనందరికీ తెలుసు. ఈరోజు స్వచ్ఛ భారత్ పేరుతో మనం ఒకవైపు రైల్వే స్టేషన్లను నంబరు వన్‌గా తీసుకువస్తున్నారు. విశాఖ నగరాన్ని, లేకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా మనం స్వచ్ఛ విశాఖగా, స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీసుకెళ్తున్నాం. అదే సందర్భంలో ఈరోజు ప్రభుత్వ రంగ సంస్థలు ఏవైతే విశాఖనగరంలో ఉన్నాయో, అది డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ కావచ్చు, రైల్వే కావచ్చు, ఎయిర్‌పోర్టు కావచ్చు, వాళ్ల idle lands ఏవైతే ఉన్నాయో, ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో చూసి ఒకటి రెండు సార్లు చాలావరకు హెచ్చరించడం కూడా జరిగింది. ఎక్కడికక్కడ వాటర్ స్టాగ్నెట్ అయిపోతుంది. అక్కడ క్లీన్ చేయటానికి మిషనరీ పట్టుకొని డిపార్ట్‌మెంట్ వెళ్తే ఆ మిషన్స్ సీజ్ చేసి కేసులు పెట్టిన పరిస్థితులు ఉన్నాయి.

1.40 PM

ఈరోజుకి కూడా ఆ ల్యాండ్ కాస్ట్ కట్టమంటారు. రైల్వేపరంగా, సిటీలో ఎంటర్ అవుతున్న రైల్వే ట్రాక్ along the track అటూ ఇటూ మొత్తం కూడా stagnant water ఉంటుంది. రైల్వే వారైనా డ్రెయిన్స్ కన్స్ట్రక్ట్ చేయండీ లేదా మేమన్నా కన్స్ట్రక్ట్ చేస్తామని జిల్లా యంత్రాంగం అర్జీలు పెట్టుకొనే పరిస్థితి ఉంది. దీనిపై మీకు బాధ్యత లేదా అని అంటున్నాం. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏవైతే ఉన్నాయో వారు బాధ్యతారహితంగా ఎప్పుడైతే ప్రవర్తిస్తారో ఇలాంటి జ్వరాలు అదుపు కావు. ఈరోజు సామాన్యుడికి, ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే పరిస్థితుల్లో ఉన్నాం. ప్రతిఒక్కరికీ అవగాహన పెంచాలి, ఈరోజు జ్వరాలన్నవి అత్యంత ఇబ్బందికరంగా పరిణమించాయి. ప్రభుత్వాలు అంటే కేవలం రాష్ట్ర ప్రభుత్వానికో లేదా అక్కడ ఉండే స్థానిక సంస్థలకో బాధ్యత కాదు. (బెల్) కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా బాధ్యత ఎరిగి అక్కడ atmosphere create చేయాలి.

రెండోది, ఈరోజు ప్రయివేటు హాస్పిటల్స్‌లో ఈ వ్యాధి పట్ల పేషెంట్లు కొంత ఆందోళనకు గురవుతున్నారు. హాస్పిటల్‌కు వచ్చిన వారికి blood platelet count తగ్గితే అది డెంగ్యూ వ్యాధి లక్షణాలు అంటున్నారు. ఈరోజు డెంగ్యూ టెస్ట్ కాకుండానే ఈ వ్యాధి లక్షణాలు ఉన్నాయని మాటలు మాట్లాడడం వల్ల పేషంట్ల కుటుంబీకులు చాలా భయపడుతూ అక్కడ దోపిడీకి గురవుతున్నారు. కాబట్టి వాటిపై నియంత్రణ దిశగా కొన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

మా విశాఖ నగరానికి సంబంధించి National Vector Borne Disease Control Programme norms ప్రకారం గ్రేటర్ విశాఖ కాస్త విస్తరింపబడిన తరువాత కేవలం 300 నుంచి 700 వరకు అక్కడ Malaria disease కు సంబంధించి స్టాఫ్‌ను రిక్రూట్ చేసుకోవడం జరిగింది. కానీ ఆ నార్మ్స్ ప్రకారం అయితే 1,200 మంది వరకు అవసరం అవుతుంది. దానికి సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఆ ప్రతిపాదనకు మంజూరు ఇస్తే లోకల్‌గా రిక్రూట్ చేసుకొనే అవకాశం ఉంటుంది. (బెల్) ఇలాంటి సందర్భంలో వారిని ఉపయోగించడం జరుగుతుంది. పర్మిషన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

(ఈ సందర్భంలో బీజేపి ఫ్లోర్ లీడర్ శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : (మైక్ లేకుండా) రాష్ట్రంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. మేము ఏమీ చేయలేకే ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాం.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రి): ఈ Communicable diseases పై దాదాపు తొమ్మండుగురు మంది సభ్యులు మాట్లాడారు. అందులో ఇంచుమించు ఎనమండుగురు సభ్యులు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావించడమే కాకుండా అప్రిషియేట్ కూడా చేశారు. ఒక్క విష్ణుకుమార్ రాజు గారే... సహజంగా వారు Opposition Leader గా యాక్ట్ చేస్తున్నారు. (సభలో నవ్వులు) వారు సహజంగానే వ్యతిరేకించారు. ఈ సభలో దాదాపు 35 సంవత్సరాల నుంచి మీరు (సభాపతి గారిని ఉద్దేశించి) ఉన్నారు, నేనూ ఉన్నాను అధ్యక్షా, మీరు డాక్టర్ గారు కూడా, నేను డాక్టర్ని కాదు. ఈ నోట్ చూస్తే, తెలుగులో 35 పేజీల నోట్ ఇది, 344 నియమం క్రింద 35 పేజీల నోట్ ఇచ్చిన ఏ సందర్భం కూడా లేదు. ఇంత ఎక్కువ పేజీల నోట్ ఇవ్వడానికి కారణమేమంటే ప్రభుత్వం చేస్తున్న అన్ని కార్యక్రమాలు. మానవులకు ఆరోగ్యం చాలా ముఖ్యమైంది కాబట్టి దాదాపు 22 కొత్త పథకాలు హెల్త్ డిపార్ట్మెంట్లో చేపట్టడం జరిగింది.

Public Health facilities 1,400 ఇచ్చాం, నోట్లో last conclusion paragraph లో ఇచ్చాం, విష్ణుకుమార్ రాజు గారు చూశారో లేదో తెలియదు కానీ, అవన్నీ చూస్తే ప్రభుత్వ ప్రయత్నాలు ఎలా ఉన్నాయి, ప్రభుత్వ ప్రయత్నాల వల్ల ఏయే జబ్బులు తగ్గుతున్నాయి, ఏయే జిల్లాల్లో తగ్గుతున్నాయి, ఇంతకు ముందు ఎలా ఉన్నాయి, ఇప్పుడు ఎలా ఉన్నాయి అనేవి క్లియర్కట్గా గ్రాఫిక్స్లో, జిల్లాల్లో ఎలా ఉన్నాయో వివరాలన్నీ ఇచ్చాం. దాదాపు 35 పేజీల నోట్, ఇంగ్లీష్ వర్షన్లో 22 పేజీలు ఉంది. వాటిని చూసుంటే విష్ణుకుమార్ రాజు గారు అంత వివరంగా, అంత అగ్రెసివ్గా మాపై పడాల్సిన అవసరం లేదు. ఆయన చెప్పింది ప్రధానంగా చూస్తే, we declared war on mosquitoes, there is no second thought on that. War on mosquitoes is a continuous process. దోమల వల్ల వస్తున్న వ్యాధులను అరికట్టాలంటే ఒక special action తీసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి పర్యవేక్షణలో పాలసీ నిర్ణయించడం జరిగింది. ఊరికే మాట, స్లోగన్ అని వదలేయలేదు. దీనికి కావలసిన మిగతా చర్యలు తీసుకున్న ప్రభుత్వం ఇప్పుడు అమలుచేస్తోంది. అమలు చేస్తున్నప్పుడు మీరు ఫెయిల్

అయ్యారు.. ఫెయిల్ అయ్యారు.. ఫెయిల్ అయ్యారు.. అంటే బహుశా నాకు విష్ణుకుమార్‌రాజు గారిపై అనుమానం వస్తోంది. ఎందుకంటే రాష్ట్రమంతా ఒక టైప్ ఆలోచన ఉంది, ప్రభుత్వం మంచి ప్రయత్నాలు చేస్తుందన్న భావన ఉంది. అదేకాక దోమలను కూడా వీలైనంతవరకు అరికడుతున్నారు. ఎప్పటికో... అప్పటికీ దీనికి ఎండ్ ఉంటుందన్న ఆలోచన ఉన్నప్పుడు, విష్ణుకుమార్ రాజు గారు సహజంగా బీజేపీ లీడర్, అపోజిషన్ లీడర్ కాబట్టి అంటే అనవచ్చు. ఆయనను నేను ఒక్కటే అడుగుతున్నాను, బహుశా మేము పట్టుకోలేని దోమలు మీ ఇంటికొచ్చి...

(సభలో నవ్వులు)

ఇదిగో మీ ప్రభుత్వం ఫెయిల్ అయ్యింది, మేము సక్సెస్ అయ్యాం, మమ్ములను ముట్టుకోలేక పోయారు, పట్టుకోలేకపోయారని దోమలు మీ ఇంటికొచ్చి ఏవైనా ఫిర్యాదు ఇచ్చాయా? ఎందుచేతనంటే అంత గట్టిగా, అగ్రెసివ్‌గా ప్రభుత్వం ఫెయిల్ అయ్యింది, ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని చెప్పడానికి కారణం ఏమని అడుగుతున్నాను. కేజిహెచ్ గురించి చెప్పారు, నిన్న నేను సమాధానం చెప్పాను. ఇప్పుడు మా వాళ్లు కూడా చెప్పారు. కేజిహెచ్ పరిసర ప్రాంతాల్లో ఉండే స్లమ్స్ వల్ల, చుట్టుపక్కల ప్రాంతాల వల్ల, అక్కడ ఉండే వాతావరణం వల్ల కొంత దోమలు పెరిగితే పెరగొచ్చు, తరిగితే తరగొచ్చు. విష్ణుకుమార్ రాజు గారూ, మేము లెక్కపెట్టలేదు. War on mosquitoes ముందు ఎన్ని దోమలున్నాయి? War on mosquitoes తరువాత ఎన్ని దోమలున్నాయి లెక్కపెట్టి ఆ పాపులేషన్ సెన్సెస్‌ను మాకు ఇచ్చినట్లైతే అప్పుడు ఫెయిలా, సక్సెస్సా అనేది మేము చెబుతాం.

ప్రభుత్వం ఏ పథకాలు పెట్టినప్పటికి కూడా ప్రభుత్వం అన్ని స్కీములో సక్సెస్ అయ్యింది. Not only in Health, Education Department, Health Department, ఏ డిపార్ట్‌మెంట్ తీసుకున్నప్పటికి కూడా మేము సక్సెస్ అవుతూనే ఉన్నాం. ఇందులో కూడా నూరు శాతం గతంలో చేసిన దాని కంటే ఇప్పుడు చేసిన వాటిలో సక్సెస్ అవుతున్నాం, సక్సెస్ అవుతాం, చివరకి ఈ రాష్ట్రం అంతా కూడా బ్రహ్మాండమైన వాతావరణం ఉండేటట్లుగా క్లీనెస్ట్ రాష్ట్రంగా..

(సభ్యులు బల్లలు చరిచారు)

భారతదేశంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో డౌట్ అక్కరలేదు. కాకపోతే ఇందాక సభ్యులు చెప్పారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ బాధ్యత కూడా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సంస్థలు రాష్ట్రంలో చాలా ఉంటాయి. ఆ సంస్థలు ఎలా చేస్తున్నాయి, ఎలా ఉన్నాయి, వారి ఎన్విరాన్‌మెంట్ ఎలా ఉందనేది వేరే విషయం. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఒకవైపు అయితే కేంద్ర ప్రభుత్వం వైఖరి ఎలా ఉంది, not only towards Andhra Pradesh, మొత్తం హెల్త్ సెక్టార్ అనేది ప్రధానమైన సెక్టార్. Health and Education రెండూ కూడా human resources కు సంబంధించినవి. హెల్త్ సెక్టార్ గురించి మీకు (సభాపతి గారిని ఉద్దేశించి) బాగా తెలుసు మీరు డాక్టర్ కాబట్టి. హెల్త్ సెక్టార్‌లో 14వ ఆర్థిక సంఘంలో చాలా స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో గానీ, రాష్ట్ర బడ్జెట్‌లో నాలుగు శాతం హెల్త్‌కు ఇస్తేనే హెల్త్‌కు సంబంధించిన సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. విష్ణుకుమార్ రాజు గారు ఒకవేళ ఫెయిల్ అని అనుకుంటే ఆయనే ఫేల్యూర్ అధ్యక్షా.

కేంద్ర బడ్జెట్ చూస్తే హెల్త్‌కు ఇచ్చిన బడ్జెట్‌లో రెండు శాతం ఉంది. అంటే 14వ ఆర్థిక సంఘం అన్నీ స్టడీ చేసిన తరువాత 13వ ఆర్థిక సంఘం దాకా స్టడీ చేసిన తరవాత ఈదేశంలో హెల్త్ సెక్టార్ బాగా అభివృద్ధి చేయకపోయినట్లైతే ఇటువంటి communicable diseases గానీ, other infrastructure గానీ, health infrastructure గానీ, physical infrastructure గానీ, డాక్టర్స్ గానీ, పారామెడికల్ స్టాఫ్ గానీ ఇవ్వడానికి అంత అవకాశం ఉండదు. 4% of the Budget amount దానిలో కేటాయించాల్సిన అవసరం ఉందని 14వ ఆర్థిక సంఘం స్పష్టంగా చెపితే మీ (బిజెపి ఫ్లోర్ లీడర్ శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) ప్రభుత్వం ఎంత పెట్టిందండి, అరౌండ్ రెండు శాతం. అదే మా బడ్జెట్ చూడండి. I think 4% + పెట్టాం. ఎందుచేతనంటే ఇందాక సభ్యులు చెప్పారు, నేను ఫిగర్ జోలికి పోను. బడ్జెట్‌లో ఉన్న అమౌంట్‌లో నాలుగు శాతం ప్లస్ పెట్టాం. ఈనాడు మన మొత్తం బడ్జెట్ రూ.1,92,000 కోట్లు అయితే అందులో నాలుగు శాతం పైన అంటే 4.2 లేదా 4.3 లేదా 4.4 శాతం... ఎంత శాతం అనేది మావాళ్లకు నాకంటే బాగా తెలుసు. విష్ణుకుమార్ రాజు గారు ఎందుకు ఇంత గ్యాప్ వచ్చిందని సీరియస్‌గా ఆలోచిస్తున్నారు. It is a failure of the Government of India. ఆర్థిక సంఘం సూచించినపుడు కూడా కేంద్ర ప్రభుత్వం పెట్టలేకపోయింది, మాకుండే పరిధిలో దాదాపు హెల్త్‌కు టాప్ ప్రయారిటీ ఇచ్చి మొత్తం బడ్జెట్‌లో 4.4 శాతం వరకు ఖర్చు పెడుతున్నామంటే అది only Budget Estimates. దానికంటే ఎక్కువ ఖర్చుపెడతాం గానీ తక్కువ ఖర్చుపెట్టలేమని ఈ సభ ద్వారా అందరికీ తెలియజేస్తున్నాను. ఎందుచేతనంటే అది ప్రభుత్వం యొక్క కమిట్‌మెంట్. ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో కొత్తగా 22 స్కీములు చేశారు.

1.50 PM

ఈనాడు బిడ్డ పుట్టిన దగ్గర నుంచి మళ్లీ స్మశానానికి వెళ్లే వరకు కూడా అన్ని స్కీంలు ఉన్నాయి. అంచేత ఈ స్కీంల యొక్క ప్రధానమైన ఉద్దేశం ఏమిటంటే మిగతా దేశాలతో చూస్తే మనకు హెల్త్ మీద ఎక్స్‌పెండీచర్ ఎక్కువ. అదేవిధంగా ఎడ్యుకేషన్ మీద ఎక్స్‌పెండిచర్ ఎక్కువ. కానీ simultaneous గా చూస్తే మనకు per capita income ఎక్కువ. ఒకవైపు పర్ క్యాపిటా ఇన్‌కమ్ తక్కువ, మరొకవైపు హెల్త్, ఎడ్యుకేషన్ మీద ఎక్స్‌పెండిచర్ ఎక్కువ. అంచేత మనిషికి సేవింగ్స్ లేకుండా పోవడానికి కారణం హెల్త్ ఎక్స్‌పెండిచర్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పెండిచర్. ఈరెండింటినీ తగ్గించడానికి ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. ఈనాడు చూస్తే హెల్త్ తరువాత, నెక్స్ట్ ఎడ్యుకేషన్ పైన టాపిక్ మంత్రిగారు చూసుకుంటారు. హెల్త్‌కి సంబంధించి చూస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇండివిడ్యువల్ ఫ్యామిలీకి సంబంధించి హెల్త్ ఎక్స్‌పెండిచర్ 79శాతం ఈ స్కీంల వల్ల తగ్గించాం, అదేవిధంగా జరుగుతున్నాయి. అంచేత ప్రతిదీ కూడా ఫ్రీ. కామన్ మ్యాన్‌కి పుట్టిన దగ్గర నుంచి గిట్టేవరకు కూడా అంతా ఫ్రీగానే చేయాలి. సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారి లాంటి వాళ్లు పెద్ద hospital కి వెళితే వెళ్లవచ్చు కానీ సామాన్య మానవుడికి అన్నీ ఫ్రీగా ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నాం. అంచేత ఈవిధంగా చేయడం వల్ల ఈనాడు రిజల్ట్ వస్తోంది. ప్రధానంగా ఉన్న ఇష్యూలను కేంద్ర ప్రభుత్వం నుంచి ఏవిధమైన సహకారం లభించడం లేదు.

రెండవది హెల్త్ ఎక్స్‌పెండించర్. ఫ్యామిలికి హెల్త్ ఎక్స్‌పెండించర్ తగ్గించినట్లయితే అతనికి సేవింగ్స్ పెరుగుతాయి. ఇక్కడ మేము చేసే హెల్త్ ఎక్స్‌పెండిచర్ ప్రభుత్వం భరాయిస్తుంది. సభ్యులు అది గుర్తుంచుకోవాల్సిన అవసరముంది. ఏదైతే కుటుంబం గానీ, ఇండివిడ్యువల్స్ గానీ చేసేటువంటి ఎక్స్‌పెండిచర్ ఏదైతే ఉందో అది ప్రభుత్వం భరాయిస్తుంది. ఈ 22స్కీంలు evolve చేశారు. డిపార్ట్‌మెంట్‌ని కూడా precede చేయాలి. అంచేత ముఖ్యమంత్రిగారు కోపడ్డారంటే ఆ ఇష్యూ మీద ఇమ్మీడియట్ రియాక్షన్ ఉంటుంది, అటెన్షన్ కూడా ఉంటుంది, ఇమ్మీడియట్ అటెన్షన్ ఉండటానికి ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా ఉండాలని చెప్పి ముఖ్యమంత్రి గారి ఆలోచన కాబట్టి పర్టిక్యులర్ డిపార్ట్‌మెంట్‌ని అలెర్టు చేస్తారు, దాంట్లో తిట్టారు గిట్టారు అనేటువంటి అపోహలు రావడానికి అవకాశం ఉండదు. ఎందుచేతంటే అప్పుడు సీరియస్‌గా అటెండ్ కానట్లయితే కూడా ప్రభుత్వం మీద ప్రజలు అపోహ పడతారు. అందుకే ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తారు. అందుకని అన్ని స్కీంలు కూడా evolve చేయడానికి కారణమేటంటే ఎక్స్‌పెండిచర్ ప్రజల మీద తగ్గించడానికి చేశాం. వంద శాతం ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. వంద శాతం

ఇంప్లిమెంటేషన్ అవుతున్నాయి. వంద శాతం సక్సెస్ కూడా అవుతున్నాయి. దాంట్లో భాగమే war on mosquitoes. ఈ ప్రోగ్రామ్‌ని కూడా ప్రారంభించారు. దీంట్లో రెండు రకాలు. ఎంచేతంటే ఇందాక సభ్యులు మృణాళిని గారు "prevention is better than cure" అని చెప్పారు. అంచేత ప్రివెన్షన్ చేయాలనుకున్నప్పుడు ఎన్విరాన్‌మెంట్ కండిషన్ చాలా ముఖ్యం. ఆ ఎన్విరాన్‌మెంట్ కండిషన్ బాగోలేకపోతే... అంచేత స్వచ్ఛమైన గాలి రావాలి, స్వచ్ఛమైన వాటర్ ఉండాలి, డస్ట్ లేకుండా ఉండాలి, మంచి రోడ్లు ఉండాలి, అదేవిధంగా మంచి టాయిలెట్స్ ఉండాలి, శానిటేషన్ బాగుండాలి, అవన్నీ ఒక్క హెల్త్ డిపార్ట్‌మెంటే చేయాల్సినది కాదు.

నేను 1983 నుంచో, 1984 నుంచో మున్సిపల్ మంత్రిగా ఉన్నాను. ఆరోజున కూడా ఇటువంటి క్వశ్చన్ వచ్చింది. ఆరోజు మస్కిటోలకి సంబంధించి వేరే విధంగా ఆన్సర్ చెప్పాను. నేను పాత హిస్టరిలోకి పోవడం లేదు. 1984లో క్వశ్చన్ వచ్చినప్పుడు నేనే ఆన్సర్ చెప్పాను. అంచేత మున్సిపల్ డిపార్ట్‌మెంట్, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ప్రత్యేకమైన దృష్టి పెట్టి అన్నీ చేస్తున్నారు. ఒకప్పుడు ఓడిఎఫ్ గురించి ఆలోచించే వాళ్లు కాదు. ఈరోజున ఓడిఎఫ్ చేస్తున్నారు. అదేవిధంగా ఓడిఎఫ్ ప్లస్ చేస్తున్నారు. అదేవిధంగా ఈరోజు గ్రామాల్లోకి వెళితే క్లీన్‌గా కన్పిస్తున్నాయి. ఈనాడు వైజాగ్‌లో అక్కడక్కడ స్లమ్స్ ఉండవచ్చు గానీ వైజాగ్ మీరు విజిట్ చేసి ఉంటారు. సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు బహుశా ఆయనకి బెంజ్ కారులోనో, బిఎండబ్యు కారులోనో ఆయన బ్రహ్మాండంగా తిరుగుతుంటారు.

(ఆ సందర్భంలో శ్రీ పి. విష్ణుకుమార్ రాజు " లేదు నాది ఇన్నోవా" అని అన్నారు)

అంచేత వైజాగ్‌లో ఉన్న స్పెషల్ circumstances వల్ల ఈ డెంగీ కొంచెం పెరిగినట్టుగా కనిపిస్తోంది. మిగతా జిల్లాలు కూడా కొంచెం డెంగీ, మలేరియా అంటువ్యాధులు తగ్గినట్టు వస్తున్నాయి. కాబట్టి డెంగీ టెస్ట్‌కు సంబంధించి సభ్యులందరూ చెప్పారు. అంచేత టెస్ట్ చేయించుకోకుండానే డెంగీ అన్న అనుమానంతో రిపోర్టు చేసే వాళ్లు చాలామంది ఉన్నారు. అంచేత టెస్ట్ కూడా కొన్ని చోట్ల పెట్టమని అన్నారు, అవి కూడా పరిశీలిస్తాం. కిడ్నీ సెంటర్ రాజోలు ప్రాంతాల్లో పెట్టమని అన్నారు, దానిని కూడా పరిశీలిస్తాం. ఈవిధంగా చూసినట్లయితే ప్రభుత్వం చేసేటువంటి ప్రయత్నాలన్నిటికీ సహకరించాలి మరియు సపోర్టు చేయాలి. మీ (బిజెపి) ప్రభుత్వం కూడా ఇంకా ఫైనాన్షియల్‌గా సపోర్టు చేసినట్లయితే ఇంకా మంచి ఎఫెక్టివ్‌గా చేసేందుకు అవకాశముంటుంది. హెల్త్ సెక్టారు చాలా ముఖ్యం కాబట్టి ముఖ్యమంత్రిగారు every alternative day ఆయన రివ్యూ చేస్తున్నారు. వాళ్ల (మాజీ

మంత్రివర్యులు డా. కామినేని శ్రీనివాసరావుగారిని ఉద్దేశించి) మంత్రిగారు మొన్నటి వరకు ఉన్నారు. ఆయనేమో కెజిహెచ్‌లో పడుకున్నారంటారు. ఈయనేమో పడుకోలేదనంటారు, మొత్తానికి ఒక కథ నడిచింది. అదేకాకుండా ముఖ్యమంత్రిగారు ఒక స్పెషల్ కేర్ తీసుకొని every alternative day ఆయన రివ్యూ చేస్తున్నారు, ఎక్కడైనా లూప్‌హోల్స్ ఉంటే డిపార్ట్‌మెంట్ అటెండ్ అవుతుంది, సిఎంగారు కూడా డైరెక్షన్స్ ఇస్తున్నారు, ఆ ప్రకారంగా నడుస్తోంది.

రెండవది డాక్టర్లు. ఇంతకుముందు డాక్టర్స్ గురించి చెప్పడం జరిగింది. డాక్టర్స్ కూడా ఎక్కడ కావాలంటే అక్కడ పర్మిషన్ ఇవ్వడం జరిగింది, పర్మిషన్ ఇచ్చాం, రిక్రూట్ కూడా చేయడం జరుగుతోంది, కొంతమంది జాయిన్ అవడం లేదు, అదేవిధంగా పారామెడికల్ స్టాఫ్‌కి పర్మిషన్ ఇస్తే అందరు కూడా జాయిన్ అవుతున్నారు. స్పెషలిస్టు డాక్టర్స్ దగ్గరే ప్రాబ్లం వస్తుంది తప్ప, యంబిబిఎస్ డాక్టర్స్ దగ్గర పెద్దగా ప్రాబ్లం లేదు. అంచేత స్పెషలిస్టులకి సంబంధించి ఇందాక నేను సెక్రటరీ గారికి చెప్పాను, కావాలంటే రెమ్యూనరేషన్ కూడా పెంచుదాం. ఎంచేతంటే they offer only Corporate Hospitals. రెమ్యూనరేషన్ బాగుండొచ్చని మరొక విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మనం కూడా వాళ్లకు తీసిపోకుండా ప్రయత్నాలు చేస్తున్నాం, మీరు ఫైల్ సర్యులేట్ చేయండి, దానికి సంబంధించి సిఎంగారితో మాట్లాడదామని చెప్పాను. డాక్టర్స్‌ని కూడా 100శాతం ఫిలప్ చేయడానికి ఎడ్యుకేషన్ సెక్టార్‌లోగానీ, హెల్త్ సెక్టార్‌లోగానీ అవసరమైతే పర్మినెంట్ పోస్టులకు పర్మిషన్ ఇస్తున్నాం. అంచేత కాంట్రాక్టు ఎంప్లాయిస్ కూడా ఉన్నారు. కాంట్రాక్టు ఎంప్లాయిస్ గురించి సభ్యులు మాట్లాడారు. కాంట్రాక్టు ఎంప్లాయిస్‌ని రెగ్యులరైజ్ చేయాలని సభ్యులు మాట్లాడారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ని ఎవరినీ రెగ్యులరైజ్ చేయలేం. ఎందుకంటే సుప్రీంకోర్టు జడ్జ్‌మెంట్ చాలా కేటగారికల్‌గా ఉంది. యూత్ అంతా కూడా గొడవ చేస్తున్నారు. రిక్రూట్‌మెంట్ జరిగితే ఆ రిక్రూట్ మెంట్‌లో weightage అవకాశ ముంటుంది తప్ప సుప్రీంకోర్టు జడ్జ్‌మెంట్ లేదంటే మీరు రిక్రూట్ చేయండి కావాలంటే ఎంతవరకు ఇవ్వాలో అంతవరకు ఇచ్చి ఇతర అలవెన్స్ ఇవ్వడానికి వీలు లేదని చాలా స్పష్టంగా చెప్పారు. కాంట్రాక్టు ఎంప్లాయిస్‌కి 50శాతం పెంచడం జరిగింది. అంచేత కాంట్రాక్టు ఎంప్లాయిస్ రెగ్యులరైజ్ అనేది ఏ డిపార్ట్‌మెంట్‌లో కూడా వీలుపడదు. దాంట్లో మనం ఆలోచించే అవసరం లేదు. దొడ్డిదారిన ఎవరినీ ఉద్యోగాల్లోకి తీసుకురావద్దు అని సుప్రీంకోర్టు చాలా క్లియర్‌గా చెప్పింది. ఎంచేతంటే ఇప్పుడు యువత చాలా మంది వెయింటిగ్‌లో ఉన్నారు కాబట్టి వాళ్లకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మీరు ఇస్తే వాళ్లకు కూడా వెయిటేజ్ ఇవ్వమని అన్నారు. అదేసిస్టంని సుప్రీంకోర్టు జడ్జ్‌మెంట్‌ని మేము ఫాలో అవుతున్నాం. అంచేత ఎక్కడా ఈ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించినంతవరకు డాక్టర్ల కొరత లేకుండా చేశాం.

అదేవిధంగా స్పెషలిస్టులను కూడా తీసుకోవాల్సిన అవసరముందని ఫైల్ కూడా దాన్ని కూడా స్పెషలిస్టులను అట్రాక్ట్ చేసే విధంగానే రెమ్యూనరేషన్ చేస్తాం. అదేవిధంగా ఎక్కడా కూడా పారా మెడికల్ స్టాఫ్‌కి ప్రాబ్లం లేదు. మౌలిక సదుపాయాలకు కూడా శాంక్షన్ చేస్తున్నాం. చాలా చోట్ల పిహెచ్‌సిలు రాలేదని చెప్పారు. మొన్నే నేను ఆన్సర్ చెప్పాను. దాదాపు కొన్ని పిహెచ్‌సిలు ప్రపోజల్స్ ఉన్నాయి. దాంట్లో గౌరవ సభ్యులు అడిగినవి మొన్న ఇన్‌క్లూడ్ చేయమని చెప్పాను. అవి కూడా వీలైనంతవరకు ఇన్‌క్లూడ్ చేసి ఉంటాయి. అదేవిధంగా ఇటువంటి సమస్యలు ఏవిధంగా ఉన్నా కూడా ప్రభుత్వం వెంటనే అటెండ్ అయి హెల్త్ సెక్టార్‌పైన స్పెషల్ కేర్ తీసుకుంటున్న ప్రభుత్వం మా ప్రభుత్వం. అంచేత హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి సమాజంలో అనేక సమస్యలు ఉంటాయి. విష్ణుకుమార్ రాజు గారు దగ్గర ఉన్నంత డబ్బులు నా దగ్గర ఉండకపోవచ్చు. నా దగ్గర ఉన్నంత డబ్బులు నారాయణ గారి దగ్గర ఉండకపోవచ్చు. నారాయణ గారికి కాలేజీలు ఉన్నాయి, నాకు కాలేజీలు లేవు. సమాజంలో ఈ తారతమ్యాలు, ఇబ్బందులు అనేవి ఉంటుంటాయి. ఆ ఇబ్బందులు పట్టుకొని ఇక్కడ విష్ణుకుమార్ రాజుగారు మీసం దువ్వితే ఎట్లా? మీసం దువ్వెటప్పుడు మీ (బిజేపి) ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి ఏమి ఇస్తుందనేది హెల్త్ సెక్టారులో చెప్పాలి. ఇప్పటివ రకు అక్కడనుంచి డబ్బులు రాలేదు. దీని తరువాత అమరావతి మీద డిస్కషన్ వస్తుంది. అమరావతి పైన డిస్కషన్ గురించి మినిస్టర్ గారు చెప్తారు.

మ.2.00

అదేవిధంగా గౌరవసభ్యులను కోఆపరేట్ చేయమని కోరుతున్నాం. విష్ణుకుమార్‌రాజుగారి ఇంట్లో ఎన్ని దోమలున్నాయో లెక్కపెట్టమని కోరుతున్నాను. మీరు దోమలపై యుద్ధం ప్రకటించండి. మీదగ్గర దోమల నివారణకు బ్యాట్ ఉందా, దోమల నివారణకు నివారణ మందులు వాడుతున్నారా? మీరు మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రాష్ట్రమంతా శుభ్రంగా ఉంటుంది. గ్రామాలలో పంచాయతీరాజ్ శాఖ, పట్టణాలలో మునిసిపల్ పరిపాలనా శాఖ పరిసరాలను శుభ్రంగా ఉంచుతుంది.

ఇందాక గౌరవసభ్యులొకరు మాట్లాడుతూ గనుల నుంచి కూడా పర్యావరణం దెబ్బ తింటుందని చెప్పారు. వాతావరణ కాలుష్యంవలన టిబి లాంటి జబ్బులు రావడానికి అవకాశం ఉంది. దానిని నివారించడానికి గనుల మంత్రిత్వశాఖతో, కాలుష్య నివారణ మండలితో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. గనుల నుంచి మనకు రాష్ట్రానికి రెవెన్యూ వస్తుంది కాబట్టి తవ్వకాలను పూర్తిగా ఆపలేం. గౌరవసభ్యులు చెప్పినట్లు ప్రకాశం జిల్లాలో గనులకు సంబంధించి చాలా ముఖ్యమైనది. దానిని కూడా అటెండ్ చేస్తాం. మిగతా జిల్లాలలో చూస్తే ప్రకాశం జిల్లాలో గనులు చాలా ఎక్కువగా ఉన్నాయి. అందువలన ప్రకాశం

జిల్లాలో సమస్య ఉంది కాబట్టి దానిని అటెండ్ కమ్మని అధికారులను ఆదేశించాను. స్టాటిస్టిక్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. అందువలన సభ్యులకు, ప్రెస్‌కు అందించలేకపోతున్నాం. కానీ ఫలితాలు చూస్తే రాష్ట్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులు 1171 ఖాళీగా ఉంటే భర్తీకి అనుమతించడం జరిగింది. స్పెషలిస్టుల రెగ్యులర్ రిక్రూట్‌మెంట్‌కు అనుమతించగా 205 భర్తీ చేయగా వారిలో జాయిన్ అయినవారు కేవలం 37 మంది డాక్టర్లు. కాంట్రాక్టు డాక్టర్లను 315 మందిని నియమించగా వారిలో జాయిన్ అయినది కేవలం 19 మంది మాత్రమే. మొత్తం డాక్టర్ల పోస్టులు 1600 ఖాళీగా ఉంటే అందులే పిహెచ్‌సీలలో 1171 డాక్టర్ల పోస్టులను భర్తీ చేశాం. స్టేట్‌మెంట్‌ను గౌరవ సభ్యులందరూ చూసే ఉంటారు. రాష్ట్రంలో 2017లో 12,866 మలేరియా కేసులు నమోదైతే 2018లో కేవలం 4,645 కేసులు నమోదయ్యాయి. దాదాపు 64.5శాతం మలేరియా కేసులు తగ్గాయి. దానిని సున్నాకు తగ్గించాలని చర్యలు తీసుకుంటున్నాం. మలేరియా తగ్గుతున్నది అంటే దోమకాటు కూడా తగ్గుతున్నది. వైరల్ ఫీవర్లు కూడా తగ్గుతున్నాయని స్పష్టంగా తెలుస్తున్నది. విశాఖపట్నంలో అత్యధికంగా 56శాతం తగ్గింది. దానికన్నా ముందు తూర్పు గోదావరి జిల్లా 71 శాతంతో ఉంది. కృష్ణా జిల్లాలో 96శాతం తగ్గింది. స్థూలంగా మలేరియా కేసులు రాష్ట్రంలో 64శాతం తగ్గాయంటే ఒక సంవత్సరంలోనే ప్రభుత్వం ఏవిధంగా చర్యలు తీసుకున్నదో అర్థమవుతున్నది. దోమకాటువలన డెంగీ కేసులు విశాఖపట్నంలో గత సంవత్సరం 203 నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 1939కి పెరిగింది. నాలుగు జిల్లాల్లో డెంగీ పెరిగింది కానీ మిగిలిన జిల్లాలలో చాలా తక్కువ కేసులు నమోదయ్యాయి. కృష్ణా జిల్లా నుంచి కర్నూలు జిల్లావరకు తగ్గుముఖం పట్టింది. గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 1419 డెంగీ కేసులు నమోదైతే ప్రస్తుతం 2764కు పెరిగాయి. డెంగీ పెరగడానికి ఒకే ఒక జిల్లా విశాఖపట్నం కారణం. ఆ జిల్లాలో డెంగీ ఎందుకు పెరుగుతుందో గమనించి దానిని నివారించడానికి చర్యలు తీసుకుంటాం. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, మైనింగ్ శాఖ, మునిసిపల్ పట్టణాభివృద్ధి శాఖలు పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడాలి. అపుడే ఇవన్నీ తగ్గడానికి అవకాశం ఉంటుంది. దానికై ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోమని అధికారులను ఆదేశిస్తున్నారు. వ్యాధులు పెరగడానికి ఆహార కల్తీ కూడా ప్రధాన కారణం అవుతోంది. ఆహార కల్తీ జరగకుండా ఆర్గానిక్ అగ్రికల్చర్ అభివృద్ధి చేయడానికి ప్రధానమైన కారణం కూడా అదే. ఆరోగ్యానికి సంబంధించినంతవరకు మొబైల్ హెల్త్ క్లినిక్‌లు, టెలీ హెల్త్ క్లినిక్‌లు పెట్టారు. ప్రపంచంలో ఏవిధమైన కొత్త టెక్నాలజీ వచ్చినా దేశంలో మన రాష్ట్రంలోనే మొదలుపెడుతున్నాం. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యం చాలా ముఖ్యమైనది.

ఆరోగ్యంతోబాటు సంపద ముఖ్యం. వాటితోబాటు ధనం, విద్య చాలా ముఖ్యం. అందుకే ఆ మూడింటి మీద దృష్టి కేంద్రీకరిస్తున్నాం. అందుకోసం ప్రజల సేవింగ్స్ పెరగాలి. అందుకోసం ఈ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలకు తక్కువ కాకుండా అందేటట్లుగా ఈ ప్రభుత్వం చేస్తున్నది. అదే విధంగా విద్యకోసం, ఆరోగ్యం కోసం కాస్ట్ ఆఫ్ లివింగ్ తగ్గిస్తున్నాం. ఆ విధంగా సేవింగ్స్

పెరిగితే పెట్టుబడి పెరుగుతుంది. పెట్టుబడి పెరిగితే మన రాష్ట్రానికి జిఎస్‌డిపి పెరగడానికి అవకాశముంది. అంత సూక్ష్మస్థాయిలో చర్యలు, జాగ్రత్తలు తీసుకున్న ప్రభుత్వం భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ లేదు. కేంద్ర ప్రభుత్వంలో జిడిపి 6శాతం ఉంటే మన రాష్ట్రంలో జిఎస్‌డిపి 11శాతం ఉంది. భారతదేశానికి, మన రాష్ట్రానికి చాలా తేడా ఉంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క పథకం మొదలుపెట్టినా దానిని విజయవంతం అయ్యేటట్లుగా ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు తప్ప విఫలమయ్యే అవకాశం ఈ ప్రభుత్వంలో ఎక్కడా లేదు. అది ప్రతిపక్ష నాయకుల ఆలోచన ఏమో గాని గౌరవసభ్యులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం. ముఖ్యంగా గౌరవసభ్యులు విష్ణుకుమార్‌రాజుగారు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని అవసరమైతే వారందరితో సంప్రదించి ఇంకా ఏమైనా చేయవలసి ఉంటే ప్రభుత్వం ముందుకెళుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజుః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చాలా సుదీర్ఘంగా వివరించారు. చాలా సంతోషం. దోమలపై దండయాత్రలో నేను కూడా విజయం సాధించాలనే ఆకాంక్షిస్తున్నాను. తప్పకుండా విజయం సాధించవలసిన అవసరముంది. గత సంవత్సరానికి, ప్రస్తుత సంవత్సరానికి విశాఖపట్నం జిల్లాలో డెంగీ ఎంతగా పెరిగిందో ఛార్ట్‌ను చూస్తే అర్థమవుతున్నది. నేను కేవలం ప్రజా సంక్షేమం కోసం మాట్లాడుతున్నాను తప్ప మరొకటి కాదు. దోమల సెన్సస్ మీదగ్గరేమైనా ఉందా అని మంత్రిగారు అడిగారు. మా ఇంట్లో మా పిల్లవాడికి దోమలు కుట్టడంతో ఈరోజు కూడా జ్వరంతో ఉన్నాడు. విశాఖపట్నం జిల్లాలో జ్వరాల తీవ్రత బాగా ఉంది. ప్రభుత్వం ఏదో ఒక విధంగా చర్యలు తీసుకుంటున్నది. పూర్తిగా చర్యలు తీసుకోవడంలేదు, నిర్లక్ష్యంగా ఉందని నేనడడం లేదు. ఇంకా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇందాక సభ్యులు రైల్వేశాఖ గురించి చెప్పారు. రైల్వే శాఖ చాలా దారుణంగా ప్రవరిస్తున్నది. వారి స్థలాలలో వారు రోడ్లు వేయరు. విశాఖపట్నం నగరంలోని 35వ వార్డులో రోడ్లు వేయడానికి గత మూడు సంవత్సరాలనుంచి ప్రయత్నిస్తున్నాను. వారు రోడ్లు వేయరు, జీవీఎంసి నుంచి రోడ్లు వేద్దామని కాంట్రాక్టరును తీసుకెళ్లితే వారిమీద పోలీసు కేసులు పెట్టి వారిని స్టేషన్‌లో నిర్భందిస్తున్నారు. రైల్వే ప్రాంతంలోని డ్రెయినేజ్‌లను జీవీఎంసీ నుంచి శుభ్రం చేయడానికి వీలులేదు. వారూ చేయడం లేదు. ఈ విషయంలో తగు చర్యలకోసం కేంద్ర ప్రభుత్వానికి పూర్తి వివరాలతో కూడిన లేఖ కూడా అందించి వచ్చాను. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై తగు చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరముంది. 35వ వార్డులో చాలా దారుణంగా ఉంది. రైల్వే స్థలాలలో వారి స్థలాన్ని వారు శుభ్రం చేయరు. అక్కడ గోతులుంటాయి, అక్కడ మొక్కలు పూర్తిగా పెరిగినందున వాటిని శుభ్రం చేద్దామంటే జీవీఎంసీకి అధికారం లేదు. ఈ విషయంలో కూడా ముఖ్యమంత్రిగారు రైల్వే శాఖ మంత్రిగారితో మాట్లాడి, అక్కడున్న రైల్వే ఖాళీ స్థలాలను శుభ్రం చేసేందుకు కూడా అనుమతించడం లేదు. ఏవిధంగా చూస్తోందంటే, పాకిస్థాన్ భూభాగంలో ఉన్నామా అన్నట్టు రైల్వే శాఖ వ్యవహరిస్తోంది. చాలా దారుణంగా

ఉంది. దీనిని కూడా మేము, పార్టీ ఏదైనప్పటికీ తీవ్రంగా ఖండిస్తున్నాము, తప్పనిసరిగా రైల్వే శాఖపైన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: రాజుగారూ, మీరు లెటరు ఇచ్చారు కదా మీరు ఫాలోఅప్ చేయండి.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఫాలోఅప్ చేస్తున్నా మూడు సంవత్సరాల నుంచి పని కావటం లేదు.

(అధికార పార్టీ సభ్యులచే సభలో నవ్వులు)

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది తప్పకుండా అటెండ్ అవ్వాల్సినటువంటి అవసరం ఉంది. కొన్ని ప్లేసెస్‌లో హౌస్‌సైట్స్ ఉంటే నేను కూడా వెళ్లాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ వెళ్లాను, మంత్రిగా ఉన్నప్పుడు కూడా వెళ్లాను. వారు చెప్పేది కరెక్ట్ కేసే. అయితే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రాపర్టీస్ కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తరఫున తప్పకుండా ఇష్యూని టేకప్ చేస్తాం. కానీ (సభలో ఉన్న బిజెపి సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) అక్కడ లోకల్‌గా మీ ఎంపీగారు కూడా ఉన్నారు. ఎంపీగారు, మీరూ కలిపి కుస్తీ పడితే ప్రభుత్వం కూడా బ్రహ్మాండంగా ముందుకు రావడానికి అవకాశం ఉంది. దీంతోపాటు రైల్వే జోన్ కూడా మీరు తెప్పించగలిగితే అది కూడా బాగుంటుంది.

(ఈ సమయంలో సభలో నవ్వులు)

MR. SPEAKER: Now, Lunch break for 20 Minutes.

(The House then adjourned at 02.10 pm)

3.10 PM

(విరామానంతరం సభ తిరిగి మ.3.11 ని.లకు ప్రారంభమైనది
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now we will take up short discussion on "Construction of Capital City development of Trunk Infrastructure".

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ః స్పీకర్ సార్, అమరావతి ప్రజా రాజధాని మీద ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల మీద స్వల్ప వ్యవధి చర్చకు సంబంధించి ఈరోజు మాట్లాడే అవకాశం కలిగినందుకు స్థానిక శాసనసభ్యుడిగా నేనెంతో సంతోషిస్తున్నాను.

అధ్యక్షా మనందరికీ తెలుసు. ప్రస్తుతం మనం రాజధాని అమరావతిలోనే శాసనసభ సమావేశాలు నిర్వహించుకుంటున్నాం. ఎంతో సుందరమైన, ఆహ్లాదకరమైన ఈ భవనంలో రాజధాని ప్రత్యేకతల గురించి చర్చించుకోవలసిన అవసరముంది. ఈ రాజధానిని ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, పచ్చదనం మరియు నీరు, కాలుష్యరహిత, ఉపాధి నైపుణ్యాలతో ఆనందంగా, ఆహ్లాదకరంగా ఉండే ఒక అద్భుతమైన రాజధానిని నిర్మించాలనే ఒక ప్రత్యేకమైన ఆలోచనతో ఈ ప్రాంతంలో రాజధాని నిర్మాణం జరుగుతున్నది. ఈ నిర్మాణం గురించి ఇక్కడ ఉన్న శాసనసభ్యులు గాని, ఇక్కడున్న అందరికీ అవగాహన ఉంది. ఎందుకంటే ఏదో ఒక పనిమీద ఈ ప్రాంతానికి రావడం, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వామ్యులమవడం, లేదంటే దీనిని ప్రత్యక్షంగా చూసే అవకాశం ఉంది. రాజధాని విషయంలో ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని కొన్ని పత్రికా యాజమాన్యాలు, కొద్ది మీడియా యాజమాన్యాలు ప్రత్యేకంగా పనిగట్టుకుని దీనిమీద ఒక వ్యతిరేక భావం కలిగేలాగా చిలువలు, పలువలుగా మాట్లాడుతూ కథనాలు వరుసగా ప్రత్యేకంగా రాసుకుంటూ, లేనివి ఉన్నట్లుగా, జరగనివి జరిగినట్లుగా, ప్రత్యేకంగా ఈ రాజధానిని ఇక్కడి నుంచి మార్చాలనే ఒక ప్రణాళికతో పనిచేస్తునట్లుగా కొంత మంది వ్యక్తులు, కొంత మంది మాజీ ప్రభుత్వ అధికారులు ఈ విధంగా పత్రికల్లో కొంత మంది, మీడియాలో కొంత మంది, ఊహించుకుని కుహానా మేథావులు కొంత మంది ఇట్లా రకరకాలుగా దీనిమీద అపోహలు, అబద్ధాలు సృష్టిస్తున్న వాతావరణాన్ని మనమందరం తీవ్రంగా ఖండించాలి. ప్రత్యేకంగా దీనిమీద ఒక చర్చ జరిగినట్లైతే ఈ అంశాలన్నీ ప్రజలకు చేరువయ్యి జరుగుతున్న అభివృద్ధి మీద ఒక అవగాహన ఏర్పడుతుందనే ఒక ఉద్దేశంతో మొట్ట మొదటిగా ఈ శాసనసభ ద్వారా తమరి ద్వారా, ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక సూచన చేయాలనుకుంటున్నాను.

అధ్యక్షా, మొట్ట మొదటిగా నా సూచన ఏమిటంటే ఏ రకంగా అయితే మనం పోలవరానికి వెళ్లి అక్కడ జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా చూస్తున్నామో ఘడియ, ఘడియకూ అక్కడ జరుగుతున్న అభివృద్ధిని వీడియోల ద్వారా, కంప్యూటర్ల ద్వారా చూస్తున్నామో ఈ రాజధానిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేక ప్రోగ్రామ్స్ వేసి నియోజకవర్గాల వారీగా, ఎంఎల్ఏలు గానీ, ఇతర నాయకులు గానీ ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూపించినట్లైతే seeing is belief. తప్పకుండా అలాంటి అవకాశం కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆర్థిక శాఖామాత్యులు ఇక్కడే ఉన్నారు కాబట్టి అవసరమైతే దానికోసం కొంత బడ్జెట్ కూడా కేటాయిస్తే బాగుంటుందనేది నా సూచన. స్థానిక శాసనసభ్యుడిగా ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి మీద కాకుండా అట్లాంటి తప్పుడు కథనాలు చూసినప్పుడు అబద్ధాలను ఎంత చక్కగా వల్లె వేయగల పత్రికా

యాజమాన్యాలు, సంపాదకులు వారందరూ ఈ రాష్ట్రం వారు కాదా, ఆంధ్రులు, తెలుగువారు కాదా, మనం దగా చేయబడలేదా అని ప్రశ్నిస్తున్నాను. దగా చేయబడ్డ సందర్భంలో మనం ఏర్పాటు చేసుకున్న రాజధాని నిర్మాణానికి సెంటు భూమి కోసం హైకోర్టు, సుప్రీం కోర్టుకు వెళ్లి మర్డర్‌లు చేసుకునే పరిస్థితులున్నాయి. ఈ ఆంధ్రప్రదేశ్‌లో గానీ యావత్ భారతదేశంలో కూడా కొన్ని కోర్టు కేసులను పరిశీలిస్తే అన్నదమ్ముల మధ్య, కుటుంబీకుల మధ్య మర్డర్స్ జరిగే పరిస్థితి. ఉన్న భూమికి అత్యంత విలువనిచ్చే ఈ భారతదేశంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక పిలుపునిస్తే, ఆ పిలుపును అందిపుచ్చుకుని, ఓట్లు వేయడానికి సాయంత్రం నాలుగు గంటలో, ఐదు గంటలో సమయం అయితే క్యూలో నిల్చొని ఓటు వేయడానికి ఏ విధంగా ఉత్సాహాన్ని ప్రదర్శిస్తారో, 33,000 ఎకరాల భూమిని రైతాంగం ఇచ్చేటప్పుడు కూడా అటువంటి ఉత్సాహం ప్రదర్శించిన వీడియో గానీ, పేపర్ కథనాలు గానీ వీళ్లెవరికీ కనబడటం లేదా? ఇక్కడ రైతాంగం చేసిన సేవ, ఇక్కడి రైతాంగం చేసిన త్యాగం, ఇక్కడి రైతాంగం చూపించిన ఆదర్శం, ఇక్కడ రైతాంగం చూపించిన చొరవ, భవిష్యత్తు దర్శనం యావత్ ఆంధ్రప్రదేశ్‌కు ఒక రాజధాని కావాలని, ఈ రాజధాని ద్వారా మన రాష్ట్రం యొక్క ఉన్నతిని ప్రపంచ వ్యాప్తంగా చాటించాలని ఆలోచన చేసిన ఒక సామాన్య రైతు చూపించిన చొరవను గానీ, ఆదర్శాన్ని గానీ ఇటువంటి నాయకులు చూపించలేకపోతున్నారనే బాధను అర్థం చేసుకుని ప్రత్యేకంగా వారికి ఒక బడ్జెట్ కేటాయించి, వారికి ఇక్కడ రాజధాని అభివృద్ధిని చూపించే ఆలోచన చేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, 33,000 ఎకరాల రాజధాని. ఆ రాజధానికి సంబంధించి మనం చూసినట్లైతే అనేక ప్రత్యేకతలున్నాయి. ఆ ప్రత్యేకతల్లో ఒకసారి మనం చూస్తే, 217 చ.కిలోమీటర్ల విస్తీర్ణం ఈ రాజధాని. అందులో గుంటూరు, విజయవాడ, మధ్యలో ఉన్న మంగళగిరి, తెనాలి ఈ చుట్టుప్రక్కల చిన్న చిన్న పట్టణాలన్నీ కలుపుకుని, దాదాపుగా 25, 30 సంవత్సరాల్లో ఇక్కడ 35 లక్షల జనాభా వచ్చే అవకాశం ఉంది. అదీ కాకుండా 20 లక్షల మందికి ఉపాధి చూపించగల రాజధానిగా ఇది మారబోతుంది. అంతేకాకుండా 40 శాతం నీరు, పచ్చదనంతో నిండి ఆహ్లాదకర వాతావరణంలో ఈ రాజధాని ఉండబోతున్న సంగతి మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను. సిఆర్‌డిఏ ప్రణాళికలన్నీ అందరికీ తెలుసు. ఇందులో ఏమీ దాపరికం లేదు. అన్నీ ఆన్‌లైనులో ఉన్నాయి. పారదర్శకంగా జరుగుతున్నాయి. 9 నవ నగరాల నిర్మాణం, ఈ నవ నగరాల నిర్మాణంలో 27 పట్టణాలు, 100 పార్కులు, 21 కిలోమీటర్ల పవిత్ర కృష్ణా నదీ తీరం, ఈ రాజధానికి మకుటాయమానంగా ఉన్న సంగతి మీ అందరి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ రాజధాని నిర్మాణంలో గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన ఏ విధంగా ఉందంటే పంచసూత్రాలను ఆయన ఎంచుకున్నారు. ఈ పంచసూత్రాల్లో ముఖ్యమైనది భూసమీకరణ. ఆ భూసమీకరణలో ప్రజల భాగస్వామ్యాన్ని మొట్టమొదటిగా తెలుసుకున్నారు. ప్రజల భాగస్వామ్యం ఈ రాజధానిలో ఉండాలని, ఇది ప్రజా రాజధానిగా ఉండాలని ఆయన తలచి ప్రతీ ఒక్కర్నీ ఇందులో భాగస్వామ్యం చేశారు. అది మొట్ట మొదటి సూత్రం ప్రజల భాగస్వామ్యం. రెండవ సూత్రం

తక్కువ వ్యయంతో ఇక్కడ నిర్మాణాలు జరగాలి. కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఈ ప్రాంతంలో అభివృద్ధిలో జరగాలనేది ఆయన ఆలోచన. వేగంగా జరగాలనేది మీ అందరికీ తెలుసు. మనందరికీ ప్రత్యక్ష అనుభవమే. ఈ అసెంబ్లీ హాలు నిర్మాణం కేవలం 7 నెలల్లో మనం ఇక్కడ సమావేశాలు నిర్వహించుకునే స్థాయికి ఒక అంతర్జాతీయ స్థాయి అసెంబ్లీని నిర్మించగలిగే స్థాయికి మనం ఇక్కడకు వచ్చాం.

3.20 PM

అంతేకాదు 40 ఎకరాల విస్తీర్ణంలో ట్రాన్సిట్ సెక్రటేరియట్‌ని మనం నిర్మించుకున్నాం. దానిని ఈరోజు అందరూ ప్రత్యక్షంగా చూస్తూ, వచ్చేవరకు ఒకరకమైన అభిప్రాయం సచివాలయంలోకి ఎంటరైన తర్వాత మనం ఎక్కడ ఉన్నాం, విదేశాల్లో ఉన్నామా, విదేశీ పరిపాలనా కార్యాలయాల్లో ఉన్నామా అనే ఒక అనుభూతిని ప్రజలు మరియు ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగస్తులు, ఈ ప్రాంతానికి చూడటానికి వచ్చినవారు, వివిధ కారణాలతో పనుల మీద వచ్చిన ప్రతి ఒక్కరూ, దేశంలోని వివిధ పెద్ద పెద్ద వ్యక్తులు, ఆఖరికి సాక్షాత్తు రాష్ట్రపతి గారు, గవర్నర్‌గారు, ఇతర నాయకులు, ఇక్కడకు వస్తున్న విదేశీ ప్రతినిధులు, వాళ్లందరికీ మనస్సులో ఒక తృప్తిని మిగుల్చుకొని వెళుతున్నారు. ఇంత గొప్ప నగరాన్ని నిర్మిస్తున్నారు. ఇది ట్రాన్సిట్‌గానే ఇలా ఉందంటే భవిష్యత్తు రాజధాని ఏ రకంగా ఉండబోతోందనే ఒక ఆలోచనతో వెళుతుంటే, వీళ్లు చాలా దురదృష్టకరం. వేగం గురించి చెప్పాను. నిర్మాణంలోనూ, అభివృద్ధిలోనూ వేగంగా జరగాలని, అత్యంత నాణ్యత కలిగిన ప్రాంతంగా ఈ ప్రాంతం ఉండాలని, ఉత్తమ విధానాల పైన నిరంతరం, వరల్డ్‌లో బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉన్నాయో, ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి ఎవరైనా ఏదైనా చేస్తామని మాట్లాడితే, వరల్డ్ బెస్ట్ కావాలని అడుగుతున్నారు. బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉంటే వాటిని అడాప్ట్ చేసుకోవాలనేది ముఖ్యమంత్రి గారి ఉద్దేశం. ఆ దిశగా ఈ రకంగా రాజధాని నిర్మాణం నడుస్తోంది.

ప్రజల భాగస్వామ్యం గురించి ఇక్కడ ఎమ్మెల్యేలుగా ఉన్న మనందరికీ తెలుసు. రాజధాని నిర్మాణంలో భూములిచ్చిన పేదలు, బలహీన వర్గాలు, రైతులతోబాటు ఇందులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉంది. రైతులు భూములిచ్చారు. తిరిగి ఇరువురూ లబ్ధి పొందేలాగా, ఇటు భూములిచ్చిన రైతులు మరియు ఇక్కడ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం, ఇరువురు కూడా లబ్ధిపొందే విధంగా ఇక్కడ ఒక ప్రణాళికను సిద్ధం చేశారు. మీకందరికీ తెలుసు. భూమినిచ్చిన రైతాంగానికి కౌలు ఇచ్చాం. రెండు రకరకాలుగా ఇవాళ కౌలు ఉంది. అలాగే మూడు పంటలు పండే ప్రాంతంలో కూడా కౌలును సంవత్సరానికి రూ.50 వేలు చొప్పున 10 సంవత్సరాల పాటు, ప్రతి సంవత్సరం 10 శాతం పెంచి ఇచ్చే విధంగా నిర్ణయించడం జరిగింది. అంతేకాదు రైతులకు నివాసయోగ్యమైన స్థలం మరియు వాణిజ్య పరమైన స్థలాన్ని కూడా కేటాయించడం జరిగింది. అది అత్యున్నతంగా భారతదేశంలో ఎవ్వరూ చేయని

విధంగా రైతులకు లబ్ధిని చేకూర్చడం జరిగింది. ఆఖరికి అసైన్డ్ భూములిచ్చిన దళిత రైతులకు కూడా ఒక స్పష్టమైన ప్యాకేజీని ఇవ్వడం జరిగింది. చాలా గొప్పతనమేమంటే కౌలు రైతులకు, అసైన్డ్ భూములను ఇచ్చిన దళిత రైతులతోబాటు ఇక్కడ సెంటు భూమి కూడా లేని వారి యోగక్షేమాలను గురించి కూడా ఆలోచించి, ప్రతి నెల ప్రతి కుటుంబానికి రూ.2500లు చొప్పున అమరావతి పెన్షన్ల పేరుతో ప్రత్యేకంగా ఈ ప్రాంతంలో భూములు లేని నిరుపేదలకు, రైతు కూలీలకు ఏర్పాటు చేసిన సంగతిని మనందరం మర్చిపోకూడదని తెలియజేస్తున్నాను.

అంతేకాదు 'మన నీరు-మన మట్టి' అనే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టారు. మనందరికీ తెలుసు మన గ్రామంలో ఉన్న పుట్టమట్టిని, మంచి ప్రాంతంలో ఉన్న మట్టిని సేకరించి, ప్రతి ఊరు నుంచి ఆ ప్రాంతంలో ఉన్న నీటిని కూడా తీసుకొచ్చి, ఊరూరా ఊరేగింపులను జరిపి, అక్కడి మట్టిని తీసుకొచ్చి ఇక్కడ రాజధాని భూమి పూజ సమయంలో ఒకచోట చేర్చడం జరిగింది. భారతదేశంలో ఉన్న పవిత్ర నదులన్నింటి నుంచి నీటిని సేకరించారు. భారతదేశంలో ఉన్న పవిత్రమైన మత కట్టడాల్లోనుంచి లేదా పవిత్రమైన స్థలాల నుంచి భూమిని సేకరించాం. అంతేగాక విదేశాల్లో ఉన్న మక్కా మసీదు నుంచి, ఇతర ప్రాంతాలుగా ఉన్న రోమ్ నుంచి, వివిధ ప్రార్థనా స్థలాల నుంచి కూడా మట్టిని సేకరించి, ఇది మనందరి రాజధాని, ఇది ప్రజల రాజధాని, నా ఊరు మట్టి ఇక్కడ ఉంది, నా ఊరు నీరు ఇక్కడ ఉంది అనే ఒక ఆలోచనతో ప్రజలందరినీ ఇందులో భాగస్వాములను చేసిన సంగతిని మరొక్కసారి తమరి ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి గుర్తు చేస్తున్నాను. అంతేకాకుండా అందరినీ భాగస్వాములను చేయడానికి 'నా అమరావతి - నా ఇటుక' అనే ఒక వెబ్‌సైట్‌ని ప్రారంభించి ఆ వెబ్‌సైట్ ద్వారా ప్రజలు వారికి తోచిన రీతిలో భాగస్వాములయ్యేలాగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తే, దానికి అపూర్వమైన స్పందన వచ్చిన సంగతి మనందరికీ తెలుసు. అంతేకాకుండా ఒకరా, ఇద్దరా, పేద ప్రజలు, ఆఖరికి ప్రభుత్వ పెన్షన్‌ని తీసుకునే వారు కూడా ఈ రాష్ట్ర రాజధానికి విరాళాలను ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మొన్న ఒకసారి పేపర్లో చూస్తే, ఒక చిన్న పాప, తల్లిదండ్రులు తనకు పాకెట్ మనీగా ఇచ్చిన డబ్బులు దాచుకొని తీసుకొచ్చి ముఖ్యమంత్రి గారికి కానుకగా ఇస్తూ మీరు అమరావతిని నిర్మించండి మీకు అండగా మేమందరం ఉన్నామని ప్రజలందరూ భాగస్వాములవు తుంటే.. దురదృష్టకరం ఏమంటే ఇది ప్రజలకు తెలియాలి. ఇది చాలా ముఖ్యమైన విషయం.

ఇంత మంది భాగస్వామ్యంతో అమరావతి రాజధాని అభివృద్ధి కావాలని, అమరావతి మనది మనందరిదీ, మనం దగా పడ్డాం, కట్టుబట్టలతో ఈ రాష్ట్ర విభజన జరిగింది, ఆ విభజన ద్వారా మనం

ఏమీ తీసుకురాకుండా అన్యాయంగా గెంటివేయబడిన పరిస్థితుల్లో ఇక్కడికి వచ్చాం. అప్పుడు కూడా పరిపాలనను సాగించడానికి ఏమీ లేని పరిస్థితుల్లో బస్సులో పడుకొని ఈరోజు ఈ ఉన్నతమైన భవనాల్లోకి ప్రవేశించాము. బస్సులో నుంచి భవనాల్లోకి పరిపాలనను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి గారి కృషిని గానీ, ఇక్కడ పని చేస్తున్న అధికారుల కృషిని గానీ, ఇక్కడ ఉన్న వారి కృషిని మనం అభినందించకుండా ఉండలేము. బస్సులో పడుకొని పరిపాలనను సాగించిన ముఖ్యమంత్రి గారిని అభినందించపోగా, ఈ అమరావతి నిర్మాణంలో అనేక మంది అనేక రకాలుగా భాగస్వాములవుతుంటే, నేను చిన్నప్పుడు చదివాను, రామాయణంలో విశ్వామిత్రుడు యజ్ఞం చేస్తుంటే రాక్షసులందరూ కలిసి ఆ యజ్ఞాన్ని పాడుచేస్తున్నారని శ్రీరామ చంద్రుడి దగ్గరకు వెళ్లి ఆయన సహాయాన్ని విశ్వామిత్రుడు తీసుకున్నట్లు, ఇక్కడ ఉన్న ప్రతిపక్ష నాయకులు, కొంత మంది పత్రికల వాళ్లు కొంత మంది రైతులను భయభ్రాంతులకు గురి చేశారు. రైతుల పొలాలను, పెడ్లను తగలబెట్టించారు. గొడవులు సృష్టించారు. చెరకు పంటలను తగలబెట్టించారు.

అదే విధంగా రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమం సందర్భంలో మీ ఇళ్లన్నీ తీసేస్తారు. మీకు ఏమీ ఇవ్వరు, ఇక్కడున్న పేదవాళ్లందరినీ తరిమేస్తారనే ఒక అభద్రతను సృష్టించారు. రైతులందరినీ రెచ్చగొట్టి మీ భూముల్లో మీకు ఏమీ తిరిగి ఇవ్వరని అబద్ధాలను చెప్పారు. హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు కూడా వెళ్లారు. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో కేసులు వేయించారు. అలాగే అమరావతి రాజధానికి సహాయం చేయడానికి వరల్డ్ బ్యాంకు నుంచి ఎక్స్‌పర్ట్ టీమ్‌ని ఇక్కడకు పంపిస్తే, ఆ టీమ్ వారిని భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా, ఇక్కడేమీ జరగడం లేదు, మా భూములను లాక్కున్నారని వారికి పిటీషన్లను పంపిస్తే వాళ్లందరూ తిరిగి సంతృప్తిగా వెళ్లిన సంగతి తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అంతేకాదు, మేధావులుగా భావించబడే వాళ్లందరినీ తీసుకొచ్చారు. ఉదాహరణకు మేధాపాట్కర్‌గారిని తీసుకొచ్చారు. నదీ పరివాహక ప్రాంతమంతా పాడైపోతోందని రాజేంద్రసింగ్ గారిని తీసుకొచ్చి ఈ ప్రాంతమంతా తిప్పారు. కొంత మంది గ్యాంగ్‌గా తయారయ్యి ఇలా చేశారు. ఆనాడు యజ్ఞాన్ని నాశనం చేయడానికి ఏ రకంగా రాక్షసులు కొంతమంది తయారయ్యారని కొన్ని కథల్లో, పురాణాల్లో చదువుకున్నామో ఆ విధంగా వీళ్లందరినీ తీసుకొచ్చారు. గోపాల్ గౌడ్ అని ఆయన్ని తీసుకొచ్చారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కి చెందిన ఛైర్మన్‌ని ఆ కమిటీ సభ్యులను, ఇతరిత్రా అందరినీ ఈ ప్రాంతానికి తీసుకొచ్చారు.

అంతేకాదు ఈ రాష్ట్ర రాజధాని కొరకు భూములను సమీకరిస్తున్న ఆ సమయంలో దాదాపు 50 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జగన్మోహన్‌రెడ్డి గారి పార్టీ నుంచి బృందాలుగా వచ్చి ఇక్కడ పరిశీలన జరిపారు. ఈ భూములను లాక్కుంటున్నారని మాట్లాడారు. అలాగే సిపిఐ, సిపిఎం పార్టీల వారు, జనసేన నుండి ప్రశ్నిస్తానంటున్న ఒక నాయకుడు – జనసేన నాయకుడ్ని కూడా తీసుకొచ్చారు. అలాగే కొంత మంది బీజేపీ నాయకులు కూడా ఇప్పుడిప్పుడే వస్తున్నారు. కేంద్ర స్థాయి నాయకులను కూడా ఈ ప్రాంతంలో తిప్పారు. ఇన్ని ప్రయత్నాలు చేసినా ఒకటి కాదు రెండు కాదు, ఇన్ని ప్రయత్నాలు చేసినా ఒక రైతు గానీ, ఒక సామాన్యుడు గానీ, ఒక దళితుడు గానీ, ఎవరైనా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో దాదాపు 40 నెలలకు పైనే అయింది.

3.30 PM

ఈ కాలంలో ఏ ఒక్కరైనా మాకు ఇక్కడ అన్యాయం జరిగిందని చెప్పలేని పరిస్థితి కనబడింది. కారణమేమిటంటే, అందరి యొక్క భాగస్వామ్యం, అందరి యొక్క సౌకర్యం, అందరి యొక్క యోగక్షేమాల గురించి ఆలోచన చేసి ప్రణాళిక చేసి నిర్మిస్తోన్న రాజధాని ఇది. అటువంటి రాజధాని నగర నిర్మాణానికి సంబంధించిన అంశాలు, అలాగే కొంత మంది అధికారులు, కొంత మంది మేధావులుగా చెప్పబడినవాళ్లు శ్రీ ఉండవల్లి అరుణ్‌కుమార్ గారు '' ఇది అమరావతి కాదు భ్రమరావతి'' అనే పుస్తకమే వ్రాశారు. ఆయన ఇక్కడకు వచ్చిచూసినప్పుడు వారు ముఖ్యమంత్రి గారితో సమావేశమైనప్పుడు ఆయన భ్రమలు తొలిగిపోయింటాయని నేను భావిస్తున్నాను. ఆయన భ్రమలు పూర్తిగా తొలిగి ఉంటాయి. రెండవది, శ్రీ కె.ఎస్. శర్మ గారని ఒకాయన రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ గారు, కేసులు వేయించడంలో ఎక్స్‌పర్ట్. తరువాత ఎవరో కొంత మంది వ్యక్తులు, ఎవరో ఒక వ్యక్తి, అనామకుడు గ్రీన్ ట్రైబ్యునల్‌లో కేసు వేశారు. డబ్బులు పోగు చేసుకోవడానికి ఇక్కడకు వచ్చి, ఊరూరు తిరిగి, దీన్ని వ్యతిరేకిస్తున్నామని చెబుతూ, డబ్బులు పోగు చేసుకోవడానికి వచ్చిన ఒకాయనతో కేసులు వేయించారు. తరువాత దురదృష్టమేమిటంటే, ఇద్దరు చీఫ్ సెక్రటరీలుగా పనిచేసిన ఐ.ఏ.ఎస్. అధికారులు, మన ప్రభుత్వం 2014 వ సంవత్సరంలో ఏర్పాటైన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రభుత్వంలో చీఫ్ సెక్రటరీలుగా పనిచేసిన మాజీ అధికారులు, ఇక్కడ జరిగే పనులకు అన్నింటిని ఆనాడు అనుమతులిచ్చి, ఇది చాలా బెస్ట్, ఇంత బ్రహ్మాండమైన ప్రాంతం రాజధాని నగరానికి అవసరమని చెప్పిన చీఫ్ సెక్రటరీ గారు శ్రీ ఐ.వై.ఆర్. కృష్ణారావు గారు ''ఎవరి రాజధాని'' అనే పుస్తకమును వ్రాశారు. కానీ, వారు పుస్తకం వ్రాస్తే నేను ఆరోజే సమాధానం చెప్పాను. అలాగే తాత్కాలికంగా కొద్దిరోజుల పాటు చీఫ్ సెక్రటరీగా పనిచేసిన అజయ్ కల్లాం గారు ''ఇంత భూమి అవసరమా'' అని అన్నారు. నాలుగు సంవత్సరాల పాటు ఈ ప్రభుత్వంలో జీతభత్యాలు తీసుకుని ముఖ్యమైన రెవెన్యూ శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా మరియు చీఫ్ సెక్రటరీగా పనిచేసిన కాలంలో గుర్తురానటువంటి విషయాలను రిటైర్ అయిన తర్వాత బయటకు వెళ్లి రాజకీయ ప్రేరేపణతో,

రాజకీయపరమైన ఆరోపణలతో ఈ రాష్ట్ర రాజధాని నిర్మాణానికి అన్యాయం చేయాలనే ఒక ఆలోచనతో పనిచేస్తోన్న వీళ్లందరి చర్యలను మనం ఖండించాల్సిన అవసరముంది. ఈరకంగా రాజధాని నిర్మాణానికి సంబంధించిన infrastructure development విషయంలో 1,691 ఎకరాల స్థలాన్ని సింగపూర్ వారికి ఇచ్చారు. స్కెచప్ ఏరియా క్రింద ఇచ్చారు. ఇది ఒకసారే కాదు. ఐదు సంవత్సరాలకు ఒకసారి చొప్పున మూడు ఐదులు పదహేను సంవత్సరాల పాటు ఆ భూమిని అప్పగించడం జరిగింది. మొదటి ఐదు సంవత్సరాల కాలంలో 656 ఎకరాలు, రెండవ ఐదు సంవత్సరాల్లో 514 ఎకరాల భూమి, మూడవ ఐదు సంవత్సరాల కాలంలో 520 ఎకరాల చొప్పున మొత్తం 1,691 ఎకరాలకు గాను మొదటి ఐదు సంవత్సరాల కాలంలో 70% అభివృద్ధి జరిగిన తర్వాతే మిగిలిన డెవలప్‌మెంట్‌కు ఒప్పుకోవడం జరిగింది. దీని కోసం అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తర్వాత సింగపూర్ ఎస్ అండ్ ఎస్ మరియు Ascendas-Singbridge sem carbol అనే కంపెనీలు రెండు కూడా దీనిలో అభివృద్ధిచేసేందుకు ముందుకు రావడం జరిగింది. అందులో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు, ముఖ్యమంత్రి గారు రిక్వెస్ట్ చేస్తే ఆయా కంపెనీలు మనకు సహాయం చేయడానికి వచ్చాయి. రాజధాని నిర్మాణానికి సంబంధించి కూడా అత్యంత ట్రాన్స్‌పరెంట్‌గా స్విస్ ఛాలెంజ్ పద్ధతిలో ఆలోచన చేశారు. స్విస్ ఛాలెంజ్ పద్ధతి అంటే అందరికీ తెలుసు. ప్రత్యేకంగా విమర్శలు చేసే వాళ్లకు కూడా తెలుసు. నేను వారందరికీ ఈ సందర్భంగా ఒకటే సూటిగా ప్రశ్న వేస్తున్నాను. స్విస్ ఛాలెంజ్ పద్ధతిన ఎవరిమీదైనా సరే ఇంటర్నేషనల్‌గా ఓపెన్ బిడ్ ఇస్తారు. ఆ ఓపెన్ బిడ్‌లో ఎవరైతే ఇంట్రెస్ట్‌గా ఉన్నారో వాళ్లే అందులో పాల్గొనవచ్చు. కానీ, సూట్‌కేస్ కంపెనీలు పెట్టిన వాళ్లైతే పాల్గొనలేకపోవచ్చు. కారణమేమిటంటే, అసలు ఆ కంపెనీలే లేవు. కలకత్తాలోనూ, హైదరాబాద్‌లోనూ అడ్రస్సులు పెట్టుకున్న సూట్‌కేసు కంపెనీలకు ఇటువంటి అవకాశాలు రావు. ఈ ఓపెన్ బిడ్ ఇంటర్నేషనల్ బిడ్‌గా ఏర్పాటైన తర్వాత మీకు నిజంగా రాజధాని నగరం ఇక్కడ రావాలని గానీ, మీరనుకున్నట్టుగా ఆలోచనలు చేస్తున్నారని అనుకుంటున్న మీకు, మరి మీకు చాలా మంది తెలుసు కదా! మీ స్థాయిలో ఎందుకు ఆ కంపెనీల ద్వారా టెండర్లలో లేదా స్విస్ ఛాలెంజ్ పద్ధతిన పాల్గొనమని ఎందుకు ప్రయత్నం చేయలేదని నేను ప్రత్యేకంగా విమర్శించేవారిని ప్రశ్నిస్తున్నాను. అంటే దాని అర్థమేమిటంటే, రాజధాని ప్రకటన హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అసెంబ్లీ వేదికగా మనం ప్రకటించాం. ఆరోజు గౌరవ ప్రతిపక్షనాయకుడు గారు ఇది కాదు అని చెప్పలేకపోయారు. ఆయన ఓ.కె. అన్నారు. ఓ.కె. అన్న తరువాత ఆయన ఒక్క అడుగైనా ఈ అమరావతి అభివృద్ధికోసం గానీ, ఈ అమరావతి నగర నిర్మాణం గురించి గానీ ఆలోచన చేయకపోగా అనేక అవాంతరాలు సృష్టిస్తూ, తన పార్టీ ఎమ్మెల్యే గారిని అడ్డుపెట్టి ఇబ్బందులు సృష్టించడం జరుగుతోంది. మనం ఇక్కడ చూస్తున్నాం. డెవలప్‌మెంట్ విషయంలో ఇక్కడ 18 రోడ్లు సిద్ధమైనాయి. అందులో సీడ్ యాక్సిస్ రోడ్డు, ఇతర రోడ్లన్నీ డెవలప్ అవుతున్నాయి.

ఆ విధంగా డెవలప్ అవుతున్నప్పుడు మనం విజయవాడ నుంచి గానీ, మంగళగిరి నుంచి గానీ ఇక్కడకు రావాలన్నట్లైతే, మధ్యలో మంగళగిరి నియోజకవర్గ పరిధిలో మీకు ట్రాఫిక్ జామ్ ఎందుకు

అవుతుంది? ఈ ఒక్క ప్రాంతంలో ఎందుకు ట్రాఫిక్‌జామ్ అవడం లేదు? అంటే, ఆయన పెడుతోన్న అడ్డంకుల్ని సభ దృష్టికి, తద్వారా ప్రజల దృష్టికి తీసుకురావాలనేదే నా యొక్క ముఖ్యోద్దేశం. ఈ అమరావతి నగరంలో జరుగుతోన్న అభివృద్ధిని మనం ఒకసారి చూసుకుంటే, ఒక్కొక్క నగరం ఒకలాగా ఉంది. తొమ్మిది నగరాలని మీకు చెప్పాను. నవ నగరాలు. ఒకటి పరిపాలన నగరం, న్యాయ నగరం, ఆరోగ్య నగరం, విద్యా నగరం, క్రీడా నగరం, పరిశ్రమల నగరం, పర్యాటక నగరం, మీడియా నగరం క్రింద ఇందులో ఉన్నాయి. ఈ ఒక్కొక్క నగరంలో కూడా మూడు టౌన్‌లు ఉంటాయి. అంటే మొత్తం 27 టౌన్‌లు ఈ అమరావతి నగరంలో ఇమిడి ఉంటాయి. వెయ్యి ఎకరాలు ఒక టౌన్ క్రింద ఉండేట్టుగా ఆలోచన చేస్తే, ఒక్కొక్క టౌన్‌లో లక్ష మంది జనాభా ఉంటారు. Each town, four Neighbourhood Communities గా డివైడ్ చేశారు. అంటే 108 Neighbourhood Communities ఉంటాయి. ఒక్కొక్క Neighbour Community క్రింద 250 ప్రకారం, అలాగే each community కి 62.50 ఎకరాలు ఇచ్చేట్టుగా ఇందులో ఉంది. అంతేకాకుండా 108 Neighbourhood కమర్షియల్ సెంటర్స్, 432 కమ్యూనిటీ షాపింగ్ సెంటర్స్, 3,200 కిలోమీటర్ల సైక్లింగ్ మరియు వాకింగ్‌పాత్స్, 1,600 కిలోమీటర్ల రోడ్ నెట్‌వర్క్, టోటల్‌గా ఈ నగరంలో ఇక్కడ 217 చదరపు కిలోమీటర్లు ఉంది. అంతేకాకుండా ఈ రాజధాని నగర నిర్మాణానికి సంబంధించినంత వరకు ఏమీ జరగలేదు, ఇక్కడ ఏమీ డెవలప్‌మెంట్ జరగలేదని చెప్పడం జరుగుతోంది. ఇదంతా పేదలకు వ్యతిరేకంగా ఇక్కడ నగర నిర్మాణం జరుగుతోందని చెప్పడం, అసలు ఈ రాజధాని నగరాన్ని ఎంపిక చేయడంలో ఈ తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ క్రింద కేటాయించబడిన నియోజకవర్గం. నిజంగా పేద వర్గాలకు వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం గానీ ఆలోచన చేయాలనుకుంటే ఎస్సీ రిజర్వేషన్‌కు కేటాయించబడిన ఈ నగరాన్ని, ఈ ప్రాంతాన్ని రాజధాని నగరంగా నిర్ణయించే అవసరం ఉందా అని నేను ప్రతిపక్షపార్టీ నాయకులను గానీ, దీన్ని విమర్శించేవాళ్లను అడుగుతున్నాను. సరే చూద్దాం. మా ప్రాంతమంతా షెడ్యూల్డ్ కులాలకు చెందింది. ఈ రాజధాని నగరానికి పక్కనే ఉన్న కృష్ణానదికి అవతల వైపునున్న నందిగామ నియోజకవర్గం షెడ్యూల్డ్ కులాలకు చెందింది. ఈ పక్కనున్న నా నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న ప్రత్తిపాడు నియోజకవర్గం షెడ్యూల్డ్ కులాలకు చెందింది. ఈ ప్రాంతంలో ఉన్న అసైన్డ్ రైతులకు గానీ, షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు ఎవరైతే కొద్దిగా భూములు ఉంటే వాటికి ఏక్‌సాల్ పట్టా ఇచ్చినా, పంట పండించుకోమని ప్రభుత్వం భూమి ఇచ్చినా, ఒక ఎకరం భూమి ఇచ్చినా, తక్కువ స్థలం ఇచ్చినా, అర ఎకరం ఇచ్చినా సరే, ఇచ్చిన ప్రతి ఒక్కరికి కూడా, వాళ్లకు పట్టాలేకపోయినా సరే, వారి ఆక్రమణలో స్థలం ఉందని తెలిసినాసరే, 500 గజాలకు తక్కువగా కాకుండా స్థలాన్ని ఇచ్చినందుకు గాను, ప్రభుత్వం రూ. 2,500/- లు పెన్షన్ క్రింద ప్రతి నెల భూములిచ్చిన పేద రైతులకు ఇచ్చే ఏర్పాటు చేసిన ప్రభుత్వం. అంతేకాకుండా ప్రతి ఒక్కరికీ నివాసయోగ్యమైన గృహం ఉండాలని, అంతేకాకుండా ఈ అసైన్డ్ భూమికి ప్రత్యేకమైన ప్యాకేజి ఇవ్వడం ద్వారా ఎకరం కంటే తక్కువ భూమి రైతులకు ఉన్నా, షెడ్యూల్డ్ కులాలకు గానీ, ఏ కులం వారికి ఉన్నా సరే ఎకరానికి ఇచ్చే కౌలు ఇవ్వడం, ఎకరానికి ఇచ్చే ప్యాకేజీని ప్రభుత్వం ఇవ్వడమనేది ఒక ప్రత్యేకత ఈ రాష్ట్ర రాజధానిలో ఉన్న సంగతి అని మీ అందరికీ

తెలియజేస్తున్నాను. ఇక్కడ ఉపాధి కల్పన గానీ, ఉద్యోగ కల్పన గురించి గానీ ఇంతకు ముందు తమరి దృష్టికి తీసుకువచ్చాను.

MR. SPEAKER: Sravan Kumar garu, how much time you want?

శ్రీ తెనాలి శ్రావణ్ కుమర్: అధ్యక్షా, ముగింపుకు వస్తున్నాను. మొత్తం 20 లక్షల ఉద్యోగాలు ఈ అమరావతి రాజధానిలో రాబోతున్నాయి. ఈ 20 లక్షల ఉద్యోగాల్లో బడుగు, బలహీన వర్గాలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వాళ్లందరు కూడా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి అవకాశం ఉంది. ఇప్పటికే 16 మందికి పైగా ఉద్యోగాలు పొందారు. మరి కొందరికి టెక్నికల్‌గా ట్రైనింగ్ ఇవ్వడం గానీ, ఇతరత్రా సౌకర్యాలు ప్రభుత్వపరంగా కల్పించడం జరుగుతోంది. కాబట్టి ఇక్కడ అభివృద్ధి జరగలేదు, జరగలేదని అంటున్నారు. ఇప్పుడు మనమున్న ఈ అసెంబ్లీనే ఉదాహరణ.

రెండవది, ఫిబ్రవరి 2016 న ఇక్కడ పనులకు శంకుస్థాపనచేసి, పనులు ప్రారంభించి, పూర్తి చేసి అనతికాలంలోనే మనం పరిపాలనను కూడా సాగించుకుంటున్నాం. రూ. 48,115.00 కోట్ల విలువైన 56 ప్రాజెక్టులు ఇక్కడకు వచ్చేందుకు అనుమతి పొంది, అందులో రూ. 26,600.00 కోట్లతో 32 ప్రాజెక్టుల పనులు ఈరోజున అమరావతి నగరంలో నడుస్తున్నాయి. ఆ ప్రాజెక్టుల్లో ముఖ్యమైనవాటి గురించి తమరి దృష్టిలో పెట్టాలి. ఇక్కడ జరుగుతోన్న అభివృద్ధి పనులు ఐ.ఏ.ఎస్. ఆఫీసర్స్ క్వార్టర్స్ నిర్మాణం నిమిత్తం 288 అపార్ట్‌మెంట్ల నిర్మాణం ఇక్కడ జరుగుతోంది. మొత్తం పది ఎకరాల విస్తీర్ణంలో 12 టవర్స్ చొప్పున అపార్ట్‌మెంట్ పనులు జరుగుతున్నాయి. అందులో 144 అపార్ట్‌మెంట్స్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లకు, ఒక్కొక్క ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌కు 3,500 sq.ft. చొప్పున ఆరు టవర్స్ వాళ్ల కోసం ఉద్దేశించబడ్డాయి. అలాగే గెజిటెడ్ ఆఫీసర్స్‌కు 720 అపార్ట్‌మెంట్స్ 1,800 sq.ft. చొప్పున 15 టవర్స్, అలాగే ఎన్.జి.వొ.లకు 1,968 అపార్ట్‌మెంట్స్ 1,200 sq.ft. చొప్పున ఒక్కొక్క అపార్ట్‌మెంట్ 22 టవర్స్, అలాగే క్లాస్ 4 మరియు ఇతర ఉద్యోగస్తులకు 720 అపార్ట్‌మెంట్స్ ఒక్కొక్కటి 900 sq.ft. చొప్పున 65 టవర్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా 43 కంపెనీలకు ఇక్కడ అభివృద్ధిపర్చేందుకు భూమి కేటాయించారు. 1,260 ఎకరాల భూమిని అటు విద్య కోసం, వైద్యం కోసం, హోటల్స్ కోసం, కన్వెన్షన్ సెంటర్స్ కోసం ఇతరత్రా అవసరాల కోసం ఎ.పి.సి.ఆర్.డి.ఎ. ద్వారా భూమి కేటాయింపులు జరిగినాయి. ఇక్కడ ఒక విద్యా, వైద్యపరమైన హబ్‌గా తయారవ్వాలని, ఈ రాష్ట్ర రాజధాని తయారు అవ్వాలనే ఒక ఆలోచనతో విద్యాపరమైన అవకాశాలను కల్పించడం జరిగింది. ఇప్పటికే విట్, ఎస్.ఆర్.ఎం. విశ్వవిద్యాలయాలు క్లాస్‌లు కూడా ప్రారంభించి ఇది రెండవ సంవత్సరం. ఆయా విద్యాసంస్థల్లో సుమారు 5,000 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. కాబట్టి ఇక్కడేమి అభివృద్ధి జరగలేదు, జరగలేదనే రీతిలో ప్రచారం ఎందుకు చేస్తారు? అది అర్థం కాకుండా ఉంది. రూ. 22 వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాంతంలో ఇచ్చిన భూములు పొందిన వాళ్ల నుంచి దాదాపు 60 వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

3.40 PM

డ్రగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తమరు రోజూ చూస్తున్నారు, విజయవాడ నుండి వచ్చే సభ్యులు కాని, ఇతరులు కాని చూస్తున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్‌లో వస్తున్నారు, దానికి అడ్డంగా రోడ్లు నిర్మాణమవుతున్నాయి, ఇతర పెద్దపెద్ద రోడ్లు నిర్మిస్తున్నారు. ఈ బిల్డింగ్స్ కనిపిస్తున్నాయి. ప్రతీ రోడ్‌లో కూడా సీవరేజ్, స్టామ్ వాటర్, డ్రైయినేజ్ పైప్ లైన్స్, డ్రింకింగ్ వాటర్, విద్యుత్, ఇంటర్‌నెట్, టెలిఫోన్ కనెక్షన్స్ ప్రతిదానికి కూడా ఎక్కడా పైకి కనిపించకుండా భూగర్భ లైన్స్ ద్వారా ప్రొవిజన్స్ ఏర్పాటు చేసి ఆ ప్రొవిజన్స్ ద్వారా ఇది ఒక దిక్సూచిగా ఉంది. భవిష్యత్తు నగర నిర్మాణానికి ప్రపంచంలో ఎక్కడ నగరాలు నిర్మించాలనుకున్నా కూడా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఒక దిక్సూచీగా మారబోతుందని తమకు తెలియజేసుకుంటున్నాను. రైతులకు అందరకీ దాదాపుగా ప్లాట్స్ ఇచ్చారు, ఆ ప్లాట్స్ రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయి. దాదాపు 13 రెవెన్యూ గ్రామాలలో రూ.14,749 కోట్లతో రైతులకు కేటాయించిన ప్లాట్స్‌లో మౌలిక సదుపాయాల కల్పన పనులు జరుగుతున్నాయి. అందులో ఆరు గ్రామాల్లో పనులు కూడా ప్రారంభం అయ్యాయి. నేను చెప్పేది ఏమంటే భవిష్యత్తులో జరుగనున్న నగర నిర్మాణాలకు ఇది ఒక మార్గ సూచికగా కాబోతుంది. మన భారత దేశానికి అనుభవం ఉంది. దేశంలో ఇదేమి కొత్తగా విభజించబడిన రాష్ట్రమే కాదు, ఉత్తరాఖండ్ గాని, గాంధీనగర్ గాని, నయా రాయపూర్ గాని, భువనేశ్వర్ గాని, చండీఘర్ గాని ఇటువంటి కొత్తగా ఏర్పడిన నగరాలు మనకు తెలిసి రాజాధానులుగా నిర్మితమయినట్లు మనం చదువుకుని తెలుసుకున్నాం. రాజధానులుగా ఏర్పడి నగరాలు నిర్మించుకున్న తరువాత 15-20 సంవత్సరాలుగా కొద్దికొద్దిగా అభివృద్ధి చెందాయి. మొత్తం కలిసి 40 నెలలు అయింది. ఈ 40 నెలలులో ఇన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు, ఇన్ని రకాల ప్రజల యోగ క్షేమాలు, తీసుకున్న చర్యలు, మన సంస్కృతిని ప్రతిబింభించే విధంగా ఇన్ని రకాల చర్యలు కానీ, నిర్మాణాలు కాని ఆలోచనలు కాని జరుగుతున్నాయి. (బెల్) దీని డిజైన్స్ కోసం నార్మన్ ఫోస్టర్ సంస్థను సంప్రదించడం, అంతర్జాతీయంగా పది దేశాలు ఈ రాష్ట్ర రాజధాని నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్నాయి. కాబట్టి నేను అనేది, వీటన్నింటిని ఒక సారి చూసుకుంటే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం అమరావతి నగరం ఒకటే. భవిష్యత్తులో ఒక సుందరమైన నగరంగా అమరావతి ఉండబోతుందని తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా ఎవరైతే దుష్ట శక్తులుగా మారారో వారందరకు నేను ఒకటే తెలియజేస్తున్నాను. సామెత ఒకటి ఉంది.. నిద్రబోయే వాడిని లేపవచ్చు అంట, నిద్రబోతున్నట్లు నటిస్తున్న ఈ కుహనా మేధావులు, పత్రికా విలేఖర్లు, పత్రికా అధిపతులు, మీడియా అధిపతులు లేదా ప్రభుత్వంలో అనుభవించి బయటకు వెళ్లి, వివిధ కారణాలతో, రాజకీయ దురుద్దేశంతో రాళ్లు దువ్వుతున్న వాళ్లందరు కూడా అర్థం చేసుకోవాల్సింది ఒక్కటే. కళ్లు తెరచి చూడండి, నిజాన్ని మీరు గ్రహించండి, ఈ నిజాల్ని ఒప్పుకోలేకపోతే నిదానంగా, నిశ్శబ్దంగా అన్నా ఉండండి కానీ ఇటువంటి అవాకులు, చవాకులు, అబద్దాలను చెప్పవద్దని, ఇటువంటివి చేయొద్దని తెలియజేస్తున్నాను. వీళ్లందరునూ నేను అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకులు అని ప్రత్యేకంగా ప్రకటించాల్సిన పరిస్థితి కూడా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేదు, విభజన సందర్భంలో రాజధాని ఎక్కడో చెప్పలేదు. అటు ఆరు జిల్లాలు, ఇటు ఆరు జిల్లాలకు మధ్యలో సుందరమైన ప్రదేశంలో కృష్ణానది

ఒడ్డున ఇంత మంచి రాజధాని నిర్మాణానికి సహాయ, సహకారాలు అందించకుండా మీరందరూ వ్యతిరేక భావనలను అభివృద్ధి చేస్తున్నారు, కానీ స్థానిక రైతాంగం, ప్రజలు, ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ కూడా మీకంటే పదిరెట్లుగా, మీకన్నా గొప్పగా ఆలోచన చేస్తున్నారని తమద్వారా తెలియజేస్తూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు, నమస్కారాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ఃచాలామంది, ఎంతసేపు అయినా మాట్లాడ గలరు, సబ్జెక్ట్ అటువంటిది. కానీ you have to limit yourself. ఉమామహేశ్వరరావు గారు.. పది నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు (విజయవాడ సెంట్రల్)ఃధన్యవాదాలు అధ్యక్షా, ఈ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేది, ఈ రాష్ట్ర ప్రగతిని, ఈ రాష్ట్ర భావి తరాల భవిష్యత్తు కోసం నిర్మించబడే ఈ అమరావతి గురించి మన రాజధాని, ప్రజా రాజధాని గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. అధ్యక్షా, నాకన్నా ముందు శ్రావణ్ కుమార్ గారు అనేక విషయాలు చెప్పారు. ముఖ్యంగా మనం ఆలోచిస్తే, ఆరోజు విభజన చట్టం జరిగినప్పుడు ఈ రాష్ట్రంలోని అయిదుకోట్ల మంది ప్రజలు అయోమయంలో పడిపోయారు. కనీసం రాజధాని ఎక్కడో చెప్పలేదు. ఆదాయం వచ్చే హైదరాబాద్ వంటి నగరాలు లేవు. క్యాపిటల్ సిటీ లేదు, పరిశ్రమలు లేవు, లోటు బడ్జెట్ ఉంది, లక్ష కోట్లుపైన అప్పులు. ఇన్ని సమస్యలతో ఈ రాష్ట్ర ప్రస్థానం ప్రారంభం అయినప్పుడు ఈ రాష్ట్రానికి సమర్ధవంతమైన నాయకత్వం ఉంటేనే, ఆ నాయకత్వం చేతిలో ఈ రాష్ట్రం ఉంటేనే ఈ రాష్ట్రం బాగుంటుందని తెలుగు దేశం పార్టీని గెలిపించారు. చంద్రబాబాబు నాయుడు గారికి బాధ్యతలు అప్పగించారు. కానీ అధ్యక్షా, ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవడం వలన ఈ రోజు ఈ రాష్ట్ర భవిష్యత్తు సక్రమంగా ఒక గాడిలో పడి బ్రహ్మాండమైన స్థితిలో గత నాలుగు సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోగలిగాము. ముఖ్యంగా ఏ దేశానికి అయినా, ఏ రాష్ట్రానికి అయినా రాజధాని ముఖ్యం. రాజధాని అనేది గుండెకాయ వంటిది. ఈ రాష్ట్రానికి వనరులు అన్నీ ఉన్నా రాజధాని ఎక్కడంటే పేరు చెప్పలేని పరిస్థితిలో ఆనాడు ఎన్నో రాష్ట్రాలు ఉన్నాయి. కానీ ఈ రాష్ట్రానికి ఈ అమరావతిని రాజధానిగా ఎప్పుడు అయితే ప్రకటించారో దాని తరువాత జరిగిన పరిణామాలు గాని, పనులు గాని ఇవాళ దేశ వ్యాప్తంగా ఒక అటెన్షన్‌కు డైవర్ట్ చేసింది. ఎందుకంటే ఆరోజు.. ఎన్నికలకు ముందు ఆరోజు భారతీయ జనతాపార్టీ పొత్తు పెట్టుకున్న సందర్భంలో ఈ రాష్ట్ర నిర్మాణంలో ఒక జాతీయ పార్టీగా సహకరిస్తాము. రాష్ట్ర విభజనలో మేము కూడా పాలు పంచుకున్నాము, రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగింది, జనాభా ప్రాతిపదికన అప్పులు పంచాము. ఆస్తులు ఏ ప్రదేశంలో ఉంటే ఆ ప్రదేశానికి ఇచ్చారని స్వయాన ప్రధానమంత్రి అభ్యర్థిగా శ్రీ నరేంద్ర మోదీ గారు దిల్లీని తలదన్నే రాజధాని నిర్మాణంలో సహకరిస్తాం, అయిదు కోట్ల మంది ప్రజలకు తిరుపతి వెంకన్న సాక్షిగా వాగ్దానం ఇచ్చారు, అనేక సభల్లో చెప్పారు. అటువంటి భారతీయ జనతా పార్టీ ఈ రాష్ట్ర రాజధానిని ప్రకటించినప్పుడు కనీసం ఎక్కడా ఇంత కూడా చొరవ చూపించ లేదు. ఈ ప్రాంతం 2014కు ముందు ఈ భూమి

పంటలతో ఉండేది. ఈరోజు చంద్రబాబు నాయుడు గారు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబట్టి ఈరోజు ఈ ప్రాంతాన్ని రాజధానిగా ప్రకటించ బట్టి గత నాలుగు సంవత్సరాలుగా లక్షల మంది జనం ఈ ప్రాంతాన్ని సందర్శించారు అంటే అదే అమరావతికి ఉండే ప్రత్యేకత.

దిల్లీని తలదన్నే రాజధానిని నిర్మిస్తాం బిడ్డను బ్రతికించడం కోసం తల్లిని చంపేశారు అని కపట నాటకాలు, మోసపూరిత మాటలు చెప్పినటువంటి భారతీయ జనతా పార్టీ ఎన్నికలు పూర్తి అయిన తరువాత అమరావతి రాజధానికి రూ.1500కోట్లు ఇచ్చింది. ఆ మొత్తంతో దిల్లీని తలదన్నే రాజధానిని ఎలా నిర్మిస్తారని మొన్న జరిగినటువంటి చివరి బడ్జెట్ సమావేశాల్లో కూడా కేంద్రాన్ని నిలదీస్తే ఎక్కడా సమాధానం చెప్పలేదు. ఇవాళ ఈ ప్రాంత ముఖ్యమంత్రి ఇదే నిండు సభలో వారికి పాదాభివందనం చేశారు. ప్రాణం, తల్లితో సమానంగా చూసుకునే 33వేల ఎకరాల భూమి రాష్ట్ర భవిష్యత్తును ఆశించి ఈ రాష్ట్ర రాజధాని నిర్మాణం కోసం ఇస్తే, రూ.20వేల కోట్ల పైచిలుకు విలువ చేసే భూమిని రాజధాని నిర్మాణం కోసం రైతులు ఇస్తే, కేంద్ర ప్రభుత్వానికి మాత్రం రూ.1500కోట్లకు మించి ఒక్క రూపాయి కూడా ఇవ్వడానికి మనసు ఒప్పలేదు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆలోచన ఏమనగా ప్రపంచంలోని అయిదు అత్యున్నత రాజధాని నగారాల్లో ఒకటిగా అమరావతి నగరాన్ని నిలుపాలని అనేక ప్రాంతాలు, దేశ విదేశాలు సందర్శించడం కాని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకుని ఆంధ్రప్రదేశ్ లో వినియోగంలోకి తీసుకుని వచ్చారు.

3.50 PM

భారతదేశంలోనే అతి పెద్ద రాజధానిగా, అతి మంచి రాజధానిగా, సుందరమైన రాజధానిగా తీసుకురావాలని చెప్పి ఆయన అనుకోవటం, ఈ నాలుగు సంవత్సరాల్లో చేసినటువంటి కార్యక్రమాలు. అమరావతి అంటే ఇవాళ ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, వైద్య, విద్య, వాణిజ్య, ప్రజా రాజధానిగా ఇవాళ ఈ నాలుగున్నర సంవత్సరాల్లో చేసుకోగలిగాము. మొన్న కూడా కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో బిజెపి నాయకులు మాట్లాడుతున్నారు. రూ.1500 కోట్లు అమరావతి నిర్మాణానికి ఇచ్చి మీరు UCలు సబ్‌మిట్ చేయలేదు, UC లు సబ్‌మిట్ చేయలేదు కాబట్టి మీకు నిధులు ఇవ్వలేదు అని చెప్పి ఇష్టారీతిన పార్లమెంట్ సాక్షిగా అబద్దాలు మాట్లాడారు, బయట బిజెపి ఎంపీలు కూడా మాట్లాడుతున్నారు. UC లు ఇచ్చారని చెప్పి ప్రధానమంత్రి అధ్యక్షుడిగా ఉన్న నీతి ఆయోగ్... ఈ నీతి ఆయోగ్‌కు స్వయానా ప్రధానమంత్రే అధ్యక్షుడిగా ఉన్నారు. నీతి ఆయోగే తీర్మానం చేసి, వాళ్లు సర్టిఫై చేసి, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ.1632 కోట్లకు UC లు వచ్చాయని సర్టిఫై చేసినా, వాళ్లు బుకాయిస్తూ ఉంటే ఈ ఆంధ్రప్రదేశ్ మీద, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మీద వాళ్లకున్నటువంటి grudge ఏవిధంగా ఉందనేది తెలుస్తోంది. ఈ రాష్ట్రం ఏమీ లేకుండా, ఇలానే ఉండిపోవాలని మనం విభజించాం, ఇవాళ ఈ రాష్ట్రానికి ఏమీ లేకుండా మనం

చేస్తే... ఈ రాష్ట్రం ఒక నాయకుడి చేతిలో ఇవాళ అన్ని రకాల అప్పులు, అన్ని రకాల సమస్యలు ఉన్నా, ఈ రాష్ట్రానికి ఉన్న ఆస్తే ఈ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు అధ్యక్షా.

(ఈ సమయంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఆయన చేతిలో ఈ రాష్ట్రం దిన దిన అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ఇవాళ ఇక్కడున్నటువంటి ప్రతిపక్ష పార్టీలు కేంద్రంలో ఉండి కుట్రలు చేస్తున్నారు. నిన్నా, మొన్న కొన్ని మీడియాల్లో చూశాము. ఏదో "గరుడ" అని దానిమీదేదో కుట్రలు చేయాలని చూస్తున్నారు. ఎన్ని చేసినా, 5 కోట్ల మంది ప్రజల ఆశీస్సులే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి దీవెనలుగా ఈ రాష్ట్రం దిన దినం అభివృద్ధి చెందుతుంది. (బెల్) ఈ అమరావతి రాజధాని బ్రహ్మాండంగా ముందుకెళ్తుంది.

అలానే అధ్యక్షా, ఇక్కడున్నటువంటి ప్రతిపక్ష పార్టీ. దుర్మార్గమైనటువంటి ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసింది. ఆరోజు ఇక్కడ పంటల్ని తగలబెట్టారు, ఇక్కడ మూకల్ని, రైతుల్ని రెచ్చగొట్టారు. ఎక్కడెక్కడినుంచో జనాల్ని తీసుకొచ్చి రాజధాని నిర్మాణానికి ఈ భూములు ఇవ్వకుండా, దీనిని ఎక్కడికో తీసుకెళ్లాలని చెప్పి ఎన్నో సంకల్పాలు చేశారు. ఆఖరికి ఇవాళ జగన్మోహన్‌రెడ్డి కూడా పాదయాత్రలో మాట్లాడుతున్నాడు. అమరావతిలో ఒక్క ఇటుక రాయి కూడా కట్టలేదు, భూములు ఏదో అమ్మేసుకున్నాడు, భూముల్లో ఏదో కుంభకోణాలు జరిగాయని మాట్లాడుతున్నాడు. మేము అనేక వేదికల మీద చాలెంజ్ చేశాము. ఈ రాజధాని అమరావతి క్యాపిటల్ సిటీలో రైతులు ఇచ్చినటువంటి భూముల్లో ఒక్క అంగుళం గనుక నువ్వు ఎక్కడైనా పొరపాటు జరిగిందని నిరూపిస్తే దేనికైనా సిద్ధం అంటే, ఎక్కడా కూడా మాట్లాడకుండా తోక ముడిచినటువంటి ప్రతిపక్ష అసమర్థ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షా.

MR. SPEAKER: Please conclude.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, ఇది కొంచెం పెద్ద సబ్జెక్టు. మొదలుపెట్టి రెండు నిమిషాలు కూడా అవ్వలేదు. 10 నిమిషాలు ఇస్తానని అన్నారు.

మిస్టర్ స్పీకర్ః రెండు నిమిషాలు కాదు, ఇప్పటికి 10 నిమిషాలు అయింది. Please conclude.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, ఇవాళ ఈ రాజధాని ప్రాంతం. ఇవాళ కేంద్రం రూ.1500 కోట్లే ఇచ్చి ఈ రాష్ట్రానికి మొండి చేయి చూపించినా రూ.48,115 కోట్లతో 56 ప్రాజెక్టులు ఇక్కడ జరుగుతున్నాయి. రూ.48,000 కోట్లతో ప్రాజెక్టులు చేస్తున్నాము. నిన్న గాక మొన్న చూశాము.

ఈ రాష్ట్రానికి 2014లో CRDA Act ఏదైతే తీసుకొచ్చామో దానికి ఇవాళ కేంద్రం నుంచి సరైన సహకారం రాలేదు, బ్యాంకుల నుంచి కొంత కన్సార్టియం లోన్స్, నాబార్డ్ నుంచి కొంత లోన్ తీసుకున్నాం. అలాగే ఇంకా నిధులు కావాలీ, నిధులు సమీకరించటం కోసం బాండ్లు జారీ చేస్తే అధ్యక్షా, ఇవాళ ఇంకొక రాష్ట్రం ఈ పరిస్థితిలో ఉన్నట్లయితే ఆ రాష్ట్రానికి ఎక్కడా బాండ్లు సక్సెస్ అవ్వవు. ఎందుకంటే ఇవాళ భారతదేశంలో GDP ఎలా ఉందో చూస్తున్నాము. ఒకపక్క recession ఉంది, ఒకవైపు demonetization జరిగింది. ఇన్ని సమస్యలు. BSE Stock Exchange లో ఆంధ్రప్రదేశ్ బాండ్లు జారీ చేస్తే గంటన్నర లోపే one and half time ratio లో over subscribe అయ్యాయంటే అదీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికున్న ఇమేజ్, ఈ రాష్ట్ర రాజధాని అమరావతికి ఉన్న సత్తా అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(ఈ సమయంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈ విషయంలోనే కాదు, అనేక రకాలుగా ఈ అమరావతి నిర్మాణం వేగవంతంగా జరుగుతుంది. 2022 నాటికి దేశంలో మొదటి మూడు నగరాల్లో అమరావతిని కచ్చితంగా నిలపాలని మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఏవిధంగానైతే సంకల్పం చేశారో దానిని నెరువేరుస్తాం. కచ్చితంగా జరిగి తీరుతుంది.

ఇవాళ ఒక ప్రజా రాజధానిగా, ఎడ్యుకేషన్ హబ్‌గా ఇక్కడ ఈ అమరావతిలో అనేక ఇనిస్టిట్యూషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 8 విశ్వవిద్యాలయాలు ఇప్పటికే MoUలకు ముందుకొచ్చాయి. అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు. VIT, Amruthamai University, SRM University ఆల్‌రెడీ ఇక్కడ యాక్టివిటీస్ ప్రారంభించాయి. జాతీయ స్థాయిలో ప్రత్యేక సంస్థలు CITP, NID గాని ఆల్‌రెడీ ల్యాండ్స్ హేండోవర్ చేసుకోవడం జరిగింది. కన్వెన్షన్ సెంటర్లు, ఫైవ్ స్టార్, త్రీ స్టార్ హోటల్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, స్పోర్ట్స్ హబ్‌లు వస్తున్నాయి. అనుకున్నదానికన్నా ఎక్కువగా ఈ అమరావతి రాష్ట్ర రాజధాని నిర్మాణం అత్యున్నత స్థాయిలో జరుగుతుంది. ఇవాళ ఇక్కడ ప్రపంచంలో ఉన్న అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొని, ప్రతీ దానిని కూడా రాబోయే 100 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని దేశ, విదేశాల్లో ఉన్న క్యాపిటల్ సిటీస్‌ని చూసి ఎక్కడా కూడా భవిష్యత్తులో ఏ చిన్న లోపమూ, ఏ చిన్న ఇబ్బందీ కలుగకుండా ఉండాలి, ఈ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు తీసుకున్న చర్యల వల్ల అమరావతి రాజధాని నిర్మాణం 5 కోట్ల మంది ఆంధ్రుల కలను నెరవేర్చే విధంగా ఉందని

తెలియజేసుకుంటూ, ఇంత మంచి సబ్జెక్టు మీద మాట్లాడటానికి నాకు అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలను తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: అత్తర్‌చాంద్ బాష, 10 minutes sharp please.

శ్రీ అత్తర్ చాంద్ బాష (కదిరి): ధన్యవాదాలు అధ్యక్షా. ఏదైతే ఈరోజు ప్రజా రాజధాని మన అమరావతి, అద్భుత ఆవాస యోగం – ఆనంద నగరంగా పిలువబడే ఇలాంటి మంచి సబ్జెక్టుపైన మాట్లాడే అవకాశం కలిగినందుకు ధన్యవాదాలు. అధ్యక్షా, గత నాలుగున్నర సంవత్సరాల క్రితం కలిసి ఉండే రాష్ట్రంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్రాన్ని విభజించి, రెండుగా చేసి, రాష్ట్ర ప్రజలను అంధకారంలోకి నెట్టేసి, పార్లమెంట్‌లో తలుపులు మూసివేసి ప్రజలకు ఎలాంటి మెసేజ్ రాకుండా ఆరోజు తన స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని రెండుగా విభజించినప్పుడు రాష్ట్ర ప్రజలందరూ కూడా భయాందోళనకు గురయ్యారు. ఎందుకంటే మన రాష్ట్రం యొక్క అభివృద్ధి ఏవిధంగా జరగాలి, ఆంధ్రప్రదేశ్‌కు క్యాపిటల్ అనేది కనీసం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో క్యాపిటల్‌గా ఉండే హైదరాబాదు నగరాన్ని అంత సుందరంగా తీర్చిదిద్దిన నగరాన్ని తెలంగాణ రాష్ట్రానికి పోయినప్పుడు, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిని ఏవిధంగా ఎక్కడ పెడతారని చెప్పి ప్రతీ ఒక్కరూ ఆశ్చర్యంగా ఎదురుచూశారు. అలాంటి సమయంలో ఈ రాష్ట్రానికి దశ, దిశ నిర్దేశించే నాయకుడు, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే నాయకుడు, ఈ రాష్ట్ర ప్రజలకు అనుగుణంగా నడుచుకునే నాయకుడు ఎవరు అని చెప్పి ఆరోజు రాష్ట్ర ప్రజలందరూ కూడా ఏకంగా, అత్యధిక మెజార్టీతో గౌరవ ముఖ్యమంత్రిగారిని ఎన్నుకోవడం జరిగింది. ఏదైతే రాష్ట్ర ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర ప్రజల కోసం, మన 5 కోట్ల ఆంధ్రుల కోసం నిరంతరం, దాదాపు 20 గంటల పాటు కష్టపడి పనిచేసి రాష్ట్రంలో ఎలాంటి లోటు లేకుండా, రాష్ట్రంలో ఏదైతే ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేయాలీ, ఎక్కడ అమరావతి పెట్టాలీ అని చెప్పి ఆలోచన చేసి, ఈ ఆలోచనలో భాగంగా, వెలగపూడిలో అమరావతి నిర్మాణం చేపట్టాలని చెప్పి ముఖ్యమంత్రిగారు ఆరోజు నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం తీసుకున్న తర్వాత... హైదరాబాదులోనే దాదాపు ఒక సంవత్సరం పాటు అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, మనమందరం కూడా ఉన్నాం. హైదరాబాదులో ఉన్నప్పుడు అట్లా కాదు, మన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి జరగాలని చెప్పి మనం హైదరాబాదు నుంచి విజయవాడలోని అమరావతికి పోవాలని చెప్పి గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారులను ఒప్పించి, మెప్పించి, మంత్రులు, ఎమ్మెల్యేలతో సహా ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా, ఆరోజు ఇక్కడ ఎలాంటి భవనం లేకపోయినా కూడా తన బస్సులోనే ఉండి ప్రారంభోత్సవం చేసి జల వనరుల శాఖ

ఆఫీసుని తన ఆఫీసుగా వాడుకొని ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి, రాష్ట్రం నిరంతరంగా అభివృద్ధి చెందడానికి అహర్నిశలూ కష్టపడి పనిచేస్తున్నారు. గత ప్రభుత్వంలో అందని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఈరోజు మనకు అందుతున్నాయంటే అదీ ముఖ్యమంత్రిగారు మాపై, ఈ రాష్ట్రం పై ఉండే ప్రేమ, మమకారంతో కష్టపడి పనిచేస్తున్నందుకు మేము సంతోషంగా ఉన్నామని చెప్పకతప్పదు.

4.00 PM

అంతేకాదు రాష్ట్రంలో ప్రతిఒక్కరూ ఒక విషయం ఆలోచించాలి. అమరావతి రాజధాని కడుతున్నామని, కేంద్రంలో ఉండే నరేంద్రమోదీ ప్రభుత్వం ఈరోజు రాష్ట్రానికి అన్ని విధాలా మా సహాయసహకారాలు అందిస్తాం, రాష్ట్ర అభివృద్ధి జరిగేవరకు మీవెంటే ఉంటామని చెప్పి తిరుపతి వెంకన్న సాక్షిగా, నెల్లూరు సభలో ఆనాటి ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉన్న ఈనాటి ప్రధానమంత్రి ఎన్నో హామీలు, వాగ్దానాలు ఇచ్చారు. ఎంతో ఆశతో ఎదురుచూశాం. దాదాపు మూడు, నాలుగు సంవత్సరాలు మా రాష్ట్రానికి ఏదోవిధంగా అభివృద్ధి జరుగుతుందని ఆశ పడ్డాం. కానీ ఆఖరికి ముఖ్యమంత్రి గారు 29 సార్లు దిల్లీకి వెళ్లి మన రాష్ట్ర రాజధాని కోసమైతేనేమి, రాష్ట్రానికి రావలసిన హక్కుల విషయమైతేనేమి, రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలో ప్రధానమంత్రి గారిని కలిస్తే రాష్ట్రానికి అన్యాయం, మోసం చేసిన ప్రధానమంత్రి గారిని ఒక్కసారి మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

ఈరోజు రాష్ట్రంలో ఉండే పరిస్థితులు, ఇబ్బందులు అన్నీ అధిగమిస్తూ ముఖ్యమంత్రి గారు అమరావతిని ప్రారంభోత్సవం చేయడానికి, రాజధానిని కట్టుకోడానికి ప్రధానమంత్రి గారిని ముఖ్య అతిథిగా పిలిచి, రాష్ట్రానికి పెద్దయెత్తున నిధులు వస్తాయని మనందరం ఆలోచన చేశాం. ఆయన వచ్చీ రాగానే మా ఆశలపై నీళ్లు చల్లి, మా నోట్లో మట్టికొట్టి పోయారు తప్ప అమరావతికైతే కేవలం రూ.1,500 కోట్లు ఇచ్చారు. అమరావతి నిర్మాణానికి రూ.49,000 కోట్లకు డీపీఆర్ పంపిస్తే కేవలం రూ.1,500 కోట్లు ఇస్తే ఈ రాష్ట్ర అభివృద్ధి ఏవిధంగా జరుగుతుంది? అభివృద్ధి జరగరాదనేది ఆయన ఆశయం.

(ఈ సమయంలో సభా నాయకుడు సభలోకి ప్రవేశించారు)

ఈరోజు రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో అందరి చూపూ మన ముఖ్యమంత్రి గారిపై ఉంది. ఎందుకంటే ఏవైనా చెబితే చేసే గుణం, కష్టపడి చేసే స్వభావం ఉన్న ముఖ్యమంత్రి గారు మాకు ఉండడం అదృష్టంగా రాష్ట్ర ప్రజలు భావించారు. కాబట్టి రాష్ట్రంలో ఈరోజు ముఖ్యమంత్రి గారి

ఆలోచన ప్రపంచంలో ఐదు అత్యున్నత నగరాల్లో అమరావతి ఒక్కటిగా నిలిచేవిధంగా నిర్మాణం జరుగుతోందని గుర్తుపెట్టకోవాల్సి ఉంది.

అదేవిధంగా ముఖ్యమంత్రి గారిపై నమ్మకం, విశ్వాసంతో రూ.40 వేల కోట్ల విలువైన 33 వేల ఎకరాల భూములిచ్చిన రైతులు ఇచ్చారంటే మన ముఖ్యమంత్రి గారిపై నమ్మకం, విశ్వాసంతో ఇచ్చిన సంగతిని మనం ఒక్కసారి గుర్తుపెట్టుకోవాలి. తల్లిలాంటి భూమిని రాజధాని కోసం దాదాపు 26,000 మంది రైతులు ఎంత నమ్మకం, ఎంత విశ్వాసంతో ఇచ్చారో గుర్తుపెట్టుకోవాల్సి ఉంది. పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రాజధాని ఉండాలని ముఖ్యమంత్రి గారి ఆశయం. దాని ప్రకారమే ప్రధానమంత్రి గారి సహకారంతో సింగపూర్ లాగా 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో భవిష్యత్తులో గ్రేటర్ అమరావతిగా మారునున్నది. 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో మూడు మేజర్ కమర్షియల్ సెంటర్స్, 27 టౌన్‌షిప్స్, 27 కమర్షియల్ సెంటర్స్, 27 మెట్రో స్టేషన్లు, 108 నైబర్ హుడ్ కమర్షియల్ సెంటర్స్, 432 కమ్యూనిటి షాపింగ్ సెంటర్స్ ఇలాంటివన్నీ కట్టుకుంటూ పోతూ.. ఈ అమరావతిలో ఏదో అవినీతి జరిగిపోతోందని, అమరావతిలో ఏమీ కట్టడం లేదని చెప్పారో దానికి ముఖ్యమంత్రి గారు సవాలు విసురుతూ, ఈరోజు ఈయొక్క ప్రక్రియ అంతా స్విస్‌ఛాలెంజ్ పద్ధతిలో చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. స్విస్‌ఛాలెంజ్ విధానం ద్వారా 1,691 ఎకరాల్లో స్విస్‌ఛాలెంజ్ పద్ధతిలో గ్లోబల్ టెండర్లు పిలవడం జరిగింది. ఇంతపెద్దయెత్తున సింగపూర్ కంపెనీ, అమరావతి డెవలప్‌మెంట్ కంపెనీ కలిసి 58:42 శాతం వాటాలతో స్టార్టప్ ఏరియాలో అభివృద్ధి చేస్తుంటే స్విస్‌ఛాలెంజ్ విధానంపై కొంతమంది పనికట్టుకొని ఏదో అవినీతి జరిగిపోతోందని, ఈరోజు మాట్లాడే పరిస్థితి వస్తోంది. ఈ పద్ధతిలో ఐదు సంవత్సరాల్లో స్టార్టప్ ఏరియాలో 656 ఎకరాలలో అభివృద్ధి చేస్తున్నారు. మరొక ఐదు సంవత్సరాల్లో 514 ఎకరాలలో అభివృద్ధి చేస్తున్నారు. (బెల్) మరొక ఐదు సంవత్సరాల్లో 520 ఎకరాలు అభివృద్ధి చేస్తున్నారు. ఇలా స్టార్టప్ పద్ధతిలో ఇంత పెద్దయెత్తున చేసి ఎవరికీ ఒక్క ఇంచ్ అవినీతికి ఆస్కారం లేకుండా చేస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

ఆనాడు బస్సు నుంచి ప్రారంభించిన ప్రస్థానం ఈరోజు ఈ భూముల్లో ఈ అమరావతిలోని వెలగపూడిలో ఆరు లక్షల చదరపు అడుగుల నిర్మాణం వెంటనే పూర్తి చేసి పరిపాలనను గాడిలో పెట్టాలని, 2016లో మొట్టమొదటిసారిగా వెలగపూడిలో ఆరు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆరు బ్లాకులతో కూడిన భవనాలు ప్రారంభోత్సవం చేస్తే తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయం భవనాలు కేవలం ఏడు నెలల్లో పూర్తి చేసి ఒక రికార్డు సృష్టించిన విషయం రాష్ట్ర ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా

గుర్తు చేస్తున్నాను. కేవలం రూ.484.83 కోట్లతో ఈ భవనాలు నిర్మించి ఇక్కడి నుండే ఉత్తరప్రత్యుత్తరాలు చేసుకుంటున్నాం. (బెల్)

అమరావతిలో అద్భుత డిజైన్లు చేస్తున్నాం. పరిపాలన నగరాన్ని 900 ఎకరాల్లో, 550 ఎకరాల్లో న్యాయ నగరాన్ని నిర్మించడానికి నార్మన్‌పోస్టర్స్ + పార్టనర్స్‌కు అప్పగించడం జరిగింది. ఈ సంస్థ ప్రపంచంలోనే ఆర్కిటెక్చరల్‌లో టాప్ 10లో ఒకరిగా ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి ఏవైతే మనం రూ.39,000 కోట్లకు డీపీఆర్లు పంపిస్తే కేవలం రూ.1,500 కోట్లు మాకు ఇచ్చి చేతులు దులుపుకొనే పరిస్థితి ఉంది. నరేంద్రమోదీ గారు అమరావతికి అయితే నిధులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా అన్యాయం, మోసం చేసిన తరువాత మొన్న వేరే రాష్ట్రాల్లో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహానికి రూ.2,900కోట్లు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా శివాజి విగ్రహానికి రూ.3,600 కోట్లు విడుదల చేస్తున్నారు. దిల్లీకి రెండు రెట్లు, షాంగైయ్ నగరానికి ఆరు రెట్లు ఎక్కువగా తలదన్నే అభివృద్ధి చేస్తున్నారు. తొలి దశ క్రింద రూ.3,000 కోట్లు అందించింది.

అదేవిధంగా ముంబయ్, అలహాబాద్ హైస్పీడ్ రైల్వే కారిడార్ కోసం, బుల్లెట్ ట్రైయిన్ కోసం రూ.1,10,000 కోట్లతో నిర్మాణం చేపట్టారు. 2019 జనవరిలో ఉత్తర్‌ప్రదేశ్‌లో మెగా ఆర్ట్ కుంభ మేలాకు రూ.1,200కోట్లు కేంద్రప్రభుత్వం విడుదల చేస్తుంది. ద్వారకా మెగా కన్వెక్షన్ సెంటర్ నిర్మాణానికి రూ.27,000 కోట్లు ఇస్తుంది. ఇవన్నీ ఖర్చు పెడుతుంటే, మా రాష్ట్రానికి ఇవ్వడానికి మాత్రం కేంద్రానికి చేతులు రావడం లేదు. ఈ రాష్ట్రంలో ఇంత పెద్దయెత్తున ముఖ్యమంత్రి గారిపై ఉన్న నమ్మకం, విశ్వాసంతో మిమ్ములను నమ్మి, ఆరోజు ఎన్నికల్లో కలిసి పోటీ చేసినపుడు, ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి జరుగుతాదని ఆశిస్తే, మీరు (ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని ఉద్దేశించి) మా రాష్ట్రానికి చేసిన అన్యాయం, అంతా ఇంతా కాదు, రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ మరచిపోలేరు.

రాష్ట్ర అభివృద్ధి కోసం, మా కోసం ఇంత పెద్దయెత్తున మన ముఖ్యమంత్రి గారు పనిచేసి, రాజధాని కోసం కష్టపడి పనిచేసి దేశ, విదేశాలు తిరిగి, పెట్టుబడిదారులను ఆహ్వానించి, ఈ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేవిధంగా అన్ని సకల సదుపాయాలు కల్పిస్తూ, అధికారులతో నిరంతరం కష్టపడి పనిచేయించి, మనందరి కోసం ఇంత కష్టపడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి గారికి ప్రధానమంత్రి మోసం చేసినపుడు ప్రజలు ఒకటి గమనించాలి. (బెల్) కేంద్రంలో కాదు, మన రాష్ట్రంలోవుండే ప్రతిపక్ష పార్టీలు,

ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా ఇస్తే, ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధికి సహకరించాల్సింది పోయి, అభివృద్ధిలో వారు సలహా సూచనలు ఇవ్వాల్సి పోయి, ఎంతసేపూ అభివృద్ధిని ఏవిధంగా అడ్డుకోవాలి, ఏవిధంగా అభివృద్ధిని అడ్డుకుంటే ఈ రాష్ట్రం వెనుకపడిపోతాదన్న ఆలోచన తప్ప, ఇంత కష్టపడి చేసిన ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ఎక్కడ మంచి పేరు వస్తుందో అనే ఒక ఆలోచన, దురుద్దేశం తప్ప, ఈ రాష్ట్ర అభివృద్ధి జరగాలని వారికి ఆకాంక్ష లేదు. ఎంతసేపూ రాష్ట్రంలో రైతులకు భూములిస్తే వారిని కోర్టులకు వేయించడం. (బెల్) ఏవిధంగా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలో అన్ని రకాలుగా ఈవాళ రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్ష పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారు.

4.10 PM

ఈరోజు కొండవీటి వాగుని ఎంత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ అమరావతి కడుతుంటే... పెట్టుబడులు రాకుండా రైతులను, ప్రజలను మభ్య పెట్టేవిధంగా ఈ అమరావతిలో వర్షం వస్తే నీళ్లు నిండిపోతాయి, బిల్డింగులు పడిపోతాయి, ఇక్కడ ఏమీ రాకూడదని చెప్పి...

MR. SPEAKER: Please conclude.

శ్రీ అత్తర్ చాంద్ బాషా అయిపోయింది అధ్యక్షా, కంక్లూడ్ చేస్తాను. ఈరోజు ఈ అమరావతి కట్టడంలో పెట్టుబడులు పెడితే బిల్డింగులు పడిపోతాయని చెప్పి దుష్ప్రచారం ఆ విధంగా చేస్తున్నారు. ఈరోజు కొండవీటి వాగు ఎంత బ్రహ్మాండంగా తయారు చేస్తున్నాం. ఒక సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది దానిని పర్యాటక కేంద్రంగా తయారు చేస్తున్నారు. ఎక్కడా కూడా, ఈ రాష్ట్ర అభివృద్ధిలో మీరు ప్రతిపక్షంగా, ప్రతిపక్ష పార్టీగా, ఒకప్రతిపక్ష నాయకుడిగా మీకు ఇచ్చిన నమ్మకాన్ని మీరు విస్మరించారు. రాష్ట్రంలో అభివృద్ధిని మీరు ఆకాంక్షించి సలహాలు, సూచనలు ఇవ్వవలసింది పోయి రాష్ట్ర అభివృద్ధి కోసం 24గంటలూ కష్ట పడుతున్న ముఖ్యమంత్రిగారి మీద, ఈ ప్రభుత్వం మీద నింద మోపడానికి మీరు పని పెట్టుకొని తిరుగుతున్నారు తప్ప రాష్ట్ర అభివృద్ధిలో మీరు భాగస్వామ్యంగా లేరు. ఇప్పటికైనా మీరు మారండి. ఇప్పుడికైనా మీరు సలహాలు, సూచనలు ఇవ్వండి. ఈ రాష్ట్రానికి 23, 24 గంటలు పనిచేసే ముఖ్యమంత్రిగారికి మీ సలహాలు, సూచనలు ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని చెప్పి కోరుతున్నాను. అదేవిధంగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ గారు కూడా మా రాష్ట్రానికి

ఇచ్చిన హామీలు, మా రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు వెంటనే విడుదల చేసి, మరీ ముఖ్యంగా అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నా మాకు డబ్బులు ఇచ్చి మాకు సహకరించాలి. లేకపోతే మా రాష్ట్ర ప్రజలు ఇటు ప్రతిపక్ష పార్టీకి, అటు బిజేపి పార్టీకి కూడా దగ్గరపడిందని, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Anjaneyulu garu. Eight minutes please.

శ్రీ జీ.వి. ఆంజనేయులుః అధ్యక్షా, ధన్యవాదాలు. రాష్ట్ర విభజన తరువాత రాజధాని లేని రాష్ట్రాన్ని ఇచ్చారు. 16వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్ ఇచ్చారు. ఆదాయం ఉన్న హైదరాబాదుని తెలంగాణాకి ఇచ్చారు. లోటు బడ్జెట్ ఉన్న మనకి కనీసం రాజధాని కూడా ప్రకటించకుండా, రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా నడిరోడ్డు మీద వదిలేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజధాని నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు కంకణం కట్టుకున్నారు. ఒక రాష్ట్రం యొక్క అభివృద్ధికి, ఒక రాష్ట్రం యొక్క ప్రగతికి రాజధాని చాలా అవసరం. మన రాజధానిని కేవలం రాజధానిగానే కాకుండా ఒక గొప్ప ఫైనాన్షియల్ క్యాపిటల్ సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఒక గొప్ప ప్రణాళికను చేపట్టారు. దానికి 33వేల ఎకరాలు, రైతన్నలందరూ ముందుకు వచ్చి చంద్రబాబునాయుడుగారికి ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చారు. ముఖ్యమంత్రిగారి మీద ఉన్న నమ్మకం. చంద్రబాబునాయుడుగారు ఈ రాష్ట్రానికి ఒక గొప్ప రాజధాని నిర్మించగలరనే ఒక విశ్వాసంతో రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూములు ఇచ్చారు. ఈ సభ ద్వారా రైతు సోదరులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది ఒక వినూత్న కార్యక్రమం. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఒక రాజధాని నిర్మాణానికి స్వచ్ఛంధంగా రైతుల నుంచి భూములు సేకరించి ఒక గొప్పరాజధాని నిర్మాణానికి గౌరవ చంద్రబాబునాయుడుగారు శ్రీకారం చుట్టారు. ఈ ప్రక్రియ భవిష్యత్తులో దేశంలోనే ఆదర్శం కాబోతుంది. ఈ రాజధానిని ఒక blue and green city గా చేయాలని, ఒక పొల్యూషన్ లేని సిటీగా తీర్చిదిద్దాలనే ఒక ఆంకాక్షతో గొప్ప ప్రణాళికను తీర్చిదిద్దడం జరిగింది. తొమ్మిది నగరాల సమూహం. ఒకొక్క నగరం ఒక్కొక్క ప్రత్యేకత. ఆవిధంగా ప్రపంచంలోనే రాజధానికి ఒక ప్రత్యేకత తీసుకురావడానికి ఒక ప్రణాళికను చేపట్టడం జరిగింది. ప్రపంచంలోనే consultancy లో నిష్ణాతులైన వారిని సెలెక్టు చేసి దేశ విదేశాల నుండి experts ని తీసుకువచ్చి ఈ రాజధానికి ప్రణాళికను చేపట్టడం జరిగింది. ఎందుకంటే రాజధాని ఆషామాషీగా కడితే పద్ధాక ప్లానులు మార్చుకోవడానికి, ఒకసారి నిర్మాణం చేసిన తరువాత కష్టం. ముందుచూపు, దూరదృష్టి, భావితరాలకు మరో వెయ్యి ఏళ్లకైనా ఈ రాజధాని గురించి

ప్రపంచం మాట్లాడుకునే విధంగా ఈ రాజధాని డిజైన్‌ను తీర్చిదిద్దడం జరిగింది. ఒక చక్కటి ప్లాన్ ఉంటే ఈ రాజధాని నిర్మాణం అంచెలంచెలుగా ముందుకు వెళుతుంది. ముందు కావాల్సింది చక్కటి ప్రణాళిక, ప్లాన్, వ్యూహం, గ్రీన్ సిటీగా, blue and green city గా ప్రపంచంలోనే ప్రత్యేక నగరంగా తీర్చిదిద్దాలని చెప్పి ముఖ్యమంత్రిగారి యొక్క ఆకాంక్ష, అది నెరవేరుతుంది. ఇలాంటి రాజధానికి సుమారు 40వేల కోట్ల రూపాయలు... మొదటి దశ డిపిఆర్ రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. అయితే కేంద్రం రూ.1500కోట్లు మాత్రమే ఇచ్చింది. దిల్లీని తలదిన్నే రాజధానిని నిర్మాణం చేస్తామని అన్నారు. తిరుపతి వెంకటేశ్వరస్వామి సాక్షిగా తిరుపతిలో ఒక ప్రధానమంత్రిగారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మరిచిపోయి రాష్ట్రాన్ని చిన్నచూపు చూశారు. రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ప్రజల్ని దగా చేశారు. దిల్లీని తలదన్నే రాజధానిని నిర్మిస్తామని చెప్పి కేవలం రూ.1500కోట్లే కేటాయించారు. రాష్ట్ర అభివృద్ధికి చేయూతను, సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరం, చాలా బాధాకరమని తెలియజేస్తున్నాను. అయినా, కేంద్ర ప్రభుత్వం సహకారం అందించకపోయినా ఈరోజు రాజధాని అభివృద్ధి ఎక్కడా ఆగలేదు. అసెంబ్లీ బిల్డింగు కట్టారు, శాసనమండలి బిల్డింగు, సెక్రటేరియట్ అన్నీ కూడా నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి హైదరాబాదులో జరగాల్సిన కార్యక్రమాలు కూడా అతి తక్కువ సమయంలో మన రాజధానిలో కార్యక్రమాలు ప్రారంభించుకున్నామంటే, అతి తక్కువ టైంలో భవనాల నిర్మాణం జరిగిందంటే, అదీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి యొక్క గొప్పతనం. మన రాష్ట్రాన్ని మన గడ్డ మీద ఉండి మనం పరిపాలన చేసుకోగలుగుతున్నాం. సర్దార్ వల్లబాయ్ పటేల్ విగ్రహ నిర్మాణానికి రూ.2500కోట్లు ఇచ్చారు. ఒక విగ్రహానికి అంత ఇస్తే ఒక క్యాపిటల్ సిటీ నిర్మాణానికి కేంద్రం ఎన్ని వేల కోట్ల రూపాయలు ఇవ్వాలి. 40వేల కోట్ల రూపాయలు ఇవ్వాల్సింది కేవలం రూ.1500కోట్లు మాత్రమే ఇచ్చింది. లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి బయటకు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కనీసం చేయూతనివ్వలేదు. ఇలాంటి పరిస్థితుల్లో రాజధాని నిర్మాణం ఎక్కడా కూడా ఆగకుండా ఈ రోజు వేగవంతంగా రాజధాని నిర్మాణం జరుగుతుంది. పెద్ద పెద్ద విశాలమైన రోడ్లు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది.

అంతేగాకుండా యూనివర్సిటీలు. దేశంలోనే ఎంతో పేరున్న యూనివర్సిటీల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. అలాగే చాలా institutes కి భూమిని కూడా కేటాయించడం జరిగింది. అవన్నీ కూడా శరవేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఆసుపత్రులకు, ఫైవ్ స్టార్ హోటల్స్‌కి, అన్ని విధాలా ప్రోత్సాహం కలిగిస్తున్నాం. అంతేగాకుండా ఇక్కడ జరుగుతున్న పనులు వేగవంతంగా ముందుకు తీసుకువెళ్లడానికి కూడా అనేక రకాలైన ప్రణాళికలు ముందుకు వెళుతున్నాయి. ఇలాంటి తరుణంలో

జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడు రాజధాని అభివృద్ధికి సహకరించాల్సింది పోయి ఒక ప్రతిపక్ష నాయకుడిగా సహకరించకపోగా రాజధాని అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్నాడు. పంటలు తగలుబెట్టించారు. రైతుల్లో గొడవలు సృష్టించారు. ఆ విధంగా రాజధాని అభివృద్ధికి అడుగడుగున అడ్డు పడుతున్నారు. గ్రీన్ ట్రైబ్యునల్‌లో కేసులు వేశారు. ఎంత బాధాకరం. అంటే రాజధాని అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్ష నాయకుడు ఓర్చుకోలేడా? ఆవిధంగా ట్రైబ్యునల్‌లో కేసులు వేపిస్తారు. (బెల్) ఈవిధంగా రాజధాని అభివృద్ధికి అడుగడుగునా... జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం చాలా బాధాకరం. ప్రతిపక్ష నాయకుడిగా కూడా అర్హత లేని జగన్మోహన్‌రెడ్డి ఈరోజు రాష్ట్రాభివృద్ధిని సైంధవుడిలాగా అడ్డుకుంటున్నారు. ఇలాంటి ప్రతిపక్ష నాయకుడిలో మార్పు రావాల్సిన అవసరముంది. రాజధాని అభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి అన్ని పార్టీలు, ఈ సభలో ఉన్న ప్రతీ సభ్యులు సహకరించవలసిన అవసరముంది. తప్పనిసరిగా ముఖ్యమంత్రి చంద్రబానాయుడు గారి సారథ్యంలో ఇలాంటి అడ్డంకులు, ఇలాంటి సైంధవులు వెయ్యి మంది వచ్చినా, లక్ష మంది వచ్చినా ఈ అభివృద్ధి ఆగదు. ఒక ప్రణాళికాబద్దంగా ఈ రాజధాని నిర్మాణం జరుగుతోంది. ఒక ప్రణాళికబద్దంగా హైదరాబాదుని తలదన్నే సిటీని, దిల్లీని తలదన్నే సిటీని, ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధిలో ముందుకు వెళుతోంది. అలాగే భవిష్యత్తులో ఇక్కడ ఫైనాన్షియల్ కేంద్రమే కాకుండా ఇతర దేశాలనుంచి ఇక్కడకు వచ్చి పర్యాటక కేంద్రంగా కూడా మన వైజాగ్‌ని మించి రాజధాని అమరావతి అభివృద్ధి చెందబోతుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

సా.4.20

రాజధాని నిర్మాణాన్ని ఇంత గొప్ప ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటునన్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, ప్రజా రాజధాని మన అమరావతి నిర్మాణం గురించి మాట్లాడుకొనే ముందు నాకంటె ముందు మాట్లాడిన సహచర గౌరవసభ్యులు చాలా విషయాలు మాట్లాడారు. మీద్వారా ప్రభుత్వం దృష్టికి ఒక విషయం తీసుకురావాలని అనుకుంటున్నాను. అమరావతి అని రాజధానికి పేరుపెట్టడంలో తెలుగుజాతికి ఉన్న ఔన్నత్యం, తెలుగుజాతికి ఉన్న విశిష్టతలను అన్నింటినీ పరిగణనలోకి తీసుకొన్నారు. మనల్ని కేవలం రిక్తహస్తాలతో పంపించి మీ పాలనను మీరు చేసుకోండని ఆనాటి, ఈనాటి కేంద్ర ప్రభుత్వంలోని కాంగ్రెస్ పాలకులు, ఈనాటి భారతీయ జనతా పార్టీ పాలకులు చాలా నిర్లక్ష్య ధోరణితో తెలుగు ప్రజలను ఏదో ఒక రకంగా వేధించాలని, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి ఉన్న ఇమేజ్‌ను పూర్తి భిన్నమైన ధోరణిలో చూపించాలని వారు ప్రయంత్నించారో తిరిగి దానినే వారికి ఒక గుణపాఠంగా ఈ అమరావతి

ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక చేయడంతోబాటు, అమరావతి అని పేరుపెట్టడంలో గల ఔన్నత్యాన్ని ఒక్క మాటలో మీద్వారా సభకు మనవి చేయాలనుకుంటున్నాను.

అమరావతి ఒక గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న నగరం. శాతవాహనులు, ఇక్ష్వాకులు పరిపాలించిన చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతం ఇది. బౌద్ధమతంలో మహాయానం, హీనయానం అనే రెండు శాఖలున్నాయి. మహాయాన బౌద్ధానికి సూత్రధారి ఆచార్య నాగార్జునుడు ఈ ప్రాంతంలో తిరిగి బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి అనే గొప్ప నినాదంతో ఈ ప్రాంతం వర్ధిల్లినది. ప్రస్తుతం దేశంలో తెలుగువారు నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం ద్వారా మరొకసారి చరిత్రను ఈ దేశ ప్రజలకు భవిష్యత్తులో చూపించాలనే గొప్ప ఆలోచన మన ముఖ్యమంత్రిగారికి కలగడం, అమరావతి అనే పేరును నిర్ధారించడంలో ముఖ్యమంత్రిగారి ఆలోచనలు, వారి ఔదార్యం, దూరదృష్టి, వారికున్న చారిత్రక నేపథ్యాన్ని మొట్టమొదటిసారిగా నేను తమరిద్వారా మనవి చేస్తున్నాను.

ఈ సందర్భంగా యావత్ తెలుగుజాతి పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలంటే దిక్కులేనివాళ్లు, వారికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా, కష్టం వచ్చినా ఎవరికీ చెప్పుకోలేరని ఒక భయానక వాతావరణాన్ని సృష్టించిన ఆ సందర్భంలో చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండకపోయి ఉంటే నిజంగా వారు ఊహించినట్లుగానే తెలుగు ప్రజలంతా కిందకు నెట్టబడి ఉండేవారని నేను ఈ సందర్భంగా అనుకొంటున్నాను. తెలుగు ప్రజలు భవిష్యత్తును చూడగల బిడ్డలు. కాబట్టి నిర్దిష్ట అభిప్రాయంతో వారికి అవసరమైన వ్యక్తిని మాత్రమే తమ పాలకునిగా ఎన్నుకోగలరు. పూర్వకాలంలో శాతవాహనులు, ఇక్ష్వాకులు అందరూ యుద్ధం ద్వారా రాజ్యాలు విస్తరించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఓటు హక్కు ద్వారా విభజిత ఆంధ్రప్రదేశ్‌కు మొట్టమొదటి పాలకులుగా చంద్రబాబు నాయుడుగారిని ఎన్నుకున్నారు. అటువంటి చంద్రబాబు నాయుడుగారు మనం ఈ రాజధాని ప్రాంతంలో సమావేశమై చర్చించుకొనే ఒక గొప్ప అవకాశాన్ని మనకు కల్పించారు. కాబట్టి తెలుగుజాతి, తెలుగు ప్రజలందరూ కూడా వారిని ఎప్పటికీ మరచిపోవడానికి వీలులేదని తెలియజేస్తున్నాను. ఈ సభలో నాకు ఈ అవకాశం కల్పించడంద్వారా ఈ సభలో ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నేను ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ సవినయంగా మనవి చేస్తున్నాను. చంద్రబాబు నాయుడుగారు అజరామరుడు, సృష్టికర్త. రాష్ట్రంలోని అయిదుకోట్ల మంది ప్రజలే కాదు, భవిష్యత్తులో 1500కోట్ల జనాభాకు అయినా ఎప్పటికీ చంద్రబాబు నాయుడుగారు ఆరాధ్యులు.

మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక వారసత్వం. తెలుగుదేశం పార్టీని స్థాపించిన డా.ఎన్. టి.రామారావుగారు ఒక గొప్ప వారసత్వాన్ని మనకు అప్పగించారు. అలాంటి వారసత్వాన్ని

ముందుకు తీసుకెళుతున్నది, క్రెడిబిలిటీ ఉన్న నాయకుని నాయకత్వంలో మనం ముందుకు సాగుతున్నాం. అలాంటి నాయకత్వాన్ని మరలా చంద్రబాబు నాయుడుగారిచ్చారు. అలాగే వారసత్వ దినోత్సవంగా ఈ ప్రాంతంలోని సుమారు 26వేల మంది రైతులు సుమారు 33వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి ఇచ్చారు. ప్రపంచ దేశాలలో తెలుగు ప్రజలు రాజధాని కోసం నిబద్ధత గలిగిన నాయకుని మాటలు నమ్మి 33వేల ఎకరాల భూమిని ఇచ్చిన సగటు రైతును మనం నిరంతరం స్మరించుకోవాలి. రైతులు వారి భూములను హక్కుభుక్తాల కోసం, రాష్ట్ర ప్రజానీకం ప్రయోజనం కోసం ఆ భూములను వినియోగించుకోమని రాతపూర్వకంగా ఇచ్చిన రైతులను మనం వారసత్వ దినోత్సవం రోజున మనం స్మరించుకోవాలి. రాజధాని విస్తీర్ణం 214 చ.కి.మీ. ఒక్క ఇటుక కూడా వేయలేదని ఒకరు మాట్లాడుతున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా సంవత్సరన్న కాలం హైదరాబాదులోనే మనం సమావేశాలు నిర్వహించుకున్నాం. రాష్ట్ర పరిపాలనా యంత్రాంగం అంతా హైదరాబాదులో ఉండడంతో మనం చిన్న పని కావాలన్నా మనం హైదరాబాదుకు వెళ్లాం. సంవత్సరన్నర తరవాత హైదరాబాదులో ఉన్న ఉద్యోగులందరినీ ఇక్కడకు తరలించి అమరావతిని కేంద్రంగా చేసుకొనే మనం రాష్ట్ర పరిపాలన చేసుకుంటున్నాం. రోడ్లపై తిరుగుతున్న నాయకులకు గానీ, ప్రతిపక్ష పార్టీల నాయకులకు గానీ కనపడడంలేదా?

మన రాష్ట్రానికి కేంద్రం నుంచి రావల్సిన నిధుల విషయం తేల్చడానికి ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ వేసిన మహానుభావులకు మన రాష్ట్రానికి కేంద్రం నుంచి రూ.75వేల కోట్లు రావాలని తేల్చి చెప్పిన పెద్దలు గానీ, రాజధాని భూములను సద్వినియోగం చేసుకోవడం లేదని ఆరోపిస్తున్న నాయకులు గానీ, ఇక్కడ అభివృది ఏమీ కనబడడంలేదని అంటున్న నాయకులు గానీ, రాజధానిని నిర్వీర్యం చేయాలనుకుంటున్న నాయకులు గానీ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని నరేంద్ర మోదీగారు వేస్తున్న ఎత్తుగడలను మనం ప్రజలందరికీ చెప్పాల్సిన అవసరముంది. దీనిని వారసత్వ దినోత్సవంగా భావించాలి. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులను మనం స్మరించుకోవాలి, పూజించుకోవాలి. అమరావతి రాజధానిగా నిర్ధారించిన చంద్రబాబు నాయుడుగారి గొప్పదనం గురించి మనం మాట్లాడుకోవాల్సిన అవసరమున్నది. 217 చ.కి.మీ విస్తీర్ణంలోని రాజధానిలో 8,600 కి.మీ. మేర రూ.46,115కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. ఇక్కడ ఏమీ అభివృద్ధి జరగడంలేదని చెబుతున్నవారికి మనం ఎలా సమాధానం చెప్పాలో అర్థం కావడంలేదు. తెలుగుదేశం పార్టీ అవినీతిలో కూరుకుపోయి జైలుపాలైందని అంటున్నారు. వారి మాటలు, అభియోగాల తీరు ఎలా ఉందో అర్థమవుతున్నది. అలాంటి మాటలు వింటున్నప్పుడు చాలా బాధ వేస్తున్నది. వారికి ఏ రీతిలో, ఏ భాషలో, ఏ రూపంలో సమాధానం చెప్పాలో అర్థం కాని పరిస్థితి ఉంది. వారు చేస్తున్న ఆరోపణలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, సాధారణ ప్రజానీకం నవ్వుకుంటున్నారు. (బెల్) ఇలాంటి తరుణంలో ఒకటిన్నర సంవత్సర కాలంలో పరిపాలనను మొత్తం అమరావతికి తరలించిన ఖ్యాతి ముఖ్యమంత్రిగారికి

దక్కుతుంది. నేను గతంలో హైదరాబాదులో రాజధానిగా ఉండగా ఒకసారి సెక్రటేరియట్‌కు వెళ్లాను. అక్కడ ఈఎన్‌సి నాకు తెలిసినాయన అక్కడ ఉండగా వారి ఆఫీసుకు వెళ్లాను.

4.30 PM

అధ్యక్షా, నాకు తెలిసిన ఈఎన్‌సీతో మాట్లాడినప్పుడు ఇక్కడ ఎలా ఉంది అని నేను ప్రశ్నించాను. ఎంఎల్‌ఏ గారూ, నేను కూర్చీలో కూర్చున్నంత సేపు ఈ కుర్చీ చాలా ఆనందంగా, హాయిగా నా హక్కుగా భావిస్తున్నాను. ఏదైనా పని ఉండి సెక్రటేరియట్‌లో మా ముఖ్య కార్యదర్శి గారో, మంత్రి గారో పిలిచినప్పుడు, ఒక గంటో, రెండు గంటల తరువాత తిరిగి నేను మరలా సెక్రటేరియట్‌లో మా ఆఫీసుకు వస్తుంటే నా కుర్చీ ఉన్న స్థానంలో ఉండటం లేదు. మాకు చాలా అవమానంగా, బాధగా ఉంది అని ఒక రాష్ట్రాధికారి ఇ.ఎన్.సి. గారు అన్న మాట అది. ప్రాక్టికల్‌గా ఆయన ఆ మాట నాతోనే అన్నారు. అలాంటి ఒక హేయమైన, ఒక మనిషిని న్యూనత పరచే రీతిలో, మనిషికి ఉండే గౌరవాన్ని కించపరచేలాగా, ఆయన కింద పనిచేసే సాధారణ స్థాయిలోని కింది ఉద్యోగులు చేసిన పని అది. అంటే తెలుగు ప్రజలను అవమానించిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మీరు ఇంకా ఎంత కాలం ఉంటారు, మిమ్మల్ని విడదీశాం, మీ రాష్ట్రానికి మీరు పొండి. మీరు రాజధాని ఎక్కడ పెట్టుకుంటే అక్కడకు పొండి అన్న రీతిలో, హేళనగా, అవమానం జరిగిన ఒక సంఘటనను మీదృష్టికి తీసుకు వచ్చాను. అది గమనించిన రాష్ట్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర అధినేత గానీ, లేదా మీరు గానీ, నేను గానీ మనలాంటి వాళ్లమందరం ఎక్కడో కనబడని ఒక అతీతమైన శక్తి సంవత్సరంన్నర కాలంలో హైదరాబాద్‌లో ఉన్న మన ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌ని అంతా తీసుకువచ్చి ఇక్కడ పెట్టడం ఇది ఒక చరిత్ర. అందువలన నాకన్నా ముందు మాట్లాడిన వాళ్లు చాలా వివరంగా మాట్లాడారు. నాకెందుకో ఒక సెంటిమెంటుగా మనుష్యుల్లో ఉన్న భావాలు, ఆలోచనలు ముఖ్యమంత్రి గారికున్న కర్తవ్య నిర్వహణలో భాగంగా వారు చూపించిన ఈ ఆదర్శ పాలన గాని, చేసిన కార్యక్రమాలు గాని, లేదా భవిష్యత్తులో మరొక సంవత్సరం కాలంలో రాజధానిని నూటికి నూరుపాళ్లు మనం వినియోగించుకుంటాం. ఇప్పటికే చాలా మంది ప్రజలు వస్తున్నారు, చూస్తున్నారు, సంతోషపడుతున్నారు. గడచిన అనేక సంవత్సరాలతో పోలిస్తే ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రం ఒక అనూహ్యమైన, ఆరోగ్యమైన ఆంధ్రప్రదేశ్.... నిజమే. గ్రామాలన్నీ స్లమ్‌లుగా ఉండేవి. స్లమ్‌లో ఉండే ఆ గ్రామాలు, ఈరోజు మురికి గ్రామాలుగా కాకుండా శుభ్రమైన గ్రామాలుగా చేసుకుని ఆనంద భరితమైన, ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. ప్రజలందరూ వస్తున్నారు వెళుతున్నారు. నిజంగా మనమంతా సంతోషపడి...

(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. ఆంజనేయులు గారూ...

శ్రీ గన్ని వీరాంజనేయులు (ఉంగుటూరు)ః ధన్యవాదాలు అధ్యక్ష. "అమరావతి రాజధాని – ప్రధాన మౌలిక సదుపాయాల అభివృద్ధి" అనే అంశం మీద మాట్లాడే అవకాశం నాకు కలిగించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అమరావతి రాజధాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క కలలకు వాస్తవ రూపాన్ని ప్రసాదిస్తున్న ఈ సందర్భంలో ముందుగా ల్యాండ్ పూలింగ్ అని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మనస్సు నుంచి వచ్చిన మంచి ఆలోచనకు సహకరించిన 33,000 ఎకరాలు ఇచ్చిన రైతులందరికీ కూడా ముందుగా పాధాభివందనం చేస్తూ నాకున్న తక్కువ పరిజ్ఞానంలో ఇది రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా ఇటువంటి ప్రయోగం ఇప్పటి వరకూ జరిగిన సందర్భాన్ని ఎక్కడా చూడలేదని, అటువంటి వాస్తవాన్ని, వాస్తవ రూపాన్ని చేసిన చంద్రబాబు నాయుడు గారికి ఈ రాష్ట్ర ప్రజలందరూ, మనమందరం ఎంతో సంతోషంగా ఆయనకు కృతజ్ఞతలు చెప్పవలసిన సమయమని నేను ఆశిస్తున్నాను. నా ముందు మాట్లాడిన పెద్దలు అనేక మంది అమరావతి గురించి, 9 నగరాల గురించి, విద్యా సంస్థలు గానీ, అనేక రకాలైన ఆఫీసులు, సెక్రటేరియేట్, అసెంబ్లీ వీటి గురించి చెప్పారు. వాటి గురించి నేను వెళ్లను గానీ రెండు, మూడు విషయాలు చెబుతాను.

అధ్యక్షా, ఈ మధ్య మేము గ్రామదర్శిని అని ఒక కార్యక్రమంలో ప్రజల దగ్గరకి వెళుతున్నప్పుడు ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని, ఒకటి, రెండు ఉదాహరణలను మీద్వారా సభ దృష్టికి తేవాలని నేను అనుకుంటున్నాను. ముఖ్యంగా మన ప్రతిపక్షనాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు ఆయన పాదయాత్ర చేస్తూ ప్రతీసారీ ఒక మాట అంటారు. విశ్వసనీయత అని, మాట తప్పను మడమ తిప్పను అని అంటారు. విశ్వసనీయత అని గానీ, మాట తప్పను మడమ తిప్పను అనే మాటలు ఆయన మాటలకే పరిమితమవుతున్నాయి. వాటిని చేతల్లో చూపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారని ఈ సభద్వారా తెలియజేస్తున్నాను. ఎందుకంటే విశ్వసనీయత అంటే చంద్రబాబు నాయుడు గారి మీద ఉన్న నమ్మకం చేత రైతులందరూ ముఖ్యమంత్రి గారి మీద ఉన్న విశ్వసనీయతతోనే 33,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్‌లో ఇచ్చారంటే దానిని చేసి చూపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారని అందరూ గమనించాలని నేను కోరుతున్నాను. ఇక్కడ సబ్జెక్టుతో సంబంధం లేకపోయినా పక్కనున్న జిల్లాలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి గారు రాజధానిని విమర్శిస్తారు. గుంటూరు వచ్చినప్పుడు రాజధాని గురించి మాట్లాడరు. కృష్ణా జిల్లా, పట్టిసీమ గురించి మాట్లాడతారు. కృష్ణా జిల్లా వచ్చినప్పుడు పట్టిసీమ గురించి మాట్లాడరు. వెస్ట్ గోదావరిలోని పోలవరం గురించి మాట్లాడతారు. అంటే ఈ రాష్ట్రంలో ప్రజలందరి దృష్టి మరల్చడానికి ఒక అసంబద్ధమైన విమర్శలు చేయాలనే ఉద్దేశంతో ఆయన విమర్శలు చేస్తారు. ఎందుకంటే ముందే నేను చెప్పాను. ఆయన చంద్రబాబు నాయుడు గారు వెయ్యి రూపాయలు ఇస్తే నేను రెండు వేల రూపాయలు ఇస్తాను, చంద్రబాబు నాయుడు గారు రెండు వేలిస్తే నేను మూడు వేలిస్తాను అని ఒక చిన్న పిల్లాడిలాగా కేంద్ర బడ్జెట్‌కు సరిపోని అసంబద్ధ వాగ్ధానాలు చేసిన ప్రతిపక్ష నాయకుడు, ఇక్కడ జరిగే అభివృద్ధిని ప్రజలందరికీ కూడా గ్రామాల్లో కూడా ఇందాక నేను

అంతకు ముందే చెప్పినట్లుగా గ్రామదర్శిని కార్యక్రమాలకు మేము వెళ్లినప్పుడు, గ్రామాల్లో రైతులు గానీ, ప్రజలు గానీ నా దృష్టిలో పెట్టిన విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. గ్రామాల్లో సభలకు వెళ్లినప్పుడు సాధారణంగా ఇక్కడ రూ.50,000 కోట్లతో అభివృద్ధి పనులకు రూపకల్పన చేసి, అందులో 60 శాతం కార్యరూపం దాల్చి పనులు జరుగుతున్నాయి. 30 శాతం ప్రణాళికలు, టెండరు అయినాయి. ఇంకా పది శాతం రూపుదిద్దుకుంటున్నాయని రూ.50,000 కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతున్నదని మేము ప్రజల దగ్గర గానీ, పెద్దల దగ్గర గానీ, రైతుల దగ్గర గానీ చెప్పినప్పుడు వాళ్లడిగేది ఒకటే. తప్పనిసరిగా ఇప్పటి వరకూ రూ.50,000 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, వాస్తవ రూపం కొన్ని దాలుస్తున్నాయి, ఇంకా కొన్ని టెండర్లు అయ్యాయని ఏదైతే మీరు చెబుతున్నారో ప్రజలందరూ కేంద్రం మనకు సహాయపడటం లేదు కదా, రూ.1500 కోట్లు మాత్రమే ఈ రాజధానికి ఇచ్చింది కదా అని అడుగుతున్నారు.

మొన్ననే ముఖ్యమంత్రి గారి సూచన మేరకు ఇప్పటి వరకూ 13 జిల్లాల్లో ఉన్న రైతులందరూ కూడా లక్ష మందికి పైగా ఆ పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సందర్భంగా రైతుల్లో గానీ, వ్యవసాయదారుల్లో గాని, ప్రజల్లో గానీ పోలవరం ప్రాజెక్టు గురించి ఎంత అవగాహన కలిగిందో, రాబోయే రోజుల్లో రూ.1500 కోట్లు ఇచ్చారని చంద్రబాబు నాయుడు గారి మీద గానీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద గానీ జగన్మోహన్ రెడ్డి గారు చేసే విమర్శనంతా తిప్పి కొట్టాలి, ప్రజలందరికీ తెలియాలంటే మొన్ననే పెద్దలు చంద్రబాబు నాయుడు గారు కూడా మా అందరి దగ్గర చెప్పారు. రాబోయే రోజుల్లో అమరావతికి కూడా సందర్శకులను మనం ఏర్పాటు చేస్తే ప్రతీ జిల్లా నుంచి, ప్రతీ నియోజకవర్గం నుంచి ఇక్కడ అభివృద్ధి చేసే కార్యక్రమాలన్నీ కూడా మనం చూపించాలని ఏదైతే అన్నారో, త్వరగా ఆ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి పోలవరం నిర్మాణం గురించి ప్రజలందరూ తెలుసుకుని ఈరోజు ఏ విధంగా ఆనందపడుతున్నారో అలాగే రాజధాని అమరావతి నిర్మాణం కూడా ప్రజలందరికీ చూపించి రాబోయే రోజుల్లో మన భావితరాలకు ఒక దశ, దిశ ఇచ్చే నాయకుడు చంద్రబాబు నాయుడు గారని ప్రజలందరూ గమనించాలంటే అటువంటి సందర్శనకు వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా పెద్దలు చంద్రబాబు నాయుడు గారిని నేను కోరుతున్నాను. గ్రామాల్లో ఉన్న పెద్దలంతా మరొక మాట అంటున్నారు. హైదరాబాద్ ఎవరు నిర్మించారంటే 400 సంవత్సరాల క్రితం నిజాం నవాబు కట్టించారు. సికింద్రాబాద్ ఎవరు నిర్మించారంటే 200 సంవత్సరాల క్రితం బ్రిటీష్ వారు నిర్మించారు. మరి 25 సంవత్సరాల క్రితం సైబరాబాద్ ఎవరు నిర్మించారని అడిగితే చంద్రబాబు నాయుడు గారేనని మనం అంటున్నాం. అలాగే ఈ నవ్యాంధ్రప్రదేశ్‌కు మూల విరాట్ లాంటిది ఏదైతే అమరావతి రాజధాని నిర్మాణం గానీ, పోలవరం ప్రాజెక్టు గానీ, ఈ రెండింటికీ రూపకల్పన చేయడమే కాకుండా ఈ రాష్ట్ర అవసరాలకు, ఈ రాష్ట్ర భవిష్యత్తుకు మూలధారమైన అమరావతి రాజధాని నిర్మాణంలో గానీ, పోలవరం నిర్మాణంలో గానీ చంద్రబాబు నాయుడు గారి కృషి రాబోయే భావి తరాలకు, మన పిల్లలందరికీ ఒక

మంచి ఉపయోగకారిగా ఉంటుందన్న వాస్తవం ప్రజలందరూ తెలుసుకుంటున్నారు. ప్రతిపక్షం మాటలు ఎవరూ పట్టించుకునే పరిస్థితిలో లేరని ఈ సభ ద్వారా నేనందరికీ కూడా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒక మంచి మంత్రి గారు నారాయణ గారు గానీ, శ్రీధర్ గారి ఆధ్వర్యంలో వారి టీము గానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఒక్క విమర్శకు కూడా తావు లేకుండా పారదర్శకంగా చేస్తూ రైతులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా కించిత్ అసంతృప్తి లేకుండా చేసిన ఈ కార్యకమం ప్రజలందరి సహకారంతో, ప్రజల దీవెనలతో అంతా సంకల్పం చేసిన ఈ శుభ తరుణంలో తప్పనిసరిగా రాబోయే రోజుల్లో ప్రపంచంలో ఉన్న 5 నగరాల్లో ఒక మహా నగరంగా మన అమరావతి రూపుదిద్దుకుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదని, దానికి ప్రధానకర్త అయిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వకంగా పాదాభివందనం చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, అన్నీ నిజాలే చెబుతాను. కానీ దురదృష్టవశాత్తూ కొంత మంది గౌరవ సభ్యులు తెలియక అసత్యాలు చెబుతున్నారు. వాస్తవాలు చెప్పడం లేదు. ఉదాహరణకు ఇప్పుడే సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి విగ్రహానికి కేంద్ర ప్రభుత్వం రూ.2500 కోట్లు ఇచ్చిందని చెప్పారు. వాస్తవానికి రూ.300 కోట్లు మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ నుంచి వచ్చింది.

4.40 PM

మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ నుంచి కేవలం రూ.300 కోట్లను మాత్రమే ఈ విగ్రహం గురించి ఇవ్వడం జరిగింది. కానీ దానిని ఎనిమిది రెట్లు పెంచేసి రూ.2500 కోట్లుగా మార్చేశారు. మీరు వెరిఫై చేయండి. గౌరవ ముఖ్యమంత్రి గారు నన్ను కూడా ఒక కమిటీ మెంబర్‌గా వేసి పంపించమనండి తప్పనిసరిగా వెరిఫై చేసి నా తప్పు ఏమైనా ఉంటే కరెక్ట్ చేసుకుంటాను. అట్లాగే నిన్న ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ, పాకిస్తాన్‌లో పెట్రోల్ రేటు ఇంత, ఉగాండాలో పెట్రోల్ రేటు ఇంత, నేపాల్‌లో పెట్రోల్ రేటు ఇంత అని కేవలం భారతీయ జనతా పార్టీ పైన బురదజల్లే కార్యక్రమంలో భాగంగా ఎవరో వాట్సాప్ మెసేజ్‌ని పంపించారు. అదంతా అవాస్తవం. అదే ఇక్కడ చదివేసి ప్రజలను కన్ఫ్యూజ్ చేసి, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడమనేది అంత కరెక్ట్ కాదు. ఒక వేళ తెలియకపోతే.. (మైక్ కట్ అయ్యింది.)

(గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః ఎస్.. లీడర్ ఆఫ్ ది హౌస్..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, విష్ణుకుమార్‌రాజు గారూ మీరు ఒక స్ట్రాంగ్ అడ్వొకేట్‌గా తయారయ్యారు. కేసు లేనప్పుడు అడ్వొకేట్ వాదించినా పన ఉండదు. మీరంటున్నారు ఇప్పుడు పోదామని, ఒక్క పటేల్ విగ్రహం గురించి మాట్లాడుతున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం గుజరాత్‌కి ఏమేమి ఇచ్చారు? మనకు చట్టంలో గానీ, హామీల నిమిత్తం గానీ ఏమిచ్చారు? టెస్ట్ చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? స్ట్రెయిట్ క్వశ్చన్ నేను అడుగుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు ః అధ్యక్షా నాకు ఇచ్చిందేమో చిన్న రూము. నాకు ఇన్ఫర్మేషన్ ఉండదు. మా వాళ్లు సమాచారాన్ని సేకరించి పెట్టుకోవడానికి సరైన రూమ్ కూడా ఇక్కడ లేదు. సమాచారాన్ని సేకరించి ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రి గారి క్రింద బోలెడంత మంది అధికారులు ఉంటారు. గౌరవ సభ్యులు చెప్పిందంతా మంచి స్క్రిప్ట్‌లు వస్తున్నాయి. నన్ను సడెన్‌గా క్వశ్చన్ అడిగితే నేను ఏమి సమాధానం చెబుతాను.

మిస్టర్ స్పీకర్ ః మీరు కాంట్రడిక్ట్ చేస్తున్నారు కాబట్టే వారు ప్రశ్న వేశారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః విష్ణుకుమార్‌రాజు గారూ, మీకు కూడా ఒక conscious ఉందని నేననుకుంటున్నాను. మనసు ఒకటి ఉందని దాని ప్రకారం మీరు మాట్లాడటం నేర్చుకోవాలి. పూర్తిగా మనకు అన్యాయం చేసినప్పుడు ఈ రాష్ట్రంలో, ఈ గడ్డ పైన పుట్టిన మీకు బాధ్యత ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజుః తప్పకుండా బాధ్యత ఉంది అధ్యక్షా, నేను, గౌరవ ముఖ్యమంత్రి గారికి విన్నవించుకునేదేమంటే, తెలుగువారికి ఎవరికైనా అన్యాయం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వమైనా సరే తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వంతో కూడా మన వైఖరిని గట్టిగా మనం వినిపించాల్సిన అవసరం ఉంది. దాంట్లో ఏ మాత్రం సందేహం లేదు. నేను ఇవాళ భారతీయ జనతా పార్టీలో ఉండొచ్చు, రేప్పొద్దున ఉండకపోవచ్చు, అయినప్పటికీ conscious ప్రకారం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

వాస్తవావమేమంటే, నేనిప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి గురించి మాట్లాడాను. గౌరవ ముఖ్యమంత్రిగారికి అపారమైన రాజకీయ అనుభవం ఉంది. కాబట్టి ఈ పాయింట్ మార్చేసి వేరేది మాట్లాడుతున్నారు. నాకు ఉన్న అనుభవం కేవలం నాలుగు సంవత్సరాల అనుభవం. కాబట్టి నేను కూడా చాలాసార్లు చూశాను, బాధనిపిస్తోంది. నిజంగా ఒక విగ్రహానికే రూ.2500 కోట్లు ఇచ్చి మన రాష్ట్రానికి రూ.2500 కోట్లు ఇచ్చారేమిటా అని నాకు కూడా అనిపించింది. ఆ రూ.2500 కోట్లలో గుంటూరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిమిత్తం ఇచ్చిన రూ.1000 కోట్లను కలిపి ఉంది. ఏదేమైనా ఫిగర్స్

ఏదో రూ.320 కోట్లు బదులు రూ.300 కోట్లని రౌండ్ ఫిగర్ రాసినా పర్వాలేదు గానీ, ఇంత పెద్ద ఎత్తున.. సరే కరెక్ట్ ఇన్ఫర్మేషన్ లేకుండా నేనూ మాట్లాడకూడదు.

మనం కామన్ క్యాపిటల్ హైదరాబాద్‌లో పది సంవత్సరాలు ఉందామనుకున్నాం. హైదరాబాద్‌ను కామన్ క్యాపిటల్ క్రింద ఉంచుకొని, తర్వాత కొన్ని కారణాల మూలానా వెంటనే అమరావతికి రావడం జరిగింది. అమరావతి రూపకల్పనను బ్రహ్మాండగా చేస్తున్నారు. నేను ఆ ప్రజెంటేషన్స్ అన్నీ కూడా చూడటం జరిగింది. దాంట్లో we have to appreciate it. కానీ మన క్యాపిటల్ కన్‌స్ట్రక్షన్ గురించి ఎంత డబ్బును మనం తెచ్చుకోగలము? ఏమేమి ఇస్తారు? క్యాపిటల్ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న ఒక బిల్డింగ్‌కి.. ఏదో మనం తాజ్‌మహల్ కట్టేద్దామని కొన్ని వేల కోట్లను దాని మీద స్పెండ్ చేయడమనేది.. నేనేదో ఆలా చేస్తున్నారని అనడం లేదు. నేను ఏది మాట్లాడినా మరలా రివర్స్ మాట్లాడుతున్నారు. ఎందుకంటే మీ సభ్యులు ఎక్కువ మంది ఉన్నారు. నేను ఇక్కడ ఒక్కడ్నే ఉన్నాను. ఇప్పుడు క్యాపిటల్ కన్‌స్ట్రక్షన్‌కి ఒక రీజనబుల్ అమౌంట్ కావాలని మనం కేంద్ర ప్రభుత్వాన్ని అడగాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా తీసుకురావాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. అట్లాగే ఏదైనా అవసరమైతే బీజేపీలో మేము కూడా ఉన్నాము. కాబట్టి మమ్మల్ని కూడా అక్కడికి పంపొచ్చు. మీరు వెళ్లమని ఇప్పుడిలా చెప్పేస్తే సరిపోదు. ఏదో ఒక ఆర్డర్ ఇవ్వాలి, లేకపోతే ఎట్లా పోతాము అధ్యక్షా? ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం దగ్గర నుంచి నిధులను తెచ్చే విషయంలో గానీ, ఇతర విషయాల్లో గానీ దేంట్లో కూడా ఈ నాలుగు సంవత్సరాల్లో బీజేపీ సభ్యులను ఇన్వాల్వ్ చేయలేదు. ఇది వాస్తవం. దాంట్లో వ్యక్తిగతంగా ఎవరైనా మంత్రులు పిలిస్తే, అయ్యన్నపాత్రుడు గారు పిలిస్తే నేను రెండు మూడుసార్లు వెళ్లాను. అంతేగానీ పిలవని పేరంటంగా ఎట్లా పోతామండి? అది కూడా మీరు అర్థం చేసుకోవాలి. అట్లాగే మనం ఇనీషియల్‌గా క్యాపిటల్ హైదరాబాదులో కొంత కాలం ఉంటాము అనుకున్నాము. అందుకే ఇక్కడ మోడిఫికేషన్స్ కూడా చేసుకున్నాము. కానీ తొందరగా ఇక్కడ డెవలప్ చేయాలనే ఉద్దేశంతో ఇక్కడకు వచ్చాము.

1998లో ఛత్తీస్‌గడ్‌లో కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత నయారాయపూర్‌ని రాజధానిగా ఏర్పాటుచేయడం జరిగింది. దానిని మొన్న ఈ మధ్య కాలంలో అటల్ బిహారీ వాజ్‌పేయి గారి పేరుతో అటల్ నగర్ అని కూడా పేరు మార్చడం జరిగింది. అట్లాగే అక్కడ డెవలప్‌మెంట్ కూడా చాలా బాగుందని నా దృష్టికి వచ్చింది. నేనైతే ఫిజికల్‌గా చూడలేదు. దానికి కేవలం రూ.5 వేల కోట్లు మాత్రమే ఖర్చయ్యిందని చెప్పారు. దానిని వాస్తవంగా నేను చూడలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు పంపిస్తే నేను

వెళ్లి చూసొస్తాను. అట్లాగే నిన్న పెట్రోల్ గురించిన చర్చలో చెప్పినట్లు కమిటీని వేస్తే పాకిస్తాన్‌కి కూడా వెళ్లి రమ్మంటే చూసొస్తాను.

డా.పి.నారాయణ (మైక్ లేకుండా)ః నయారాయపూర్‌లో ఎవరూ లేరు. నయారాయపూర్ రాజధాని పనులు ఇంకా స్టార్ట్ చేయలేదు. అందరూ అప్ అండ్ డౌన్ చేస్తున్నారు.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు ః పోనీ ఇప్పుడు స్టార్ట్ చేశారనుకోండి ఒక రూ.5 వేల కోట్లకు బదులు ఇంకో రూ.5 వేల కోట్లు ఖర్చవుతుంది. మీరేమో... మనం అడిగినప్పుడు పెద్దఎత్తున అడిగితే ఎంతో కొంత వస్తుంది కదా అని అడిగే విధానం ఎందుకు? మన క్యాపిటల్ గురించి, ముందుగా మన రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాలను ఇవ్వడమనేది సామాన్యమైన విషయం కాదు. కొత్త విధానంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకునే విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన కృషిని అభినందించాల్సిన అవసరం ఉంది. దాంట్లో ఏ మాత్రం సందేహం లేదు. We appreciate that and we appreciate the concerned Farmers also. ఇప్పటివరకు మనకు ఏదైతే డబ్బులు కావాలో, మన క్యాపిటల్ కన్‌స్ట్రక్షన్‌కి డిపిఆర్‌లు, డిజైన్లు అన్నీ కూడా ఈ మధ్య కాలంలోనే ఫైనలైజ్ చేశారు. డీపీఆర్‌ను ఎప్పుడో ఫైనలైజ్ చేసి ఉండొచ్చు. కానీ టోటల్ ఎస్టిమేట్స్, దీనికి ఎంత ఖర్చవుతుందనేది ఎప్పుడు పంపించారని నేను గౌరవ మంత్రి గారిని అడిగాను. వారు చెప్పిందేమంటే ఎప్పుడో పంపించామని చెబుతున్నారు. ఎంతకు పంపించారంటే ఏదో పెద్ద అమౌంట్ అని చెప్పారు. వేల కోట్లకు సంబంధించిన అంచనాలను పంపించామని చెప్పారు. కానీ మన డిజైన్స్, మన రూపకల్పన అంతా ఫైనలైజ్ అయ్యింది ఈ మధ్య కాలంలోనే, అది సుమారు ఒక అయిదారు నెలల క్రితమే మనం ఫైనలైజ్ చేసినట్లు నాకు గుర్తు. ఎందుకంటే ఎవరెవర్నో తీసుకొచ్చారు. ఎప్పుడో దిల్లీనో లేకపోతే లండనో, లేకపోతే సింగపూరో, వివిధ అర్కిటెక్చర్స్‌తో మాట్లాడి చేయడం జరుగుతోంది. కానీ ఏదేమైనా తప్పనిసరిగా క్యాపిటల్‌కి రీజనబుల్‌గా ఏదైతే చట్టంలో చెప్పిన దాని ప్రకారం డబ్బులను తీసుకురావాల్సిన బాధ్యత, డబ్బులను ఇవ్వవలసిన బాధ్యత భారతీయ జనతా పార్టీ పైన ఉంది. తప్పనిసరిగా ఇస్తుందని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

4.50 PM

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ పి. నారాయణ: అధ్యక్షా, ఈ రాష్ట్రం ఎలా విడిపోయిందో అందరికీ తెలిసిన విషయమే. అయితే రాష్ట్రాన్ని ఆరోజు పాలకులు వాళ్ల స్వార్థం కోసం, రాజకీయలబ్ధి కోసం రాష్ట్రాన్ని విడగొట్టినప్పుడు

ఏ రాష్ట్రాన్ని తీసుకున్నా దానికొక క్యాపిటల్ ఉంటుంది. ఆ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతా ఆ క్యాపిటల్ మీద ఆధారపడి ఉంటుంది. ఈరోజు తమిళనాడు రాష్ట్రాన్ని తీసుకుంటే చెన్నై క్యాపిటల్. అట్లే కర్ణాటక రాష్ట్రాన్ని తీసుకుంటే బెంగళూరు క్యాపిటల్. మహారాష్ట్ర రాష్ట్రాన్ని తీసుకుంటే ముంబయి నగరం ఉంది. అదే విధంగా మన నుంచి విడిపోయిన తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకుంటే వాళ్లకు హైదరాబాద్ నగరం ఈరోజు క్యాపిటల్ సిటీ ఉంది. అయితే, ఈ పదమూడు జిల్లాలతో విడిపోయిన ఈ రాష్ట్రానికి క్యాపిటల్ అంటూ ఏదీ లేదు. దానికి ఆరోజు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ పాలకులు, ఒక శివరామకృష్ణన్ కమిటీని వేశారు. ఆ కమిటీ ఈ రాష్ట్రంలోని పదమూడు జిల్లాల్లోనూ తిరగడం, ఎందుకంటే, రాజధాని నగరం ఎక్కడ నిర్మించాలనే విషయమై నిర్ణయించడానికే ఆ కమిటీని వేశారు. అయితే, ఆ కమిటీ రిపోర్టు ఇచ్చింది. అయితే, ఆ రిపోర్ట్‌లో ఒక్కొక్క పేజీలో ఒక్కొక్క జిల్లా పేరును ప్రస్తావించింది. ఒక పేజీలో ఒంగోలు అన్నారు, ఒక పేజీలో విజయవాడ అన్నారు, ఒక పేజీలో గుంటూరు అన్నారు, ఒక పేజీలో వెస్ట్ గోదావరి అన్నారు. రకరకాలుగా చెప్పారు. అయితే చెప్పిన, వాళ్లిచ్చిన అడిషనల్ ఇన్ఫర్మేషన్, statistical information లో రవాణా, రోడ్డు గానీ, రైలు గానీ, లేదా విమానయానం గానీ లేదా నీటి లభ్యత గానీ, centrally located గా ఈయొక్క విజయవాడ – గుంటూరు మంచి ప్లేస్ అన్నారు. ముఖ్యమంత్రి గారు దీనిపైన అనేక సంప్రదింపులు, అనేక వర్గాలను సంప్రదించి, దీనిమీద డీటెయిల్డ్‌గా డిస్‌కస్ చేసి కృష్ణానదికి ఇరువైపులా అమరావతి రాజధాని నిర్మాణాన్ని చేపడితే బాగుంటుందని ఇక్కడ నిర్ణయించడం జరిగింది. అయితే నిర్ణయించిన తరువాత మనకు ల్యాండ్ కావాలి. ఎక్కడైనా రాజధాని కట్టాలంటే ల్యాండ్ కావాలి. ఈరోజు నయా రాయపూర్ తీసుకున్నా, గాంధీనగర్ తీసుకున్నా, చండీఘర్ తీసుకున్నా, ఏది తీసుకున్నా దాదాపు 25 వేల నుంచి 45 వేల ఎకరాల భూమిలో రాజధాని నగరాలు ఉన్నాయి. అయితే మనకు ఇక్కడ అమరావతిలో ఎక్కడైతే రాజధాని అని నిర్ణయించారో, అక్కడ ల్యాండ్ లేదు. అయితే గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక వినూత్నంగా ల్యాండ్ పూలింగ్ సిస్టమ్‌లో భూమి ఇవ్వాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ అమరావతి రాజధాని నగర నిర్మాణంలో మీరు అందరూ భాగస్వామ్యులుకండి అని చెప్పడం, వెంటనే రైతులు ఎంతో పాజిటివ్‌గా స్పందించి దానికి ముందుకు వచ్చారు. దాని నిమిత్తం గౌరవ ముఖ్యమంత్రి గారితో రైతులందరూ సంప్రదించి వాళ్లకు రిటర్న్ ల్యాండ్ ఎలా ఇవ్వాలనే విషయంలో వాళ్లకు comfortable గా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా annuityలన్నీ డిసైడ్ చేయడం జరిగింది. 2015, January 1st న ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే, కేవలం 58 రోజుల్లో అంటే ఫిబ్రవరి మాసం 28వ తేదీకి 34 వేల ఎకరాలకు ల్యాండ్ పూలింగ్‌కు రైతులు కన్సర్న్ ఇచ్చారు. ఇది ప్రపంచంలో ఎక్కడ కూడా జరగలేదు. ఇది కేవలం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మీద ఉన్న నమ్మకంతో రైతులు భూమిని ఇచ్చారు.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ల్యాండ్ రాగానే వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు సింగపూర్‌కు పోయి, ఆ దేశ ప్రధానమంత్రి గారితో మాట్లాడటం జరిగింది. ఎందుకంటే ఎలక్షన్స్‌కు ముందు ముఖ్యమంత్రి గారు

ఒకటే చెప్పారు. సింగపూర్ లాంటి రాజధాని నగరాన్ని నిర్మిస్తామని ప్రజలకు ముఖ్యమంత్రి గారు మాటిచ్చారు. ఆ మాటకు కట్టుబడి సింగపూర్‌కు పోవడం, ప్రధానమంత్రి గారితో మాట్లాడటం, మాకొక మాస్టర్ ప్లాన్‌ను తయారుచేసి ఇవ్వమని కోరితే, వాళ్లు పాజిటివ్‌గా అందుకు స్పందించి త్వరలో తెలియజేస్తామని చెప్పి, వాళ్లు కేవలం ఒక వారం రోజుల లోపలనే ఆ దేశ మినిస్టర్ గారైన శ్రీ ఈశ్వరన్ గారు మన రాష్ట్రాన్ని సందర్శించడం జరిగింది. మీకు లేఔట్‌ను తయారుచేసి ఇస్తాం, ఫ్రీగా చేసి ఇస్తామని చెప్పడం జరిగింది. అనుకున్న ప్రకారమే వాళ్లు మాస్టర్ ప్లాన్ తయారుచేశారు. అయితే, ఈ లోపల ఇక్కడ వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులైతే నానా గందరగోళాలు చేశారు. ఎంత గందరగోళాలు చేశారంటే, పొలాలు తగలబెట్టారు, పెడ్లు తగలబెట్టారు, ఎన్నో అరాచకాలు సృష్టించారు. 74 కార్లల్లో ప్రతిపక్షపార్టీ నాయకులు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎం.పి.లు అందరూ వచ్చి అక్కడ రైతులను రెచ్చగొట్టారు. అయితే, ఏ ఒక్క రైతు కూడా వాళ్లకు పాజిటివ్‌గా చెప్పలేదు. అందరు కూడా వ్యతిరేకించారు. అలా ఈరోజు అమరావతి క్యాపిటల్ సిటీ ఏదైతే 217 చదరపు కిలోమీటర్లను డిజైన్ చేశాం. దానికి గాను యాక్చ్యువల్‌గా సింగపూర్ దేశం వాళ్లు మాస్టర్ ప్లాన్లు ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, మాస్టర్ ప్లాన్‌ను వాళ్లు ఇచ్చిన వెంటనే క్యాపిటల్ రీజియన్ మాస్టర్ ప్లాన్ అని, తరువాత క్యాపిటల్ సిటీ మాస్టర్ ప్లాన్ అని, సీడ్ క్యాపిటల్ మాస్టర్ ప్లాన్ అనే విధంగా మూడు మాస్టర్ ప్లాన్లను ఇచ్చారు. క్యాపిటల్ రీజియన్ మాస్టర్ ప్లాన్ క్రింద 8,603 చదరపు కిలోమీటర్లు. 12 మునిసిపల్ లోకల్ బాడీస్ కూడా దాంట్లో ఇంక్లూడ్ అయినాయి. అదే విధంగా క్యాపిటల్ సిటీ. ఏదైతే main capital city ఉందో అది 217 చదరపు కిలోమీటర్లు, 29 గ్రామాలు ఉన్నాయి. అక్కడ రాబోయే 35 సంవత్సరాల్లో 35 లక్షల మంది జనాభా అక్కడ ఉండేటట్టుగానూ, 25-35 సంవత్సరాల్లో 25 లక్షల మందికి ఉద్యోగాలు ఉండేటట్టుగానూ, 30% Green area ఉండేటట్టుగానూ యాక్చ్యువల్‌గా ఆ మాస్టర్ ప్లాన్‌ను ఇచ్చారు. అంతేకాకుండా ఆ మాస్టర్ ప్లాన్‌లో తొమ్మిది నగరాలు, అంటే 217 చదరపు కిలోమీటర్లను తొమ్మిది భాగాలు చేశారు. తొమ్మిది నగరాలుగా ఉండేట్టు చేశారు. అందులో ఆర్థిక నగరం, ప్రభుత్వ నగరం, న్యాయ నగరం, విజ్ఞాన నగరం, మీడియా నగరం, క్రీడా నగరం, ఆరోగ్య నగరం, ఎలక్ట్రానిక్స్ నగరం, పర్యాటక నగరం అని విభజించారు. మరల ఈ తొమ్మిది నగరాలను 27 భాగాలుగా చేసి 27 town ships అన్నారు. మరల ఈ 27 town ships ను ఒక్కొక్కదాన్ని నాలుగు భాగాలుగా చేసి నాలుగు Neighbourhoods అన్నారు. ఒక్కొక్క neighbourhood ను మళ్లీ నాలుగు భాగాలుగా చేసి నాలుగు కమ్యూనిటీస్ అన్నారు. ప్రతి దాంట్లో స్కూల్స్, హాస్పిటల్స్, పార్క్స్, social infrastructure వచ్చే విధంగా డిజైన్ ఇచ్చారు. అంతేకాకుండా economic growth రావాలని కమర్షియల్ సెంటర్స్‌ను యాక్చ్యువల్‌గా డిజైన్ చేశారు. అంతేకాకుండా ఇది అయిన తర్వాత, ఏదైతే వాళ్లు మాస్టర్ ప్లాన్ ఇచ్చారో, అది ఇచ్చిన తరువాత, infrastructure develop చేయడానికి, infrastructure design చేయడానికి G.A.S.A. అనే చైనా దేశపు కంపెనీతోనూ, R.V.Associates తోనూ చేసి, టెండర్ ద్వారా వాళ్లకు ఇవ్వడం జరిగింది. వాళ్లు దానితో రోడ్లు, storm water, సివరేజ్ వాటర్, డ్రింకింగ్ వాటర్

తరువాత వచ్చేసి ఎలక్ట్రికల్‌డక్ట్స్ వంటి వాటిని డిజైన్ చేసి మాస్టర్ ప్లాన్ ఇవ్వడం జరిగింది. మాస్టర్ ప్లాన్ ఇచ్చారు. అయితే ఈ లోపల గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకటే చెప్పారు. అధికారులంతా హైదరాబాద్‌లో ఉన్నారు. మంత్రులంతా ఎవరి జిల్లాల్లో వాళ్లున్నారు. ముఖ్యమంత్రి గారేమో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఆఫీస్‌లో బస్సులో ఉండి పరిపాలన సాగిస్తున్నారు. ప్రజలకు పరిపాలన ఇబ్బందిగా ఉంది. అందువల్ల వెంటనే ఒక 6 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో బిల్డింగ్స్ కట్టమని, సెక్రటేరియట్‌ను కట్టమని ఆదేశించడం జరిగింది. ఆ ప్రకారం వెంటనే సెక్రటేరియట్ బిల్డింగ్స్‌ను కట్టడం జరిగింది. ఈ భవనాలను ఎంత వేగంగా కట్టిందనే విషయం అందరికీ తెలుసు. మనమున్న అసెంబ్లీ బిల్డింగ్ అయితే కేవలం 191 రోజుల్లో దీని నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. అయితే కొందరు రాజకీయ నాయకులు, ఈ ప్రతిపక్షపార్టీ నాయకులు బయట ఏదేదో మాట్లాడుతున్నారు. వాళ్లు ఏమి మాట్లాడతారో తెలియదు. చదరపు అడుగు నిర్మాణానికి రూ.10 వేలు ఖర్చు పెట్టామని చెబుతున్నారు. ఎక్కడి నుంచి వాళ్లకు డేటా వచ్చిందో? ఎందుకు మాట్లాడుతున్నారో తెలియదు? చదరపు అడుగు నిర్మాణానికి పది వేల రూపాయలు ఖర్చు పెట్టారని పదే, పదే వాళ్లు మాట్లాడుతున్నారు. ఖర్చు పెట్టలేదని నేను ఎన్నో సార్లు చెప్పాను.

అధ్యక్షా, నేను డీటైల్స్ చెబుతున్నాను. 16 వ తేది ఫిబ్రవరి 2016 వ సంవత్సరంన రూ. 185.00 కోట్లతో ఈ ఆరు బిల్డింగ్స్‌కు టెండర్లను పిలిచాం. అంటే చదరపు అడుగు నిర్మాణానికి మొత్తం రూ. 2,983/- లు ఖర్చు అయింది. అది కూడా G+7 కు ఖర్చు అయింది. కాలమ్ టు కాలమ్ 33 మీటర్లు. ఇంత G+7 కాబట్టే రూ. 2,983/- లు నిర్మాణం ఖర్చు అయింది. అలాకాకుండా G+1 కే డిజైన్ చేసి ఉంటే మా ఎస్టిమేషన్ ప్రకారం రూ. 2,223/- లే చదరపు అడుగుకు నిర్మాణ ఖర్చు అయ్యేడిది.

అధ్యక్షా, ఎవరైనా అపార్ట్‌మెంట్‌ను కొనుక్కుంటే, ఆ అపార్ట్‌మెంట్లో కాట్స్, బెడ్స్, సోఫాలు ఎవరూ ఇవ్వరు. వాళ్లు ఇవ్వరు. మనం తెచ్చుకోవాలి. అదే విధంగా ఈ బిల్డింగ్స్ కట్టిన తరువాత దీని లోపల infrastructure క్రింద అధికారులకు ఇచ్చిన టేబుల్స్, చైర్స్, కుర్చీలు, బీరువాల వంటి వాటి ఏర్పాటుకు సపరేట్‌గా టెండర్స్‌ను పిలిచాం. వాటిని 14.07.2016 వ తేదీన టెండర్లను పిలిచాం. రూ. 218.00 కోట్లకు టెండర్లను పిలిచాం. అది రూ. 3,520.00 కోట్లు అయింది. దాన్ని కూడా తీసుకువచ్చి ఆరు బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ క్రింద కలిపి ఖర్చు అయినట్టుగా ప్రతిపక్షపార్టీ నాయకులు చెబుతున్నారు. కానీ, ఇది చాలా దారుణం. ఇప్పటికైనా వాళ్లు తెలుసుకోవాలి. అదే విధంగా ఈ యొక్క ఏదైతే 6,20,000 చదరపు అడుగులుందో, ఇది కట్టడానికి ఆరు ఎకరాల భూమి సరిపోతుంది. అయితే, గార్డెన్స్, లాన్స్ వంటి వాటిని డెవలప్ చేస్తామనే ఉద్దేశంతో 45 ఎకరాల భూమిని అందు నిమిత్తం ఇక్కడ తీసుకుని దాంట్లో లాన్స్ వంటి వాటిని డెవలప్ చేశాం. దానికి కూడా టెండర్లను పిలిచాం. దానికి మొత్తం రూ. 104.00 కోట్లతో టెండర్‌ను పిలవడం జరిగింది. అంతేకాదు, వాటర్‌లైన్స్ లేవు. ఇది సిటీ కాదు. పాలాల్లో భవనాలను కట్టాం. తుళ్లూరు నుంచి ఇక్కడకు వాటర్ లైన్స్ వేశాం. వాటన్నింటికీ కలిపి చేస్తే దాన్ని కూడా ఈరోజున తీసుకువచ్చి బిల్డింగ్ నిర్మాణ ఖర్చుతో కలిపి చెబుతున్నారు. ఎంత దారుణం? అదే

విధంగా మంగళగిరి నుంచి ఇక్కడకు ఒక రోడ్డు వేశాం. యాక్సిస్ రోడ్డు. ఆ రోడ్డు నిర్మాణానికి గానూ రూ.18.00 కోట్లకు టెండర్‌ను పిలిస్తే, దాన్ని కూడా కలిపి ప్రతిపక్షపార్టీ నాయకులు చెబుతున్నారు. ఒకవేళ ఇవన్నీ కలిపినా మొత్తం రూ. 8,182/- లు చదరపు అడుగు నిర్మాణానికి ఖర్చు అయింది. అసలు మంగళగిరి నుంచి ఇక్కడకు వేసిన రోడ్డు నిర్మాణ ఖర్చును వీటిల్లో ఎలా కలుపుతారు? తుళ్లూరు నుంచి ఇక్కడకు వేసిన వాటర్‌లైన్స్ ఖర్చును ఇందులో ఎలా కలుపుతారు? దీని లోపల పెట్టిన infrastructure ను ఎలా కలుపుతారు? కాబట్టి ఇప్పటికైనా గౌరవ ప్రతిపక్షనాయకులు తెలుసుకోవల్సిందేమిటంటే, బిల్డింగులు కట్టడానికి అయిన టెండర్ విలువ రూ.185.00 కోట్లు. చదరపు అడుగుకు అయిన నిర్మాణ ఖర్చు రూ. 2,983/- లే. మీరు కావాలంటే చూసుకోండి. మీకేమైనా డీటెయిల్స్ కావాలంటే మీరు అడగండి, మేం ఇస్తాం. మేం చెబుతాం. అంతేగానీ, ఏమీ లేకుండా నోటికి వచ్చినట్టు పది వేలు, పది వేలు అని మాట్లాడటం మంచిది కాదు. మొన్న అక్కడ కూడా గొడుగులు పట్టుకుని మాట్లాడుతూ మరలా పది వేలు అని టి.వి.ల ముందు మాట్లాడుతున్నారు. కాబట్టి నేను చాలా క్లియర్‌గా చెబుతున్నాను. 16.02.2016 వ తేదీన ఇచ్చిన వాల్యూ. అందువల్ల ఈ వాస్తవాన్ని గమనించాలని నేను మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అదే విధంగా ఈరోజు అమరావతి రాజధానిలో డెవలప్ చేయడానికి ఏదైతే మాస్టర్ ప్లాన్ ఇచ్చారో, ఈ మాస్టర్ ప్లాన్‌లో 320 కిలోమీటర్లు ట్రంక్ రోడ్స్ డెవలప్ చేస్తున్నాం. ట్రంక్ రోడ్స్ అంటే ఒక్కొక్క ట్రంక్ రోడ్డు వెడల్పు 50 మీటర్లు, each road 60 మీటర్లు. ఆ ప్రకారం మొత్తం 320 కిలోమీటర్లు. దానికి సంబంధించి 240 కిలోమీటర్ల లెంగ్త్ రోడ్డుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తి అయిన తరువాత వర్క్ ఎంతో వేగవంతంగా జరుగుతోంది. ఈ 240 కిలోమీటర్ల రోడ్డు కూడా 94% earth work అయిపోయింది. వాళ్లు పోయి చూసుకోవాలి. కొందరు ఇటుకరాయి కూడా పెట్టలేదని అంటున్నారు. కానీ, వచ్చి అక్కడ చూస్తే కదా! Earth Work క్రింద ట్రంక్ రోడ్స్‌కు సంబంధించి 94.92% అయిపోయింది. గ్రావెల్ అయితే 63.45% అయిపోయింది.

5.00 PM

తరువాత సబ్ గ్రేడ్ 50.76 శాతం, Granular Sub Base (GSP) 29.09 శాతం, Wet Mix Macadam (WMM) 18.27 శాతం, Dense Bituminous Macadam (DBM)10.15 శాతం, ప్రపంచంలో ఎక్కడా కూడా ఇంతటి వేగవంతంగా ఏ రాజధానీ నిర్మించలేదు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్‌తో ఇక్కడ రహదారులు నిర్మిస్తున్నామంటే కేవలం రహదారులు మాత్రమే కాదు అండర్ గ్రౌండ్ సివరేజ్ లైన్స్, స్టామ్ వాటర్ పైప్‌లైన్లు, ఎలక్ట్రికల్ లైన్లు, ఉపయోగించిన నీరు తిరిగి మొక్కలకు వెళ్లేందుకు పైప్‌లైన్లు, గ్యాస్ లైన్స్, పార్కుల నిర్మాణం వంటి సదుపాయాలన్నీ కల్పిస్తున్నాం. కేవలం రోడ్డు ఒక్కటే అయితే ఎప్పుడో అయిపోయేది. ఈ విధంగా ఎంతో స్టాండర్డ్‌గా, హైక్వాలిటీగా చేస్తున్నాం. ఈ రోజు

రూ.8,982 కోట్లతో టెండర్లు పిలిచాము. మరో రూ.7,000 కోట్లతో 15 రోజుల్లో టెండరు పిలిచి పనులు కూడా మొదలు పెట్టబోతున్నాం. ఈ విధంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. కృష్ణా నది మీద తొమ్మిది ఐకానిక్ బ్రిడ్జ్‌లు ఉండేటట్లుగా అందులో ఒక బ్రిడ్జి నిర్మాణానికి రూ.1,387కోట్లతో టెండరు పిలవడం జరిగింది. 3.2 కిలో మీటర్లు మేర బ్రిడ్జి నిర్మించేందుకు పనులు చేపట్టడం జరిగింది. అంతే కాకుండా ఒకటి ఇన్నర్ రింగ్‌రోడ్డు, మరొకటి అవుటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తుండగా, ఇన్నర్ రింగ్ రోడ్డు 97.5 కిలోమీటర్ల మేర ల్యాండ్‌కు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది, ఆ ప్రాసెస్ జరుగుతోంది. 186 కిలో మీటర్లతో జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ వారితో అవుటర్ రింగ్ రోడ్డు పనులు కూడా జరుగుతున్నాయి.

అధ్యక్షా, ఆరోజు ఏ రైతుల వద్ద అయితే భూములు తీసుకున్నామో వారందరకీ ముఖ్యమంత్రి గారు ప్లాట్స్ రూపంలో భూమి ఇస్తామని చెప్పారు. అది కూడా ఎంత ఇవ్వాలో నిర్ణయించారు. 1,250 మరియు 1,450 చదరపు గజాలు కలిగిన ప్లాట్స్ ఇచ్చేందుకు నిర్ణయించారు. చెప్పిన మాట ప్రకారం వాళ్లకు తిరిగి ప్లాట్స్ రూపంలో భూమి ఇవ్వడం జరిగింది. వాళ్లకు ప్లాట్స్ ఎక్కడైతే ఇచ్చామో అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది. ఆ పనులు కూడా మూడు సంవత్సరాలు లోగా చేస్తామని వాళ్లకు చెప్పడం జరిగింది, వారు కోరింది కూడా అదే. ఈరోజు మొత్తం 29 గ్రామాలకు గాను 15 గ్రామాల్లో రూ.5,979 కోట్ల రూపాయలతో మౌలికసదుపాయాలు కల్పించే పనులు జరుగుతున్నాయి. అక్కడ కూడా రోడ్లు, డ్రైయిన్స్, సివరేజ్, స్టామ్ వాటర్, తాగునీరు, ఎలక్ట్రికల్ డక్స్, వాకింగ్ పార్కులు, సైకిలింగ్ పార్కుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మిగిలిన 14 గ్రామాల్లో కూడా మరో వారంలో టెండర్లు పిలువబోతున్నారు. తరువాత కొండవీటి వాగు, పాల వాగు పనులు అధ్యక్షా, ఈ మధ్య వర్షాలు వస్తే, సాక్షి దినపత్రికలో ఇష్టం వచ్చినట్లు రాశారు, టీవిలో అయితే ఇష్టాను సారంగా చేశారు. ఎందుకు రాశారో తెలియదు. రోడ్లు త్రవ్వారు వర్షం వచ్చినప్పుడు అందులో నీరు నిలుస్తుంది. ఆ నీళ్లను చూపించి భయంకరంగా అమరావతి మునిగి పోయింది, అమరావతి మునిగి పోతుంది అన్నారు. కొండవీటి వాగు, పాలవాగు ఎంతో వెల్ ప్లాన్డ్‌గా చేశాము. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు ఒకటే చెప్పారు. ప్రపంచంలో బెస్ట్ ఏజన్సీస్ ఎవరో ఐడెంటిఫై చేయమంటే నెదర్లాండ్. 30 శాతం నెదర్లాండ్ ప్రాంతం సముద్ర మట్టం కన్నా దిగువున ఉంటుంది. అందుకనే నెదర్లాండ్ వారికి, టాటా కన్సల్టెంట్ వారి ఇరువురుకు ఇచ్చాం. వారు దీనిమీద గడచిన వంద సంవత్సరాలలో కొండవీటి వాగు, పాల వాగులో వచ్చిన నీటి ప్రవాహాలు అధ్యయనం చేశారు. కొండవీటి వాగుకు, పాల వాగుకు 450 చదరపు అడుగుల ప్రాంతంలో పడే వర్షపాతపు నీరు వచ్చి చేరుతుంది.

దానిపై వారు చాలా చక్కగా డిజైన్ చేసి ఇచ్చారు. కొండవీటి వాగు 19.85 కిలోమీటర్లు, పాల వాగు 16.75 కిలోమీటర్లు, గ్రావిటీ కెనాల్ అని మరొక కెనాల్ 7.8 కిలోమీటర్లతో మనం త్రవ్వుతున్నాం.

అధ్యక్షా, వారు ఇచ్చిన డిజైన్స్ చాలా ఎక్స్‌లెంట్ డిజైన్స్ ఇచ్చారు. అందులో 16,576 క్యూసెక్కుల నీటి పారుదల జరిగేటట్లుగా డిజైన్ చేయమన్నారు. అయితే మనం ఈ రోజు 21,900 క్యూసెక్కుల నీటి పారుదల జరిగేందుకు వీలుగా డిజైన్ చేశాం. ఇప్పటికే 9,000 క్యూసెక్కుల నీటి పారుదలకు వీలుగా పనులు పూర్తి కాబడ్డాయి. ఈ నెల 16వ తేదీన జలవనరుల శాఖ వారు ప్రారంభించబోతున్నారు. అంతేకాకుండా కృష్ణాయపాలెం దగ్గర ఒక పాయింట్ ఒక టీఎంసీతో, నీరుకొండ దగ్గర 0.04 టీఎంసీలతో ఒక రిజర్వాయర్, శాకమూరు దగ్గర 0.03 టీఎంసీలతో మరో రిజర్వాయర్, మొత్తం 0.53 టిఎంసీలు. అంతే కాకుండా క్యాపిటల్ సిటీకి అవుట్ సైడ్ కూడా మూడు రిజర్వాయర్స్ పెట్టాము. లాం దగ్గర 0.03 టీఎంసీలతో, పెదపరిమి దగ్గర 0.02టీఎంసీలతో, వైకుంఠపురం దగ్గర 0.03 టీఎంసీలతో మెత్తం 0.8 టిఎంసీలు. అంతే కాకుండా ఈ కొండవీటి వాగు, పాల వాగు, గ్రావిటీ కెనాల్ ఈ మూడింటి లో నిల్వ ఉండే వాటర్ 0.8 టిఎంసీలు. మొత్తం వాటర్ తీసుకుంటే ఈ రిజర్వాయర్స్‌లో గాని, కెనాల్‌లో గాని తీసుకుంటే 2.13 టిఎంసీల వాటర్ నిల్వ ఉంటుంది. అసలు ఇక్కడ పడే వర్షం అంతకంటే ఎక్కువ ఉండదు. అధ్యక్షా. ఎంతో వెల్ ప్లాన్‌డ్‌గా గత నూరు సంవత్సరాల డేటా తీసుకుని చేశాము. చాలా సురక్షితం. అమరావతి రాజధాని సిటీ ఎంతటి వర్షాలు వచ్చినా, వరదలు వచ్చినా కూడా ఇబ్బందులు రాకుండా చేశాము. ఎంతో జాగ్రత్తగా నెదర్లాండ్స్ వారు 16,576 క్యూసెక్కులకు ఇస్తే, ముఖ్యమంత్రి గారు 21,900 క్యూసెక్కుల వాటర్ ఫ్లో కు వీలుగా ఫైనలైజ్ చేశారు. వారు ఇచ్చిన దానికంటే ఎక్కువగా ఎంతో ముందు జాగ్రత్తగా ప్లాన్ చేశాం కాబట్టి ఎవరైనా కొండవీటి వాగు, పాలవాగు గురించి మాట్లాడే వారు ఈ డేటా అంతా తెలుసుకుని మాట్లాడవలసిందిగా తమద్వారా కోరుతున్నాను. అలా కాకుండా ప్రజలను అడ్డదారి పట్టించడం మంచిది కాదు. మౌలిక సదుపాయాలు, అనేక పార్కులు అభివృద్ధి చేస్తున్నాము. 300 ఎకరాల్లో శాకమూరు పార్క్, అందులో రోజ్ గార్డెన్, క్రాఫ్ట్ బజార్, అడ్వెంచర్ పార్కు, ఎకో రిసార్ట్స్, బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, మహాత్మా గాంధీ పార్కు, అంబేడ్కర్ స్మృతి వనం, జ్యోతీరావ్ పూలే, ఎన్‌టీఆర్ విగ్రహాల ఏర్పాటు, అది కాకుండా అనంతవరంలో 35ఎకరాల్లో ఒక పార్కు, మల్కాపురంలో 25 ఎకరాలతో మరో పార్కు, ఈ విధంగా అనేక పార్కులతో టూరిజంను డెవలప్ చేయాలని, టూరిజం బాగా అభివృద్ధి చెందితేనే ఆర్థికంగా అభివృద్ధి చెందగలమని ముఖ్యమంత్రి గారు మొదటి నుండీ చెబుతున్నారు. అందువలనే టూరిజంకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తున్నాము. అధ్యక్షా, భవన నిర్మాణాల

విషయంలో.. అధ్యక్షా, ఒక్క ఇటుక రాయి కూడా పెట్టలేదని ప్రతిపక్ష నాయకులు చెబుతున్నారు. ఏసీ రూమ్స్ లోనో లేదా డయాస్ మీద ఉండి మాట్లాడటం కాదు అధ్యక్షా, వచ్చి చూడాలి. వచ్చి చూస్తేనే తెలుస్తుంది. అధ్యక్షా, ఈరోజు అమరావతి రాజధానిలో 2 కోట్ల 10 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. అందులో 3,880 అపార్టుమెంట్స్, 186 బంగళాలు, ఒక సిటీ కోర్టు, ఒక హైకోర్టు, అదే విధంగా హెడ్ ఆఫ్‌ది డిపార్టుమెంట్, సెక్రటరీస్ భవనాలు 67లక్షల చదరపు అడుగుల్లో అయిదు టవర్లు నిర్మాణపనులు జరుగుతున్నాయి. అసెంబ్లీ భవనం ఫైనల్ డిజైన్స్ జరుగుతున్నాయి. అది కూడా ఒక నెలలోగా పూర్తి కాగలదు. అవి కాకుండా పేదలు, నిరుపేదలు, రైతు కూలీలు ఎవరైతే ఉన్నారో వారందరకీ ఇళ్లు కట్టిస్తామని, ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అటువంటి వారికి సంబంధించి ఈరోజుకి 5000 ఇళ్లు ఇప్పటికే నిర్మాణాలు జరుగుతుండగా అందులో 2000 ఇళ్లు నిర్మాణాలు పూర్తి కాబడ్డాయి. వీటన్నింటికీ రూ.5,676 కోట్లతో టెండర్లు పిలువగా వేగవంతంగా ఆ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

అధ్యక్షా, శాసనసభ సభ్యులకు నిర్మించే 288 అపార్ట్‌మెంట్స్‌కు గాను ఇప్పటికే 22 అపార్ట్‌మెంట్స్ పూర్తి అయ్యాయి. అఖిల భారత సర్వీసుకు చెందిన (ఐఏఎస్) అధికారులకు144 అపార్ట్‌మెంట్స్‌కు గాను 45 అపార్ట్‌మెంట్స్ పూర్తి అయ్యాయి. నాన్ గెజిటెడ్ (ఎన్‌జీఓస్)కు 134 అపార్ట్‌మెంట్స్ పూర్తి అయ్యాయి, నాల్గవ తరగతి ఉద్యోగస్తులకు 102 పూర్తి అయ్యాయి, మొత్తం 303 పూర్తి అయ్యాయి. 22 శాతం పనులు పూర్తి అయ్యాయి. కానీ, ఇటుక రాయి కూడా పెట్టలేదు అంటున్నారు. రండి, వచ్చి చూడండి. చూడకుండా ఏసీ రూమ్స్ లోనో, డయాస్ మీదనో ఉండి మాట్లాడితే ఏమి తెలుస్తుంది. చూస్తే కదా. చూస్తే తెలుస్తుంది. రండి, అధికారులను కలవండి వారు చూపిస్తారు, చూడకుండా మాట్లాడటం కరెక్ట్ కాదు. అదే విధంగా ఎకో సిస్టమ్ డెవలప్‌మెంట్ చేయాలని ముఖ్యమంత్రి గారు జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీలను పిలిచారు, వారందరకూ ఒక పద్ధతి ప్రకారం పాలసీ చేసి వారికి భూములు కేటాయించాము. వారందరరూ, విట్ కాని, ఎస్ఆర్ఎం కాని, అమృత యూనివర్సిటీ వారందరూ పనులు ప్రారంభించారు. ఈ పనులన్నింటినీ కూడా వీలైనంత తొందరలో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. అదేవిధంగా ఈ రోజు ఫండ్స్ తీసుకుంటే ప్రపంచ బ్యాంకు నుండి.. అధ్యక్షా, కేంద్రం నిధులు ఇవ్వడం లేదు. అమరావతి రాజధానికి కావల్సిన నిధుల గురించి గత సంవత్సరానికి ముందే డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు పంపించాము. రూ.11,400 కోట్లు ఖర్చు అవుతుంది. దీనిలో అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్‌సిటీ, జస్టీస్ క్యాపిటల్‌సిటీ అని ఇచ్చాము. అందుకు గాను ఎక్కడైతే 1,450 ఎకరాల్లో ఆ సిటీస్ నిర్మించాల్సి ఉందో అందుకు ఇచ్చాము. అది కాకుండా మౌలిక

సదుపాయాల కల్పన వంటి వాటికి రూ.48వేల కోట్లు కావాలని కోరుతూ డీపీఆర్స్ ఇచ్చాము. డీపీఆర్స్ ఇవ్వలేదు, ఇవ్వలేదు అన్నారు. గత సమావేశాల సందర్భంలోనూ ఇచ్చిన తేదీలను కూడా చెప్పాను. ఏ తేదీ, ఏ ఫైల్ నంబరు కూడా చెప్పాను.

5.10 PM

కేవలం రూ.1500 కోట్లు ఇచ్చారు. రూ.1500 కోట్లతో రూ.48,000 కోట్ల వర్క్ ఎలా అవుతుంది? ముఖ్యమంత్రిగారు వారికున్న అపారమైన అనుభవంతో ఈరోజు అనేక మార్గాల ద్వారా అంటే consortium of Banks, Andhra Bank, Indian Bank, Vijaya Bank ద్వారా రూ.2060 కోట్లు తీసుకున్నాం, హడ్కో నుంచి రూ.1450 కోట్లు, Government of India Rs.1500 crores ఇచ్చింది. బడ్జెట్‌లో రూ.1,054 కోట్లు పెట్టాం. బాండ్స్ రూ.2,000 కోట్లు. మొత్తం రూ.8,064 కోట్లు సమకూర్చాం. ఇది కాకుండా ప్రాసెస్‌లో వరల్డ్ బ్యాంక్ రూ.4,700 కోట్లు, హడ్కో రూ.6,255 కోట్లు, కమర్షియల్ బ్యాంకుల ద్వారా రూ.10,000 కోట్లు, మరో రూ.29,000 కోట్లకు ముఖ్యమంత్రిగారు ఏర్పాట్లు చేశారు. ఇప్పుడు ఏమయింది అంటే అధ్యక్షా, అటు కేంద్రం ఇవ్వదూ, ఏదైనా బాండ్స్ రూపంలో తెచ్చుకుందామంటే దానికి రకరకాల కామెంట్స్.. ఎందుకు కామెంట్స్ చేస్తారో తెలియదు. బాండ్స్‌లో rating ను బట్టి rate of interest ఉంటుంది. మనకుండే రేటు "A+". "A+" పైన AAA+ ఉంది, AAA ఉంది, AAA- ఉంది. AA+ ఉంది. AA ఉంది. AA- ఉంది. అవన్నీ వాళ్లకు తెలియదు. రేటింగ్ ఉంటేనే వస్తుంది. ఎందుకంటే, అమరావతి క్యాపిటల్ సిటీలో ఇమ్మీడియట్‌గా తిరిగి చెల్లించేందుకు ఇన్‌కం జనరేట్ కావడం లేదు. అందువల్ల మన రేటింగ్ ఈరోజు కేవలం "A+". దానిప్రకారం ఈరోజు 10.32శాతంతో మనకు వచ్చింది. దానికి సంతోషించాలి. ఎందుకంటే అధ్యక్షా, ఇప్పుడు వరల్డ్ బ్యాంకు రూ.4,700 కోట్లు ఇస్తుంది, but condition పైన. వరల్డ్ బ్యాంకు వాళ్లు ఇచ్చేది రూ.3,253 కోట్లే. మిగతాది మన పేరు రూ.1,394కోట్లు పెట్టాలి. ఎక్కడి నుంచి వస్తుంది అధ్యక్షా? హడ్కో రూ.1450 కోట్ల ప్రాజెక్టు అయితే 90 శాతం అని చెప్పి రూ.1275 కోట్లే ఇచ్చింది. రూ.141 కోట్లు మనం పెట్టాం. ఎక్కడి నుంచి తెస్తాము అధ్యక్షా? ఉన్న సోర్స్ బాండ్సే అధ్యక్షా, వేరే సోర్స్ లేదు. ఉంటే చెప్పమనండి. కచ్చితంగా ఆ సోర్సుకు వెళ్తాం. అంతేగానీ, పుసుక్కమంటే 10.32 శాతం అని, రకరకాలుగా మాట్లాడటం కరెక్ట్ కాదు. ఎందుకంటే ఈరోజు అమరావతి క్యాపిటల్ సిటీ కొరకు అడ్వయిజరీకి కూడా మనం ఇచ్చింది 0.85శాతం. వాళ్లని గతంలో అనేక కంపెనీలను చూడమనండి. 2శాతం, 1.5శాతం, 1.8శాతం ఆవిధంగా ఇచ్చారు. ఈవిధంగా, అమరావతి రాజధాని ఏదైతే ఈరోజు

క్యాపిటల్ సిటీ ఉందో, వీళ్లు ఎన్ని... అంటే వీళ్ల ఉద్దేశం ఏమంటే, రకరకాలుగా స్టేట్‌మెంట్లు ఇచ్చేసి మాట్లాడిస్తే, వీళ్లు కట్టడం మానేస్తారు, ఆపేస్తారు అని.

UC ల విషయం అధ్యక్షా, UC లది మరీ ఘోరం. ఎందుకని అంటే UC లు perfect గా ఇచ్చాము. రూ.1,632 కోట్లకు UC లు ఇచ్చాం. ఇచ్చిన తర్వాత Director of Niti Aayog జూన్ 5, 6వ తేదీన వచ్చి inspection చేశారు. Inspection చేసి ఆయన కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. నివేదిక ఇచ్చినది కూడా తేదిః14.06.2018న. నివేదికలో ఏమని ఇచ్చారంటే "రూ.666 కోట్లు ఇవ్వండీ, వాళ్లు ఇచ్చిన UC లు అన్నీ కరెక్ట్, రూ.1,632 కోట్లకు క్లియర్ అయింది, మరొక రూ.666 కోట్లు ఇవ్వండీ అని" తేదిః14.06.2018న చెబితే ఇంతవరకూ దానికి ఉలుకూ, పలుకూ లేదు. ఫైల్ నంబరు కూడా చెబుతున్నాను. నీతి ఆయోగ్ డైరెక్టర్ ఇచ్చిన ఫైల్ నంబరు M13040/64, మరొకసారి చెబుతున్నాను, నీతి ఆయోగ్ డైరెక్టర్ కేంద్రానికి, కేంద్రంలో ఉన్న మంత్రిగారికి ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఫైల్ నంబరుః M13040/64. అందులో చాలా క్లియర్‌గా రూ.666 కోట్లు ఇమ్మని తేదిః14.06.2018న చెబితే ఇంతవరకూ కేంద్రప్రభుత్వం దాని గురించే పట్టించుకోవడం లేదు. అడిగితే చూస్తాం, మాట్లాడతామని చెబుతున్నారు. అయితే గౌరవ ముఖ్యమంత్రిగారికున్న అపార అనుభవంతో, ఈరోజు ఏదైతే ఆ రైతు సోదరులందరూ చెప్పారో... ఈ రాష్ట్రానికి ఏదైతే క్యాపిటల్ సిటీ లేదో, ఎందుకంటే, క్యాపిటల్ సిటీ ఏ రాష్ట్రానికి అయినా ఉండాలి. ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా డెవలప్ కావాలంటే ఒక మంచి క్యాపిటల్ సిటీ ఉండాలి. ప్రపంచంలో ఉన్న టాప్-5 సిటీస్‌లో ఒక సిటీగా అమరావతి రాజధానిని నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక దిశను నిర్దేశించారో, అది కచ్చితంగా ఎవరు ఎన్ని అడ్డంకులు క్రియేట్ చేసినా కచ్చితంగా అనుకున్న సమయానికి కట్టి, one of the best City గా చేస్తామని తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

MR SPEAKER: Leader of the House.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, అమరావతి పైన రిప్లై ఇచ్చేముందు, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో, జగిత్యాల జిల్లా, కొండగట్టు గ్రామంలో, ఈ ఉదయం ఆర్.టి.సి. బస్సు ఘోర ప్రమాదానికి గురుయింది. 72 మంది ప్రయాణీకుల్లో 52 మంది చనిపోయారు. ఈ యొక్క దుర్వార్త సభ్యులందర్నీ చాలా బాధకు గురి చేస్తోంది. ఇంకొక పక్క 18మంది క్షతగాత్రులయ్యారు. ఏదేమైనా తెలుగువారు, ఇలాంటిది జరగటం చాలా బాధాకరం. ఒక్కసారి 70 మంది రావడం, అందులో 52మంది

చనిపోవడం అనేది చాలా బాధేస్తోంది. ఏదేమైనా ఒక్కొక్కసారి ఇలాంటి యాక్సెడెంట్లు జరిగినప్పుడు, ఇలాంటి దుర్ఘటన జరిగినప్పుడు ప్రాణ నష్టం జరిగే సంఘటనలు వస్తున్నాయి. దేశమంతా కూడా రోడ్డు యాక్సిడెంట్స్ అనేది ఒక పెద్ద సమస్యగా తయారవుతోంది. దీనిమీద డ్రైవర్ జాగ్రత్తగా ఉండాలి, అదేమారుగా ప్రభుత్వం, అందరం కూడా జాగ్రత్తగా ఉంటే తప్ప ఇది సాధ్యం కాదు. ఏదేమైనా చనిపోయిన వారికి మన ప్రగాఢ సానుభూతిని తెలియజేయాల్సిన అవసరం ఉంది. చనిపోయిన వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు ఈ సభ మౌనం పాటించాలని కోరుతున్నాను.

(ఈ సమయంలో సభ్యులంతా తన స్థానాల వద్ద నిలబడి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. Leader of the House.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈరోజు అమరావతి రాజధాని నిర్మాణం గురించి మనం ఎప్పటికప్పుడు చర్చించుకోవడం, అదే సందర్భంలో సభ్యుల ఆలోచనలను కూడా తీసుకోవడం, ఈ ప్రజా రాజధాని మనందరి యొక్క ఆలోచనలు కలుపుకొని, ప్రజల యొక్క మనోభావాలకు అనుగుణంగా with all spirits, అన్నీ కూడా ఒక నిజమైన ప్రజా రాజధానిని మనం నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

మనం మొట్టమొదటిసారిగా ఈ ల్యాండ్ విషయం వచ్చినప్పుడు, ఇటీవల కాలంలో ప్రపంచంలో ఎక్కడా జరిగి ఉండదు. 27,000 మంది రైతు కుటుంబాలు, 34,000 ఎకరాల భూమి. ఒక విధంగా చెప్పాలంటే త్యాగం చేశారు. చాలా స్ఫూర్తిదాయకంగా ముందుకు పోయారు. ఆరోజు గానీ ఆ రైతులు ముందుకు రాకపోయింటే మనం రాజధాని గురించి ఆలోచించే పరిస్థితే లేదు. ఇవన్నీ కూడా ఒక నమ్మకం. ప్రతిపక్షాలు రాజకీయాల కోసం రాజకీయాలు చేస్తున్నారు గానీ, కొంతమంది కావాలని, వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తున్నారు గానీ, రైతులు గానీ, ప్రజలు గానీ ఒక విశ్వాసంతో, ఒక నమ్మకంతో ముందుకొచ్చారు. నమ్మకంతో ముందుకొచ్చి ఈ భూమి అంతా ఇవ్వడమే కాకుండా ఒక ఆనందంతో, మేమూ రాజధాని నిర్మాణంలో, రాజధాని అభివృద్ధిలో భాగస్వాములం అయ్యామని చాలా తృప్తిగా ఉన్నారు, వాళ్లు నష్టపోలేదు. అదే సమయంలో ప్రారంభంలో ఎవరికీ తెలియదు. ఎందుకంటే ఎన్ని అడ్డంకులు సృష్టించాలనో అన్ని అడ్డంకులూ సృష్టించారు. ఆ విషయం కూడా నేను వివరిస్తాను.

అధ్యక్షా, దీని మీద ఒక విశ్లేషణ, ప్రఖ్యాత విశ్లేషకులు, సామాజికవేత్త స్వామినాథన్ ఎస్ అంక్లేసరియా అయ్యర్ ఒక వ్యాసం రాశారు. ఆయన ఏమంటారంటే '*Other states must study Naidu's example, and adapt pooling for their own use. The key to success is that the scheme is voluntary, and makes farmers stakeholders in development. His strategy has been to make all farmers stakeholders in the new capital, this is not just good politics, or a clever way to facilitate economic development. Politicians cannot be expected to put ethics first. But Naidu has proved it possible to combine ethics, good politics and rapid development.*

(Thumping from the treasury benches)

Rarely does that happen. This is the impression all over the world, now it has become a case study in Harvard University'.

చైనా మాదిరిగా కమ్యూనిస్ట్ ప్రభుత్వం కాదు. చైనాలో అభివృద్ధి కావాలి, ఇక్కడ ఈ ఏరియా అభివృద్ధి కావాలి కాబట్టి మిమ్ములను ఫలాన దగ్గరకు రీహాబిలిటేషన్ చేస్తున్నామంటే మారుమాట్లాడకుండా అందరూ వెకేట్ చేసి రీహాబిలిటేషన్‌కు వెళుతారు. మనది డెమోక్రటిక్ కంట్రీ. ప్రజలు ఒప్పుకుంటే తప్ప మనం ముందుకు పోయే పరిస్థితి ఉండదు. అదేమాదిరి చట్టం, ఎక్కడ కూడా చట్టాన్ని ఉల్లంఘించినా ఆటోమేటిక్‌గా ఎవరు కోర్టుకు పోయినా మనం ముందుకు పోయే పరిస్థితి ఉండదు.

నయారాయపూర్ గురించి చెప్పారు, దానికి భూమిని voluntary pooling లో అక్వైర్ చేయగలిగారా? దేశంలో ఎక్కడైనా చేశారా అని నేను అడుగుతున్నాను. దేశంలోనే కాదు, ప్రజాస్వామ్యదేశంలో ప్రపంచంలో మొట్టమొదటిసారిగా fertile land 34,000 acres ఒక చిన్న వివాదం లేకుండా..

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

వివాదాలంతా రాజకీయ నాయకులతో తప్ప, రైతులతో కాదు. బాధ వేస్తోంది అధ్యక్షా, తండ్రుల దగ్గర నుంచి, తాతల దగ్గర నుంచి, ముత్తాతల దగ్గర నుంచి వారసత్వంగా భూమి వస్తే కృష్ణా నదిపై, ఒకపక్క వెట్ ల్యాండ్, మరొకపక్క డ్రై ల్యాండ్, సెంటిమెంట్ ఉంటే కూడా.. కాదు.. ఈ రాష్ట్రంలో ఒక రాజధాని రావాలి, రాష్ట్రం నష్టపోయింది, నా త్యాగంతో.. మేము కూడా లాభపడతాం, మా త్యాగాలతోనైనా సరే ఒక

రాజధాని పెట్టాలని దాదాపు రూ.40,000 కోట్ల విలువైన ఒక త్యాగనిరతితో ఇచ్చారంటే అది ఈ ప్రభుత్వంపై రైతులకుండే విశ్వాసమని తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈ ల్యాండ్ లేకపోతే అమరావతి ఊహాగానం. ఎప్పుడైతే ల్యాండ్ వచ్చిందో అమరావతి ఒక రియాలిటీ అయ్యింది. అక్కడ నుంచి ఒకటే ఆలోచించాం. ల్యాండ్ వచ్చింది, ఏమి చేయాలి, దీనికి కావాలంటే ప్లాన్స్ అన్నీ తయారుచేయడానికి టెండర్లు పిలిచి, ప్రపంచంలో ఉన్న కొంతమందిని రమ్మని, రాజధాని కట్టడంలో ఒక గ్రీన్‌ఫీల్డ్ సిటి, క్యాపిటల్ కట్టడంలో ఏ కన్సల్టెంట్ ఎవరూ ప్లాన్స్ ఇవ్వలేరు, అనుభవాలు కూడా తక్కువగా ఉంటాయి. అలాంటప్పుడు ఆలోచించి, సింగపూర్ గవర్నమెంట్‌లో ఉన్న ఏజెన్సీస్‌కు కొంత అనుభవం ఉంది, ఒక గవర్నమెంట్ అయితే చేయగలుగుతారు, వారి అనుభవాన్ని ఉపయోగించుకొని, వారి ఎక్స్‌పర్టైజ్‌ను ఉపయోగించుకొని, మనకు మాస్టర్ ప్లాన్ వివరాలు ఇస్తారని నేను పోయి, ఒక మాట గవర్నమెంట్‌లోనున్న ప్రతినిధులను అడిగితే, అంతకు మునుపు ఉండే సంబంధాలు గానీ, ఈ ప్రభుత్వంపై ఉండే నమ్మకంతో, మాస్టర్ ప్లాన్ వివరాలు తయారుచేస్తారని ఒప్పుకొని, డబ్బులకు కాదు, ఫ్రీగా చేస్తామని ఒప్పుకొని, సెంట్రల్ కేబినేట్ మీటింగ్‌లో పెట్టి ఆరు, ఎనిమిది నెలల్లో మాస్టర్ ప్లాన్ వివరాలు ఇచ్చారంటే అది ఈ ప్రభుత్వంపై విదేశాల్లో కూడా ఉండే నమ్మకమని తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఒక ఇండియాలోనే కాదు, ప్రపంచంలో ఈ ప్రభుత్వంపై ఒక విశ్వాసం, ఒక నమ్మకం. ఆ నమ్మకం వల్ల మాస్టర్ ప్లాన్ వివరాలు తయారు చేసుకొని మూడు విడతలుగా వచ్చి Seed Capital, Capital City, Capital Region మూడింటికీ రిపోర్టులు ఇచ్చే పరిస్థితికి వచ్చారు. ఆవిధంగా వచ్చిన రూపకల్పనే ఈరోజు మన రాజధాని.

మనుషులకు కొన్ని విజన్స్ ఉండాలి. రాజు (బీజేపీ ఫ్లోర్ లీడర్ సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) గారు ఇప్పుడన్నారు, మనకు ఎందుకండీ ఇవన్నీ, ఎందుకు కడతారు మీరు. ఇదేమాదిరిగా 1996లో నేను అనుకున్నట్లైతే సైబరాబాదు సిటి రాదు, ఒక నాలెడ్జ్ సిటీగా తయారు కాదు, ఔటర్ రింగ్ రోడ్ రాదు, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రాదు, అక్కడ ఉండే ప్రజలు గర్వంగా బ్రతికే పరిస్థితి లేదు. కొంతమంది అంటారు మీరు బాగా అభివృద్ధి చేశారు, అక్కడ నుంచి ఇక్కడికి వచ్చారు

మీకు బాధ లేదా అని నన్ను అంటుంటారు. నాకు బాధ లేదు, ఆనందంగా ఉంది. నా ఫుట్‌ప్రింట్ అక్కడ ఉంది. ఒక హైటెక్ సిటి చూస్తే, ఎయిర్‌పోర్ట్ చూస్తే, ఔటర్ రింగ్ రోడ్‌లో పోతే that is the vision I have given. మీరు గుర్తు పెట్టుకోవాలి. నరేంద్రమోదీ గారు అహ్మదాబాద్‌లో ఇవ్వలేదు. ఆయన 12 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు, నేను తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. 12 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉంటే అహ్మదాబాద్ అహ్మదాబాద్‌గానే ఉంది, నేను తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటే సికింద్రాబాద్‌కు, హైదరాబాదుకు సైబరాబాద్ యాడ్ చేసి ప్రపంచ పటంలో పెట్టాం.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అది విజన్, ఇది అందరూ గుర్తుపెట్టుకోవాలి. మనం చేసే పనులు మనకోసం కాదు, ఈ దేశం కోసం, భావితరాల భవిష్యత్ కోసం. 12 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీ గారు నాలెడ్జ్ ఎకానమీపై ఆలోచించలేదు, ఇది గుర్తుపెట్టుకోవాలి. ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు పెట్టలేదు, నన్ను ఆరోజు ప్రతిపక్షం ఇబ్బందిపెట్టారు, మీరు పెట్టడానికి వీలు లేదన్నారు. కోఆపరేటివ్‌లో పెట్టమన్నారు. అనంతపూర్ కోఆపరేటివ్‌లో పెట్టాను, అది ఫెయిల్ అయ్యింది, అది కూడా చూపించాను. అప్పుడు నంబర్ ఆఫ్ కాలేజెస్.. 25 కాలేజీల నుంచి 250 ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చాను. మెడికల్ కాలేజీలు ఏడో, ఎనిమిదో ఉంటే 30 కాలేజీలు ఇచ్చాం. ప్రతిఒక్కరి ఫైల్ నేనే మోశాను, ఆ విషయం కూడా గుర్తు పెట్టుకోండి. దేనికోసం, నా కోసం కాదు లేదా నా కుటుంబం కోసం కాదు, పార్టీ కోసం కాదు, భావితరాల భవిష్యత్ కోసం చేశాను, దాని ఫలితాలు ఈరోజు చూస్తే, ప్రపంచంలో ఎక్కడకి పోయినా కూడా తెలుగు వాడే ఐటీ ప్రొఫెషనల్‌గా ఉన్నాడంటే అదీ ఆరోజు చూపించిన విజన్.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజు వచ్చిన ఫలితాలు. అది ఒక తెలుగుదేశం వాళ్లకు రాలేదు, all political parties, సామాన్య ప్రజానికానికి వచ్చాయి. ఈరోజు మనం వేసే ఒక అడుగు. ఒక రాజకీయ నాయకుడిగా, ఒక ముఖ్యమంత్రిగా ఈరోజు వేసే అడుగు రాబోయే రోజుల్లో అనేక విధాలుగా ప్రజలకు ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. అందుకే ఒక విజన్ తయారుచేశాం. నేను రాజధానిని కట్టలేను అని అనుకొని ఉంటే, రైతులను వాలంటరీగా భూములను ఇవ్వమని అడిగేవాడిని కాదు. ఎమ్మెల్యేలు, మినిష్టర్లు నా దగ్గరకు వచ్చి నాలుగైదుసార్లు చర్చించనపుడు, ల్యాండ్ అక్విజీషన్ చేయలేం, డబ్బులు లేవు, ఏమిచేద్దామంటే నాలుగైదుసార్లు మాట్లాడిన తరువాత ఒక ఆలోచన.. ఆరోజు కూడా మొదటిరోజు హైదరాబాదును

నాలెడ్జ్ ఎకానమీ చేయాలి, దానికి ఏంచేయాలని పది మీటింగులు పెట్టాం. మాట్లాడి మాట్లాడి అందురూ కలిసి ఒక మాట అన్నారు. ముందు ఒక హైటెక్ సిటీని కడదామన్నారు. మొదటగా హైటెక్ సిటీని కట్టడానికి శ్రీకారం చుట్టాం. హైటెక్ సిటీని ఎలా కట్టాలంటే.. ఎవరూ రాకుంటే ఎల్ అండ్ టీ కంపెనీని పిలిపించి పీపీపీ మోడ్‌లో హైటెక్ సిటీని కట్టడానికి శ్రీకారం చుట్టాం. ఈరోజు దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజి నమూన హైటెక్ సిటీ.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఆరోజు నిజాం చార్మినార్ కడితే నేను ఒక ఆర్థికంగా economic monument ను క్రియేట్ చేశాను తప్ప, ఇంకొకటి కాదు.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇదొక economic monument, Symbol of Economy, Symbol of Knowledge ఆరోజు క్రియేట్ చేశాం. అదేమాదిరిగా ఇక్కడకు వచ్చినపుడు, నేను ఆలోచించిన తరువాత..

ప్రధానమంత్రి గారు కూడా తిరుపతిలో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు మాట తప్పారు తప్ప, నేను మాట తప్పలేదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. తిరుపతిలో ఏమి చెప్పారు, చంద్రబాబు నాయుడు గారికి అనుభవం ఉంది, హైదరాబాదు నిర్మాణం చేశాడు, బ్రహ్మాండంగా చేయగలుగుతారు, మీరు ఓట్లు వేయండి, గెలిపించండి, ఇద్దరం కలిసి దిల్లీని తలదన్నే, దిల్లీ కూడా చిన్నబోయే రాజధాని అమరావతి వస్తుందని ఆరోజు తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రధానమంత్రి గారు చెప్పారు. ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. కజికిస్థాన్‌కు పోయివచ్చిన తరువాత నాకు ఫోన్ చేసి అక్కడ బ్రహ్మాండంగా కట్టారు, మనం కూడా అదేమాదిరిగా కట్టాలన్నారు. ఎందుకు రాలేదని అడుగుతున్నాను. ఇక్కడికి వస్తే ఏంచేశారు.. రాజధాని నిర్మాణ సమయంలో పౌండేషన్ వేయడానికి వచ్చినపుడు మేము గౌరవించాం.

5.30PM

పార్లమెంట్‌లో ఉండే మట్టిని, యమునా వాటర్‌ని తీసుకువచ్చారు. రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఉండే పవిత్రమైన వాటర్‌ని, Holy soilని తీసుకువచ్చారు. ఎందుకంటే ఆరోజంతా హెలికాప్టర్‌లో తిరిగి మొత్తం అలాంటి Holy **soil** వాటర్ కలిపిన మట్టినంతా తీసుకువచ్చారు. ఈనేల శక్తివంతమైన భూమిగా తయారు కావాలి. ఒకవేళ ఎవరైనా కావాలని చెప్పి ఇది చేయలన్నా అలాంటివన్నీ ఏదీ జరగకుండా

బ్రహ్మాండంగా జరగాలి. అడ్డంకులు లేకుండా రాజధాని నిర్మాణం జరగాలనే సంకల్పంతో ఆరోజు చేశాం. ఆరోజు వచ్చి పార్లమెంట్ సాక్షిగా నేను దీనిని తీసుకువచ్చానని చెప్పారు. ఆయన స్పీచ్‌లో అమరావతికి దిల్లీ పూర్తిగా అండగా ఉంటుందని అమరావతి సాక్షిగా చెప్పారు. నేను ప్లాన్ తీసుకువెళ్లి చూపిస్తే శ్రద్ధ చూపించలేదు. అంటే రాజధాని కడితే ప్రధానమంత్రిగారికి గర్వకారణం కాదా అండీ. ఇది నాకోసమో, మీకోసమో కడతామా అండి, ప్రజల కోసం కడతాం, ఒక మాటలో చెప్పాలంటే ఈ రాజధాని కడితే... మీరు ఒకసారి చూస్తే మనకంటే కూడా రాజధాని వల్ల ఎక్కువ లాభం ఈ కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈరోజు డబ్బులన్నీ కేంద్ర ప్రభుత్వానికి వస్తాయి. ఈరోజు చూసినప్పుడు construction period మొత్తం 48వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ప్రైవేటు వాళ్లు కూడా 40, 50వేల కోట్ల రూపాయలు వారు కూడా invest చేస్తే సుమారుగా ఆరువేల కోట్ల రూపాయలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి ఆదాయం వస్తుంది. విగ్రహానికి ఖర్చు పెడితే ఏమీ రాదు. గౌరవించాలి, స్ఫూర్తి కావాలి. అందరం చేస్తాం. ఆరువేల కోట్ల రూపాయలు construction period లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి వస్తుంది. ఇంకొకపక్కన అది అయిన తరువాత కూడా సుమారుగా ఇన్‌డైరెక్టు ట్యాక్సులు 5వేల కోట్ల రూపాయలు, ఇన్‌కంట్యాక్స్ ఒక రెండు వేల కోట్ల రూపాయలు, మొత్తం 7 వేల కోట్ల రూపాయలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి వస్తాయి. మీరు ఇచ్చినది ఎంత అని అడుగుతున్నాను. అంటే ఇక్కడ ఉండే వాళ్లం బానిసలమా అని అడుగుతున్నాను. మనం దిల్లీకి ట్యాక్సులు కట్టాలి. దిల్లీలో ఉన్న గవర్నమెంట్‌కి, బ్రిటిషులో ఉన్న గవర్నమెంట్‌కి ఏదైనా వ్యత్యాసం ఉందా అని అడుగుతున్నాను. ఏ మాత్రం వ్యత్యాసం లేదు. అంటే మనం సంపాధించాలి, మనం కష్టపడాలి. దిల్లీకి పన్నులు కట్టాలి. మీరు పెత్తనం చేయాలా అని ఆ విషయం గురించి అడుగుతున్నాను. అందుకే బాధ వేస్తోంది. ఇది చాలా మందికి తెలియదు. ఈరోజు ఇక్కడ అసెంబ్లీ కట్టాం. దీంట్లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి డబ్బులు వెళ్లాయి. By way of central excise గానీ, income tax గానీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి వెళ్లాయి. ఈరోజు మనం construction చేస్తున్నాం, దీంట్లో వెళుతున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి ప్రతీ ఒక్క దాంట్లో వాటా ఉంది. రాష్ట్ర పన్నుల కంటే కేంద్రపన్నులు ఎక్కువగా తీసుకొని తద్వారా మీరు ఇది చేస్తూ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేస్తూ... మనం రాజధాని కడుతూ ఉంటే ... ఇంకొక విషయం ఆలోచిస్తే రాజధాని కట్టడం ఒక rare opportunity. ఇది ప్రధాన మంత్రికి, నాకు కూడా opportunity.. రాజధాని కట్టగలుగుతానా అని చాలామంది అనుకున్నారు, నేను కూడా అనుకున్నాను. ఆ తర్వాత అనిపించింది. ప్రజలు ఎట్లా అయితే ఇళ్లు కట్టుకోవాలనే కల ఏదైతే ఉంటుందో అదే సమయంలో ఒక రాజధాని కూడా, ప్రజా రాజధాని కట్టుకోవాలని ప్రతీ ఒక్కరికి ఉంటుంది. మనకు చెన్నైని చూస్తే బాధ ఉండదా? బెంగళూరుని చూస్తే మనకు ఆలోచన ఉండదా? ముంబైని చూస్తే ఆలోచన ఉండదా?

హైదరాబాదుని చూస్తే ఆలోచన ఉండదా? మనకు కూడా ఒక గౌరవ ప్రదమైన రాజధాని కావాలి. మన రాజధాని గురించి ప్రపంచమంతా చర్చించుకోవాలనే ఆలోచన ఉంటుంది. అలాంటి ఆలోచన ఉన్నవాడే ముందుకు పోతాడు తప్ప ఏదీ లేకపోయినా పర్వాలేదు, గుడిసెలో ఉంటే పర్వాలేదంటే శాశ్వతంగా గుడిసెలోనే ఉంటాం.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఆశల మీద నీళ్లు చల్లడానికి నేను సిద్ధంగా లేను. అందుకే ఆలోచించి నిర్ణయం చేశాను. ప్రపంచంలోనే ఐదు ముఖ్యమైన మహా నగరాల్లో అమరావతి ఒకటిగా ఉండాలనేది నా సంకల్పమని నేను మీకు తెలియజేస్తున్నాను. అందుకే Benchmark, the best in the world top five. .

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఒక సంకల్పం వచ్చిన తరువాత, మంచి సంకల్పం అయితే అన్నీ కలిసి వస్తాయి. నేను అమరావతిని నిర్మాణం చేస్తానని చెప్పలేదు, ఎందుకంటే అమరావతి రావాలి... దీనికి equivalent గా ఉత్తరాంధ్రాలో విశాఖపట్నం రావాలి. రాయలసీమలో గేట్‌వే కింద తిరుపతి రావాలి. అన్ని district head quarters రావాలి. ఒక పదిహేను నగరాలు రావాలి. అదేమారిగా గ్రామాలు కూడా అభివృద్ధి కావాలనే సంకల్పంతోనే ఒక పక్క అమరావతి, ఒకపక్క పోలవరం, ఇంకొకపక్క నదుల అనుసంధానం. ఇంకొకపక్క అన్ని సిటీలు కూడా స్మార్ట్ సిటీలుగా తయారు కావాలని ముందుకు పోయాం. అందుకని మీరు ఒకసారి చూస్తే .. దేశంలో ప్రధానమైన నగరాల్లో టాప్ టెన్‌లో అమరావతి, విశాఖపట్నం, తిరుపతి ఉంటాయి. అది వాస్తవం. అలాంటి స్ఫూర్తితో ముందుకు పోయాం. ఈరోజు మీరు చూస్తే రాజధాని 217 చ.కి.మి. మొత్తం రీజియన్ అంతా కలిపితే 8603 చ.కి.మి. ఇప్పటికే best practices కోసం సింగపూర్, జపాన్, చైనా, ఆస్ట్రేలియా, యూకే, యూఎస్ఏ, నెదర్లాండ్ ఇలాంటి దేశాల్లో best practices ఉన్నాయో అవన్నీ కూడా చేసుకున్నాం. Consulting సంస్థలు కూడా ఆర్కిటెక్‌లో best in the world ని engage చేశాం. ఎక్కడా మనం రాజీపడటం లేదు. ఇంకొక పక్కన ఈ సిటీకి beauty, Krishna River. ఈరోజు కృష్ణానది పైన ప్రకాశం బ్యారేజి ఉంది, కింద కనకదుర్గ వారధి ఉంది. పైన మీరు చూస్తే వైకుంఠపురం బ్యారేజి వస్తుంది. ఇంకొక పక్క చోడవరం బ్యారేజి వస్తుంది. ఇవన్నీ వస్తే దగ్గరదగ్గర అటువైపు నుంచి ఇటువైపు 30 నుంచి 35 కి.మి.ల వాటర్ ఫ్రంట్ ఉంటుంది. దేశంలో ఎక్కడా లేదు. ఇంత పెద్ద ఎత్తున వాటర్‌ఫ్రంట్ ఉండే నగరం దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఎక్కడా లేదు. దీనిపైన రెండు నదులు

ఉంటాయి. మన రాష్ట్రంలో పైన పులిచింతల, నాగార్జునసాగర్ , శ్రీశైలం ఇంకొక పక్క పోలవరం, సీలేరు ఇంత వాటర్ ఉండేది, అనుకువుగా ఉండేది ఎక్కడా లేదు. వాటర్ ఈజ్ ఎనర్జీ. అందుకనే బ్లు అండ్ గ్రీన్ సిటీగా మనం ప్లాన్ చేశాం. హ్యాపీ సిటీగా ముందుకు పోతున్నాం. 35 సంవత్సరాలకు పాపులేషన్ చూస్తే కనీసం ఒక 50లక్షల జనాభా ఇక్కడ ఉండాలని అనుకుంటున్నాం. అంటే ఒకసారి హైదరాబాదులో జనాభా మీరు చూస్తే 3.5మిలియన్ ఉండేది. ఇప్పుడు 10 నుంచి 12 మిలియన్ జనాభా అయ్యే పరిస్థితికి వచ్చింది. ఇందులో ముప్పై పార్కులు, పచ్చదనం, సౌకర్యాలు పెట్టడం. ఇంకొక పక్కన మీరు చూస్తే , తొమ్మిది సిటీలను ఏర్పాటు చేస్తున్నాం. అదేమారిగా 25 టౌన్‌షిప్పులు ఏర్పాటు చేస్తున్నాం. 5minutes or 10 minutes concept తీసుకున్నాం. ఎక్కడన్నా ఎవరైనా నడిచి ఎమర్జెన్సీకి పోవాలంటే 5నిమిషాలు. పార్కుకి వెళ్లాలంటే 15నిమిషాలు. నడిచివెళ్లి పని చేయాలంటే 15నిమిషాలు అనే కాన్సెప్ట్ తీసుకున్నాం. 3200 కిలోమీటర్ల సైక్లింగ్ ఉంటుంది. 44.4కిలోమీటర్ల వాటర్ ఫ్రంట్ ఉంటుంది. ఇవన్నీ కూడా one of the best way లో ముందుకు పోతున్నాం. ఇప్పుడే శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు ఎందుకు ఇంత డబ్బులు అని అన్నారు. రూ.48వేల కోట్లతో ఇవన్నీ పూర్తి చేయాల్సిన అవసరముంది. ఇప్పటికే 59శాతం వర్కులు పిలిచేశారు. ఇంకొక ముప్పై శాతం పనులు టెండర్ల దశలో ఉన్నాయి. 10శాతం మాత్రం టెండర్లు ప్రిపేర్ చేయాలి, ప్రణాళికలను తయారు చేయాలి. ఇది చేస్తే పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయి. ఇంకొకపక్కన ఎప్పుడైతే పెట్టుబడులు వస్తాయో ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఇంకొకపక్కన valuation of land పెరుగుతుంది. ఇక్కడ ఉండే రైతులు బాగుపడతారు.

సా.5.40

ప్రభుత్వం దగ్గర ఉండే భూమిని ఆఫ్‌లోడ్ చేస్తే డబ్బులు వస్తాయి. గతంలో కూడా హైదరాబాదులో భూమి ఉంది కానీ నీరు లేదు, కరెంటు లేదు, మౌలికసౌకర్యాలు లేవు. అవన్నీ కల్పించి భూమిని కూడా వినియోగించుకొని అభివృద్ధి చేశాం. అందువల్లనే హైదరాబాదులో భూముల విలువ పెరిగింది. ఒకప్పుడు హైదరాబాదు చుట్టుపక్కల ఉన్న రంగారెడ్డి జిల్లాలో అసలు మౌలికసౌకర్యాలే లేవు. ఒకప్పుడు 30, 40 హైస్కూళ్లు, 152 ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చాయి. మర్రి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని గచ్చిబౌలిలో కట్టారు. రంగారెడ్డి జిల్లా వాసులందరూ ఆందోళనలు చేసి ఆ కార్యాలయం ఎక్కడో ఊరిబయట ఉంది, మేం అక్కడకు పోమని, రంగారెడ్డి జిల్లా మొత్తం రాజధాని నగరానికి చుట్టూ ఉన్నదని పోరాడి చివరకు లకడీకాపూల్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కట్టారు. అలాంటిది ఈరోజు హైదరాబాదు నగరం మొత్తం పాతనగరం అయిపోయింది, గచ్చిబౌలి కొత్త నగరం అయింది. మర్రి చెన్నారెడ్డిగారు కలెక్టరేట్‌కోసం

కట్టిన భవనాన్ని నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ఐఐఐటికి ఇచ్చాను. అది చాలా ప్రతిష్టాత్మక సంస్థగా తయారైనది. ఆ తరువాత అక్కడ గచ్చిబౌలి స్టేడియం వచ్చింది. ఐఎస్‌బి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌తోబాటు పలు ఐటి కంపెనీలు గచ్చిబౌలికి వచ్చాయి. గచ్చిబౌలి కొత్తనగరంగా తయారైనది, మిగిలిన హైదరాబాదు నగరం పాత నగరమైపోయింది.

ఎన్టీ రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరవాత హైదరాబాదులో అబిడ్స్ చాలా ప్రాముఖ్యత గల ప్రాంతం, హైదరాబాదు నగరానికి ఎవరు వచ్చినా అబిడ్స్‌కు వచ్చేవారు. ఇపుడు అబిడ్స్ కాదు, ఎవరు వచ్చినా గచ్చిబౌలి వెళ్తున్నారు. అందుకు కారణం గచ్చిబౌలి అభివృద్ధి కావడం. రాజధాని నగరం ఇక్కడ రావడంతో ఈ ప్రాంతంలోని రైతులంతా బాగుపడతారు. పేదవారు బాగుపడతారు, ఉపాధి అవకాశాలు వస్తాయి. భూమి విలువ పెరగడంతో ప్రపంచంలోని వారందరూ వచ్చి పెట్టుబడులు పెట్టారు. దానివలన టూరిజం, హాస్పిటల్స్, హోటల్స్, ఎడ్యుకేషన్, సర్వీస్ సెక్టార్ పెద్దఎత్తున అభివృద్ధి జరుగుతుంది. సంకుచిత ప్రయోజనాల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం ఆలోచించకుండా రాజధాని నగరం కడితే నాకు పేరు వస్తుంది కాబట్టి కట్టనీయకుండా చేస్తే వారికి ఆత్మ శాంతిస్తుంది, తృప్తిగా ఉంటుంది కాబట్టి లేదంటే విష్ణుకుమార్‌రాజుగారిని దిల్లీ పెద్దలు మెచ్చుకుంటారు కాబట్టి నాలుగు రాళ్లు వేస్తే సంతోషంగా ఉంటుంది. కాబట్టి నాలుగు రాళ్లు ఎక్కువగా వేస్తే దానివలన వారికి తాత్కాలికంగా ఆత్మకు శాంతి కలగవచ్చేమో గాని అలా చేసినవారిని వారి ఆత్మ తప్పు చేశానని, తప్పు చేశానని చాలా బాధ పెడుతూనే ఉంటుంది. అందుకే నేను చెబుతున్నాను, పది సంవత్సరాల తర్వాత ఈ నగరాన్ని చూడండి. భవిష్యత్తులో తెలుగువారు గర్వపడే విధంగా మన చరిత్రను గుర్తుచేసే విధంగా, మన సామర్థ్యాన్ని గుర్తుచేసే విధంగా మన రాజధాని నగరం ఉంటుంది. కానీ రాజధాని నిర్మాణంలో రాజీపడే పరిస్థితి లేదు.

మనం సృష్టించే మౌలికవసతుల వల్ల దీనికంటె పది రెట్లు ఆదాయం పెంచే మార్గం, ఎక్కువ మందికి ఉపాధి దొరికే మార్గంతోబాటు ఎక్కడికెళ్లినా అమరావతి నగరం అనగానే ఆంధ్రప్రదేశ్ అనే విధంగా రాజధాని నగరం తయారవుతుంది. ఇంతవరకు చాలా మునిసిపల్ కార్పోరేషన్లు బాండ్లు జారీ చేశాయి. కానీ చరిత్రలో ఎపుడూ జరగని విధంగా అమరావతి నగర నిర్మాణానికి రూ.1300కోట్లకు బాండ్లు జారీచేయగా ఒకటిన్నర గంటలోనే రూ.2000కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది చరిత్ర. ఇంతకు ముందు నారాయణగారు మాట్లాడుతూ ఏమీ లేని నగరానికి ఎ+ అక్రెడిటేషన్ ఇచ్చారు. ఇంకా ఇక్కడ రూపురేఖలు రాలేదు, ఆదాయం లేదు. కానీ ప్రజలకు ఈ ప్రభుత్వంపై నమ్మకముంది, తప్పకుండా ఈ నగరం అంతర్జాతీయ నగరం అవుతుంది. ఇంతవరకు ప్రణాళికలు బ్రహ్మాండంగా ఉన్నాయి. అమలుచేసే విధానం బాగుంది, అందుకోసం ఇక్కడ పెట్టుబడి పెట్టుకుంటే రక్షణ ఉంటుందని, ఎవరు ఎన్ని రకాలుగా అడ్డుపెట్టడానికి ప్రయత్నిస్తున్నా పెట్టుబడిదారులు ముందుకు వచ్చారంటే వారికి ఈ ప్రభుత్వంపై ఉన్న నమ్మకమని తెలియజేస్తున్నాను. గతానుభవాలను దృష్టిలో

పెట్టుకొని కొత్త టెక్నాలజీ వినియోగించుకొని 30శాతం పచ్చదనం రాజధాని నగరంలో ఉంచుతున్నాం. శాసనసభకు, సచివాలయానికి వస్తున్నవారు రోడ్ల పక్కన చెట్లు పెట్టాం, చూసి ఉంటారు. రోడ్లు వేసేటప్పుడే చెట్లు పెడుతున్నాం, అన్ని రోడ్ల పక్కన చెట్లు పెంచమని ఆదేశించాను. ఒక సంవత్సరంలో ఆ చెట్లు అన్నీ పెరిగి ల్యాండ్ స్కేపింగ్ చక్కగా తయారైతే ఇతర నగరాలకు రాని అందం అమరావతి రాజధానికి వస్తుంది. గతంలో హైదరాబాదులో కూడా విపరీతంగా చెట్లు పెంచడంవలన ఇపుడు బ్రహ్మాండంగా తయారైనది. ఒక రోజు లక్ష చెట్లు, ఇంకో రోజు రెండు లక్షల చెట్లు నాటడం ప్రతీ సీజన్‌లో చేస్తున్నాం.

మొత్తం భూమి సీఆర్డీయేలో 53,622 ఎకరాలుంటే అందులో 16వేల ఎకరాలలో గ్రీనరీ వస్తుంది. 300ఎకరాలలో శాకమూరులో సెంట్రల్ పార్కు వస్తుంది. పిపిపి విధానంలో 13 వివిధ టూరిజం ప్రాజెక్టులు వస్తున్నాయి. మరొకపక్కన పరిపాలనా నగరం 1375ఎకరాలలో వస్తున్నది. ప్రతి భవనం ఐకానిక్ భవనం. అమరావతిలో నిర్మించే అసెంబ్లీ భవనం దేశంలోని అన్ని అసెంబ్లీ భవనాల కంటె అత్యుత్తమ భవనం 100 ఎకరాలలో నీటి మధ్యలో నిర్మిస్తున్నాం. ప్రజలు ఎవరు వచ్చినా అసెంబ్లీ భనవంపైన ఉన్న టవర్‌కు వెళ్లి అక్కడనుంచి రాజధాని నగరాన్ని చూసే విధంగా అవకాశం కల్పిస్తున్నాం. ఆ భవనం రూపకల్పనకు ప్రముఖ దర్శకులు రాజమౌళిగారు, తదితరులు, ప్రజలు వారి వారి ఆలోచనలు తెలియజేశారు. చివరగా ఐకానికిన్ భవనానికి శ్రీకారం చుట్టాం. అదే విధంగా హైకోర్టు భవనం, సచివాలయం భవనాలు సంప్రదాయ భవనాలు.

నేను ఆంధ్రప్రదేశ్‌కు మొట్టమొదటిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరవాత సచివాలయంలో అన్ని గదులలో చెత్త, దుమ్ము విపరీతంగా ఉండేది. గోడలమీద పాన్ మరకలు ఎక్కడ చూసినా భయంకరంగా ఉండేవి. అక్కడ కూడా మొత్తం శుభ్రం చేయించాం. రాబోయే రోజుల్లో సచివాలయంకోసం మనం నిర్మించబోయే ఐదు టవర్లు ప్రైవేట్ రంగంలోని భవనాలకు తీసిపోకుండా అత్యుత్తమ మౌలికవసతులతో నిర్మించి ఉద్యోగుల నుంచి నాణ్యమైన సేవలు పొందాలనే ఆలోచనతో, లక్ష్యంతో పనిచేస్తున్నాం. అలాంటి మంచి భవనాలు వస్తాయి. అదే విధంగా రాజ్‌భవన్ తదితర భవనాలు ఒక పద్ధతి ప్రకారం నిర్మించబోతున్నాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, న్యాయమూర్తులకు, ఉద్యోగులకు నివాస భవనాలు తయారవుతున్నాయి. కృష్ణానదిపై రివర్‌ఫ్రంట్‌లో సెంట్రల్ విస్టా, కేపిటల్ స్క్వేర్‌లాంటివి చాలావరకు తీసుకొస్తున్నాం. అసెంబ్లీ భవనం ఎనిమిది లక్షల చ.అ.లతో నిర్మిస్తున్నాం. 300మంది శాసనసభ్యులు, 100మంది శాసనపరిషత్ సభ్యులకు సరిపోయే విధంగా 250మీటర్ల ఎత్తులో కామన్ హాలు చాలా అందంగా ఉండాలని ఆలోచిస్తున్నాం. హైకోర్టు భవనం బౌద్ధ స్థూపం ఆకృతిలో నిర్మిస్తున్నాం. సచివాలయం, ప్రభుత్వశాఖాధిపతుల కార్యాలయాలు 67లక్షల చ.అ.లలో వస్తున్నాయి. సిటీ సివిల్ కోర్టుల భవనాలు ముందుగా నిర్మించి దానిని కొత్తగా తరలించబోయే హైకోర్టుకు ఇస్తున్నాం.

హైదరాబాదు వదులుకొని మనం అమరావతికి వచ్చి గత మూడున్నర సంవత్సరాలుగా ఇక్కడ నుంచే పరిపాలన సాగిస్తున్నాం. కానీ హైకోర్టు విభజన జరగలేదు. ఉమ్మడిగా ఉంది. హైకోర్టు విభజన గురించి రాస్తూ డిసెంబర్ కల్లా సిటీ సివిల్ కోర్టుల భవన సముదాయం పూర్తవుతుంది, ఆ తరవాత ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఇక్కడకు తరలిస్తామని, హైకోర్టు విభజన కూడా చేయమని, మాకేమీ అభ్యంతరం లేదని కూడా తెలియజేశాను. ఉమ్మడి రాజధాని పది సంవత్సరాలుగా పెట్టినా పది సంవత్సరాలు అవసరం లేదని చాలా స్పష్టంగా తెలియజేస్తూ లేఖ రాశాను. కేంద్ర ప్రభుత్వం ఎంత కుట్ర, కుతంత్రాలు చేస్తున్నదంటే మొన్న పార్లమెంట్‌లో ప్రధానమంత్రి మాట్లాడుతూ నాకు మెచ్యూరిటీ లేదని అన్నారు.

5.50 PM

మొన్న పార్లమెంటులో ప్రధానమంత్రి గారు నాకు మెచ్యూరిటీ లేదు, కె.సి.ఆర్.కు మెచ్యూరిటీ ఉంది అని అన్నారు. అంటే ఏంటండి? నేనడుగుతున్నాను. నేను ఏమి అడిగాను. ఎందుకు బిజెపితో పొత్తు పెట్టుకున్నాను? నేను పొత్తు పెట్టుకున్నది దగాపడ్డ ఆంధ్ర రాష్ట్రానికి సహాయం చేయాలన్న ఉద్దేశంతో, పదేళ్లుగా పదవికి దూరంగా ఉన్న బిజెపితో పొత్తు పెట్టుకుంటే న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో పొత్తు పెట్టుకున్నాం. మీరు అన్నీ చెప్పి చివరకు ఏమి చేశారు? ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదు. మూడున్నర సంవత్సరాల తరువాత నేనడిగాను. అడిగితే తప్పా? కనీసం ఇది పరిష్కారం చేస్తామని చెప్పారా? అప్పటికే మీరు చేసిన ద్రోహం ఒకసారి చూస్తే తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకుంటే ఒక్క మాట కూడా నాకు చెప్పకుండా, పొత్తు ధర్మాన్ని కూడా పాటించకుండా, తెలంగాణలో తెలుగుదేశం పార్టీతో పొత్తు లేదని మీరు ప్రకటిస్తారా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు రాజకీయాలు ఇక్కడ ఎందుకు మాట్లాడుతున్నానంటే రాజకీయాలు, అభివృద్ధి రెండూ ఒకటే. ఈరోజు ఈ రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా, అమరావతి అభివృద్ధి కావాలన్నా రాజకీయ కుట్రలకు బలవుతున్నది. మనం ఖర్చు పెట్టే డబ్బులు వీళ్లు ఇచ్చి ఉంటే వాళ్లకు వచ్చే ఆదాయం మనకు ఇచ్చి ఉంటే వాళ్లు కూడా పార్ట్‌నర్స్ అయివుంటే అమరావతి అభివృద్ధి సజావుగా జరిగేది. మీరు ఏదో కుట్ర పన్నారు. కావాలని చేశారని నాకు అర్థమైంది. కానీ మిమ్మల్ని కన్‌విన్స్ చేయడానికి ప్రయత్నం చేశాను. ప్రధానమంత్రి గారు ఇక్కడకు వచ్చారు. ఆయన నా తరువాతనే ముఖ్యమంత్రి అయ్యారు. మనది రీజనల్ పార్టీ, ఆయనది ఆల్ ఇండియా పార్టీ. కాబట్టి ఆయన అదృష్టం ప్రధానమంత్రి అయ్యారు. ఆయన ఇక్కడకు వచ్చినప్పుడు ఎంతో గౌరవమిస్తే, కనీసం డబ్బులు ఇవ్వాలని అనే విధంగా కూడా ముందుకు రాలేదు. ఒకటి, రెండు పేపర్లలో కూడా వచ్చాయి. కె.సి.ఆర్.గారు రూ.500 కోట్లు రాజధానికి ఇవ్వాలనుకుని అనౌన్స్ చేయాలనుకున్నప్పుడు మరలా ప్రధానమంత్రి గారు

ఏమనుకుంటారో అని నేను వెనక్కు వెళ్లానని చెప్పారు. ఎక్కడో లీక్ చేశారు. పేపర్‌లో కూడా వచ్చింది. నేను చూశాను.

మీరేమి చేశారండీ? నేను తెలంగాణపైన విరోధం ఉండకూడదని చాలా ప్రయత్నం చేశాను. ఎందుకంటే విరోధాలు పెట్టుకుంటే నష్టం జరుగుతుంది. లాభం లేదు. కష్టపడదాం. ముందుకు పోదాం. అందుకే నవ నిర్మాణ దీక్ష పెట్టాను. అందుకే మహాసంకల్పం పెట్టాను. కసిగా, కష్టపడి పనిచేద్దాం, మరలా బ్రహ్మాండంగా పనిచేసి ముందుకు పోదామనే ఉద్దేశంతో confrontation వద్దు అని నేను ముందుకు పోయాను. కానీ రెండు రాష్ట్రాల మధ్య తగవు పెట్టాలని ప్రధానమంత్రి, కేంద్రం ప్రయత్నం చేస్తే ఎంత వరకు సబబుగా ఉంటుందో మీరు ఆలోచించండి? అధ్యక్షా, ఎవరన్నా నాకు మెచ్యూరిటీ లేదని మాట్లాడతారా? అంటే మిమ్మల్ని అడిగితే నాకు మెచ్యూరిటీ లేదా? ఈ రాష్ట్రం దగా కాబడ్డది, నష్టపోయింది, ఇబ్బందుల్లో ఉన్నాం, మాకు సహాయం చేయండి అని గట్టిగా అడిగితే మీరు పెడచెవిన పెట్టి కడాన నేను గట్టిగా మాట్లాడితే మీరు వినకుండా పోతే, లాభం లేదని మేము బయటకు వస్తే అక్కడ నుంచి కక్ష సాధింపా అండీ ఈ రాష్ట్రం మీద? నాలుగు సంవత్సరాలు ఓపిక పట్టాం. అన్ని విధాలా ప్రయత్నం చేసాం. నిన్న మీరు చూస్తే కోర్టు విషయాన్ని కూడా రాజకీయం చేస్తారా? డిశంబరులో మనం వచ్చేస్తాం, బిల్డింగు రెడీ అవుతోంది, మీరన్నీ రెడీ చేసుకోండి, బైఫర్‌కేషన్ చేయమని అడిగితే సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేసి మీరేమంటారు? తెలంగాణలోనే ఈ కోర్టుని పెడతాం, అదే హైకోర్టులో పెడతాం, కావాలంటే మరొకటి చేస్తాం అంటారా? ఏ రాష్ట్రంలో హైకోర్టు ఆ రాష్ట్రంలో పెట్టాలని చట్టంలో ఉంది గానీ, ఎందుకు ఇప్పుడే చేయకూడదు అని మీరు అఫిడవిట్ వేస్తారా? అంటే మీ ఉద్దేశం ఏమిటి, రెండు రాష్ట్రాల మధ్య విద్వేషం సృష్టించి తెలుగుజాతి మీద చిచ్చు పెట్టాలనే ఆలోచనే కదా మీది? ఇది న్యాయమా?

అధ్యక్షా, నేను కలిసి పోవాలనుకుంటే మీరు (బిజెపి) కావాలని ఇష్టానుసారంగా చేసి ఇవన్నీ చేసే పరిస్థితికి వస్తారా? ఇంత దుర్మార్గమైన చర్యా అని అడుగుతున్నాను. ఇది ఒక యాంగిల్. అయినా కూడా నేను భయపడటం లేదు, బాధపడటం లేదు. కానీ ధర్మాన్ని చేయవలసిన అవసరముంది. రాష్ట్రానికి న్యాయం చేయవలసిన అవసరముంది. అందుకే బైఫర్‌కేషన్ విషయం వచ్చినప్పుడు మిగిలిన విషయాలన్నీ చెబుతాను. ఇప్పుడు నేను డీవియేట్ కాదలచుకోలేదు. ఈరోజు మొత్తం 29 గ్రామాల్లో భూమి లేని నిరుపేదల కోసం ఇళ్లు ఇస్తామన్నాం. 5024 ఫ్లాట్స్ తయారవుతున్నాయి. అవి కూడా తొందరలోనే పూర్తి చేస్తాం. One of the best transportation క్రింద ఎక్కడకు వెళ్లాలన్నా అరగంటలో వెళ్లే విధంగా, పొల్యూషన్ లేకుండా వాహనాలన్నీ ఎలక్ట్రికల్ వెహికల్స్ పెట్టి, అదే సమయంలో మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ ఎక్కువగా పెంచి ఈ రోడ్లు గానీ, ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా, డిజాస్టర్ మేనేజిమెంటు కూడా సిస్టమేటిక్‌గా చేసే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. దీనికి కూడా జైకా కన్సల్టెంట్‌గా

ఉన్నారు. వాళ్లు కూడా రిపోర్టు ఇవ్వడానికి వర్కవుట్ చేస్తున్నారు. ఇది జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ.

అధ్యక్షా, ఒక పక్కన సీడ్ క్యాపిటల్. ఒక పక్కన క్యాపిటల్ సిటీ. ఒక పక్కన క్యాపిటల్ రీజియన్, మొత్తం కలిపి దీనిని ఒక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం. దీంట్లో ఇన్నర్ రింగు రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు వస్తుంది. విజయవాడ బైపాస్ రోడ్డు వస్తుంది. అనంతపూర్ – అమరావతి ఎక్స్‌ప్రెస్ వే వస్తుంది. ఇంకొకపక్కన నేషనల్ హైవేస్ అన్నీ కలుపుతూ అవుటర్ రింగు రోడ్డులో, ఇన్నర్ రింగు రోడ్డులో ఎక్కడికక్కడ తీసుకుంటున్నాం. ఇంకొక పక్కన beauty of the City.... సిటీ అంతా ఇప్పటికే మీరు చూస్తే ఇప్పుడే నారాయణ గారు చెప్పారు. 1903 కిలోమీటర్లు రోడ్లు వస్తాయి. Major arterial roads 52 కిలోమీటర్లు, 60 మీటర్ల వెడల్పు గలవి నాలుగు, 50 మీటర్ల వెడల్పు గలవి Arterial roads – 2, 106 కిలోమీటర్లు, Arterial roads 50 మీటర్లు, 160 కిలోమీటర్లు, కలెక్టర్ రోడ్లు 25 మీటర్లు గలవి 298 కిలోమీటర్లు, కాలనీ రోడ్లు 15.5 x 17 మీటర్లు ఇది 1003 కిలోమీటర్లు, ఇంటర్నల్ రింగురోడ్లు 97.5 కిలోమీటర్లు, అవుటర్ రింగు రోడ్డు 150 మీటర్లు గలవి 186 కిలోమీటర్లు, మొత్తం కలిపి 1903 కిలోమీటర్లు వచ్చే అవకాశం ఉంది. Amaravati is a City of Canals. విజయవాడలో 3 కెనాల్స్ ఉన్నాయి. కృష్ణా నది ఉంది. చోడవరం నుంచి వైకుంఠపురం వరకు అటువైపు, ఇటువైపు beautiful river front ఉంటుంది. ఇక్కడినుంచి గుంటూరు కెనాల్ ఉంది. తెనాలి కెనాల్ ఉంది. బందర్ కెనాల్, ఏలూరు కెనాల్ ఇవన్నీ చూస్తే ఇక్కడ కూడా కొన్ని కెనాల్స్ వస్తాయి. ఇది beautiful City of Canals. నదిని క్రాస్ చేస్తూ 9 బ్రిడ్జెస్ వస్తాయి. ఇప్పటికే ఓఆర్ఆర్ బ్రిడ్జి వెస్ట్‌లో, ఐఆర్ఆర్ బ్రిడ్జి వెస్ట్‌లో హరిశ్చంద్రాపురం దగ్గర, ఎన్.13 బ్రిడ్జి దొండపాడులో, ఐకానిక్ బ్రిడ్జి ఉద్ధండరాయునిపాలెం, ఎన్.6 బ్రిడ్జి వెంకటపాలెం, ప్రకాశం బ్యారేజి, కనకదుర్గా వారధి, ఐఆర్ఆర్ బ్రిడ్జి ఈస్ట్ చోడవరం వద్ద, ఓఆర్ఆర్ బ్రిడ్జి ఈస్ట్ తోటవల్లూరు దగ్గర ఇవన్నీ వచ్చే అవకాశం ఉంది. ఇంకా ఒకటి, రెండు బ్రిడ్జెస్ ఎక్కువ వస్తాయి.

అధ్యక్షా, ఈ బ్రిడ్జెస్ అన్నీ వస్తే ఈ నగరానికి వచ్చే అందం మరే నగరానికి రాదు. ఫ్రెష్ వాటర్ ఉంటుంది. 7 ఐల్యాండ్స్ వస్తాయి. ఆ ఐల్యాండ్స్‌లో 4072 ఎకరాలు, ఇది కూడా పొల్యూషన్ లేకుండా ఎన్విరాన్‌మెంటల్ ఫ్రెండ్లీగా దానిని ఎంత వరకు ఉపయోగించుకోగలుగుతాం, ఎక్కడా పొల్యూషన్ లేకుండా చేయవలసిన అవసరముంది. దానికి కూడా దోహదం చేస్తామని నేను మీకు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ఇప్పటికే 65 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు వచ్చాయి. 1387 ఎకరాల భూమి ఇచ్చాం. ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. భూమి మనకు రాకపోతే ల్యాండ్ ఎక్విజిషన్‌కు కూడా భూమి కావాలి. కొంత మంది రైతులు ఇప్పుడు కోర్టుకు వెళ్లి లేనిపోని సమస్యలు కూడా క్రియేట్ చేసే పరిస్థితికి వచ్చారు. ఇక్కడ నూటికి 97 శాతం భూమి ఇచ్చారు కాబట్టి ఎక్కడా వివాదం లేకుండా చేసే పరిస్థితి వచ్చింది. ఈ భూమిలో కూడా కొంత మందికి ఇనీషియల్‌గా వచ్చే వాళ్లందర్నీ అంతర్జాతీయ, జాతీయ సంస్థలు పెద్ద పెద్దవి తీసుకువచ్చాం. దీనివలన 64,000 మందికి ఉద్యోగాలు వస్తున్నాయి.

ఉపాధి కూడా క్రియేట్ అవుతుంది. రూ.26,500 కోట్లు పెట్టుబడులు పెడుతున్నారు. ఇందులో VIT, SRM వీళ్లు మొత్తం విదేశాల నుంచి కూడా విద్యార్థులను తీసుకువస్తున్నారు. అన్ని రాష్ట్రాల నుంచి విద్యార్థులు వస్తున్నారు. ఒక్కొక్క ఇన్‌స్టిట్యూట్ 40,000 నుంచి 50,000 మంది విద్యార్థులు అల్టిమేట్‌గా వాళ్ల క్యాంపస్‌కు వచ్చే పరిస్థితి వస్తుంది. Prestigious Institutions SLRI , అదే మాదిరిగా National Health Scheme, Kings College, London వారి సహకారంతో ఇండో యుకె హాస్పిటల్, బిఆర్‌పెట్టీ ఇవి కాకుండా ఇప్పటికే 14, 15 మెడికల్ కాలేజీలు, టీచింగ్ హాస్పిటల్స్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌తో సహా ఇవన్నీ వచ్చే అవకాశం ఉంది.

6.00 PM

స్టార్ హోటల్స్‌కు పెద్దఎత్తున వెళుతున్నాం. ఇంకొకప్రక్కన కన్వెన్షన్ సెంటర్లు గానీ, ఇంటర్నేషనల్ స్కూల్స్‌గానీ, నేషనల్ స్కూల్స్ గానీ, హాస్పిటల్స్ గానీ, ఇవన్నీ కూడా పిలిచాము. కొన్ని పనులు జరుగుతున్నాయి. కొన్ని ముమ్మరంగా ముందుకు పోతున్నాయి. ఇంకా కొంత మందిని ఎట్రాక్ట్ చేయాల్సిన అవసరం ఉంది. మొన్న కూడా నేను కుమార మంగళం బిర్లా వస్తే వాళ్ల స్కూల్ one of the best schools నేను అడిగాను. అదే మాదిరిగా వాళ్లది బిట్స్ పిలాని ఉంది. దానిని కూడా రిక్వెస్ట్ చేశాను. అది కూడా వర్కవుట్ చేస్తామన్నారు. ఇలాంటివన్నీ వస్తే దేశంలో ఉండే ప్రీమియర్ ఇనిస్టిట్యూట్స్ అన్నీ అమరావతిలో ఉంటే, అది హాస్పిటల్ కావచ్చు, ఎడ్యుకేషన్ పరంగా కావచ్చు, యూనివర్శిటీలు కావచ్చు, ఇక్కడ అన్నీ ఉంటే బ్రహ్మాండమైన అభివృద్ధి వస్తుంది. నిన్న కూడా సిఏఇ వచ్చారు. మేమిక్కడ ఒక బెస్ట్ సిఏఇ తరపున ఒక Harvard, Stanford టైప్‌లో ఒక యూనివర్శిటీని ఎస్టాబ్లిష్ చేస్తామని ముందుకొచ్చారు. వాళ్లు రెండు క్యాంపస్‌ల కొరకు వస్తున్నారు. ఒకటి అమరావతి, రెండోది విశాఖపట్నం. ఎందుకంటే ఇమ్మీడియట్‌గా విశాఖపట్నంలో పెడతాం, అక్కడ నుంచి అమరావతిలో ఎస్టాబ్లిష్ చేస్తాం. మెయిన్ క్యాంపస్ అమరావతిలో ఉంటుంది. విశాఖపట్నంలో కూడా ఏర్పాటుచేస్తామని చెబుతున్నారు. వాళ్లను కూడా ఎంకరేజ్ చేస్తున్నాం. వాళ్లు మళ్లీ ఇన్నోవేషన్-స్టార్టప్-ఇంక్యుబేషన్ ఈ మోడ్‌లో అవి కూడా పెట్టుకొని ఇండియాలో ఉండే ఆల్ ఇండస్ట్రీస్ అన్నీ కలిపి ఒక మోడల్‌గా ఇక్కడకు తీసుకొస్తున్నారు. మొన్నే రిలయన్స్ వాళ్లు ముందుకొచ్చి మేము కూడా ఒక పెద్ద ఇన్నోవేషన్ హబ్ క్రియేట్ చేస్తామని ముందుకొచ్చారు. ఇవన్నీ గనుక వస్తే ఒక ఎకో సిస్టం తయారవుతుంది.

ఇవి కాకుండా ఇంకోప్రక్కన స్టార్టప్ ఏరియా. దీని కోసం సింగపూర్ కన్సార్టియం. ఇందులో Ascendas-Singbridge sem carbol తో కలిపి వాళ్ల కంపెనీలు వస్తాయి. మనం అమరావతి

డెవలప్‌మెంట్ పార్టనర్ క్రింద మనం ఉంటాం. మనకు 41 పర్సెంటు, వాళ్లకు 59 పర్సెంట్ ఇస్తున్నాం. ఈ రెండూ కలిపి మూడు విడతల్లో పెద్దఎత్తున స్టార్టప్ ఏరియాని డెవలప్ చేస్తున్నారు. ఫేజ్-1 లో 656 ఎకరాలు, ఫేజ్-2లో 514 ఎకరాలు, ఫేజ్-3లో 520 ఎకరాలు, మొత్తం 15 సంవత్సరాలకు సంబంధించిన ఒక ఎస్టిమేషన్‌ని తయారు చేసి, ప్రపంచమంతా మార్కెట్ చేసి, ప్రపంచంలో ఉన్న బెస్ట్ కంపెనీలను ఇక్కడకు తీసుకొస్తామని, ఇప్పుడు సింగపూర్‌లో ఎక్కువ సైట్ లేదు కాబట్టి, వాళ్ల అల్టర్నేటీవ్ క్రింద అమరావతిని మేము డెవలప్ చేస్తామనే ఉద్దేశంతో ముందుకొచ్చారు. ల్యాండ్‌కి మనకు డబ్బులిస్తున్నారు. తర్వాత వచ్చే లాభాల్లో కూడా 41 పర్సెంట్ మనకు ఇస్తున్నారు. మనకంటే ఎక్కువ వాళ్లే మార్కెటింగ్ చేస్తారు. ఇది కూడా వస్తే మనకు మంచి ఊపు వచ్చే అవకాశం ఉంటుంది. మనకు అండగా ఉండే అవకాశం ఉంటుంది. అదే విధంగా నిధుల విషయంలో చెప్పారు. ఏ ప్రాజెక్ట్ కూడా నిధులు లేకుండా మనం ఏ పనీ చేయలేము. అయితే ఒక 5 వేల ఎకరాల భూమిని కూడా పెట్టుకున్నాము. ట్యాక్సేషన్ కూడా వస్తుంది. ఉద్యోగాలు కూడా వస్తాయి. ఎప్పుడూ కూడా, ఎక్కడైనాసరే ఒక డెవలప్‌మెంట్ అయినప్పుడు ప్రారంభంలో కొంత మార్కెటింగ్ బారోయింగ్ చేస్తారు. కొంత పెట్టుబడులు పెడతారు. ఒక traction వచ్చే వరకు చేసుకుంటూ పోతే తర్వాత ఇవన్నీ కూడా సులభంగా ముందుకుపోయే అవకాశం ఉంటుంది. దానికి కూడా శ్రీకారం చుడుతున్నాం. అవి కూడా వచ్చే అవకాశం ఉంది. ఇందులో రీజనల్ పార్కులు ఒక 300 ఎకరాల్లో వస్తున్నాయి. నేను ఇంతకు మునుపే శాకమూరు గురించి చెప్పాను. సిటీ సెంట్రల్ పార్కులు దాదాపు 487ఎకరాల్లో వస్తాయి. కాలనీ పార్కులు 100 వస్తాయి. టౌన్ సెంట్రల్ పార్కులు 30 నుండి 40 ఎకరాల చొప్పున 3 పార్కులు వస్తాయి. ఇంకోప్రక్కన ప్లేగ్రౌండ్స్‌కి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాం. ఇవి కాకుండా ఇంకోప్రక్కన చూస్తే F1XTO ఇది నవంబర్ 17 నుంచి మూడు రోజుల పాటు కండక్ట్ చేస్తున్నారు. ఇది ఫార్ములా-1 ఎట్లాగునో అదే విధంగా first of its kind in India. First time 11 దేశాలు పార్టిసిపేట్ చేస్తున్నాయి. కృష్ణా రివర్‌లో బోర్ట్స్ ఫార్ములా-1 ఇది. ఇది బెస్ట్ టూరిజమ్ క్రింద వస్తుంది. ఇది కూడా ప్రారంభిస్తున్నారు. First event ఈ సంవత్సరమైతే every event క్రింద ఆరోజు మేము ఫార్ములా-1కి కూడా ప్రయత్నం చేశాం. ఆల్‌మోస్ట్ ఆల్ అయ్యింది. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ గవర్నమెంటులో ఆ ఫార్ములా-1 వెనక్కుపోయే పరిస్థితి వచ్చింది.

ఈరోజు ఇంకోప్రక్కన ఎంత బాధేస్తోందంటే, నీతి అయోగ్... మనకు ఇస్తామన్న డబ్బులు మొత్తం రూ.1632 కోట్లు ఇస్తామన్నారు. మనం ఇచ్చిన యుసిలన్నీ చూసిన తర్వాత తేదిః14.06.2018 నాడు రూ.662 కోట్లను రిలీజ్ చేయమని నీతి అయోగ్ గవర్నమెంట్ ఆఫ్

ఇండియాకి రెకమండ్ చేసింది. ఇంతకుమునపు మంత్రి గారు కూడా చెప్పారు. ఫైల్ నెం.ఎం.13040/64/2017-ఎస్-ఎస్. Dated.14.06.2018. అంటే ఎన్ని అడ్డంకులు చెప్పారు. ఒక నాయకుడికి ఉండాల్సిన లక్షణాలా అవి? "రూపాయి ఖర్చు పెట్టని రాజధానికి నిధులెట్లా ఇస్తాం" అని అమిత్‌షా మాట్లాడటం. ఆయన స్థాయికి తగిన మాటలేనా ఇవి? అంటే మనం డబ్బులు ఖర్చు పెట్టలేదా? ఇంత డబ్బును ఖర్చు పెట్టినా మీకు కనబడదా? రెండోది, UCs ని పంపించకుండా డబ్బులెట్లా ఇస్తాం అంటారు. నీతి అయోగ్ అనేది మీ ఏజన్సీనే కదా ! నీతి అయోగ్ చెప్పిన తర్వాత డబ్బులివ్వకుండా మీరు మాట్లాడటం ఎంత దుర్మార్గం అది. అంటే మేము మీతో డిఫరయ్యామని రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటారా మీరు? ఇదెక్కడి న్యాయం? బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌కి మీరు డబ్బులివ్వరా? ఇచ్చిన డబ్బుల్ని ఈ అకౌంటు నుండి మళ్లీ వెనక్కు తీసుకుంటారా? అడిగితే ఇంతవరకు సమాధానం చెప్పరా? యుసీస్ లేవని నెపం పెడతారా? యుసీస్‌ని ఇచ్చిన తర్వాత, నీతి ఆయోగ్ చెప్పిన తర్వాత కూడా డబ్బులివ్వకుండా మమ్మల్ని అణగద్రొక్కుతారా? ఇదెక్కడి న్యాయం? మీరు ఆ విధంగా ఉంటే ఇక్కడ ఉన్న జగన్మోహన్‌రెడ్డిని చూస్తే "రాజధాని పేరుతో నిండా ముంచారు" అంటాడు. అంటే వీళ్ల బిహేవియర్ చూస్తే ఎంత ధారుణంగా ఉందంటే అంత ధారుణంగా ప్రవర్తించే పరిస్థితికి వచ్చారు. అంటే ఒక పద్ధతి లేకుండా ఎన్ని అడ్డకులంటే, ఒకటి రెండు కాదు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కూడా చెబుతున్నారు. విజయవాడ, గుంటూరు. ఈ రెండు సిటీలకు ఆరోజు వెంకయ్య నాయుడు గారు మంత్రిగా ఉన్నప్పుడు, ఆ రెండు సిటీల అభివృద్ధి కోసం రూ.1000 కోట్లను ఇచ్చారు. ఒక దానికి అండర్‌గ్రౌండ్, ఒక దానికి storm water నిమిత్తం ఇచ్చారు. దాన్ని దీనికి లింక్ చేస్తారు. ఆరోజు మంత్రిగా వెంకయ్య నాయుడుగారు నెల్లూరికి హడ్కో ద్వారా రెకమండ్ చేయండని అడిగితే దాదాపు వెయ్యి కోట్లకు రెకమండ్ చేశాము. అంటే అది మనకే అప్పు. వడ్డీని కూడా మనమే కడుతున్నాం. అంటే దానికి, దీనికి లింక్ పెట్టడం ఎంత దుర్మార్గం? పదే పదే మీరు మాట్లాడతారా? అంటే ఇక్కడ మేము డబ్బులు కట్టడం లేదా? ఈ విధంగా దీనికి అడ్డు పడ్డారు. రాజధానికి కొత్త రైల్వే లైన్‌ని ఇవ్వరు. అంతకుముందు ఉండే కమిట్‌మెంట్స్‌ని కూడా ఇవ్వరు. ఈరోజు మీరంటున్నారు - ముంబాయి-అహ్మదాబాద్‌కి ఎంత ఖర్చు పెట్టారండి? లక్షా 10 వేల కోట్లు ఖర్చు పెట్టారు. జైకా డబ్బులు మొత్తం, సాఫ్ట్ లోన్ అంతా ఒకే ప్రాజెక్టుకు మీరు ఖర్చు పెట్టుకున్నారే.. అహ్మదాబాద్ మీద అంత ప్రీతా మీకు? ఓకే.. మంచిదే. అమరావతి మీద కొంతైనా దయలేకుండా ఉంటే ఎట్లా? అదే మాదిరిగా డొలేరాకు ప్రధానమంత్రే ప్రమోట్ చేస్తున్నాడు, అమరావతిని ప్రమోట్ చేయలేరా? ప్రధానమంత్రిగారికి డొలేరా ఒక్కటే కనబడిందా? అదే మాదిరిగా ఇంతకు మునుపు రూ.300 కోట్లను కల్చర్ సెంటర్‌కి ఇచ్చారన్నారు.

6.10 PM

చెప్పండి white paper publicize చేయండి. రూ. 300.00 కోట్లే ఇచ్చారా? ఇంకా ఎక్కువ ఇచ్చారా? ఎంత ఇచ్చారు? మొన్న మేం చెప్పాం. గుజరాత్ రాష్ట్రంలో ఆ రాష్ట్రానికి సంబంధించి ఏదైతే ఆయిల్ కంపెనీలు sick అయిపోతే O.N.G.C. లో merge చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో oil drilling చేసి, ఇక్కడ వచ్చిన డబ్బును అక్కడకు తీసుకువెళ్లారు. ఆ కంపెనీ ద్వారా సిక్ అయిపోయిన కంపెనీని takeover చేశారు. O.K. adjustment చేశారు కాబట్టి కాదనలేదు. అదే సమయంలో అన్ని రాష్ట్రాలను, అన్ని ప్రాంతాలను సమానంగా చూడకుండా అణగదొక్కే దోరణి చాలా దారుణం. ఇంకోపక్కన ఈరోజున మిగిలిన వాళ్ల కథలు చూస్తే చాలా ఉన్నాయి. పంటకు నిప్పు పెడతారు. కేంద్ర ప్రభుత్వం పెద్దలు ఈ విధంగా వాళ్లు ఇబ్బంది పెడతారు. ఇక్కడ ప్రధాన ప్రతిపక్షం కేంద్రంతో లాలూచీ పడి, పంటకు నిప్పుపెట్టి, ఏదో వాళ్లు భూమి ఇవ్వలేదు కాబట్టి తెలుగుదేశం పార్టీనే పంటకు నిప్పు పెట్టిందని కావాలని అపవాదు వేసే పరిస్థితికి వచ్చారు. పట్టుకోవాలంటే దొరకని పరిస్థితి. తప్పించుకొని తిరిగారు. గ్రీన్ ట్రైబ్యునల్‌కు వెళ్లారు. వెళ్లి కృష్ణానదిలో వాటర్ వచ్చేస్తుంది, కొండవీటి వాగు ఉంది, పాల వాగు ఉంది, సిటీ అంతా మునిగిపోతుందని కేసు వేశారు. రేపో, ఎల్లుండో కొండవీటి వాగు లిఫ్ట్ కూడా ప్రారంభించబడుతుంది. ఒక్కొక్కసారి ఇక్కడ కూడా ఎప్పుడైనా పెద్ద వర్షాలు కురిస్తే కొండవీటి వాగు వల్ల సమస్య వచ్చేదానికి ఇప్పుడు అది కూడా పరిష్కారం చేస్తున్నాం. పనులను పూర్తిచేసి ప్రారంభోత్సవానికి రెడీ చేశాం. కానీ, ప్రతిపక్షం దీనిపైన కూడా కోర్టుకు వెళ్లతారు. నేను అదే చెబుతున్నాను. ఎన్ని చెప్పాలో అన్ని చెప్పారు. ఇక్కడ అన్ని సిటీస్ కంటే, అమరావతి most safest city, flood అనే మాట రాదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. అన్ని precautions తీసుకున్నాం.

(ఆ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

వంద సంవత్సరాల చరిత్ర తీసుకుని మొత్తం స్టడీ చేసుకున్నాం. రేపు రాబోయే రోజుల్లో 40 వేల క్యూసెక్స్ ఆఫ్ వాటర్ పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు పోతాయి. వచ్చే నీళ్లల్లో కూడా ఆ ప్రాంతానికి పోతాయి. అన్నీ కూడా various గా ఉన్నాయి. ఇంకోపక్క 45 టి.ఎం.సి.ల నీళ్ల సామర్థ్యం కల్గిన పులిచింతల రిజర్వాయర్ వచ్చింది. భవిష్యత్తులో బొల్లాపల్లి రిజర్వాయర్ వస్తే కూడా 200 టి.ఎం.సి. నీళ్లు పైనే నిలిచిపోతాయి. కాబట్టి ఎక్కడ కూడా అనవసరంగా దీన్ని విమర్శించడం మంచిది కాదు. ఇక్కడ కూడా మీరు చూస్తే, తాత్కాలిక అసెంబ్లీ నిర్మాణం గురించి మాట్లాడతారు. మొన్న కూడా నేను పేపర్లలో చదివాను. అసెంబ్లీలో వర్షం కురిసిన కారణంగా నీటితో భవనం లీకేజి అవుతోందని వార్తలు వ్రాశారు. పాపం బి.జె.పి.వాళ్లకు కూడా వర్షం పడితే ఇక్కడ ఒరుస్తోందని చెబుతున్నారు. గొడుగులు వేసుకుని మీరు వస్తారు. (ఆ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు బి.జె.పి.పార్టీ నేత శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారి వైపు చూస్తూ మాట్లాడసాగారు) రైన్ కోట్, గొడుగు వేసుకుని మీరు వస్తారు.

అలా కాదు, మిమ్మల్ని కృష్ణానదిలోకి తీసుకుపోవాలి. ఒక మూడు సార్లు మిమ్మల్ని ముంచితే అప్పుడు మీకు పుణ్యం వస్తుంది. (ఆ సందర్భంలో సభలో నవ్వులు విరిశాయి) తద్వారా మీ పాపపు ఆలోచలన్నీ పోయి, పుణ్యపు ఆలోచనలు వచ్చే పరిస్థితి వస్తుంది. మిమ్మల్ని ఆ పని చేయాలి. అందుకనే ఒక్కొక్కసారి అలాంటివి జరిగితే ఈ పరిస్థితులు వస్తాయి.

అధ్యక్షా, ఈ భవన నిర్మాణ క్వాలిటీని చూసిన తరువాత, మీరు కట్టిన ఏ బిల్డింగ్స్ కంటే, తక్కువ టైమ్‌లో కట్టినా, క్వాలిటీలో ఎక్కడ లోపం ఉందండి? Even Singapore దేశం నుంచి వచ్చిన వాళ్లు, ఇంటర్నేషనల్‌గా వచ్చిన వాళ్లు ఎవరైనా, everybody is appreciating. ఇంత రికార్డ్ టైమ్‌లో మీరు నిర్మాణాన్ని పూర్తి చేశారంటే, మేం నిర్మాణం నిమిత్తం ఇక్కడకు వస్తే మీరు కూడా ఇదే టైమ్ మెయింటెయిన్ చేయమంటారేమోనని భయపడే పరిస్థితి ఉందని వాళ్లు చెబుతున్నారని నేను మీకు తెలియజేస్తున్నాను. నిర్మాణం నిమిత్తం ఎవరు వచ్చినా prestigious organizations తో తెలుగుదేశం ప్రభుత్వం సంబంధం పెట్టుకుని నిర్మాణ పనులను అప్పగించడం జరుగుతుంది. (ఆ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు) నాణ్యతలో ఎక్కడ కూడా రాజీ లేదు. పోటీలో కూడా రాజీ లేదు. టెక్నాలజీలో కూడా రాజీ లేదు. అలాంటి బిల్డింగ్స్ కడితే దాన్ని కూడా మీరు వంక పెడతారా? అంటే ఎంత కసి మీకు? ఎంత విషం మీకు? చెప్పాలంటే కసి కంటే విషం? మీరు విషం చిమ్ముతున్నారు. అంటే బాధపడిపోతున్నారు. ఏంటి మా కాళ్ల దగ్గర వీళ్లుండాలనే భావనలో కేంద్రం ఉంది. తెలుగుజాతి మీ కాళ్ల దగ్గర ఉండాలా అండి? నేను వాళ్లను అడుగుతున్నాను. అందరినీ సమానంగా చూడండి. లేని, పోని ఆలోచనలు చేయొద్దండి. అది మంచిది కాదు. ఒక జాతిని ద్వేషించడమో, చిన్న చూపు చూడటమో చేయొద్దు. అది మంచి పద్ధతి కాదు. ఇప్పటికే చాలా wounded soldiers ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే ప్రజానీకం. అలాంటి వాళ్లతో ఆడుకోవడం ఇంకా మంచిది కాదు. ఇంతకు మునుపు ఏమి జరిగిందో చరిత్ర మీరు చూసుకోవాల్సిన అవసరముంది. ఇంకోపక్కన పెనుమాక గ్రామంలో ల్యాండ్ అక్విజిషన్‌కు అడ్డుపడుతున్న ఎమ్మెల్యే. కనీసం దారి ఇవ్వడానికి కూడా అడ్డుపడుతున్నారు. నేషనల్ హైవేకు ఆ బిట్ కలపకపోతే, ఈ రోడ్డు అంతా వేసిన తరువాత ఏమౌతుంది? దానికి కూడా అడ్డు పడతారు. కోర్టుకు పంపిస్తారు. విభేదిస్తారు. అంటే, అడుగడుగున ఎన్ని అడ్డంకులు కల్గించాలనో అన్ని అడ్డంకులను సృష్టిస్తున్నారు. స్విస్ ఛాలెంజ్ పద్ధతిపైన కూడా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరపున ఎం.పి.గా పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి ఒకరు కోర్టుకు వెళ్తారు. స్టే తీసుకుని వస్తారు. అక్కడి నుంచి మరలా కరెక్ట్ చేసుకుని పోయే పరిస్థితి ఉంది. ప్రధానమంత్రి రాష్ట్రానికి వస్తే, అపోజిషన్ పార్టీ లీడర్ కనపడడు. ఎంత కసి, ఎంత బాధ, రాజధాని పైన ఎంత విషం చిమ్ముతున్నాడు. ప్రధానమంత్రి వచ్చే ఫంక్షన్‌కే ప్రతిపక్షనాయకుడు రాడు. మా మంత్రులు పిలిచేందుకు వారి దగ్గరకు పోతే అవమానం. వారి ఇంటి దగ్గరకు పిలిచేందుకు పోతే, కనీసం ఇంటర్వ్యూ కూడా ఇవ్వకుండా తిరిగి పంపే పరిస్థితి. World Bank కు కూడా letters పంపారు. మొన్న నేను పోతే ఆ World Bank M.D. గారు అంటున్నారు. సింగపూర్‌లో వారిని నేను కలిశాను. ఆ సందర్భంగా ఒక మాట చెప్పారు. అన్నీ బాగున్నాయి. పిటిషన్లు వచ్చాయి. ఏదో మా

ప్రాసీజర్ ప్రకారం మేం చేయాలి తప్ప వేరే కాదు. మీమీద మాకు ఒక విశ్వాసం ఉంది. తప్పకుండా తొందర్లోనే డిస్పోజ్ చేసి లోన్ ఇప్పిస్తామని వారు చెప్పే పరిస్థితి వచ్చిందంటే అందరూ ఆలోచించుకోవాలి. (ఆ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు) అంటే, ఈరోజున మాపైన ఈ విశ్వాసం అనేది వాళ్లకు లేకపోతే, మీరు చేసే ఈ విష ప్రచారం గానీ, మీరు చేసే దుష్ప్రచారం గానీ, మీరు ప్రభుత్వం పైన పెట్టే పిటీషన్ల పైన ఇబ్బందులు వచ్చి ఉంటే ఒక్క అడుగైనా ముందుకు వెళ్లగల్గేవాళ్లమా అండీ మనం? ఒకపక్క మీరు చేసే అడ్డంకులను తప్పించుకోవాలి, ఇంకోపక్క మీరు చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి, ఇంకోపక్క అభివృద్ధి చేయాలి. అయినా కూడా వదిలి పెట్టం. తెలుగుదేశం ప్రభుత్వానిది ఒక దృఢ సంకల్పం. బ్రహ్మాండమైన సిటీ అమరావతి కడతాం తప్ప వదిలిపెట్టే సమస్యే లేదు.

(ఆ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, బి.జె.పి.కి చెందిన నాయకుడు అమిత్‌షా గారు మాట్లాడుతూ, ఇంకా మ్యాప్‌లు సింగపూర్ దగ్గరే ఉన్నాయని అంటాడు. కానీ, ఇక్కడ బిల్డింగ్స్ లేచి పోతున్నాయి. ఆ విషయం చూసుకోవాలి. (ఆ సందర్భంగా గౌరవ సభా నాయకుడు, బి.జె.పి. పార్టీ శాసనసభ నేత శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారి వైపు చూడసాగారు) Day by day మీరు పైకి చూడవల్సి వస్తుంది. కనుచూపు మేరలో మీకు కనబడనే కనబడవు. మీ కళ్లకు కూడా ఆ బిల్డింగ్స్ అందవు. మీరు ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. (సభలో నవ్వులు) ఆ స్టేజికి భవనాలు వెళ్లిపోతున్నాయి. అది చూసిన తర్వాత వీళ్లకు ఏమి చేయాలో అర్థం కాకుండా ఇంకా సింగపూర్‌లో మ్యాప్‌లున్నాయి, ఇంకా ఏమీ కాలేదని వేదన పడటమనేది మంచిది కాదు.

అధ్యక్షా, ప్రతి రోజు నేను వీళ్లను చూస్తున్నాను. ఎంత ఇదంటే, Utilization Certificates దగ్గర్నుంచి మొదలుపెట్టి చివరకు P.D. Accounts ను కూడా వాళ్లు controversy చేస్తున్నారు. కానీ, పి.డి.అకౌంట్ అంటే ఏమిటో కూడా తెలియనటువంటి వాళ్లు పి.డి. అకౌంట్ గురించి మాట్లాడుతున్నారు. నాకైతే అర్థం కావడంలేదు. పి.డి. అకౌంట్ గురించి మాట్లాడుతున్నారు. 14 సంవత్సరాల పాటు నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. P.D. Account is nothing but Government. ఒక్కొక్క ఏజెన్సీకి authorization క్రింద ఒక అకౌంట్ ఓపెన్ చేసుకుంటే, main మన అకౌంట్లో డబ్బు ఉంటుంది, authorization ను వాళ్లకు ఇస్తాం. వాళ్లు ఖర్చు పెట్టుకుంటారు. దాని కంటే ఎక్కువ ఖర్చు పెట్టుకోవడానికి లేదు. ఈ లిమిట్‌లో ఖర్చు పెట్టుకోమని పంచాయతీలకు అధికారాన్ని ఇస్తారు. దానికి ఇష్యూ చేస్తారు. అసలు మీరు ఎక్కడకు పోతున్నారండి?

అధ్యక్షా, రెండవది. దేశంలో Comprehensive Financial Management System ను తీసుకువచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. మీరు ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. (ఆ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు) ఈరోజున నేను ఎక్కడకు పోనక్కర్లేదు. నా కంప్యూటర్లో ఒకసారి చూసుకుంటే, ఈరోజు receipts ఎంత వచ్చాయి, expenditure ఎంత అయింది. ఎక్కడెక్కడ receipts

వచ్చాయి. Last mile వరకు ఎంత expenditure మనం చేశామో చూపించే వ్యవస్థ భారతదేశంలో ఎక్కడా లేదు. అది ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉంది. మీ సెంట్రల్ గవర్నమెంట్‌లో కూడా లేదని చెప్పి నేను మీకు తెలియజేస్తున్నాను. (ఆ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు) అవన్నీ standard financial systems ఉండేవి. ఇప్పుడు మేం Comprehensive Financial Management System ను తీసుకువచ్చాం. అది గుర్తు పెట్టుకోకుండా, సిస్టమ్స్ కొత్తగా వచ్చినా కూడా ప్రభుత్వాన్ని విమర్శించే స్థితికి వచ్చారు. నేను ఇంతకు మునుపే చెప్పాను. ఈ ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తుంది. ఒక పద్ధతి ప్రకారం ముందుకుపోతాం. ఫైనల్‌గా నేను ఎప్పటికప్పుడు పరిస్థితులను బేరీజు వేసుకుంటాను. ఒకపక్క మీరు ఇక్కడ చూస్తే, అసెంబ్లీలో మీరు చూశారు. ప్రతిపక్షపార్టీ లీడర్ గదిలో ఆయన సీలింగ్ పైన తొలగించి నీళ్లు లీక్ పెట్టుకుని, మొత్తం వర్షపు నీళ్లన్నీ ఆయన రూమ్‌లోనే ఉన్నాయని, ఆయన రూమ్‌లోనే వర్షం నీళ్లు నిల్చిపోయాయని చూపించే పరిస్థితికి వచ్చారు. చివరకు వెతికితే ఏమీ కనపడనటువంటి పరిస్థితి. ఇలాంటివి చాలా చేసే పరిస్థితికి వస్తున్నారు. కానీ, ఇది మంచి పద్ధతి కాదు.

అధ్యక్షా, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎప్పటికప్పుడు ఇలాంటి చర్చలు జరగాల్సిన అవసరముంది. అదే మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రజా రాజధానిని ఏ విధంగా మనం కడుతున్నామో, ఆ విషయాలను ప్రజలకు వివరించాల్సిన అవసరముంది. అదే సమయంలో ప్రజలందరు కూడా ఎలాంటి రాజధాని నిర్మాణం జరగాలనో, with latest technologiesతో వాళ్లు కూడా ఆలోచనలు పంచుకోవాల్సిన అవసరముంది. ఇది regular గా ఉండే two way communication. రెండు విధాలుగా ఆలోచించుకోవాల్సిన అవసరముంది. ప్రజాప్రతినిధులుగా మీరున్నారు. మీరు కూడా ఈ విషయాన్ని ప్రజలకు చెప్పడమనేది జరగాలి. వాళ్లు మళ్లీ ఇచ్చిన ఆలోచనలు, ఎందుకంటే, ప్రతి ఒక్క వ్యక్తి ఒక proud గా, ఇది నా సిటీ అనే భావనతో మెలగాల్సిన అవసరముంది. అందుకే నేను ఒక పిలుపు ఇచ్చాను. Ultimate గా అమరావతి రాజధానిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలి. ఒక రూపాయి అయినా, ఒక ఇటుక అయినా సరే ప్రతి ఒక్క వ్యక్తి తెచ్చి ఇచ్చే పరిస్థితి ఈ అమరావతి రాజధానిలో ఉండాలనేదే నా ఉద్దేశం. అందుకనే నేను మీ అందరికీ పిలుపు ఇస్తున్నాను. అందరినీ రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యులను చేద్దాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉండే ఐదు కోట్ల మంది జనాభా మొత్తం, రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కావాల్సిన అవసరముంది. అందులో కొంత మంది విషం కక్కే వాళ్లుంటారు. ఆ విషాన్ని తొలగించుకుంటూనే మనం ముందుకుపోదాం. అమరావతిని ఒక బెస్ట్ సిటీ క్రింద నిర్మిద్దాం. నేను కొంత మంది well-wishers తో మాట్లాడటం జరిగింది. ఒక well wisher నాకు ఈ పని చెప్పినప్పుడు, చరిత్ర అంతా తెలిసిన ఒక వ్యక్తితో మాట్లాడిన సందర్భంగా ఒక విషయం నాకు చెప్పారు. నేను పేరు చెప్పను గానీ, మొత్తం నూటికి నూరు శాతం Amaravati is the best name అని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. (ఆ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు) ఇవన్నీ కూడా ఒక మంచి సంకల్పం, మంచి ఉద్దేశం, మంచి పర్పస్ కోసం మనం చేసే

పనులు కాబట్టి ఆటోమేటిక్‌గా అందరూ కూడా సహకరించే పరిస్థితికి వస్తున్నారు. ఈరోజు ఈ సభలో ఉండే మిమ్మల్ని, ఈ సభకు రాకుండా ఎగొట్టిన వ్యక్తుల్ని, వాళ్లు రాబోయే రోజుల్లో మళ్లీ ఎమ్మెల్యేలుగా ఉంటారో లేదో నాకు తెలియదు కానీ, మళ్లీ వాళ్లు ఎమ్మెల్యేలుగా రావచ్చు, రాకపోవచ్చనేది వేరే విషయం గానీ, వాళ్లను గానీ, ప్రజలందరినీ గానీ నేను ఈ సభ ద్వారా కోరుతున్నాను. అమరావతి రాజధాని నిర్మాణం ఈరోజున ఉండే మనందరి కర్తవ్యం. ఇది జాతి యొక్క బాధ్యత.

6.20 PM

రేపు రాబోయే రోజుల్లో మనకు అన్యాయం జరిగింది అని దిగులుపడిపోకుండా, కాదు, కసితో కడతాం, కష్టపడి కట్టుకుంటాం, అందరికంటే మెరుగైన రాజధానిని నిర్మాణం చేసి ముందుకు పోతామని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు ఎప్పటికప్పుడు మీఅందరి ఆలోచనలను తీసుకుంటాం, సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఉంచుతున్నాం. మ్యాప్స్ కాని, డిజైన్స్ కాని, ఆలోచనలను కాని, మొత్తం కూడా ఆన్‌లైన్‌లో ఉంచుతున్నాం. ఎప్పటికప్పుడు సహకరించమని అందరినీ కోరుకుంటూ ఈ అమరావతి నిర్మాణంలో మనందరం భాగస్వాములం, అందరి భాగస్వామ్యంతో ఒక ప్రజా రాజధానిని నిర్మాణం చేస్తామని మరొక్కసారి తెలియజేసుకుంటూ, అందరూ సహకరిస్తారని ఆశిస్తూ, అందరికీ నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. జైహింద్, జై జన్మభూమి.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు.)

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00 a.m. on Monday, the 17th September, 2018.

(The House then adjourned at 6.21 p.m. to meet again at 9.00 a.m. on Monday, the 17th September, 2018).

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”